Prakashika - 32

# Bacchali Veera Venkana Kavi

# Raghuvamsamu

Editor

**Endala Gurumurthy**

राष्ट्रीय पाण्डुलिपि मिशन

॥ विज्ञानमुपास्व ॥

National Mission for Manuscripts

# BACCHALI VEERA VENKANA KAVI

# *RAGHUVAMSAMU*

Prakashika Series
No. 32

*General Editor*
V. Venkataramana Reddy

బచ్చలి వీరవెంకన కవి

# రఘువంశము

పరిష్కర్త

శ్రీ ఇందల గురుమూర్తి

राष्ट्रीय पाण्डुलिपि मिशन
॥ विज्ञानमुपास्व ॥
National Mission for Manuscripts

# BACCHALI VEERA VENKANA KAVI

## *RAGHUVAMSAMU*

*Editor*

*ENDALA GURUMURTHY*

राष्ट्रीय पाण्डुलिपि मिशन
॥ विज्ञानमुपास्व ॥
National Mission for Manuscripts

*Published by*:
**National Mission for Manuscripts**
11 Man Singh Road
New Delhi 110 001
*Phone*: 91 11 2307 3387
*E-mail*: directornamami@nic.in
*Website*: www.namami.nic.in

*and printed by*
Dev Publishers & Distributors
2nd Floor, Prakash Deep,
22, Delhi Medical Association Road,
Darya Ganj, New Delhi - 110002
Phone: 91 11 43572647
Email: info@devbooks.co.in
Website: www.devbooks.co.in

ISBN 978-93-80829-51-7
First published 2018
© 2018, **National Mission for Manuscripts**

All rights reserved including those of translation into other languages. No part of this book may be reproduced, stored in a retrieval system, or transmitted in any form, or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise, without the written permission of the publisher.

# FOREWORD

I have great pleasure in introducing to the learned scholars as well as to the students of literature hitherto an unpublished old and rare Telugu manuscript titled "Raghuvamsamu" of Bacchali Veera Venkana Kavi who prepared the Kalidasa's Raghuvamsa into chaste Telugu. Kalidasa is one of the greatest poets and dramatists in the realm of Sanskrit literature. In fact he is considered as the national poet of India. His precious composition consists of two lyrics, two epics and three dramas. He is hailed as the king of poets with whom *Anamika Sarthavati Babhuva* is justified in true sense.

The present work Raghuvamsamu of Bacchali Veera Venkana Kavi is based on a solitary manuscript found in the Venkatagiri Samsthana of Andhra Pradesh and is edited by Dr. E Gurumurthy. This work brings to light the unknown Telugu author of great reputation.

The publication of this unpublished work of Veera Venkana Kavi would be of much help not only to the students in general but also to the historians. Though the author is a Saiva by birth, he narrated the story of kings of Raghu clan who were Vaishnavites, and this reveals that there was religious harmony amongst the people those days.

The Mission hopes that Dr Gurumurthy would bring to light many more unpublished manuscripts of regional language and would fulfill the multi-dimensional purpose of the Mission.

Prof. V. VENKATARAMANA REDDY
DIRECTOR

# INTRODUCTION

The poets of Telugu literature are very much influenced by "Kavikulaguru Mahakavi Kalidasa". As a result the poets of Telugu literature translated into Telugu almost all the works of Kalidasa. Though Kalidasa has written many works, his Raghuvamsa has a special place in Sanskrit literature. That's why those who are interested in Sanskrit literature prefer to read Raghuvamsa as the first book for study.

Many translations of Raghuvamsa in Telugu have appeared in 19th and 20th centuries. During the present century also translations of Raghuvamsa are brought out both in verse and prose form. Even serious researchers are not aware of this work written by Bacchali Veera Venkana Kavi who belongs to 17th century (1678-1700 A.D.)

Bacchali Veera Venkana Kavi belongs to the Marella area in Udayagiritaluk of Nellore District in Andhra Pradesh. He was the servant of Baker Ali Khan, the then ruler of Karnataka Rajya. He was invited by Baker Ali Khan to Karnataka in connection with some royal assignment. After completion of his assignment there he was on his way to Nellore when he visited the temple of "MARGASAHAYESWARA" with "MARATHAKAVALLI" in Virinchipuram near Vellore, presently North Arcot district of Tamil Nadu. Being a devotee of Lord Siva it was quite natural for him to visit this temple on his return journey. He remained in the temple premise for night halt when the Lord Margasahayeswara appeared in his dream in the early morning and ordered him to translate the Raghuvamsa of Kalidasa into Telugu. This fact was revealed by the author himself at the end of his work (Kavya Avatharika).

This work of Marella Veera Venkana Kavi is not yet published till date. The original owner of this manuscript is Palapudi Subramanyam of Veda Sanskrit College, Moolapet, Nellore. The priest of Siva temple

located in Kotambedu village of Venkatagiritaluq collected from him and handed over the same to Prof. V.Venkataramana Reddy.

This manuscript of Veera Venkana Kavi contains 119 leaves and size is 38 cm x 3 cm. Each leaf contains about 7 lines. Writing is legible. The Raghuvamsa of Kalidasa contains 19 sargas having 1368 verses. Whereas Veera Venkana Kavi divided Kalidasa's Raghuvamsa into 5 aswasas (chapters) with 1455 verses.

He praised at the beginning of his work the Lord Margasahayeswara with Marathakavalli, Vishnu, Brahma, Saraswati, Hanuman besides his ruler Baker Ali Khan. He followed the style of other Telugu poets.

The author followed Kalidasa in all aspects of writing style while narrating the story of Raghu clan from king Dilipa to Sudharma in an aesthetic manner.

**Brief Summary Of "Raghuvamsamu" By Baccali Veera Venkana Kavi**

***I Asvasa (Chapter) Containing Cantos (Sargas) I to III***

After the customary salutation to Siva, the poet speaks of his rashness in attempting such a difficult task as that of singing of this famous line of Kings. After a brief glance at the origin of the mighty race, the poet tells us of Dilipa, pious king who was loved by his subjects. He was versed in all useful arts. He was in fact a real father to his subjects. His wife was Sudaksina whom the king loved deeply. Eager to have a son, he left the burden of his state-affairs to his ministers and journeyed with his queen to the hermitage of the saint Vasistha to seek help from him. They see the sage and his wife Arundhati and tell them of their errand. Vasistha advised the king to worship to the cow Nandini which would grant him the boon he sought.

The king had been tending holy cow and following her went to the forest for seven days. One day, the semi-divine cow desiring to try the devotion of her attendant entered into a cave of the Himalaya.

All of a sudden he was startled by her agonised cries and saw her prostrate under the paw of a fierce lion. The astonished king hastened to draw an arrow from his quiver, but found his arm as if benumbed by magic. The lion told him that he was a servant of Siva and the cow who had ventured near him was his lawful prey. The king offered his own body to the lion who tried to dissuade him saying it was most unreasonable to sacrifice himself. Pleased by his act the cow told him that she had created an illusion to test him. She was pleased with his devotion and promised him the boon he sought. The king and the queen drank the cow's sacred milk. They returned to the capital and the queen became pregnant.

In due course, the queen bore to her husband a fair child who wore from his birth the marks of imperial greatness. His childhood passed by and soon after the initiation ceremony was over, the king invited learned teachers to educate him in the arts and sciences, while the king himself undertook the responsibility to instruct him the art of war. The prince Raghu was married and made crown prince. Now Dilipa set himself to perform the long series of a hundred horse-sacrifices which raised the sacrificer to equal rank with Indra. The prince was appointed to guard the horse that was set free to wander freely over the earth. He had performed ninety-nine sacrifices without hindrance. Jealous Indra stole the horse from his guards. A terrible battle ensued between them. The God was so pleased with his courage and gallantry that he granted that though the hundredth sacrifice might not be accomplished yet his father would be blessed with the entire fruit of the sacrifice. Later king Dilipa bestowed the empire upon the valiant Raghu and himself retired to the forest with his queen.

### *II Asvasa (Chapter) Containing Cantos (Sargas) IV to VII*

On his accession to the throne of his father Raghu ruled mildly but firmly and soon gained a higher place in the eyes of his subjects than his father had held. He soon disarmed all opposition to his rule and consolidated his position. He set forth with a mighty army on a career of universal conquest. He marched eastward to the Bay of

Bengal. Smiting down all his foes in the east he swept to the vicinity of the sea and then along the eastern coast to the South conquering on his way the Sumhas, Vangas and Kalingas. There the Pandya princes could not resist his might, but acknowledged his power and paid him tribute. Then he led his victorious forces over the mountains Malaya and Dardura and crossing the Sahya, conquered the country of Keralas. Then along the Western shore he went to the North till he came to the regions drained by the Indus conquering the Parasikas on the way. The Hunas, Kambojas and the mountain tribes of the Himalaya fell before his might. Finally through the North Eastern passes he came to Kamarupa and having received tribute from the king of the land the conqueror turned homeward. He performed the Visvajit sacrifice which was attended by all the kings.

The gorgeous sacrifice had drained away all his vast wealth and left the king a pauper. Then came to him Kautsa, a learned Brahmin, who sought from his generosity the fee required by his preceptor Varatantu. The king received him kindly and asked the purpose of his coming. The Brahmin, seeing the king had stripped himself of all his possessions, was reluctant to make any unreasonable request, but on being urged told his need. The king reqested him to stay there for a little while as his guest and himself tried to start forth to obtain that amount of wealth from Kubera. The God poured down into his treasury immense showers of gold which was offered to the Brahmin, who in turn blessed him with the promise of a glorious son and departed. Through his blessings was born to Raghu a son Aja. He had all the noble qualities of his father. Aja was sent by his father to Vidarbha where king Bhoja called the princes of the land so that his sister, the fair Indumati might choose her husband from among them. When he came to the bank of the river Narmada, all of a sudden, there emerged from the river a huge wild elephant whom the prince hit between the temples. Then appeared before him a heavenly form who told the wondering prince that he was in reality a Gandharva by name Priyamvada who was transformed into an elephant by Matanga's curse and was now restored to his original form through Aja's arrow. He then presented the prince with a

heavenly missile whose virtues could strike whole armies with sleep. Then proceeding on his way Aja reached Vidarbha where he was well received and lodged for the night.

There in the Svayamvara hall, the princes of the land had assembled for the maiden's self choice. Led by Vidarbha's lord Aja took his place amongst them and at once became the centre of attraction. Then the maiden came in the hall and passed down the path between the rows of daises. She drew to herself the heart of princes who showed their love for her by various arts. Then Sunanda, her guide, who knew the families and careers of the various kings, led her past them in their order. But neither the pious lord of Magadha, nor the wise and wealthy king of Anga, nor the valiant lord of Avanti, nor the king of Anupa nor Susena, the gallant prince of Surasena, found favour in her eyes. Equally disappointed were the king of Kalinga and the king Pandu. As the maiden passed by him each one sank into gloom. When at last she came to Aja, the royal maid laid the wedding wreath on his neck.

Vidarbha's king now prepared to enter the city with his sister and her chosen lord, while the disappointed suitors returned to their respective camps. The bridal procession now passed along the royal road, under archways and shading banners. The lovely ladies of the city looked eagerly from the lattice windows, forgetting in their haste that they had not finished their toilet. The procession arrived at the palace where the nuptials were duly consecrated.

So when Aja and his bride started on their homeward journey, the haughty band of kings barred their way. Then directing a trust worthy officer with a large number of warriors to guard the bride, the prince dashed on the hostile ranks and fierce fight ensued. At last when Aja's army was worsted, he rushed against his foes and was soon hemmed in by them. At last he launched that sleep compelling dart which Priyamvada had given him, and the entire armed host was struck to sleep. Then he sounded his conch, at which his warriors returned.

Thus worsting his opponents, he came home, where Raghu, his father welcomed him and his bride, and then passing over to him his kingdom, his father retired from active life.

### *III Asvasa (Chapter) Containing Cantos (Sargas) VIII to XI*

He was then crowned as King of the Earth. His father Raghu then, prepared to leave for forest, but besought by Aja, consented to dwell in a palace not far away from the city, where he found the path of peace.

Soon Indumati bore to Aja a noble boy, Dasaratha by name and Aja's life was fitted with joy and happiness.

Once, while the king and the Queen were sporting in the city park, there fell on Indumati's breasts, from the sky, a wreath of flowers. At its touch, the Queen fell dead. The king too swooned and on recovering, burst into a passionate lament for the cruel loss, which moved to tears even the trees of the garden.

Then with great difficulty his kinsfolk removed the Queen from his lap and consigned her to fire made of sandal wood and aloes. The king bore himself nobly, and stayed on in the park until the obsequial rites were performed. Vasistha then sent to him his disciple who told him the true story of his lost indumati. She was a nymph of heaven, condemned by Trunabindu's curse to a period of exile on earth, and now she was recalled to her home. His words of consolation, however, fell on deaf ears. For eight years he endured, till at last sorrow broke his heart. Then leaving his kingdom to his son, he starved himself to death, and he was reunited with his beloved in the Groves of Paradise.

Dasaratha succeeded his father to the Uttarakosala realm and wisely ruled it. He was a peace loving king and during his rule no sickness set its foot among the folk, no enemy dared to oppose him, nor did the earth fail in yielding bountiful crops. Firm in mind and steady of purpose, nothing led him astray, neither chase nor gambling

nor wine nor women. To him the kings of the earth owed their rise on fall, and soon the entire earth was brought under his sway.

He wedded the virtuous daughters of the kings of Kosala, Kekaya and Magadha, and with these fair wives, his power and glory got increased.

Once, when spring-time renewed the youth of the earth, the king enjoyed with his fair wives the season's festival to fulness, and now sought the more manly delights of chase. So braiding his locks with woodland wreaths and putting on the green garb of the hunter he went into the forest, where he smote lions and boars, but spared the gentle deer and peacock.

One day, however, in the heat of the chase, he far outstripped his followers, and spent the night alone in the unknown place. At dawn he rose from his leafy couch, when he heard among the reeds in the sacred river of Tamasa a gurgling sound as of an elephant drinking. In his eagerness he forgot the law forbidding a king to slay an elephant, and discharged an arrow in the direction of the sound. A cry of agony rose from the reeds where he discovered a hermit-lad mortally wounded with his water-jar beside him. At his request, the king bore him to his blind and aged parents, where as soon as the shaft removed the boy expired. The aged father then laid on the penitent king the heavy curse that he too would die of grief for his son in his old age. Meekly the king received his doom rejoicing that curse as it was, it carried with it the promise of a son yet to be born.

Then when his followers came up to him he did what the aged parents bade him do, and came home, his mind disturbed by the sin he had unwittingly committed.

Years rolled by quickly yet the king had no son. Then Rsyasrnga and other pious sages began the rite that might win for the king a son. They hymned him in words of the highest praise, and the Supreme Lord promised that he himself would be born as Dasaratha's son and

would slay the demon Ravana and free the Gods and men from his tyranny.

So, at the end of sacrifice which Dasaratha offered, there arose from the fire a divine form that gave to the king a Golden dish containing a milk-and-rice preparation and the king divided it among his three wives who in due course bore four sons, Rama, Bharata, Lakshmana and Satrughna. They grew up, were trained to all royal virtues and knit together in brotherly love, cherished by the subjects and loved by their father.

Once upon a time, sage Visvamithra came to Dasaratha and begged of him Rama for the protection of his sacrifice from the Raksasas who were putting obstacles to it. Dasaratha accepted his proposal, sent Rama and Lakshmana with the sage. There in the heritage, Rama killed Tadaka, the demoness who was a terror to the peace-loving inmates. Rama also killed Marica, son of Tadaka together with a demon called Subahu.

Visvamitra was pleased with the performance of two brothers. Meanwhile Janaka, King of Mithila, made preparations for a sacrifice and invited the sage who accepted his invitation and reached Mithila along with the two brothers.

There, after the performance of sacrifice Rama strung the bow of Lord Siva and broke it. Janaka was delighted and he gave him his daughter Sita in marriage. Rama's brother Lakshmana married Urmila, who was the sister of Sita. Rama's two brother –Bharata and Satrughna married Mandavi and Srutakirti who were the daughters of Janka's brother.

Then, there appeared Parasurama, son of Jamadagni who was in rage because his Lord's bow was broken by Rama. Parasurama challenged Rama to put his string to his bow, apply an arrow and draw it. Rama accepted the challenge and drew that accordingly. Thus Rama subdued the pride of Parasurama and Parasurama retired from life.

### *IV Asvasa (Chapter) Containing Cantos (Sargas) XII to XV*

Prince Rama enjoyed his conjugal life for a pretty long time. The king Dasaratha who had attained old age wanted to install Rama as the crown prince to which his queen kaikeyi objected. By virtue of two boons which she had earned by her service to her lord Dasaratha she asked two boons—by one to send Rama into exile for fourteen years and by another to install her own son Bharata as the crown prince. Lest his father should fall from truthfulness. Rama accepted proposal, went to the forest together with Sita and Laksmana. Dasaratha being dead due to grief, Bharata's attempt to persuade Rama to return and resume Royal prowers went in vain.

Equally fruitless were the efforts made by Surpanaka to woo Rama. Rama wandered from forest to forest till he reached Dandaka forest which was a strong hold of Raksasas in those days. In order to avenge the insult offered to Surpanaka, Ravana carried away Sita by deceit to his capital Lanka. Having confirmed his suspicious about Ravana through the dying declaration of the vulture chief Jatayu. Rama proceeded to Lanka. On the way he befriended Sugriva the monkey chief by killing Vali, king of Kiskindha. Later on, he killed Kumbhakarna, Meghanada and Ravana and installed Vibhisana in the kingdom of Lanka.

Rama returned to Ayodhya, after completing the exile, along with Sita, Laksmana, Sugriva, Vibhisana and others.

Rama underwent coronation and reigned happily from the throne of Ayodhya over his ancestral kingdom. However, he abandoned Sita because of scandal that she had lived in Lanka with the Raksasa king Ravana. Sita passed her days of exile in the hermitage of Valmiki.

Satrughna killed Lavana who often put obstacles to the sacrifices in the hermitage of Valmiki. Satrughna knew about the birth of Kusa and Lava there but he did not inform Rama about the same. Rama killed Sambuka of low caste who was practicing penance, contrary to the dictates of his Dharma. By this act Rama revived the deceased

child of Brahmana to life and was hailed as the saviour of Varnasrama Dharma. Valmiki composed Ramayana which he taught Kusa and Lava to sing. Rama performed a sacrifice and invited Valmiki. Rama was delighted to see his sons in the ascetic garb singing Ramayana. He was inclined to accept Sita if she could convince people of her chastity. Sita got ready to prove her chastity. She invoked the mother earth and requested her to hide her in her womb, if she was faithful to her husband. Immediately there was a charm in the earth. The mother earth appeared in human form, placed Sita on her lap and took her to the nether region. Rama was sad but he poured his affection for Sita in her two sons. Then Kala come to inform Rama that his day of departure was near. Soon after, Rama met a watery grave at the appointed hour.

***V Asvasa (Chapter) Containing Cantos (Sargas) XVI to XVIII***

The presiding deity of the city of Ayodhya informed Kusa, the prince of Kusavati about the dilapidated stage of Ayodhya the capital of Iksvaku kings. Kusa ordered for the immediate transfer of his capital from Kusavati to Ayodhya. Thereafter, Kusa subdued Kumuda and married Kumudvati, a naga princess.

This chapter records the genealogy of princes of the house of Iksvaku from king Nisadha, son of Atithi onwards. Though the Kalidasa's Raghuvamsa contains nineteen cantos, the present work 'Raghuvamsamu' of Baccali Veera Venkana Kavi is composed in eighteen cantos.

# రఘువంశము

విషయసూచిక


| క్ర.సం | | పుట |
|---|---|---|
| 1. | అముద్రిత రఘువంశ పరిష్కరణ | 1 - 448 |
| 2. | అవతారిక | 1 - 29 |
| 3. | ప్రథమాశ్వాసము | 30 - 90 |
| 4. | ద్వితీయాశ్వాసము | 91 - 181 |
| 5. | తృతీయాశ్వాసము | 182 - 286 |
| 6. | చతుర్థాశ్వాసము | 287 - 389 |
| 7. | పంచమాశ్వాసము | 390 - 448 |

# పీఠిక

## బచ్చలి వీరవెంకన కవి-కాలం-దేశం

**అవతారిక:** ఆదికవి నన్నయతో ప్రారంభమైన తెలుగు కావ్యావతారిక కాలక్రమేణ నూతనాంశాలను చేర్చుకొని సమగ్రతను సాధించినది. బచ్చలి వీరవెంకనకవి విరచిత రఘువంశమహాప్రబంధావతారిక అన్ని హంగులు సంతరించుకొన్న సమగ్ర అవతారికగా చెప్పవచ్చు.

ఇష్టదేవతాస్తుతిలో ఐదు పద్యాలున్నాయి. తొట్టతొలి పద్యంలో మార్గసహాయుడనేపేరుతో విరించిపురంలోవెలసిన శివునిస్తుతి చేయబడింది. రెండవపద్యంలోమరకతవల్లిఅనేపేరుతో మార్గసహాయుని పత్నియైవెలసిన పార్వతీమాత ప్రస్తుతింపబడినది. మూడవపద్యం విష్ణుస్తుతి. నాల్గు, ఐదు పద్యాలు బ్రహ్మ, సరస్వతీ హనుమదాదుల స్తుతులు.

పూర్వకవీశ్వరస్తుతిలో మహాభారతకర్తయైనవ్యాసుని, కాళిదాసాది కవులను, తెలుగు కవిత్రయాన్ని స్తుతి చేయబడింది. కుకవినింద, కాకవి తిరస్కృతి బహుచమత్కారంగా నిర్వహింపబడింది.

కృతిపోషక ప్రశంసలో, కర్ణాటరాజ్యరమావిభుడైన భాకర్ అలీఖాన్ బహుధాప్రశంసింపబడినాడు. ఈ రాజు, బచ్చలి వీరవెంకనను ఒకసారి పిలువనంపగా, నెల్లూరుసీమనుండి కర్ణాటకకువెళ్ళిన వీరవెంకన, అక్కడ అనేక రాజకార్యాలలో నియుక్తుడై తిరిగి నెల్లూరుకు-వచ్చేటప్పుడు, దారిలో విరించిపురాన్ని చేరి, అక్కడి మరకతవల్లీ సమేత మార్గసహాయేశ్వరుని దర్శించుకొని, ఆరోజురాత్రి నిద్రిస్తుండగా నాల్గవ జాములో కవికి స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో కవికి మరకతవల్లీ సహితుడైన మార్గసహాయేశ్వరుడు సాక్షాత్కరించి-

వీరవెంకప్రధాన! కవిత్వ కల్ప
నావధానంబు నీయంద యులరుగాన,
కృతి వినిర్మించి మాకు యంకితముగాగ
జేయుము, శుభంబు నీకు సుస్థిరతఁగాంచు!

(అవతారిక - ప.15)

ఆవిధంగా కృతివినిర్మించి మాకు అంకితంచేశావంటే, నేను, మరకతవల్లితో, కుమారస్వామి ప్రభృతులతో విరించిపురంలో ఎలా వెలిశావో, అలా, నీ యేలుబడిలోని మారెళ్లసంస్థానంలో వచ్చి నిలుస్తాము అన్నాడు.

అప్పుడు సంతోషంపట్టలేక, కవి వీరవెంకన సంస్కృతంలో ఒక సీసపద్యం, తెలుగులో ఒక సీసపద్యం ఆశువుగా "అంబుధి నిషంగ! మార్గ సహాయలింగ!" అనే మకుటంతో స్తుతించాడు.

ఆ స్తుతికి తన్మయుడైన శివుడిలాచెప్పాడు. "- 'రఘువంశ' నామకృతి కేవలహృద్యతగాంచు గావునం దెనుఁగొనరించి మా కొసఁగి తేనియు నీయెడ వత్సలత్వమున్నినిచ్చెద, నిష్ట సంపదలు నీకగు నంచుఁదిరోహితాంగుఁడై". (అవతారిక, ప-20)

భగవంతుడైనశివుడే కావ్యవస్తువును సైతంసూచించడం కవికి రొట్టెవిరిగి నేతిలోపడినట్లైంది. వెంటనే, ఉదయం కాగా, వీరవెంకన కవి తనతో ప్రయాణమై వచ్చిన "భాసుర బహుళార్థవేదులైన నూరి జనంబుల రావించి" స్వప్నవృత్తాంతము తెల్పగా దానికి వారెంతో సంతోషించి - మారెళ్లసీమా సంస్థాన స్థలకరణీక ప్రభుత్వప్రభా భాససమానుండును, మార్గ సహాయేశ్వర వర ప్రసాదముచే సామ్రాజ్య -వైభవం పొందినవాడును, భాకర్అలీఖాన్ నియోగించిన సకల రాజకార్యాలు సమర్థవంతంగా చక్కబెట్టేవాడును, బచ్చలి కులంలో

పుట్టిన వీరవెంకప్రధానాగ్రగణ్యుని వచ్చిన స్వప్నాన్ని పరిశీలించి ఫలితాలను యిలా విశ్లేషించి చెప్పారు. లేత వెన్నెలలు కాయడం మరింత కీర్తివిస్తారతకు, స్వామి అర్ధాంగితో రావడం విజయలక్ష్మీ ప్రాప్తికి, బసవన్నపై నెక్కిరావడం సకలవిధ ధర్మాచరణానికి, కుమారస్వామి కనబడడం పుత్రపౌత్రాభివృద్ధికి, కృతి వినిర్మింపుమనడం శాస్త్రాదిక ఋణవాసనావిశేషానికి, చల్లని చూపులతో చూడడం అభ్యుదయ పరంపరాభివృద్ధికి సూచకమని చెబుతూ ఆ విద్వజ్జనులే సందర్భో-చితంగా కవి వంశవృక్షాన్ని విపులంగా ప్రస్తావించారు. ఆ తర్వాత చివరగా మార్గసహాయేశ్వరునికి అంకితాంక పద్యాలైన షష్ఠ్యంతాలు ఐదు కందపద్యాలతో అవతారిక పరిసమాప్తమైంది. ఈ విధంగా 72 గద్య పద్యాలతో అవతారిక విపులంగా సంతరింపబడింది.

**అవతారికా విశేషాలు-విశ్లేషణ:**

అవతారిక, ఆశ్వాసాంత గద్య(colophon)ను బట్టి కవి జీవిత విశేషాలను క్రోడీకరించుకొందాము.

**కవి:** బచ్చలి వీరవెంకనకవి భారద్వాజగోత్రుడు. ఆపస్తంబసూత్రుడు. తిమ్మరాజపుత్రుడు. తల్లి సీతమ్మ. తమిళనాడులోని దక్షిణఆర్కాట్ జిల్లాలో, వేలూరుకు ఐదు కిలోమీటర్ల దూరంలోగల "విరించిపురం"లో వెలసిన మరకతవల్లీ సమేత మార్గసహాయేశ్వరుడు ఈతని ఇష్టదైవం.

**కావ్యం:** శ్రీకృష్ణదేవరాయలకు శ్రీకాకుళంలో వెలసిన ఆంధ్రమహావిష్ణువు కలలో కనబడి ఆముక్తమాల్యదాప్రబంధం వ్రాయుమని ఆదేశించి-నట్లుగా, ఈ కవి, విరించిపురంలో ఒకరోజు రాత్రి విడిది చేసినప్పుడు మార్గసహాయేశ్వరుడు స్వప్నంలో సాక్షాత్కరించి రఘువంశ మహాప్రబంధం తెలుగులో వ్రాసి తన కంకితం

చేయువలసిందిగా ఆదేశించాడు. కవి 'ధన్యోస్మి' అనుకొని, అలాగే సంస్కృత రఘువంశాన్ని ఆంధ్రీకరించి ఆస్వామికే అంకితం చేశాడు.


**వంశం:** వీరవెంకనగారిది బచ్చలి వంశం. ఈ వంశమూల పురుషుడు కొండ్రాజు లేక కొండనామాత్యుడు. ఇతనికి నాల్గవ పురుషాంతరంలో వీరవెంకన జన్మించాడు. 'బ్రహ్మసంతతి వతంసంబు' 'అమాత్యమౌళి', 'ప్రధానిశేఖరుడు' అని ఈయన పేర్కొనబడి యుండడంచేత ఈయన నియోగి బ్రాహ్మణుడని స్పష్టమౌతున్నది. కవి తన వంశవృక్షాన్ని (Geneology) విపులంగా అవతారికలో 24వ పద్యం నుండి 65వ పద్యం వరకు అంటే 42 గద్య పద్యాలలో వివరించియున్నాడు. కవి భార్యపేరు కామాక్షమ్మ. వీరికిద్దరు కుమారులు. వెంకటనరసు, సుబ్బరాయుడు.

**దేశం:** తానూ, తన పూర్వీకులూ మారెళ్ల సీమా సంస్థాన స్థలకరణీకులుగా కవి అవతారికలో చెప్పికొన్నాడు. 'సీమ' అనేదొక ప్రాంతీయవిభాగం. 'సంస్థాన'మనేదొక రెవిన్యూఫిర్కా. 'స్థలకరణీకులు' వంశపారంపర్యంగా వచ్చే గ్రామకరణాలు. బచ్చలి వీరవెంకన వ్రాసిన రఘువంశమహాప్రబంధం తాళపత్రప్రతి నెల్లూరుజిల్లాలోని వెంకటగిరిలో లభించింది. లభ్యస్థానాన్ని బట్టి (find spot) పరిశీలించగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి తాలూకాలో మారెళ్లగ్రామముంది.

**చరిత్ర:** విజయనగర సామ్రాజ్యం ఆరవీటి రాజులతో పతనమైన తర్వాత క్రీ.శ.1628 నుండి 1678 వరకు అర్ధశతాబ్దం గోల్కొండ నవాబులు నెల్లూరుజిల్లాపై అధికారం సంపాదించారు. మహారాష్ట్రరాజైన శివాజీ, ఆయన కుమారుడైన శంభాజీ ప్రయత్నాలు విఫలంకాగా, కర్ణాటక దేశమంతా మొగలులహస్తగతమైంది. మొగలులు ఆర్కాటురాష్ట్రాన్ని ఏర్పరచారు. నెల్లూరు, ఆర్కాటురాష్ట్రంలో ఒక భాగమైంది.

**కాలం:** కర్ణాటక రాష్ట్రానికి ఆర్కాటునవాబు రాజప్రతినిధిగా 'భాకర్-అలీఖాన్' పరిపాలించేవాడు. దీనిచేత ఈతని యేలుబడిలో క్రీ.శ.1678 - 1700 ప్రాంతాలలో బచ్చలి వంశస్థులు నెల్లూరుజిల్లా, ఉదయగిరి తాలూకాలోని 'మారెళ్ల సీమాసంస్థాన స్థలకరణీకులు'గా ఉండేవారని స్పష్టమౌతున్నది. 'కర్ణాటక రాజ్యరమావిభుడై'న భాకరలీఖాన్ ప్రశంస రఘువంశ కావ్యావతారికలో కవి చాలా గొప్పగా చేసి ఉన్నాడు. ఈ చారిత్రక నేపథ్య దృష్ట్యా బచ్చలి వీరవెంకన కవి క్రీ.శ. 1650 - 1750 మధ్యకాలంలో జీవించియున్నట్లు ఖచ్చితంగా చెప్పవచ్చు. ఈ అజ్ఞాత కవిని గురించి గాని, ఈతని రఘువంశాన్ని గురించిగాని, తెలుగు సాహిత్యచరిత్రలలో యెక్కడా నామమాత్రపు ప్రస్తావన కూడా లేకపోవడం వల్ల ఈ కవి పుట్టుపూర్వోత్తరాలు, దేశకాలాదులు కొత్తగా పరిశోధించి, పరిశోధనాంశాలను పొందుపరచడమైనది.

**కవి వంశవృక్షం:** బచ్చలివీరవెంకన కవి వంశవృక్షాన్ని రఘువంశకావ్యావతారికను బట్టి నిర్మింపబడినది.


కొండ్రాజు (వంశమూలపురుషుడు)
రాగనామాత్యుడు(భార్య - సమ్మతిమ్మ)
శ్రీపతిరాజు
బచ్చలి వెంకటాద్రి (భార్య - రంగమ్మ)
చినరాగన (భార్యలు: ముత్తమ్మ, రంగమ్మ.)
కొండమంత్రి
కొండప్ప
(భార్య:వీరమ్మ)
తిరువెంగళప్ప
(భార్య:పేరమ్మ)
పెద్దిరాజు
తిమ్మరాజు
(భార్య:సీతమ్మ)
రాగప్రధాని
రామభద్రుడు
(భార్య:భద్ర)
బాపిరాజు
మార్కొండామాత్యుడు,
వెలిగొండామాత్యుడు
(భార్యలు:వెంకమ, వెంకటలక్ష్మి)
సుబ్బనామాత్యుడు,వెంకటనరసు
వెలుగొండామాత్యుడు(వినుకొండామాత్యుడు)
బచ్చలివీరవెంకన కవి(ప్రస్తుతకావ్య కర్త)
భార్యలు: వెంకమ,
అచ్చమ
1.వెంకటాచలము
2. సీతారాముడు
తిమ్మామాత్యుడు
భార్య: కామాక్షమ్మ
వెంకటనరసు
సుబ్బరాయుడు

## అముద్రిత రఘువంశం -
## తాళపత్ర గ్రంథ పరిష్కరణ విధానం

### పరిష్కరణ - నిర్వచనం:

గ్రంథ పరిష్కరణ మంటే ఒక అముద్రిత తాళపత్రప్రతిని దాని ప్రత్యంతరాలతో (transmitted copies) పోల్చి, సుపాఠాలను నిర్ణయిస్తూ, అపపాఠాలను పరిహరిస్తూ, అర్థవంతమైన యితర పాఠాలను పాఠాంతరాలుగా అధస్సూచికలో పొందుపరుస్తూ, అవసరమైన చోట్ల పాఠనిర్ణయ విషయమై తగు వివరణలను సమకూర్చుతూ తయారు చేయబడిన పఠనయోగ్యమైన శుద్ధప్రతి. దీనినే ఆంగ్లంలో Critical Edition అంటారు.

ఒక అముద్రిత గ్రంథ పరిష్కరణ యొక్క ప్రధానధ్యేయ-మేమంటే, ఆ గ్రంథకర్తయైన కవి హృదయానికి దగ్గరగా పరిష్కృత ప్రతిని తీసుకు రాగలగడం. అప్పుడే పరిష్కర్త పరిశ్రమ ఫలించినట్లు.

కవి స్వయంగా స్వహస్తంతో వ్రాసిన తాళపత్రప్రతి మనకు లభించడం చాలా అరుదు. దీన్ని autograph అంటారు. నేడు మనకు దొరికే ప్రతులన్నీ పరంపరాగతమైన తాళపత్రప్రతులే (transmitted copies). ఇవి తాళపత్రాలమీదనే వ్రాయబడివుండవచ్చు లేదా కాగితం మీద వ్రాయబడిన ప్రతులు కావచ్చు. ఒక గ్రంథానికి సంబంధించిన యిటువంటి ప్రతులు వివిధ గ్రంథాలయాలలోనివి, వివిధ వ్యక్తుల వద్ద గలవి - అన్నీ క్రోడీకరించి, వాటిలో అవి నకలు వ్రాయబడిన కాలం గనుక సూచించివుంటే, కాలక్రమానుసారంగా వాటిని గుర్తించి, ప్రాచీన ప్రతిని 'మాతృక' అనీ, నకలుగా వ్రాయబడిన యితర ప్రతులు 'పుత్రిక' లనీ చెప్పవలసి ఉంటుంది.

ఒక పరిష్కృత ప్రతిని తయారు చేయుడానికి మాతృకమైన మూలప్రతితోపాటు కనీసం రెండు ప్రత్యంతరాలు అవసరం. అప్పుడే ఆయా తాళపత్ర ప్రతుల్ని వ్రాయసకాండ్రు (scribes) యెత్తి వ్రాసుకొన్నప్పుడు యేర్పడిన చిన్న పాఠభేదాల (varient readings) కాక, ప్రాచీనమైన మాతృకలో క్రిమిదష్టములు, శిథిలములైన భాగాలను గుర్తించి ఆయా లుప్త భాగాలు (lacunae) పూరించుకోవడానికి వీలవుతుంది. ఈ విధమైన లుప్త భాగ పూరణలు రెండు విధాలుగా లభించవచ్చు. 1. ఒక తాళపత్రప్రతికి ప్రత్యంతరాలు తాళపత్రాలలోనే లభించడం. 2. ఒక తాళపత్రప్రతికి పుత్రికలు కాగితపు ప్రతులుగా లభ్యం కావడం. దీనివలన భిన్న భిన్న కాలాలలో ఒక కవి యొక్క రచనలో ఏర్పడిన విభిన్న పాఠభేదాలను, ప్రక్షిప్తాలను (interpolations), మార్పులు, చేర్పులను (changes and additions) గుర్తించడానికి వీలవుతుంది.

చూచివ్రాయుబడిన నకలు ప్రతి పుత్రిక అవుతుంది తప్ప మాతృక యెన్నటికి కాజాలదు. మనకు దొరికిన తాళపత్ర ప్రతులలో లేఖన కాలాన్ని బట్టి అతి ప్రాచీన ప్రతినే మనం మాతృకగా స్వీకరిస్తున్నాము. అంతేతప్ప, 'మాతృక' అంటే అది కవిచేత స్వయంగా వ్రాయుబడిన ప్రతి అని అర్థం చేసుకోరాదు. ఇలా వేర్వేరు వ్రాయసకాండ్రు వేర్వేరు కాలాలలో ఒక ప్రతిని చూచి మరొకరు నకలు ప్రతులు వ్రాయుడం వల్ల కొన్ని ప్రమాదాలు తటస్థించే అవకాశముంది. అదెట్లంటే, పలు తడవలుగా పునర్లిఖింపబడిన ప్రతులలో మూలగ్రంథ విధేయత్వం (faithfullness to original) క్రమంగా లోపిస్తూపోయి కొత్త కొత్త తప్పులు చేరడం ఎంతైనా సహజం! గ్రంథ పునరుద్ధరణ మంచిదే కాని, నైపుణ్యం, శ్రద్ధలేని నకలు ప్రతుల వల్ల మూల ప్రతి యొక్క

స్థాయి (status of the text) దిగజారుతున్నది. ఇటువంటి పరిస్థితుల్లో గ్రంథం యొక్క విలువను తెలిసిన పరిష్కర్త, తన శక్తి వంచన లేకుండా కృషిచేసి గ్రంథగౌరవానికీ, కవి యొక్క రచనా విధానానికీ, న్యాయం చేకూర్చుతూ గ్రంథం యొక్క స్థాయిని పరిరక్షించవలసివుంది. దీన్నే Restoration of the Original text అంటారు. గ్రంథ స్థాయీ పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా సాగే ఈ పరిష్కరణ కార్యక్రమాన్ని, ఒక క్రమ పద్ధతిలో అమలు పరచి పరిష్కృత ప్రతిని సిద్ధంచేసే విధానాన్నే పరిష్కరణ పద్ధతులంటారు.

ఒక ప్రతిని చూచి మరొక ప్రతి యెత్తి వ్రాయడంలో వ్రాయసకాని (Scribe) లేఖన విధానంలోని వైలక్షణ్యం (Scribal peculiarities) చేత క్రొత్త క్రొత్త పాఠాలు, పాఠాంతరాలు సృష్టింపబడే అవకాశముంది. ఉదాహరణకు నన్నయ మహాభారత అవతారికలోని - 'ప్రసన్న కథా కలితార్థయుక్తి' అనే పాఠం 'ప్రసన్న కథా కవితార్థయుక్తి' అనే పాఠాంతరానికి దారితీసింది. 'లి' అనే అక్షరాన్ని కొందరు 'లి' అని నిలువుగా వ్రాయడంవల్ల దాన్ని 'వి' గా పఠించి పరిష్కర్తలు 'కథాకలిత' అనడానికి బదులుగా 'కథా కవిత'అనే పాఠాంతరాన్ని ప్రతిపాదించినారు. వ్రాయసకాని లేఖన విధానంలోని వైలక్షణ్యమే దీనికి ప్రధాన కారణం.

కాబట్టి, వ్రాయసకాని వ్రాతతో పరిష్కర్త సమగ్ర పరిచయం పొందిన తరువాతనే పరిష్కరణకు పూనుకోవడం మంచిది. సందేహం వచ్చిన చోట్లలో త్వరపడి పాఠనిర్ణయం చేయక, సందేహానికి తావిచ్చే అక్షరాలు వ్రాయసకాని లేఖన విధానంలో వేర్వేరు చోట్ల యెలా వున్నాయో పరిశీలించి, ఆ పిమ్మట పాఠనిర్ణయం చేస్తే అది చక్కని పరిష్కరణగా రాణిస్తుంది.

పై పరిస్థితులకన్నింటికీ భిన్నంగా వేరొక విచిత్ర పరిస్థితి కూడ తటస్థ పడడం ఉంది. అదేమంటే, ప్రత్యంతరాలేవీ లేకుండా ఒక్కగానొక్క ప్రతి లభించడం జరిగి, దాన్ని పరిష్కరింప వలసి రావడం విలక్షణమైన పరిస్థితి. ఒక అముద్రిత గ్రంథానికి ఒక్కటే ప్రతి (Sollitary Manuscript) లభించినప్పుడు పరిష్కర్తపడే అగచాట్లు చెప్పవలసిన పనిలేదు. దొరికిన ఏకైక ప్రతిలోని లుప్తపదాలను, లుప్తపాదాలను, పరిష్కర్తయే శ్రమ తీసుకొని కవి రచనావిధానానికి, పలుకుబడికి దగ్గరగా పూరించి వాటిని చదరపుబ్రాకెట్ల మధ్య ఉంచవలసివుంటుంది. లుప్తభాగాల పూరణ చేయకుండా అరకొరగా కావ్యాన్ని ముద్రిస్తే పాఠకుడికి సంపూర్ణ కావ్యార్థం అవగతం కాకపోవడం అటుంచి, కావ్య పఠనానుభూతి కొరవడి గ్రంథం ముద్రించినా విలువలేకుండాపోతుంది.

ప్రస్తుతం పరిష్కర్తకు నెల్లూరుజిల్లా వెంకటగిరిలో లభించిన బచ్చలి వీరవెంకన కవి విరచిత రఘువంశమహాప్రబంధం ఏకైక తాళపత్రప్రతియే! దీనికి ప్రత్యంతరాలెక్కడా లభ్యం కాకపోవడం మూలాన గత్యంతరం లేకుండా పరిష్కర్త చాలా శ్రమతీసుకుని సాధ్యమైనంత వరకు కవిహృదయానికి దగ్గరగా గ్రంథాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నం చేయడం జరిగింది.

**ప్రస్తుత పరిష్కరణ విధానం:** ఒక అముద్రిత గ్రంథ పరిష్కరణ విధానంలో వచ్చే లేఖన సంప్రదాయద్యోతక రూపాలను ఈనాటి లేఖన విధానానికి తెచ్చి -

1. శాబ్దిక పరిష్కరణ
2. అర్థ పరిష్కరణ
3. ఛందో పరిష్కరణ
4. వ్యాకరణ పరిష్కరణ

5. లుప్త శబ్ద, లుప్తపాద పూరణ

6. అనన్విత భాగాల పునర్వ్యవస్థీకరణ

అనే ఆరేడు పద్ధతుల ద్వారా అముద్రిత రఘువంశం పరిష్కరింప బడింది. ఈ సప్తపదుల్లో శుద్ధప్రతి నిర్మాణం చేయువచ్చు.

**తెలుగు రఘువంశం - తాళపత్రప్రతి వివరాలు**

1. లభ్యస్థానం (Find spot) నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి.

2. తాళపత్రప్రతి తొలి సొంతదారు పేరు (First owner of the Manuscript). రఘువంశం తాళపత్రప్రతి 113వ ఆకులో అంటే నాల్గవ ఆశ్వాసం గద్యభాగం (Colophon) తరువాత, ఒక చిరునామా యిలా వ్రాయబడి ఉంది. "పాలపూడి సుబ్రహ్మణ్యము, వేద సంస్కృత కళాశాల, మూలపేట, నెల్లూరు". ఈ చిరునామా గల వ్యక్తియే ఈ తాళపత్రప్రతికి మొదటి సొంతదారు కావచ్చు.

3. పొడవు, వెడల్పు - 38 సెం.మీ. x 3 సెం.మీ.

4. ఒక పత్రంలోని పంక్తుల సంఖ్య - ఏడు పంక్తులు.

5. ఒక పంక్తిలోని అక్షరాల సంఖ్య - ఎనభై.

6. పత్రానికి రెండువైపులా వ్రాత యున్నదా? - ఉన్నది.

7. ప్రబంధంలోని పత్రాల సంఖ్య: 119

8. ఆశ్వాసక్రమంలో పత్రాల సంఖ్య:

| | |
|---|---|
| 1. ప్రథమాశ్వాసం | - 23 పత్రాలు |
| 2. ద్వితీయాశ్వాసం | - 23 పత్రాలు |
| 3. తృతీయాశ్వాసం | - 35 పత్రాలు |
| 4. చతుర్థాశ్వాసం | - 24 పత్రాలు |
| 5. పంచమాశ్వాసం | - 14 పత్రాలు |
| మొత్తం పత్రాలు: | 119 పత్రాలు |

9. సమగ్రమా? అసమగ్రమా? : అసమగ్రం

ఐదవ ఆశ్వాసం చివర అగ్నివర్ణుని కథ మాత్రం లోపించినది. దానిచే చిట్టచివరి గద్య భాగం (Colophon) లేకపోవడం అటుంచి, తాళపత్రప్రతి వ్రాయసకానిపేరు, లేఖనకాలం తెలియకుండాపోవడం దురదృష్టకరం. గుడ్డిలో మెల్లగా నాల్గవ ఆశ్వాసం చివరలో అంటే 113 ఆకులో తొలిసొంతదారు చిరునామా ఉండడంచేత, ఈ గ్రంథకర్త నెల్లూరువాస్తవ్యుడని స్పష్టమౌతున్నది. లభ్యస్థానం కూడ వెంకటగిరి కావడం దీనికి మరింత ప్రోద్బలకంగా ఉంది.

10. తాళపత్రస్థితి: పఠనయోగ్యమైన స్థితిలో ఉన్నది కాని, ప్రథమాశ్వాసం మొదటి ఆకు, పంచమాశ్వాసంలోని చివరి ఆకులు తునిగిపోయి, క్రిమి దష్టములై ఉండడంచేత, పద్యాలలో లుప్తభాగాలు ఎక్కువగా చోటుచేసికొన్నాయి. వాటిని చాలవుట్టుకు పరిష్కర్త పూరించి చదరపు బ్రాకెట్లమధ్య ఉంచడం జరిగింది.

11. గ్రంథపాతములు (Lacunae):

a) తాళపత్ర ప్రతిలో 14వ సంఖ్యగల ఆకు లుప్తమైపోయినది. దానితో ద్వితీయసర్గలోని 14 శ్లోకాల అనువాదం తెలుగులో రాలేదు.

b) ద్వితీయాశ్వాసంలో ఒక సీసపద్యం లుప్తం

c) పంచమాశ్వాసంలో ఒక చంపకమాల లుప్తం

d) పంచమాశ్వాసం చివరలో అగ్నివర్ణుని వృత్తాంతం లుప్తం. ఇది కాళిదాస రఘువంశంలో 19వ సర్గ, 57 శ్లోకాలు. తెలుగులో కనీసం 40 పద్యాలు లోపించినట్లే చెప్పవచ్చును.

12. దస్తూరి: లేఖకుని దస్తూరి చక్కనిది. పఠనయోగ్యం.

బచ్చలి వీరవెంకనకవి వ్రాసిన తెలుగు రఘువంశమహా ప్రబంధంలో ఐదు ఆశ్వాసాలున్నాయి. గ్రంథాంతంలో వచ్చే ఒక్క అగ్నివర్ణుని వృత్తాంతం ఈ తాళపత్రప్రతిలో నష్టమైపోయింది. కాని, దిలీపుని మొదలు సుదర్శనుని వరకుగల యితివృత్తం పూర్తిగా అనూదితమైనది. అగ్నివర్ణుని వృత్తాంతం 19వ సర్గలో 57 శ్లోకాలున్నాయి. ఇది అనువాదంలో నలభై పద్యాలలో వ్రాసియుండవచ్చు. తెలుగుకావ్యంలోని అవతారికలో 72 పద్యాలున్నాయి. మొత్తం కావ్యంలోని గద్యపద్యాల సంఖ్య 1527. దీనిలోనుండి అవతారిక మినహాయిస్తే 1527 (-) 72 = 1455 గద్యపద్యాలు, కావ్యానువాద గ్రంథం. ఇది అసంపూర్ణం కాబట్టి, అగ్నివర్ణుని కథాభాగం నలభై లేక నలభైఐదు పద్యాలు కలుపుకొంటే - 1455(+) 45 = 1500 గద్యపద్యాలు. బచ్చలి వీరవెంకన రఘువంశమహాప్రబంధంగా సంతరించి వుంటాడని చెప్పవచ్చు.

# రఘువంశము

## ప్రథమాశ్వాసము

### అవతారిక ఇష్టదేవతాస్తుతి - శివస్తుతి

ఉ. శ్రీదవయస్యతాప్రియము చేఁగల ధాత నగంబునందు న
త్యాదృతినుండుభంగిన నయంబు విరించి పురిన్ వసించి బ్ర
హ్మాది సురేశ్వరుల్ బొగడ మార్గసహాయునిఁబేర నా యహి
ర్బుధ్న్యుఁడు కావ్యమార్గమున బాసటయై ననుఁబ్రోచుఁగావుతన్ 1

### పార్వతీ స్తుతి

చం. సురుచిరహారవల్లికలఁజొన్పిన చొక్కపుటాణిముత్యముల్
మురువగుమోము జంద్రురుని మోహమునన్ బెనఁగొన్నచుక్కల
ట్లురుతర వ్యోమకేశుఁడగు నీశుని దాసునిఁజేసియేలు శ్రీ
మరకతవల్లి తల్లి మముమార్గసహాయునిఁ గూడిఁబ్రోవుతన్ 2

### విష్ణు స్తుతి

శా. శ్రీదేవిమృదుపీఠవక్షకలితశ్రీవత్సలక్ష్మ్యర్థుఁడా
హ్లాదస్వాశయమౌనిమండల వచోహ్రీంకారయోంకారముల్
ఆధ్యక్షుండగుహంసరూపి పరబ్రహ్మంబైఁదగుంబొల్చు ప్రా
సాదాభీష్టములిచ్చియేలు ననుకంపాపూర్ణచిత్తంబునన్ 3

## బ్రహ్మస్తుతి

శా. శ్రీనారాయణకంజనాభికి సుమంత్రాధీత భాస్వత్తపో
నానాఖ్యానవసర్గహేతు విధికిన్ నవ్యార్థసంపత్తికిన్
నానావస్తుసమృద్ధియుంబెనుపఁబాల్పడ్డట్టి వాణీసతీ
ప్రాణేశుండు మదిష్టసిద్ధికరుండై వర్తించుఁగాకెప్పుడున్ 4

## సరస్వతీ - తదితర దేవతా స్తుతి

ఉ. చక్కని వాక్ప్రసూనముల సత్కృపఁబ్రోచెడు మంజువాణికిన్
జొక్కియనంతరాయపతి సొంపునిరంతరమున్ గణించెదన్
మిక్కుటమైన భక్తిని సమీరకుమారుని నామతించెదన్
తక్కినదేవతాతతుల తత్పరతన్ గొనియాడిమ్రొక్కెదన్ 5

## వ్యాస స్తుతి

శా. సారోద్ధారము భారతాహ్వయవియత్సింధుగ్రహేశాత్మజా
నీరస్నానముల్ సమస్తజనులన్ నిర్దోషులన్ జేసి పు
ణ్యారూఢాత్ములఁగానొనర్చు మహితోద్యన్మౌని వ్యాసర్షికిన్
పారావారము దాటఁజేయుమతిఁ గైవారంబుఁగావించెదన్ 6

## సంస్కృత కవీశ్వర స్తుతి

తే. విపులసాహిత్యగహనప్రవేశమునకు
నాత్మరచితప్రబంధ భవ్యాయనములు

కల్పనముచేసి లోకోపకారులైన
కాళిదాసాదులకు మోడ్పుకైఘటింతు 7

## తెలుగు కవిత్రయ స్తుతి

ఉ. సంద్రములేడుకౌగిలికి సేర్పగనేర్పగ భూమికాంతని
స్తంద్రతహాళిమై భువనసంకటముల్ దొలగించి బ్రోవ రా
రాజేంద్రులు తెన్గుకబ్బములజేయముగా విరచింపజేయ భా
షేంద్రులు మూడుమూర్తులుగ శోభిల నన్నయతిక్కనాధులై 8

## కుకవినింద, కాకవి తిరస్కృతి

చ. కుకవి పదప్రసిద్ధి సమ కూరుటకైనను సిగ్గులేక, పూ
ర్వకవి కృతంబులారసిన వారు బలెందమవిద్యసొంపు, హా
లిక సభలందు పండితులు లేని యెడన్నొకయోర తిష్ఠవే
సి, కికురత్వముఁజూపు గుణ శూన్యుల మాన్యులు ధాత్రిఁగాకవుల్
9

వ. అని సకల పండితజనంబులకు నమస్కృతి సుకవి పురస్కృతి కుకవి తిరస్కృతులొనరించి యేనొక్క ప్రబంధనిబంధనంబుఁ జేయ సంకల్పించి కృత్యాద్యవస్థాగత హృదయుండనైయున్న యవసరంబున

## కృతిపోషకుఁడు భాకర్ ఆలీఖాన్ ప్రశంస

సీ. తన వీరరాహుత్త దర్పితావహ ప్రౌఢి
విక్రమార్కునకైన వెఱఁగునింప

తనచారుకరముద్ర వనధివేష్టితధరా
జననాయకులకు వి స్ఫూర్తిఁగొలుప
తనభావమద్వైతతత్త్వాభిముఖముగా
గౌరీశ్వరునితోటి కవఁగొనంగ
తనప్రజారంజనా ధర్మమింద్రునిసుధ
ర్మాస్థానికైన విస్మయము నెరప

తే. నిజభుజాందూనిబద్ధ వినిద్ర జలధ
రాభ కర్ణాటరాజ్యేంది రాప్రదత్త
నిఖిల సామంత్తరాజులు నిలిచిఁగొల్వ
జగతిపాలించు యవనరాజ్యమౌళి ! 10

సీ. ఏ వజీరుని హజార మిభకాండ గండస్ర
వద్దాన ధారా నివాస భూమి !
ఏ సాహెబు కటాక్ష మిందిరా సుందరీ
చరణనూపుర ఝణం ఝణరవంబు
ఏ సులతానుఁడుండెడు నిండు కొలువు నా
సారసాప్తుని సాక్షి జరుగుచుండు
ఏ ఖానుని మహాజ్ఞ యితర ఖాన వ్రజోత్త
మశిరస్థలికి శిరోమణుల దీప్తి

తే. ఏ దుసేదారు మధురోక్తు లొప్పుఁజూపు
నైకపక్ష మపూర్వంబు ననుకరించు
నతఁడు శ్రీ భాకరల్లి ఖానాభిధాన
మహిత కర్ణాట రాజ్యరమావిభుండు ! 11

వ. ఆతం డొక్కనాఁడు ధరామండలం బేలుచుండి, తనప్రజాపాలనాది సూనృత చర్యా విధానావధానంబునకున నుగుణ ప్రధాన తిలకం బితండయని, ననుంబిల్వంబంచిన నేనునుం దదాజ్ఞారీతింగతిప యప్రయాణంబులం జనియవ్వీరబల్వీరమేది నీవల్లభ వల్లభు చేత నధీకృతానేక రాజ్యభారుండనైసత్కృతిఁబడసి,మగుడవచ్చునప్పు డంబర విడంబి జాంబూనద ప్రాసాద శోభితంబును, మరక తమణి వినిర్మిత వితర్దికా విరాజిత రథ్యాభిరామంబును, రసాల తాలత క్కోల తమాల రంభా సంభరిత మహితోద్యాన విలాసవిహరణంబు ను, కనత్కనక గోపురాట్టాలక హట్టకుట్టిమాభినంద్యంబుననగు విరంచిపురంబుదరియవచ్చి యనర్గళ ప్రభావ ప్రభావి భావిత మరకతవల్లీ మనోహరుండగు మార్గసహాయేశ్వరుంగాంచువేడ్కంద దుపవనంబున స్నానంబునకుంజని, భక్తి వినయపూర్వకంబుగా సాష్టాంగం బెఱిగి, యారేయి నిదురించునెడ నాలవ జామున.

## కవి స్వప్నవృత్తాంతము

సీ. ముడిచిన లేత కెంజడలలో చిన్ని క్రొ
    న్నెల వంక మొలక వెన్నెలలుఁ గాయ
రహి మించు మంచు గట్టాచ మన్నియఁ గన్న
    కన్నియ సామేనఁ జెన్నుఁజూప
విన్నాణమగు సొంపు వెలిగిబ్బ వారు వ
    మ్ముల మేటి కన్గవ యలరఁజేయ
కనపపుల్గంటఁ గన్గొను కాన్పు మొదలుగాఁ
    గల బిడ్డలిరుఁగెలం కుల నటింప

తే. చలువ వెదఁజల్లు కరుణార సైక వీక్ష
యలర మార్గ సహాయ కా త్యాయనీశుఁ
డింపుఁ దళు కొత్త కలలోన నేగుఁదెంచి
యాత్మ విధమెల్లఁ దెలిపి యిట్లానతిచ్చె 12

తే. వీరవెంక ప్రధాన! కవిత్వ కల్ప
నావధానంబు నీ యంద యలరుఁ గాన
కృతి వినిర్మించి, మాకు యంకితముగాఁగఁ
జేయుము, శుభంబు నీకు సుస్థిరతఁ గాంచు 13

చ. మరకత వల్లి పేరిటియు మారమణీ మణియుం విరించి నా
మరుచిర పట్టణంబును కుమారముఖాఖిల పుత్రవర్గమున్
తరుణశశాంకభూషయు, నుదారతతో నరుదేర, నేను నీ
పురమున వచ్చినిల్చెద, నపూర్వకళాకలనావిలాసినై 14

వ. అనియె నేనునుం బునఃపునఃప్రణామంబులాచరింపుచు నమ్మహా
పురుషునిట్లని వినుతించితి

సీ. సనకాది మునిమనో జలజాతభానవే
ధృత సితభానవే తే నమోస్తు!
విమలాంఘ్రి నీరేజ వినమద్ద్విజౌజసే
దివ్యైకతేజసే తే నమోస్తు!
శైలాధిరాజాత్మజా మనోహారిణే
త్రిపుర సంహారిణే తే నమోస్తు!
దారుకావనమౌని దారాభిలాషిణే
దితిసుతద్వేషిణే తే నమోస్తు!

తే. కామిత విరించిపుర కనత్కనక హర్మ్య
దీన జనతార్తి హరణాయ తే నమోస్తు!
కాయజ విభంగ! ధవళ పుం గవ తురంగ!!
అంబుధి నిషంగ! మార్గస హాయలింగ!! 15

సీ. జడలలో నెలవంక శయమున చిఱుజింక
వాలున మువ్వంక నాలువంక
అరుత పన్నగ కోటి చిరుతవన్నియ శాటి!
పెబ్బవాక వధూటి గిబ్బఘోటి!!
తుంట విల్తుని మూరుకొంటఁ గల్గినతీరు!
వింటితో బుగ్గయ్యె మంటి తేరు!!
వొడలి తెల్లని చొప్పు మెడచుట్టుకొనుకప్పు!
మరుబూది జిగియొప్పు మబ్బుకొప్పు!!

తే. నీకె తగునయ్య !వెనకయ్య నాయనయ్య
ప్రోవఁగదవయ్య! మాయయ్య భూరికృపను
చారుధవళాంగ కరతలాంచ త్కురంగ!
అంబుధి నిషంగ! మార్గ సహాయలింగ! 16

చ. అని వినుతింప నప్పుడు మ హాత్మకుఁడాతఁడు క్రమ్మఱంగబ
ల్కెను 'రఘువంశ' నామకృతి కేవలహృద్యతఁగాంచుఁగావునం
దెనుఁగొనరించి మాకొసఁగి తేనియు నీయెడ వత్సలత్వమున్
నినిచెద, నిష్టసంపదలు నీకగునంచుఁదిరోహితాంగుఁడై 17

చ. అరిగిన యేను మేల్కని యహర్ముఖకృత్యములెల్లఁ దీర్చి, భూ
సుర బహుళార్థ వేదులగు సూరిజనంబులఁగాంచిమ్రొక్క

శ్వరుని కలంగనుంగొనిన చాడ్పుఁ దదాగమకారణంబు త
త్పర మృదూక్తుల విధంబునుఁ దెల్పిన, వారు హృష్టులై. 18

సీ. తనకీర్తి మౌక్తిక ధామవల్లులు
దిశాలలనాకుచాళి నలంకరింప
తన దాన కలితాంబు ధారాప్రవాహంబు
లుదధి సంతతులకు నుబ్బొసంగ
తన ప్రతాప జ్వల ద్దవహుతాశనకీల
కమలాప్తునకు వింత కాంతిఁబెనుప
తన మేదినీ భార ధౌరేయతాశక్తి
విషధ రేశున కాట విడుపొసంగ

తే. నలరె నతివేల కరుణార సాతిసాంద్ర
గంధ గంధిల నిజమనః కమల విమల
కర్ణికాంతరదిష్టిత గ్రావరాజ
కన్యకాజాని వీర వెంకప్రధాని! 19

## బహుళార్థవేదులగు సూరిజనంబుల స్వప్నవిశేషంబులం దెల్పుట

వ. వెండియు,నాఖండల తుండి తుండప్రతీకాశ దోర్దండమండితాఖండ మేదినీమండల మండ నాయత మారెళ్లసీమా సంస్థాన స్థల కరణీక ప్రభుత్వప్రభా భాసమానుండును, భాసమాస మహనీయప్రజ్ఞాన శేషావధీరిత శేషభాషా విభుశేముషీ సారుండును, సారసారవింద చందన కుందమందార మందాకినీ శతార తారావర నీహార హార గిరీశగైర్వాణ వారణాసీ ప్రసిద్ధ స్వచ్ఛకీర్తిచ్ఛలాపరిచ్ఛన్న ముక్తాగ

ళుచ్ఛ సమాచ్ఛాదిత రోదోంతరుండును, తరు తటాక వాపికూప ప్రబంధ ప్రధాన సప్తసంతాన ప్రతిష్ఠాది జగద్విఖ్యాత ఖ్యాతిమార్గుం డును, మార్గసహాయేశ్వర వరప్రసాద ప్రాప్త ప్రదీప్త ఛత్ర చామరాం దోళికా గంధకరి తురంగ రంగద్రాజ్య సామ్రాజ్య వైభవాభి రాముం డును, రామాజన నవీన ప్రసూనబాణుండును, బాణోపమాన ప్రగల్భ పాండితీవచో గుంభనాతి సంరంభాకరుం భాకరల్లీఖానా సంధానిత మహారాజ్యధారుండును, భారద్వాజ పవిత్ర గోత్రారాధ నీయుండును, రాధేయాధిక వితరణ ప్రతిభాతిభాసురుండును, ననవరతాన్న దాన మహాదాన ప్రతోషిత భూసురుండును,బచ్చలి కులపయః పయోధిరాకామృగాంకుండునునగు వీరవెంక ప్రధానా-గ్రగణ్యుండు సామాన్యుండెట్లమ్మహానుభావుండగు నాదిదేవుండు సాక్షాత్కరించుట నితని సుకృతపరిపాకంబని తెలిసి, మొలక వెన్నెలలుఁ గాయుటకు నితోధిక యశోవిశాలతయు, జాయా సమేతుండగుటకు విజయలక్ష్మీ పరీరంభ సంభ్రమ ప్రాప్తియు, గిబ్బయెకిరింత దోచుటకు సంపూర్ణ సకల ధర్మాచరణంబును, షాణ్మాతురాద్యవలోకనంబునకు పుత్రపౌత్రోప లాలనానందంబు నుఁ, గృతి యొనర్పు మనుటకు శాస్త్రాదిక ఋణవాసనా విశేషం బును, చలువ లెదజల్లు చూడ్కు లంజూచుటకు శ్రియః పరంపరా భివృద్ధియుం గలదని కలఁగల తెఱంగెఱుంగంబలికి మఱియునుం బ్రహ్మసంతతి వతంసంబ! యవధరింపమని.

ఉ. వాజిసమాజమధ్యమున వాసవతుంగ తురంగముం బలెం
రాజులలోన పంక్తిరథ రామునికైవడి, వేల్పులందు నీ
రేజ తనూజ చందమున శ్రేష్ఠతరుండయి భాసిలెంభర
ద్వాజ మహర్షి సంయ మి కదంబములోనఁ దపోబలంబునన్ 20

ఉ. ఆజగదేకవంద్య నియమాంచితచారుచరిత్రుఁడౌ భర
ద్వాజుని గోత్రమందు శశి వార్నిధిలో బలె కీర్తిశాలి కొం
డ్రాజు ప్రధాన శేఖరుఁడ నారత గోధన ధాన్య దానవి
భ్రాజితుఁడుద్భవించెనిల బచ్చలి వంశవరాగ్రగణ్యుఁడై 21

సీ. తన కీర్తి దిక్సతీ ధమ్మిల్లముల యందు
మల్లికాదామంబు మాడ్కిఁదనర
తనసూనృతవ్రత ద్రఢిమ హరిశ్చంద్ర
కౌంతేయ భీష్ముల క్షణముఁ దెల్ప
తన వాక్సుధాధార ధారుణీశ్వర సభాస్థ
ల సుపర్వుల నొనర్పు లఘిమఁదనర
తన మహద్ధార్మికత్వము సమస్తామాత్య
గణమునకాచార్య కంబు సేయ

తే. వరలు రఘుసేతు తుహిన పర్వత పిచండ
మండితాఖండ మేదినీ మండలస్థ
పండిత జనప్రకాండ సంభావితుండు
మంత్రి కుల హేళి! కొండనా మాత్యమౌళి! 22

ఉ. ఆ పరమోపకారనిధి కాత్మజులిద్దరుగల్గి రన్వయ
స్థాపకు లర్కసంభవ వ దాన్యులు రాగనమంత్రి మౌళియుం
శ్రీపతిరాజు నాబరగు శిష్టజనామర భూరుహంబు ల
ష్టాపదగోత్రధైర్యులు దృ ఢవ్రతు లబ్ధిగభీరులుత్తముల్ 23

ఉ. శ్రీపతిరాజు చక్రపరి శీలనచాతురియుం గళాకలా
పాపరిమాణ శోభయును నారసి యారసి కాగ్రగణ్యునిన్

రూపరమాకుమారుని ననూన విలాసునిఁ బోలలేక యా
శ్రీపతిరాజు లిద్దఱును సిగ్గువహించిరి నెమ్మనంబులన్ 24

కం. ఘనుఁడగు శ్రీపతిరాజున
కనుపమ తేజోనిధాను లైన కుమారుల్
జనియించి రిరువు రెన్నన్
చినరాగన, కొండమంత్రి శేఖరు లెలమిన్ 25

శా. ఆమంత్రిద్వయమందుఁబొల్చు చినరా గామాత్యుఁడుద్దండతే
జోమార్తాండుడు ముత్తరంగ యనఁగా శోభిల్లు భార్యమణుల్
ప్రేమన్ తన్ను భజింప జాహ్నవియు గౌరీదేవియుం గొల్వఁగా
శ్రీమద్వైభవ ధన్యుఁడై నెగడు నా శ్రీకంతు చందంబునన్ 26

సీ. కొండ్రాజునకు పెద్ద కొడుకు గావున ధైర్య
మహిమ చే మైనాకు మాడ్కిఁదనరి
శ్రీపతికన్నయై సిరినెసంగుటఁజేసి
సిత కీర్తి బలభద్రు గతివహించి
నిరతాన్నదాతయై నెగడు ధన్యుఁడుఁగాన
బలిచక్రవర్తి నా బరిఢవిల్లి
నీతి శాస్త్రములందు నిపుణుఁడై యొప్పుట
సమరగణాచార్యుఁ డనఁదనర్చి

తే. యితఁడు పురుషోత్తముఁడటంచు నెల్ల జనులు
తన చరిత్రంబుఁ గొనియాడ వినుతి కెక్కి
కార్యఖడ్గప్రవీణుఁడా కార విజిత
మన్మథుండైన రాగనా మాత్యమౌళి! 27

చ. అతనికి సమ్మ తిమ్మయను నంబుజలోచనయందునార్యస
మ్మతమహిమాభినంద్య గుణ మాన్యుఁడు వెంకటాద్రి నా
సుతుఁడుదయించిమించె నతి సుందరమూర్తి యనంబ్రసిద్ధుఁడై
యతఁడుశచీపురందరుల యందు జయంతుని లీల ఁదాల్చుచున్ 28

చ. వితరణ కర్ణుఁడర్ణవ గభీరుఁడు బచ్చలి వెంకటాద్రి యా
శ్రితులును బంధువర్గము ధరిత్రిజనించిన కల్పభూరుహం
బితఁడను చుండగా నెగడె నెల్లదిశల్ తనకీర్తి నిండుటం
సితకరి దీధితి వ్రజ విశేషసమాగమమేవగింపుచున్ 29

క. రంగద్విభవుని నతనిన్
రంగకురంగాంక వదన ప్రతిపద మింపూ
రంగ మహత్పతి భక్తి త
రంగంబుల నలరఁజేసె రహి నిల్లాలై 30

ఉ. వారికి నుద్భవించె సుత పంచకమైందవ భావశేఖర
స్ఫార ముఖాబ్జ పంచకము సూటి వహించి సరోజనాభ బా
హారుచి రాయుధావళి క్రియన్ రిపు భీకర రూపమై సుధా
వారధి యందు దేవతరు పంచకముం బలె వర్ణనీయమై 31

సీ. ఉత్తుంగ సంపదాభ్యుదితక ప్రభావజి
తాఖండలుండు కొండప్ప మంత్రి!
వేద శాస్త్ర పురాణ విశదార్థ విజ్ఞాన
సంగతి కుప్ప తిర్వెంగళప్ప!
సంగీత సాహిత్య సర్వంకషుల కెల్ల
పెద్దయై విలసిల్లు పెద్దిరాజు

వాంఛిత ధనధాన్య వర్ధితాతిధి మనః
సమ్మోద నిధిరాజు తిమ్మరాజు

తే. ధారుణి జననుతి యోగ్య ధైర్యమేన
కానితంబినీ జాని రాగప్రధాని!
రంగమావెంకటాద్రివ ర్యాత్మభవులు
వెలసిరేన్గురు తత్తపో ఫలములట్లు! 32

తే. అగ్రజుండైన కొండమంత్ర్యగ్రగణ్య
మౌళికర్థాంగ లక్ష్మి యై మహిఁదనర్చె
వీరమా చంద్రవదన శ్రీవిష్ణుదేవు
బరిణయంబైన యిందిర పగిదిమెఱసి 33

ఉ. ఓరుపు పెంపు చేత, సతతోన్నతవైభవవృద్ధి చేత,
నుర్వీరమలన్ వికారమొ నరించిన వీరమ, వీరమాత నా
ధారుణి రాణ కెక్కె, కుల ధాము రఘుక్షితి సార్వభౌము, నా
వీరుని రామభద్రువలె వీరుని గాంచె ప్రతాప శౌండునిన్ 34

ఉ. భద్రవిలాసుఁడాతఁడు సుభద్రకు భద్రకు సాటియౌ సతిన్
భద్రను పెండ్లియాడి బహుభద్ర ములన్ కరుణాభిదాన శుం
భద్రస రామభద్రజన పాలుఁడునం జెలువొంది దాతృతా
ముద్రవహించె యాచక సమూహదరిద్రత మోదినేశుఁడై 35

చ. అతనికి బాపిరాజుదయమయ్యె విహాయిత రాజరాజు, దీ
ధితి దినరాజు, నిశ్చల ధృతి ప్రతిభాగిరిరాజు, భాగ్యవి

స్తృతి సురరాజు, కాయక విశేష విభారతిరాజు, సద్యశః
సిత రుచిరాజు, రాజగుణ శిష్ట బహుకృతి యోగ్యభాజియై 36

మ. స్థిర భాగ్యుండగు కొండ పార్యనుజుఁడౌ తిర్వెంగళామాత్యుఁడిం
దిరతో సామ్యముఁ గొన్నపేరమ సతిన్ దేవేరిగానేలి యి
ర్వ్వర సన్మిత్రులఁ బుత్రులంగనియె మార్కొండాభిధానున్ సుధీ
వరమౌళిం వెలుగొండ పాఖ్యుని జగ ద్వర్ధ ప్రభావోన్నతిన్ 37

శా. ఆమార్కొండప తమ్ముఁడైన వెలిగొం డామాత్య చంద్రుండు సా
ధ్వీమధ్య ప్రతిపాద్య సద్గుణ లస ద్విఖ్యాతి మత్పాఖ్యలన్
భామాముఖ్యుల వెంకలక్ష్మలనఁగాఁ బ్రద్యోత మానాఖ్యలన్
ప్రేమల్ మీర వరించి కాంచె సుతులన్ శ్రీమంతులన్‌శాంతులన్ 38

క. సరసున్ వెంకమ, వెంకట
నరసుంగనె, లక్ష్మి సుబ్బ నామాత్యమణిన్
యిరువురు వెలుగొండాఖ్యుల
మరియును పెక్కంద్రఁగంచె మహిత స్ఫూర్తిన్ 39

వ. వారలలోన

సీ. అన్నదానాసక్తి యంబరీషునిఁ బోలి
రసికత్వమున రాజ రాజుఁబోలి
వితరణంబున సూర్యసుత రత్నముంబోలి
రాజసంబున సుర రాజుఁ బోలి
గాంభీర్యమున సరి త్కామినీ విభుఁ బోలి
అతులిత ధృతి కన కాద్రిఁ బోలి

సౌందర్యలక్ష్మిచే శంబరారినిఁ బోలి
సత్యంబు చే హరిశ్చంద్రుఁ బోలి

తే. అలరె నాసేతు కాశీపురాంతరాళ
మండలేశ్వర గణనీయ కుండలీంద్ర
వాక్ప్రమత్కృతి సత్కృతి వ్యాప్తభవ్య
నవ్యయశుఁడైన వెంకట నరసమంత్రి! 40

ఉ. అన్నలు తమ్ములైదుగురి యందును నెన్ననితండె కీర్తి సం
పన్నుఁడనంగ బేరిమియు పాండితియున్ సిరిరాజసంబు వి
ద్వన్నుత సాధువర్తనము దానము, ధర్మ నిబద్ధ బుద్ధియున్
వన్నియ కెక్కగా నెగడె వాసవ తుల్యుఁడు తిమ్మరాజిలన్ 41

సీ. ఎవ్వని దాతృత్వ మిన పుత్ర హరిమిత్ర
తటినీ కళత్రుల నటమటించు
నెవ్వని సత్కీర్తి హిమధామ బలరామ
విశ్వసృడ్భామల విధముఁ దాల్చు
నెవ్వని తేజస్సు ఋభురాజ రారాజు
రాజరాజులకు విభ్రాంతియొసఁగు
నెవ్వని రాజసం బిందిరాధర చంద్ర
శేఖక వాగ్వర శ్రీవహించు

తే. నతఁడు నిత్యాన్నదాన విద్యాన్వితుండు
సకలశాస్త్ర ప్రసంగ విజ్ఞాన శాలి!
సర్వమత సమభావ విశాలభోగ
దేవతారాజు బచ్చలి తిమ్మరాజు! 42

క. ఆ తిమ్మరాజు గేహిని
సీతమ్మ శుభాభిధేయ చెలువువహించెన్
సీతమ్మ రామచంద్రుని
శాతోదరియై మెలంగు చందముఁ దోపన్ 43

సీ. పతిభక్తిచే నరుంధతిఁబోలి యే యింతి
యతి ప్రవిత్ర చరిత్రయై తనర్చె
అర్థి బాంధవ పోషణాసక్తి నేతన్వి
యన్నపూర్ణకు నుద్ది యై చెలంగె
అనుదిన వర్ధమా నైశ్వర్యమున నేల
తాంగి యిందిర సాటి నధిగమించె
మంజులాలాప సంపద నే విశాలాక్షి
పరమేష్ఠికోమలి తెఱఁగుఁదాల్చె

తే. ననుచు ననుగులు నెయ్యులు నార్యజనులు
తనదు పేరిమి వేయినోళ్ల వినుతి సేయ
నెమ్మిఁబొలుపొంది బచ్చలి తిమ్మరాజు
సీతయతిపూత రాఘవు సీతరీతి 44

శా. ఆ సీతాసతి యందు తిమ్మసచివుం డాభోగ ధర్మైకతన్
భ్యాసౌత్సుక్య మనోవిలాసు వెలుగొండామాత్యునిం బుణ్యాచ
ర్యాసంపన్నుని వీరవెంక సచివేంద్రా! నిన్నునుంగాంచె, ల
క్ష్మీసారస్వతకీర్తి వైఖరులు నీ చేఁగాదె దీపించుటల్ 45

చ. అరుణ సమానతేజు భవ దగ్రజు సత్యవచోవిచారునిన్
గురుకృత నీతిశాస్త్ర గుణ కోవిదునిన్ వెలుగొండ మంత్రినిన్

తరమె నుతింప తద్వితర ణంబు తిరస్కరణంబొనర్చుభా
స్కర సుతు చర్మదాతయని సారెకు నెమ్మది నీసడింపుచున్ 46

సీ. తన వితీర్ణ మవిక ర్తన తనూసంభవ
శిబి దధిచ్యాదుల చెలువుఁజూప
తనరూపు మీనకే తన జయంత వసంత
నలకూబరుల పోల్కి నవఘళింప
తన పరభక్తి శాం తనవ పరాశర
వ్యాస, వాల్మీకుల నీసడింప
తన సత్య వాక్ప్రవర్తనము హరిశ్చంద్ర
రామచంద్రుల వచస్థేమ మరయ

తే. నలరె శ్రీగంధతుహిన గీ ర్యంతరాళ
సకల భూగోళ దండనా యకవతంస
సరస దాస్థానపండిత శ్లాఘనీయ
పాండుర యశోధనుండు వెలు గొండమంత్రి 47

చ. విమల చరిత్ర లాతనికి వెంకమ, అచ్చమనామ సుందరుల్
ప్రమథనియంతకున్ సతియు పార్వతియుం బలె ధర్మపత్నులై
సమధిక భక్తితోడ నుప చార పరంపర లిచ్చుచున్మహా
ప్రమద సమేతుఁ జేసి రభి రామ జగన్నుత పుత్రలబ్ధిచేన్ 48

మ. తరుణార్కాభుఁడు వెంకటాచలము సీతారాముడుంగల్గిర
త్తరళాక్షీమణులందు వెంకమకు నుద్యత్కీ ర్తి సంపత్తి చే

బరగెన్ లచ్చమయందుఁ గల్గి విపుల ప్రజ్ఞాభిరాముండు శౌ
ర్యరమాశ్లిష్ట భుజా భుజంగముఁడు తిమ్మామాత్యుఁడూర్జ స్వియై
49

క. ఆ ముప్వురిలో సుజన
గ్రామణియై ధాత్రియేలె ఘనకీర్తి సుధా
ధాముఁడు సీతారాముఁడు
రాముఁడితండనుచుఁ బ్రజలు రంజిలుచుండన్ 50

శా. సీతారాముని కీర్తిచంద్రికలు దిక్సీమంతినీ కుంతల
వ్రాతామ్రేడిత వేష్టనా కలిత సౌరక్ష్మారుహ ప్రక్చ, ము
ద్భూత శ్రీల హసించుటే మరిది తద్భూమీ జనస్తుత్య దో
స్ఫీతంబైన విహాయితంబు తదంగ శ్రేణిన్ని కారింపఁగన్ 51

క. ఆ పుత్ర త్రితయముఁ దన
కాపూర్ణ శుభ ప్రసిద్ధు లాపాదింపన్
దీపించిన లక్ష్మపతి
రూపుఁడు వెలుగొండమంత్రి రుచిజిత రవియై 52

తే. ఆతని తమ్ముఁడవై నని యప్రమేయ
మేదినీ రక్షణార్థ స మిద్ధరూప
భాగ్రమావల్లభ పర భవ్య తేజ
మభినుతి వహించె.వీరవెంకార్యవర్య 53

మ. సరసంబైన భవత్సపర్యకు మదిన్ సంతోషముంజెంది తా
కరమానందముతో విరించిపురితో క్రీడాగతిన్ వచ్చి సు

స్థిరుఁడై మార్గసహాయదేవుఁడు వసించెన్నీ పురంబందెమం
దిరదేశంబున వీరవెంకనమణీ! దీనార్థి చింతామణీ! 54

సీ. అన్నపూర్ణాదేవి యవతారమెత్తెనో
అన్నార్థి జనముల నాదరింప
ధరఁబుట్టెనో యరుంధతి సర్వసతులకు
పరమ పాతివ్రత్య ఫణితి గఱప
జనంబునందెనో సర్వమంగళ పండి
తులకెల్ల సర్వమంగళము లొసఁగ
నుదయించెనో లక్ష్మి యుర్విపై ధాత్రీ సు
పర్వుల యిండ్ల సంపదలు నింప

తే. కేవల వధూటులకు నిట్టి ఠేవ గలదె?
యనుచు లోకులు సతతంబు నభినుతింపఁ
దనరె కామాక్షమా సుధా ధామ వదన
నీకు భార్యా వతంసమై నెగడు కతన 55

క. వరఫలము చెఱుకుఁ జెందిన
కరణింగడు వన్నెఁగూర్చె కామాక్షమ్మా
సురుచిర పుణ్యచరిత్రము
హరినిభునకు వీరవెంకనార్యా! నీకున్ 56

క. నీనందను లభినందిత
దైనందిన దాన వారిధారా ధనదుల్
ధీనిధి వెంకటనర్సు ప్ర
ధానగ్రణీ సుబ్బరాయ ధన్యుండనఁగన్ 57

సీ. జననీజనక పూర్వ జన్మ సంపాదిత
బహుళ వ్రతంబుల ఫలమితండు
విప్రవిద్వత్సంఘ విస్తార విశ్రుత
శ్లాఘనీయా దృష్ట రేఖ యితఁడు
మార్గణప్రకర సమార్జిత సంభవాం
తర భూరి పుణ్యసందర్భమితఁడు
సకల ప్రజాసౌఖ్య సంధాన చాతురీ
రమణీయతర భాగ్యరాశి యితఁడు

తే. మంత్రి మాత్రుండె దుర్మంత్రి మండలేశ
మండిత శిరస్థలీ నూత్నమకుటరత్న
బింబితాత్మీయ మృదు చరణాంబుజుండు
నయ దివిజమంత్రి వెంకట నర్స మంత్రి! 58

క. శతమఖున కుపేంద్రుని గతి
నతులిత వాత్సల్య మెసఁగ నగ్రజు పనుపున్
జతనంబు మెఱయఁ జేయుచు
నుతికెక్కె సుబ్బరావనూన ప్రతిభన్ 59

సీ. సురసుందరీ పయోధర మంజరీ తార
హారవల్లికలతో నసఁగి పెనఁగి
గంగాతరంగిణీ కలిత.వీచీజాల
డోలాంతరముల నుయ్యాలలూగి
లలిత మానస సరః కలహంస కామినీ
బాలికావళులతోఁ గేళి సలిపి

కైలాసశిఖరి శిఖాకందర స్ఫుర
శ్చంద్రశాలాస్థలుల్ సంచరించి

తే. కలశపాథోధి మీది మీగడలు ద్రొక్కి
కమల జాండ కటాహంబు గడచి నడచె
వీరవెంకార్య! యుష్మత్కుమార తిలక
సుబ్బరాయ మహారాయ శుభ్రకీర్తి 60

వ. ఈదృగ్విధ వంశావతంసంబవగు నీవు మార్గసహాయాంకితంబుగా
కృతివినిర్మింపుటలో కొత్తరం బనినం బ్రహర్షింపుచు

## షష్ఠ్యంతములు

క. కనకాచల కోదండున
కనుకంపారక్షితాఖిలాజాండునకున్
వనజారి శిఖండునకున్
మనసిజ చైతన్య తిమిర మార్తాండునకున్ 61

క. హాలాహలకంఠునకున్
హేలతికాస్తోమ లుంఠనోత్కంఠునకున్
లాలిత వైకుంఠన క
న్యాలఘుదోర్గర్వ శిక్షనాకంఠునకున్ 62

క. తోయధి తూణీరునకున్
మాయాదూరునకు మౌనిమండల హృదయ

ధ్యేయ సమిద్ధాచారున
కాయత వర తత్త్వలక్షణీకారునకున్ 63

క. తాండవకేళిలోలున
కండజవరహానాజ హరి ముఖ దివిష
న్మండల పరిపాలునకున్
మండిత వైశ్వానరాక్షి మద్బాలునకున్ 64

క. స్వర్గాధిప కృతనుతి వా
గ్వర్గునకున్ విరంచిపుర నివాసునకు లస
ద్భార్గవ సేవావశునకు
మార్గసహాయేశునకు సుమాధీశునకున్ 65

వ. సమర్పితంబుగా నాయొనర్పంబూనిన కృతికి నుపక్రమ ప్రకారం బెట్టిదనిన

# ప్రథమాశ్వాసము

క. వాగర్థంబులవలె సం
యోగముఁ గలవారు, భువములకు బితరులన్
వాగర్థ జ్ఞానమునకు
నై గౌరిహరుల వందన మొనరించి భజింతిన్ 1

చ. రవిభవ వంశమెక్కడ! తరంగిత తన్మహిమ ప్రశంస క
ల్పవిషయ మామకీన మతి లక్షణమెక్కడ! యేను దీనికిం
దివురుట యెల్లనుం దలఁచి తే నుడుపంబున దీర్ఘదుస్తరా
ర్ణవతరణంబు సేతకు మనంబు నిగుడ్చుటఁగాదె యారయన్ 2

చ. అపటు కవీశ్వరుండు యశ మార్జన సేయుట కాసఁజేసి తా
నపుఁ డపహాస్యతంబోరయు నాకృతి నున్నతుఁడైన వాని య
ట్లుపగత లోభశీలుఁడయి యొయ్యన యందని మానిపంటికిన్
చపలత నిక్కినిక్కి చెయి సాపెడు వామనదేహి కైవడిన్ 3

చ. అయినను పూర్వసూరి జనులందఱుఁ జేసిన మాటవాకిలిన్
గయికొని సొంపునింపెడు వికర్తన వంశకథాభివర్ణనో
చ్ఛ్రియగతి నాకు నయ్యెడని సన్నపు సూది మొగంబు చేత, ము
న్నయిన సురత్నరంధ్రముల యందు ప్రవేశము తాటికింబలెన్ 4

వ. మఱియు, నిషేకాద్యఖిల సంస్కార సంపన్నులను, ఫలోదయ పర్యంతప్రారంభిత కర్మ కర్తలును, జలధి వలయ వలయిత క్షమా తల పరిపాలకులును, నక్షుద్రరక్షస్సంగపరిశ్రాంత శచికాంత సహా-యార్థ ప్రవర్తిత నాకపర్యంత రథప్రచారులును, యథాశాస్త్రహుతాగ్ని హోత్రులును, వాంఛాపూర్ణాతి సంతుష్టార్థి జనార్చనా పరా-యణులును, నపరాధానుగుణదండనులును, సర్వకాలజాగరూక

స్వభావులును,దుర్వ్యయరహిత సత్పాత్రత్యాగ నిమిత్త సంపాదిత ద్రవిణ ప్రవీణులును,నదంభాచారాతి మితభాషణులును, నర్థసంగ్రహనిరపేక్షాకృత యశోన్మేషకారణ దిగ్విజయేచ్ఛులును, వంశాభివృద్ధి హేతుసంతాన లాభార్థ కామభోగేచ్ఛాగృహీత దారాగృహస్థులును, బాల్యకాలాభ్యస్త సమస్త విద్యాపరంపరులును, యౌవనానుభూతాఖిల విషయభోగులును, వార్ధకాంగీ కృత తపస్వి ప్రచారులును, నాయు రవసాదన సమయ సంపాదిత సాయుజ్య శ్రేయఃప్రాప్తి దీపితులును, నగు రఘువంశరాజులయన్వయ ప్రకారంబు నల్ప వాగ్వైభవుండ నయ్యును, తద్గుణంబులు కర్ణంబుల కమృతప్రాయంబులై ప్రేరేపంజాపల్యంబున, పూర్వకవి ద్వారంబునం బ్రవేశించి, యేనురాఘువాన్వయ విషయ ప్రబంధరచనాభరంబు వహించితి.

క. సత సద్వ్యక్తి పరీక్షా
స్పదులగు విద్వాంసులీప్రబంధము విని తె
ల్పఁదుగుదురు దోషదోషము
ల దహనుఁడు సువర్ణ శుద్ధులుంబలె, గృపతోన్ 5

## కథాప్రారంభము

క. ప్రణవము వేదములకుఁబలె
గణితుఁడు వైవస్వతాఖ్యఁగల మనవు నృపాలా
గ్రణులకు నాద్యుఁడు వెలయును
ప్రణుతింపఁగ నా మనీషి పటలములోనన్ 6

## దిలీప మహారాజ గుణగణ వర్ణనము

క. ఆ మనువు నన్వయంబున
శ్రీమంతుఁడు శుద్ధమతి విశేషుఁడుబుట్టెన్
భూమిశ శశి దిలీపుఁడు
హిముఁడు దుగ్ధాబ్ధిఁబొడము చొప్పున కెనయై 7

వ. అమ్మహీతలాధ్యక్షుండు విశాలవక్షస్థ్సలుండును, వృషస్కంధ బంధురాంశుండును, నిర్జిత సర్జద్రుమార్జవౌన్నత్యుండును, మహా భుజుండును, నిజవ్యాపారాను రూప దేహంబునంబొదలి, మూర్తీభవించిన క్షత్రధర్మసన్నిభస్థితియై చెలంగుచు, నత్యధిక బలంబున సర్వ భూతంబుల నసమతేజోవైభవంబునం దిరస్కరించి,యఖండ ధరిత్రీ మండలం బాక్రమించిన హేమగిరియునుంబోలెందేజరిల్లుచు, నాకారానురూప ప్రజ్ఞయు, ప్రజ్ఞానుగుణశాస్త్ర పరిచితియు, దదనుసార క్రియారంభంబు తోడుత, నారంభయోగ్య ఫలోదయంబునుం గలిగి, యభివాదన పాత్రంబై యమరి, మఱియును.

చ. భయదములున్మనోజ్ఞములు వర్జ్యములున్నగురాఢ్యుణంబులన్
గయికొనియున్న భూవిభుఁడు నాయకుఁడాశ్రిత కోటికింగడుం
బ్రియుఁడు నదర్శనీయ నిజరీతియునయ్యె మహా కబంధసం
చయ వరరత్నజాలయుత సాగర సామ్యము ఁబాదుకొల్పుచున్
8

తే. మనువు దగ్గరనుండి యా మహిపుదాక
రేఖ మాత్రంబు క్షుణ్ణమై వ్రేగు చూపు
పదము ఁగడవక యుండిరి ప్రజలు కుశల
యంత్ర చోదిత రథ నేము లట్లపొదలి 9

తే. ప్రజల యభివృద్ధి కొరకు నప్పార్థివుండు
భాగధేయంబుఁగొనుచుండ ప్రతి సమంబు
వేయు మణుగులు మగుడ నర్పించుకొఱకు
గాదె! భానుండు భూతృణ గ్రాహియగుట 10

తే. దొరతనపు టీవికింత మేదుర బలంబు
బలముఁ గూర్పంగ సాధన ద్వయమెసంగ
ధర్మశాస్త్ర విచార సందర్భమొకటి
విల్లు గుణయోజితంబు గావించు టొకటి 11

చ. సతతము మంత్రగోపనము సల్పుచు గూఢములైన యాకృతిం
గితములుఁగల్గి యొప్పు నృప కేసరియైన దిలీపమేదినీ
పతికి ఫలానుమేయతను ప్రక్రమముల్విలసిల్లె బ్రాక్తనా
తతదృఢ సంస్క్రియాతతి విధంబున సజ్జన వర్ణితంబులై 12

చ. తనువు త్రివర్గసాధనముఁ ద్రాసము లేకయు జాగరూకుఁడై
మనుచు ననాతురత్వము, నగృధ్నక ధర్మముఁ, గూడఁబెట్టువ
ర్ధనమతి గాకయుం ధనపరంపరఁ గూర్చు, నసక్తుఁడయ్యునుం
వినుత మహాసుఖం బనుభవించు దిలీపుఁడు రాజమాత్రుఁడే! 13

ఉ. జ్ఞానమునందు వాఙ్నియమనంబును, శక్తతనందు నోరుపున్
దానమునందు శ్లాఘ్యగతి ధర్మ విపర్యయమున్వహించియున్
మానవనాథు సద్గుణ సమాజము సోదరరీతి సౌఖ్యముం
బూని చెలంగె తద్జ్ఞులను మోదముఁ బొంద గుణాను బంధియై 14

తే. ధర్మరతియును సకల విద్యానిధియును
విషయ వైరాగ్య యుతుఁడునై వెలయ నతని
పెద్దలెల్లను వృద్ధుండు పిన్నవయసు
గలిగి జరలేక యుండెడు కర్మయోగి 15

చ. వినయము, జ్ఞానవృద్ధియు, వివేకముఁగల్గగ శిక్ష సేయుచున్
ధనవసనాదులిచ్చి సతతంబును బ్రోచుచుఁ దండ్రియయ్యెభూ
జనులకతండు తత్ప్రజకు సంభవకారణమాత్ర వృత్తులై
తనరిరి కన్నవారతని దక్షత వర్ణనసేయశక్యమే! 16

చ. స్థితికార కార్థదండనము శిష్టజనస్తుతి పాత్రమైన సం
తతి కొరకాభిజాత్య వని తాసుత వైభవ పాణి పీడనో
న్నతియును నమ్మనుజనాథ శిఖామణి కిన్మనీషికా
యుతతి ధర్మ వృద్ధికొరక య్యెగణింపఁగనర్థకామముల్ 17

చ. ధర వలనన్ ఘనార్థ సము దాయముఁగైకొని యానృపాలుఁడ
ధ్వరములు చేసి యింద్రుని ముదంబునఁ గూర్చునతండువృష్టిచే
నెరపును సస్యవృద్ధి రమణీయతఁ దాల్చెను లోకయుగ్మమి
ద్ధర కతనన్ దిలీప వసుధాపతి రాజ్యము సేయుచుండగన్ 18

తే. అన్యనృపతులు రక్షకుండైన యతని
యశము ననుకరింప లేరైరి నిజము
తస్కరత్వంబు శ్రుతియందు తావుకొనియె
పరధనము వల్న వ్యావృత్త భావమంది 19

క. ఉరగక్షతమ నంగుళి
కరణిం, బ్రియుఁడయ్యు విడువగాఁదగు కుజనుం
డరియయ్యు, సమ్మతుండగు
సరసుఁడు, రోగార్తునకును నాయువు పగదిన్ 20

తే. నిశ్చయము బ్రహ్మ నిర్మించె నృపుని నతనిఁ
బంచభూత సమాధిచే నంచితముగఁ
గానిచో వాని గుణము లేకరణిఁ దనరు
నిలఁబరార్థైక ఫలములై యెల్లవేళ 21

క. పరిఘ లుదధులు దీర్ఘవప్రములు వేల
లై యెసగఁగ దుర్భరమయి తనర్చియున్
యొరుల శాసనమెఱుఁగని యుర్వినాతఁ
డేక పురివలెఁ బాలించు నెల్లవేళ! 22

క. జన్నమునకు దక్షిణవలె
నన్నరపతికి సుదక్షిణాభిధ మగధో
త్పన్నకులాంగన యయ్యెన్
సన్నుత దాక్షిణ్య రూఢ సౌజ్ఞాన్వితయై 23

తే. అతఁడు దృఢచిత్తయైన యయ్యతివ చేత,
లక్ష్మి చేత, వసుంధరానగము చేతఁ,
దనుఁగళత్రాన్వితుని గాఁగ దలఁచు చుండు
నలఘు శుద్ధాంత సంగతి యైనఁ గలిగి 24

మ. అనుకూలాంగనయైన యా తరుణియం దాత్మోద్భవప్రాప్తి వాం
ఛనతండెంతయు నుత్సుకుండగుచు నిష్టంబబ్బుటింకెన్నడో
యనుచుం గాలముఁ బుచ్చుచుండె నభిలాషాఖ్యాలతల్వృద్ధి జెం
దినవీనత్వముఁ జూపుచున్ దినదినో న్మేషంబు వాటింపఁగన్ 25

వ. ఇట్లనేక వర్షంబులు ప్రతీక్షించి పుత్రలాభంబుఁ గానక

క. తనయునిఁ బడయుట కొఱకా
జనపతి తన భుజము మీది జగతీ భారం
బనువుగ సచివులపై నిడి
వనికింజని తపముఁ జేయు వాంఛన్ వేగన్ 26

## సంతాన కాంక్షయై దిలీపుడు భార్యతో వశిష్ఠాశ్రమమునకు వచ్చుట

క. సుతుఁగోరి నియతుఁడై వా
కృతి నర్చితుఁజేసి యతఁడు భార్యాయుతుఁడై
కొతకక చనియెంగురుఁడును
యతిపతియును నౌ వశిష్ఠు నాశ్రమమునకున్ 27

తే. విద్యుదైరావతములు సవృష్టి మేఘ
ముద్భవించిన రీతి సంపూర్ణమమర
ధీర్ఘనిర్ఘోషమగు నొక్క తేరు, వార
లిరువురును నెక్కి చని రింతనెడము లేక 28

వ. ఇవ్విధంబున నమ్మిథునం బేకరథా రూఢంబై పరివారంబాశ్రమ పీడాకరంబని పరిహరించి, పరిమిత పరిజనంబగుచు, దమ తేజో విశేషంబు పరీవృత ప్లుతనావిధంబున మెఱయంబ్రియస్పర్శనం బులును, సర్జతరునిర్యాసగంధిలంబులును, నీషత్కంపిత వనంబు లును, నగు మలయ తరు వలయ భవన పవన కిశోరంబులు సేవింప, శతాంగనేమికా నినాదంబు లంబుద నినదశంకనాలకింపు చుం దలలెత్తి చూచుచు, నీలకంఠంబులచేత శుద్ధ వికృతి భేదంబు లగు రెండు విధంబుల నుచ్చరింపంబడిన షడ్జ సదృశంబులు నభిరామంబులు నగు కేకావిరావంబులు వినుచు, నతని దూరత్య క్త మార్గంబులై యమందానందసందర్భంబునంజేసి స్యందనలగ్న విలోకనంబులు వర్తింపుచు, నేణ మిథునశ్రేణులయందు నన్యోన్యా క్షి సామ్యలక్షణంబు పరీక్షింపుచు, శ్రేణీభూతంబులై యధారస్తంభ రహిత తోరణ స్రగ్విలాసంబు నెఱయింపుచున్నవి. ఓంకారం బనం బరగిన యవ్య క్త మధుర క్రేంకారంబులు గల సారసాఖ్యకుంతావ లోకన ప్రమోదక్రాంత స్వాంతంబులతో నిషదున్నమితవదనారవిం దు లగుచు మనోరథ ప్రాప్తిసూచక శుభనిమిత్తంబగు ననుకూల పవనంబు కతనశతాంగ బద్ధ ఘోటక ఖురఖనితాగ్ర సమేధిత వశు ధావరాంగంబులం బొరయ, నికుంతల వేష్టనోష్ణీషంబులుఁగలిగి తెరువునందమకునతండు సర్వాగ్రహారంబులుగా నిచ్చిన యమిత యూప సోమాభిరామ గ్రామంబులం గాపురంబున్న కాణయాచి సోమయాజి గ్రామణు లొసంగు నర్ఘ్యంబులు నమోఘా శీర్వాదం బులు నడుగడుగునం జేకొనుచు, నిజ నిశ్వాసానుకరణ శీలంబు లును, తరంగసంగత శీతలంబునునైన సరోబృందారవింద పరిణ ళంబు నాఘ్రాణింపుచుఁ దమకుఁబాలుఁ బెరుగు సద్యోఘృతంబు నుందెచ్చి యిచ్చియున్న పెద్దగొల్లలంద్రోవలోని వన్యతరుని కాయంబుల నామధేయంబులడుగుచు మంచుగెడంచిన వెలుంగు

చిత్రాశుభ్రాంశుల యదభ్రప్రభావిభ్రమంబు తెలుంగున ననిర్వాచ్యంబగు తమ రంగు మెఱుంగు లీనంబోవుచుఁ, ద్రోవంగల విశేషంబు లంగనయునుం, దానునుం గనుంగొనుచు, కొన్ని వింతల మ్మత్త కాశినికింజూపి, తెలియఁజెప్పుచు, దర్శనీయ రామణీయ కుండగు నా సౌమ్య సామ్యుండు గడవ నడచిన యయనం బింత దూరంబని యెఱుంగక పోయి పోయి.

చం. ఇతరనృపాల దర్లభ సమిద్ధయశుండు దిలీపుఁడాలితో
నతిగమన శ్రమాకుల రథాశ్వచతుష్కముఁ గల్గి ప్రొద్దు గ్రుం
కుతఱి, తపఃప్రయాసమున కుంగుదురైన వశిష్ఠమౌని ని
ర్మిత మహితాశ్రమస్థల సమీపముఁజేరె ప్రియంబుమీరగన్ 29

సీ. మఘువహ్ని సన్నిభ మౌని సమానీత
ఫలసమిత్కుశభార భాసురంబు
నియమి సీమంతినీ నీవార పోషిత
సంతాన నిభమృగ సంకులంబు
నేకాంత పక్షి విశేష విశ్వాసార్థి
తాపస స్త్రీత్యక్త తరుపృథుకము
తృణ ధాన్యచర్వణ మృగయూధ రోమంబు
సంగతి పర్ణశాలాంగణంబు

తే. శాస్త్రసందేహ వివరణేచ్ఛావనాంత
రాగతానేక యతివరేణ్యావసదము
నగు నరుంధతి ప్రాణనాథాశ్రమంబు
గాంచి హర్షించి యమ్మహీ కాంత హేళి! 30

క. వారింపు హయశ్రమమని
సారథితోఁ దెలియఁజెప్పి స్యందనమున్, మున్
సారధి నేర్పునడించ, యు
దారుండా విభుఁడు పిదపఁదానుం దిగియెన్ 31

వ. ఇట్లరదంబవతరించి గృహిణీ సహితుండై చని యాశ్రమాభ్యంతరం
బు ప్రవేశించి.

## వశిష్ఠాశ్రమములో దిలీపదంపతుల కుశలప్రశ్నాదికములు

క. హోమార్థవహ్ని పశునో
ద్దామ మరుద్ధూత హవ్యతతి గంధలస
ద్ధూమంబులచే నతిథి
స్తోమముఁ బూతంబుఁజేయు శుభకరమూర్తిన్ 32

శా. సాయంకాల నివర్తనార్హనుతని ష్ఠాపూర్తి తర్వాత స్వా
హాయుక్తుండగు వీతిహోత్రుగతి భార్యారుంధతీ దేవి సా
ధ్వీ యోగ్యక్రియతోఁ బిఱింది దెసఁట్రీ తిన్ డాసి కూర్చుండఁగా
స్వాయత్తేజమున న్వెలుంగు నియమి స్వామి న్వశిష్ఠున్ ఘనున్
33

చ. కనుగొను భక్తి నాధరణి కాంతుఁడు, భార్యయుఁదానుఁడాసి య
మ్మునికుల చక్రవర్తి యతి పూజ్యపదాబ్జయుగంబరుంధతీ
వనిత పదద్వయంబు కర వారిరుహంబులఁ బట్టుకొన్న దీ
వనలు గురుండునుం గురుని పత్నియు నిచ్చిరి వారి కుబ్బుగన్
34

వ. తదనంతరంబ

చ. ఋష్యక యాజ్ఞచే నియమితేంద్రియ సభ్యముని వ్రజంబు పౌ
రుష మహితుండు, గోప్తయు, గురు ప్రముఖోదిత శాస్త్ర చక్షుడున్
విషధి సుతాసమాన గృహిణీ సహితుండునునైనయాకుభృ
ద్వృషభముఁ బూజఁజేసె నతిథి ప్రకరోచిత వస్తుసంతతిన్ 35

క. ఆ రాజాశ్రమ మునియగు
భూరమణుని నాతిథేయ పూజాశాంతా
ద్వారోచితశ్రమము నడిగెన్
ధారుణి కుశలంబు నియమి దయ దైవారన్ 36

## దిలీపుడు కులగురువుతో తన సంతానహీనతను గూర్చి చెప్పికొని దుఃఖించుట

తే. అంత నాథర్వనిధియైన యవ్వశిష్ఠు
నెదుట ప్రత్యుత్తరములీయ మొదలువెట్టి
వావదూకయు నిర్జిత వైరి నగరు
డాతఁ డర్థ్యార్థవద్వాక్య జాతమెసఁగ 37

తే. రాజ్య సప్తాంగములయందు బ్రబలె శుభము
దైవ వశములై వెంటాడు దోషరాశి
దాటఁజేసి, నస్మత్కులో ద్ధరణ సేయు
గర్తవీవుండ యితర సం గతులుఁ గలవె 38

చ. వినుఁడగ పడ్డ లక్ష్యముల భిన్నముసేయు మదీయ బాణము
న్మొనయక మున్న శత్రవుల లోపము సేయు సమస్తమంత్ర ది

గ్గన గురతావకీన పరిషత్ప్రణుతోజ్జ్వల మంత్రశక్తి చే
నీరసితంబులయ్యె నొకొ తథ్యముగానని తోచు నామదిన్ 39

క. గురువర్య! మీరు శాస్త్రం
బరసి శిఖ న్వేల్చినట్టి యాజ్యాదికముల్
వరువున నిండిన సస్యో
త్తరములు జీవించు వానఁగలిగించుఁ గదా! 40

తే. అస్మదాశ్రయ నిఖలరాజ్యంబు ప్రజలు
శతమితాయు స్సమేతులై బ్రదుకు దినము
లీతులా తంకములులేక యెసఁగుటెల్ల
తావకబ్రహ్మతేజంబు ఠేవఁగాదె! 41

క. పరమేష్ఠికిఁ బుత్రుండవు,
గురుఁడవు, నీవిట్టు లరసికొనుచుండఁగనా
కురుసుఖకదంబులు గా, కే
కరణిన్ సిరులున్న విధముఁగైకొను తండ్రీ! 42

మ. ఇనసంకాశ! యికేమి యన్నను వినుండే తద్వధూరత్నమం
దనుకూల ప్రజఁగాన లేని కతన వ్యాజంబుతోఁ గుందుచుం
దినముల్ పుచ్చెడు నన్ను రత్నవతియుం ద్వీప ప్రభావాతి శో
భనయునైన్నన ధరిత్రి ప్రీతు నొనరిం పం జాలదెబ్భంగులన్ 43

చ. వినుము! నివాపతోయముల వేడుకనే ననయంబు నిచ్చచో
నకముఖాస్మదీయ పితృ సంతతి యూర్పులచే నదృష్టమై

తనరఁగ వానిఁగైకొనుని తండొకరుండును దప్పెనేని యుం
వెనక నివాపదాతఁగను పించఁడు గాయని చింతసేయుచున్ 44

తే. సత్యమిక నేనుఁదక్క వంశంబునందు
పిండవిచ్ఛిత్తి కర వర్త నుండు శ్రాద్ధ
కాలకలిత ప్రకామభోక్త యుస్వధార్హ
నాపరుండును లేదయ్యె! తాపసేంద్ర! 45

తే. యాగశుద్ధాంతరంగుండ నయ్యు నేను
తనయ రాహిత్య మాలిన్య ధరుఁడనైతి!
నఖిల లోక వర్ణ్య ప్రకాశ ప్రవేశ
సహితమగు చక్రవాళాద్రి చందమొంది! 46

క. పరలోక సుఖమునీయం
గొఱయగు దానంబు, తపముఁ గూర్చిన పుణ్య
స్ఫురణం బిహపర సుఖదము
లరయ విశుద్ధాన్వయోద్భవాత్మజ చర్యల్ 47

ఉ. ఓ తరుణార్కతేజ! తనయోదయ శూన్యుఁడనైన నన్ను వి
ఖ్యాత నిజప్రియా ప్లుతము కాపునుఁబూతయు లేక గొడ్డు
బోత్రై తనరారు నాశ్రమ తలాగమ పోతమ నట్లఁజూచి యే
రీతిని కుందు మాన్పక చరించెడు శక్తుఁడు పేక్ష సేయునే? 48

చ. యతికుల సార్వభౌమ! తెలి యన్వివు మయ్య సహ్యాపీడమై
పితృఋణమేచుచున్నది యపేత నిమజ్జనమైన దంతికిన్

వితత మరుంతుదంబు గణ నీయమునై తగు కట్టుఁగొయ్యదీ
ర్ఘతరుమహోగ్ర బాధపరి కల్పన సేయుచునుండుకైవడిన్ 49

తే. ఇకఁ బిత్రూణ భరంబు నాకెట్లుఁ బాయు
నట్లుఁ గావింప దండ్రి నీకర్హమయ్యె
నృపతు లక్ష్వాకు కులులు మీకృపనుఁగాదె
దుర్లభ శ్రీ సమృద్ధులు దొరికి మనుట 50

## దిలీపుని సంతానహీనతను
## వశిష్ఠుడొక అపూర్వకారణమును తెల్పుట

క. అని రాజు విన్నవించిన
మునిపతి కనుదోయి ధ్యాన ముకుళితమగుచున్
దనరంగ నుండె నిమిషం
బనఘుఁడు ప్రసుప్తమీనమగు హ్రదము క్రియన్ 51

తే. అట్లు లేకాగ్ర మనమున నతఁడు భూమి
కాంతునకునైన యనపత్య కారణంబు
సర్వమునుఁ గాంచి యారాజ చంద్రు తోడ
బలికె నిట్లనియనుకంప బరిఢవిల్లె 52

తే. పూర్వమింద్రుని సేవించి పుడమిఁగూర్చి
నీవు చనుదెంచు చుండంగ త్రోవలోన
కల్పవృక్షంబు నీడ నొక్కటియ కామ
ధేనువుండ యధేచ్ఛతో మానవేంద్ర 53

ఉ. ఋతుకృత మజ్జనంబుగల యీ జలజాక్షిని ధర్మలోప భీ
యుతమతిలో ఁదలంపుచు సముఖతఁ తద్వ్యతిరిక్తకార్య సం
తతి వయి వందనార్హయగు నా కపిలింగని డాయబోయి స
త్కృతుల సమస్క్రియాదిక విధిన్ పరిచర్య యొనర్పకుండుటన్ 54

తే. అధిప! నీకోర్కె నరికట్టె నా యవజ్ఞ
దాన ననపత్యతా ఖేద మానె నిన్ను
సేయకుండిన కీడు పూజింపఁదగిన
వారిఁ పూజింపకుండుట వసుధయందు 55

వ. అట్లైనంబోయి యా కామధేనువు నారాధింతువేని

చ. వరుణుఁడు దీర్ఘసత్రమనివారణఁ జేయ ఘృతంబుఁబాలునుం
బెరుగును నాదిగాఁగల సమిద్ధహవిస్సతినిచ్చుకోసమై
యురగుల చేతఁ గప్పఁబడియుండిన వాకిలిఁగల్గి సర్పమం
దిరములనొప్పులోకముల ద్రిమ్మరుచున్నవి నిప్పుడర్మిలిన్ 56

తే. దానిమారుగఁదలపోసి తత్తనూజఁ
బ్రీతిఁగొల్వుఁడు శుచులరై గృహిణి యీవు
కామధేనువు సంతోష కలిత యగును
మీరు చేసిన పూజచే మెప్పువచ్చి 57

చ. అని మునిరాజుపల్కు సమయంబున వచ్చెనరణ్య భూమినుం
డినియమి యొద్దకున్ హవనసిద్ధికి సాధన భూతమైన నం
దిని యను పేరి ధేనువిది యగ్నిసమానము జూడ యావశి
ష్ఠునకు నెసంగు బోతపము సొంపిదిఁ గల్గనటంచు నెంచగన్ 58

సీ. చిగురాకుకై వడి స్నిగ్ధమై తనరిన
పాటలవర్ణంబు పరిఢవిల్ల
యిసుమంత వక్రమై నొసటఁ దెల్లని రోమ
చిహ్నమత్యంతంబు చెలువొసంగ
తరుణేందు రేఖను తలయోరఁ గీలించి
సంధ్యకైవడి నొప్పు నందిగోవు
నవబృధా ప్లుతికంటె నతిపవిత్రంబు ను
వత్సావలోక ప్రవర్తనంబు

తే. నెఱపు కోష్ఠపయః పూర గరిమ చేత
పుడమిఁ దడుపుచు ఖురదీర్ణ భూరజంబు
కాయమున నుంచిఁ దీర్థవాసంబు కన్న
ప్రభువు హృదయ ప్రసన్నతన్ ప్రక్క నిలిచె 59

చ. నిలిచిన పుణ్యదర్శన యనిందిత నందిని జూచి హర్ష చి
హ్నలు నిగుడన్ తపోనిష్ఠకు నబ్జుఁడుఁ గావున భూమిపాలకున్
ఫలిత మనేక రీతులుగఁ బొంపిరి వోవఁదలంచి క్రమ్మఱన్
బలికె మృదూక్తి నవ్విభుని మానస మెంతయు సంతసిల్లఁగన్ 60

తే. అధిప! యాసన్న సిద్ధి యౌనాత్మ కార్య
మని యెఱుంగుము, నందిని మాననీయ
ధేనువిది, వచ్చియున్నది నీదు వాంఛి
తములు నెవ్వగన్ వితథమౌనాతలంప! 61

వ. ఇన్నైచికి ననువర్తించు లక్షణం బెట్టిదంటేను.

తే. కందమూలంబు లశనంబుగా గ్రహించి
వినయశీలురలై వెనువెంట దిరిగి
సేవ యనవరతంబును సేయ వలయు
విద్య నభ్యాసమునఁబోలె వీరవర్య! 62

చ. చనునెడ వెంబడిం బదము సాగక నిల్చిన చోట నీవునున్
వినయపరుండవై నిలుము, నీరముఁద్రావిన చోట నీవు జీ
వనములుఁగ్రోలు, మెచ్చుట నవర్తనవై శయనించు నచ్చటన్
మొనసి శ్రమంబువార పరిచర్యలు సేయుము రాజశేఖరా! 63

తే. గంధపుష్పార్చన లిచ్చి నీ కాంత దీని
బ్రయతయై భక్తితోడఁబ్రభాతవేళ
వనికిఁజనునెడఁ గొంత దవ్వనిచి, మగుడ
వచ్చుచో మాపెదుర్కొన వలయుఁ జుమ్ము! 64

చ. క్షితిధవ విస్మయావహ మొకింతయు లేదు సధర్మ చారిణీ
గతిని భవన్మనోరథము గ్రక్కునఁ జేకుఱుఁ బుత్రవంతులో
చతురుల కంటె నీవు కడు శ్లాఘ్యతఁగాంచెదు నిన్నుబోలుసు
వ్రతుఁడు సుతుండు పుట్టెడు నవశ్యము నీకని యానతిచ్చినన్ 65

తే. అట్ల కావుతమని గురునాజ్ఞపొంది
కాంత తోడుత నారాజు సంతసించి
తాను పిత్రూణమీగుట తథ్యమనుచు
యిద్దియే యుపాయమని దా హృదిఁదలంచి 66

ఉ. అంత నిశీథినీ సమయమౌట యెఱింగి మనీషి సత్యవాక్
స్వాంతుఁడు ధాతృపుత్రుఁడభి వాదన యోగ్య సమస్త మేదినీ
శాంతు విరాజమాను మను జాధిపు నంత ననుజ్ఞ యిచ్చె నా
శాంతములున్ సుఖంపడ ప్రశాంతత తో నిదురింపఁగూర్మితోన్
67

వ. ఇట్లాజ్ఞాపించిన యనంతరంబ

తే. వలయు వస్తువు సమకూర్ప వాసి కెక్కి
మహిమ కతమునఁజాల సమర్థుడయ్యు
కల్పవేత్త వశిష్ఠుండు క్ష్మావిభునకు
రాత్రి భుక్తియ నియమించె వ్రతము కొఱకు 68

చ. కులగురుఁడా వశిష్ఠముని కుంజరుఁడిచ్చిన పర్ణశాలయం
దలయికఁదీఱ దర్భశయనాస్పదుఁడై యిల సన్నివిష్టుఁడై
చెలియునుఁ దానునుం దపసి శిష్యుల యధ్యయనంబు చేనిశా
స్థలన మెఱుంగుచుం గడిపె క్ష్మాపతి శేఖరుఁడానిశీథినిన్ 69

శా. ఆ తర్వాత యశోధనుండగు మనుష్యస్వామి దారా సమా
నీతంబౌ వెస గంధ మాల్యములచే నామధేనువున్ పూజచే
ప్రీతిం బొందగఁజేసి పాలుఁగుడువన్ దూడన్ వెసన్ జోపితా
శ్రుత్యర్థంబును వెంబడించు స్మృతినా శ్రీమత్సుదక్షిణ్యమై 70

## దిలీపుడు అడవిలో నందినీధేనువును సేవించుట

చ. నృపమణి పల్వలోత్కర వి నిర్గత సూకరమున్నిధాస పా
దప గమనో న్ముఖాహిరిపు తండము శాద్వల భాన్మృగంబు ది

వపతి మణి ప్రభా నిబిడ వర్ణమునైన వనంబుఁ జూచుచుం
జపలత లేక యమ్మొదవు చన్నపథంబున నేగెఁబ్రీతితోన్ 71

తే. పొదుగు బరువున నలయికఁ బొరసి మొదవు
నిబిడ తనుభారము వహించినపుడు నృపుఁడు
యమి వన పథంబుఁగ్రైసేసి రంచితంబు
లైన నడవుల చేవచ్చు నవసరమున 72

తే. అడవిలోనుండి జడదారి యావువెంట
భక్తినేతెంచు నమ్మహీ పాలవరుని
రెప్పవ్రాల్పక చూచెఁదద్గృహిణి యప్పుఁ
డుపవసించెనో నిజనేత్ర యుగమనంగ 73

తే. నృపుని ముందర నడిపింప, నృపుని కాంత
యెదురుగా రాగ, నడుమ నమ్మొదవు మెఱసె
పగలు రాత్రియు రెండునుఁ బరిథవిల్ల
మధ్యగతమైన సంధ్య సామ్యము వహించి 74

ఉ. సాక్షత పాత్రహస్త మను జాధిపు గేహిని నందినిన్ శుభా
పేక్షఁ బ్రదక్షిణానతులు పెక్కులొనర్చిఁ బ్రసన్నఁజేసి భా
గ్యక్షమ వృద్ధికై కడప యర్చన సేయు తెఱంగున ప్రసా
ధ్యక్షుఁడుమెచ్చ శృంగ యుగ ళాంతరమందిడె గంధపుష్పముల్
75

చ. ఉరువగు నర్లు లేగ పయినుండియు నేగుటమాని నిల్చి యీ
తరువు సపర్య గైకొనె గదా! యని యుబ్బిరి వారు భక్తులౌ

నరుల యెడ న్మహాత్మకు లొనర్చు ననుగ్రహము ల్దలంప ముం
దర సమకూరు శోభన కదంబముఁ దెల్పెడు దివ్యచిహ్నముల్ 76

వ. ఇట్లప్పయస్విని నర్చించి దానితో వశిష్ఠాశ్రమంబు సొచ్చి

చ. గురుని, నరుంధతి న్గని యకుంఠిత భక్తిఁ దదంఘ్రివందనం
బరిమురిఁజేసి సాధ్యవిధు లన్నియుఁ దీర్చి పయఃప్రదోయమున్
జరిపిన పిమ్మటన్ సుఖని షణ్ణత పూనిన ధేనువున్ మహీ
శ్వరుఁడు భజించి యుండెనతి జాగ్రతతో నిశయేగునంతకున్ 77

తే. అంతికన్యస్త దీపయౌ నావునొద్ద
నాలు మగఁడును సుప్తులై యనుసరించి
కల్యయగుటయు దాని మేల్కనుటఁగాంచి
తాము లేచిరి నిద్దురఁ దొలంగఁద్రోచి 78

తే. తనయు లాభంబుఁగాంక్షించి దార తోడ
వ్రతము నడిపెడు దిశ సంత్రాస కతని
కురుసమాఖ్యున కిరువదియొక్క దినము
గడచెఁ బ్రత్యూహ మిసుమంతఁగానఁబడక 79

## దిలీపుని యాశయశుధిని నందినీ ధేనువు
## వశిష్ఠుని మాయలో పరిక్షించుట

చ. అనుచరుఁడైన యవ్విభుని యాశయ శుద్ధి రొుఱుంగ వేడిత
న్మునిపతి సృష్టి, కొన్ని దినముల్ చనునంతట నొక్కనాడు పా

వనసుర నిమ్నగా తట విభాసుర ఘాసభరాభిరామమై
యొనరిన మంచుగొండ గవియొయ్యన జొచ్చెనతండు చూడగన్ 80

చ. తలఁపఁగ వీలులేని మృగతండము లీ గవి నంచు నద్రి మం
జులత సవిస్మయాత్ముఁడయి చూడ్కులఁ జేర్చు దిలీపుఁగన్నొఱం
గిలఘువు చేసి, క్రూరతర కేసరిఁగ్రక్కున దానిఁబట్టి మొ
క్కలపు బలంబున న్గిరులు కంపము నొందుచు నుండనార్చుచున్ 81

ఉ. శైలగుహాకులంబు ప్రతిశబ్దము నీనగ మ్రోయు తత్కృతా
భీలతరార్త నాదముల పెల్లువ దీనదయాళుఁడైన భూ
పాలుని దృష్టి నిమ్నగము బాయని దాని మరల్చెఁ బగ్గముల్
చాలఁదగిల్చి యీడిచిన చందము దోపఁగఁజేయుచున్వెసన్ 82

వ. అప్పుడు

తే. అతఁడు పాటలమూర్తియౌ నావు మీద
నున్నసింగముఁ జూచె ధాతూజ్వలాద్రి
పటుతరాధిత్యకాస్థిత ప్రసవ సహిత
శాబరక్షణ పటు విలాసంబు దాని 83

ఉ. అంత మృగేంద్ర గామియు గృతాభిభవారినిహంతయుం గృపా
వంతుఁడునైన భూమిపతి వధ్యమృగేంద్రముఁ గీటడంప, దూ
రాంతర సీమనున్న నిశితాగ్ర శిలీముఖ పుంఖి కప్పగా
స్వాంతమునం దలంచి చెయి సాచె నిషంగము చాయకున్వడిన్ 84

తే. హననకాంక్షియు నఖమయూఖావృతేషు
సక్తకరశాఖుఁడును నైన సార్వభౌము
దక్షిణకరంబు సాయకాధరణ శక్తి
లేక చిత్రార్పితంబైన లీలనుండె 85

తే. బాహు సంస్తంభనోదిత ప్రబలరోషుఁ
డతఁడు మంత్రౌషధ స్తంభితాహిమాడ్కి
నెదుట నున్నట్టి యపరాధి నెనయలేని
యాత్మతేజంబు చేఁదప్పుఁడయ్యేమదిని 86

చ. మనుకుల దీపకున్గర నిమంత్రణ విస్మితు నుగ్రసింహామున్
నినకుల సూనుకున్ నృపుఁడు యింగిత జ్ఞానికి యా పరీక్ష పో
రొనరగ నీక నాఁదపసి తొల్లునుఁ బట్టినక్రూర జంతువి
ట్లను మనుష్యుల భాషను జటాసటముల్ గదులంగ నేర్పుమై 87

తే. పనిఁగొని విట, నీ యస్త్రము లనఘు వృథా
యాస మెలయు వనజ నిభా యాసల్ వీడు
వనజ నిపాతన దక్షము వాయువేగ
మది శిలోచ్చయములనేక దల్చునటవె 88

తే. వెండికొండ తెఱంగున వెల్లనైన
వృషభపతి నెక్కఁదలఁచిన మృడుని యడుగు
సోకి నా వీపు మిక్కిలి శుద్ధి బొరసె
కింకరాగ్రణి జుమ్మెను శంకరునకు 89

తే. కొడుకుఁ బలె స్వీకరించెను మృడుఁడు దీని
నెయ్యది రసజ్ఞత వహించె హేమకుంభ
కుచగళత్వాక్కృతి పయోకుంభమునకు
నట్టి యీ దేవదారువు నధిప! కనుము 90

వ. తొల్లి యొక్కనాఁడు గండస్థలకండూతి పరిహారార్థ ప్రచార కాంతార
వారణ కఱకండూయనోన్మథిత వల్కలంబైన యీ వృక్షంబును
పలక్షించి రాక్షసాస్త్రక్షత బాహులేయకాయంబు వీక్షించినట్లు, కుక్షి
ప్రభు తునూభకశోక వ్యాకులయైనం కనుంగొని శూలపాణి, నన్ను
సన్నిహిత సత్యంబులనొసంగుచు, సింగంబవై వన్యమాతంగంబు
ల చక్కఁ ద్రొక్కకుండం గనుపెట్టియుండుమని నియోగించిన, నది
యాదిగా,దదాదేశంబున నిమ్మహీధర గుహాకంఠంబున నున్నవాడ,
నాకొన్న నాకు జఠరి పిఠరి పూర్తి కొఱకు పరమేశ్వర ప్రబోదితంబై
యియ్యాదరువు దొరికె, దీనిశోణితంబు గీర్వాణ సముదయా విధే
యుండగు సింహికేయుఁడాత్రేయమయూఖస్రవత్సుధా పూరంబు
రీతి నారగించెద. నన్నుమన్నింపక మన్నిగొను నుపాయంబులేక
మిన్నక విన్ననైయున్న నివ్విలువుఁ దొలంగందోలి మగుడిపోయి
గురుశుశ్రూష సేయుచుండు, మిబ్భంగి గురుధనంబుఁ గోలుపోయి
బిడియంబు లేక జడదారికడను, నేవడువునం బోవఁగాళ్లునంటు
నంటివేని, నీవాహవంబు సేసి రక్షించుకొనందగు, నేపదార్థంబది
యుత్తుంగ సంగరంబున నేనియు, నగోపనీయంబైన విడుచుట,
యాయుధోప జీవులకు నెగ్గుఁగాదు పొమ్మని, ప్రగల్భవచనంబులు
పల్కు మృగపతి నొడువులు విని పుడమి యొడయుండీశ్వర ప్రభా
వ ప్రతిహతాస్త్రు విభవుండుఁగావు నందన ధన్విత్వంబునకు
నొచ్చెంబు వచ్చెవన్న యభిమానంబునుజ్జగించి, ఋజ్జగించువాఁడై
రాజపుంగవుండగ్గజ వివక్ర వీక్షణంబున జడీకృత కులిశప్రయోగ

లక్షణుండగు సహస్రాక్షుండు నుంబోలె నిషుప్రయోగ దక్షుండుఁ
గాక హర్యక్షంబునకిట్లనియె.

సీ. మృగలోక వల్లభ! యిబ్బంగి ప్రతిహత
వ్యాపారము వహించి వలనుఁదప్పి
యెద్దానిఁ బలుక యే నిచ్చగించితి నది
హాస్యాస్పదంబగు నందుకతన
నూరకయుండుట యుత్తమంబైననుఁ
బలికెద నీవు మా ప్రాణవిభుని
పార్శ్వ వర్తులలోన బలియుఁడ వెఱుఁగుదు
వఖిల జీవుల యంతరంగశుద్ధి

తే. సర్వమును నట్లుఁగావున జంకులేక
విన్నవించెద నిమ్మాట లేనునడుగఁ
గావిచారింప కాదరోత్కర్ష మెఱయ
నాలకింపు నిషేధంబు లాడుటుడుగి 91

మ. సకలస్థావరజంగమాత్మక జగత్సర్గ స్థితిక్షైణ్య హే
తుకుఁడైనట్టి యలంఘ్యశాసనుఁడు మృత్యుద్వేషి మాన్యుండునా
కిఁక నత్యాజ్యము హోమసాధన ధనం బీగిడ్డి ధర్మానుర
క్తికి నస్మద్గురుమూర్తికిం గటకటా! దీని న్వ్రదం బాడియే 92

తే. అంతికాగత జీవుల నారగించు
నీవునను మ్రింగి యాకలి వోవదట్టి
వాసరోంతోత్సుకార్భకవత్స యైన
దీని విడువుము వత్సలస్థితి వహించి 93

వ. అనుటయు

చ. నిజదశనాంశుపంక్తి నవనీధర గహ్వర సంచరత్తమో
వ్రజములు నుగ్గునుగ్గుయి దొరంగి చనం చిరునవ్వు నవ్వి భూ
భుజుదెసఁజూచి యిట్లనియె భూతపతి ప్రియభృత్యుఁడైన యా
గజరిపు చక్రవర్తి యతి గాఢరవం బెసగంగఁగ్రమ్మఱన్ 94

తే. పార్థివోత్తమ! ఏకాత పత్రమైన
దొరతనముఁగల్గి యౌవన స్ఫురణదనరు
లలిత తనువుండి ప్రాణమల్పంబు కొఱకు
నియ్యఁదలఁచితి వవివేకి వెన్నినీవు! 95

ఉ. భూతదయాళుబుద్ధి గల పుణ్యుఁడ వౌదువు నీ పరోక్షమం
దీతరు వొక్కటేబ్రతుకు, నీవు సజీవుఁడవైతివేని ధా
త్రీతల మందుఁగల్గు జగతీ సురముఖ్య మనుష్యులెల్ల నీ
చేత సుఖంబులన్ జనకు చేబలెఁగాంతురు క్లేశశూన్యులై 96

వ. ఏతత్తారతమ్య విశేషంబాలోచించుకొనుము

తే. ఏకధేను సమాప్తిచే నీను వొడమి
మండుచుండెడు గురుని యమర్ష మెల్ల
కుండ పొదుగావు లీవొక కోటియొసఁగి
మాన్పుకోఁగల వీవిచే మండలేశ! 97

తే. కావున, సమస్త శుభ భుక్తి కారణంబు
నంచితము నైనయొడలు రక్షించుకొనుము

స్పర్శయొక్కటి భేదంబు స్వర్గమునకు
నవని కింద్రపథంబు రాజ్యంబె యనిరి 98

క. అని పలికి సింగమేమియు
ననకూరకయున్న నచలమా మాటల్ తా
నునురాజునాడు కైవడి
ఘన గహ్వర ముఖము చేత గ్రక్కున మొరసెన్ 99

శంకర కింకరుఁడైన సింహమువాక్చమత్కారమునకు దీటుగా
సూర్యవంశ ప్రదీపకుడైన దిలీపరాజసింహుడు ప్రత్యుత్తరమిచ్చుట

క. నరపతియు, మహేశ్వరకిం
కరు వచనము లాలకించి క్రమ్మఱఁబలికెన్
హరివర్యాధ్యాసిత కా
తర లోచన ధేనువీక్ష దయఁబుట్టింపన్ 100

తే. క్షతము వలనను రక్షింప క్షత్రియునకు
క్షత్రశబ్దంబు రూఢమై జగతిఁబరగె
రాజ్యమొక్కటి తద్విపర్యయము మెఱయ
ప్రాణమేటికి నిందితుఁడైన వెనుక! 101

తే. ఏ పగిదిఁజేతు సంయమి కోపశాంతి
నితర గోదానమున, దీని నెఱుంగు మమర
శృంగిణితుల్యగానీవు శివుని మహిమ
వలనఁ బుట్టితిఁగాక కేవలయె తలఁప! 102

వ. అట్లగుట కర్తవ్యం బెద్దియంటేని

క. ఈ యావున్నిచ్చి మ
త్కాయము వెలఁజేసి విలుతు తద్విధమైనన్
బాయు భవత్కథ, హోమ
శ్రీయును మునికబ్బు న్యాయసిద్ధియు జరుగున్ 103

తే. నీవు పరతంత్రవృత్తివై దేవదారు
వృక్షరక్షణసేయు దెట్లేను నట్ల
గురుధనముఁగాతు రక్ష్యంబ్బుచే చిరత మెఱయ
యొడలితో సంచరించని యోద్ధ యెదుట 104

తే. ఏను నీకు నవధ్యుండనైన నస్మ
దలఘు కీర్తి శరీరంబు నందుఁగరుణ
సేయుము, నశించు భౌతిక కాయమందు
మాదృశుల కాస్థ యెన్నడు లేదు సుమ్ము 105

తే. చెలిమి యాలాప పూర్వ మై వెలయునండ్రుఁ
గాన శివభృత్య! యిచట సం గంబుఁగన్న
మనకు మిత్రత నిజము సం బంధివైన
నాదు ప్రార్థనఁ గాదన రాదునీకు 106

క. అనిపలుకుచు బాహుస్తం
భన మప్పుడు సడలిన న్నృపాలుఁడు సింగం
బున కిచ్చెఁబొలుసు ముద్దకు
నెనయగు నొడ, లాయుధంబు లీలవైచి వెసన్ 107

తే. అపుడు విద్యాధరానీక హస్తముక్త
కుసుమవర్షంబు, తలవాంచి ఘోరసింహ
పాతమూహించు నమ్మేది నీతలేంద్రు
మీద వర్షించె, నిర్భరా మోదమగుచు! 108

తే. వత్స లెమ్మను, నవసుధా ప్రాయవచన
మాలకించి సముత్థితుండగుచుఁజాచె
క్ష్మాతలాధీశుఁడెదుటఁబ్రస్రవణి నావు
నంబనుం బలెఁ, గానలే దయ్యెహరిని! 109

## దిలీపుని సంకల్పనిష్ఠకు మెచ్చి నందినీధేనువు ప్రసన్నమగుట

చ. అపుడతి విస్మితాత్ముఁడగు నయ్యవనీపతిఁబల్కె ధేనువన్
నృప యొక మాయఁజేసి నిను నీక్రియ యేను పరీక్షఁజేసితిన్
దపసి మహాప్రభావమున దండ ధరుండును నాకు నోడి
విపిన నివాస హింస మృగ వేధలునన్ బొదువంగ నోపునే! 110

సీ. వినుము! నాపైఁగల్గు విశ్వాసమునకు
నీదైన గురుభక్తి నిష్ఠకలరి
వరదనై మెచ్చితి వత్స! నన్ప్రాకృత
శృంగిణిఁగాఁగ నూహింపఁబోకు
మూర్ధన్య మర్పించు టొక్కటియె కాదు
యెద్దిఁగోరిన నైన నిచ్చుశక్తి
నాయొద్దఁగలదు భూనాయక నీయిష్ట
మెఱిఁగింపు మిచ్చెద నీక్షణంబు

తే. యనుఁడు దోర్బల సంపాది తాతి వీర
శబ్దుఁడర్థి విధేయుఁడాజన విభుండు
హస్తములు మోడ్చి వేడె వంశాభివృద్ధి
కరునిఁదనయుని, జాయయందురు యశునిని 111

తే. ఇట్లు పుత్రార్థియై వేడు నినకులునికి
కపిల, నృపయట్ల యయ్యేడు నాచమించి
పత్రపుటమున బదికి నా పాలుఁద్రావు
మనుడుకేల్మోడ్చి మొదవున కనియె నతఁడు 112

క. జడదారి హోమకార్యము
గడచిన పిమ్మటను లేగ గుడిచిన వెనకన్
గుడుతు వశిష్ఠుని యనుమతి
నొడయఁడు షష్ఠాంశముర్వి యోజందొల్లిన్ 113

క. అనిరాజన్యుఁడు విజ్ఞాపన చే
సినఁబ్రీత యగుచుఁ బ్రాలేయ నగం
బున నుండి రాజు తోడన్
జనియెన్ గోవాశ్రమంబు చక్కిన్ సుఖియై 114

తే. ఆ దిలీపుఁడందు ననుసరించిన మొగంబు
శృంగిణీ ప్రసాద మెఱుక పడఁగ
గురునకు స్వకీయ తరలాక్షికినిఁ దెల్పె
నావు వరద యగుట హర్ష మడర 115

వ. తదనంతరంబ

మ. విమలస్వాంతుఁడు సాధువత్సలుఁడు పృథ్వీనేత యాచార్యకా
నుమతి స్వచ్ఛహుతావశేషమునిధేను స్తన్యముంద్రావె మూ
ర్తము శుభ్రంబును నైన కీర్తికెనయై రాజిల్లు దానిన్
బ్రమోదముతోఁదృష్ణశమింపనెంతయుఁగృతార్థత్వంబుఁజేకూరగన్ 116

శా. గోసేవావ్రత పారణాంతమున దక్షుండవ్వశిష్ఠుండు త
ద్భూసుత్రాముని గేహినీ సహితుఁ బ్రత్యూషంబునంబిల్చి యా
త్రాసన్నద్ధునిఁ జేసి స్వస్త్యయన యుక్తింబైన యాశాస్యము
ల్లాస స్ఫూర్తి నొసంగి పొమ్మనియె చాలన్ ప్రీతి రాద్ధానికిన్ 117

వ. ఇట్లు నొజ్జ చేత ననుజ్ఞాతుండై

క. స్ఫురదురు నలునకు, గురునకు,
నరుంధతికి, దూడతోడ నావునకు, మహా
దరమునఁ బ్రదక్షిణంబులు
వరుసంగావించి రాజవర్యుండరిగెన్ 118

తే. శ్రోతృపేయ విరావమై సొంపునింపు
నరదము సహిష్ణుఁడాలితో నధివసించి
చనియెఁ దిన్నని త్రోవ నాజన విభుండు
తన మనోరథ మీడేరు ననుచు పొంగి 119

తే. చూడకుండుట నాహితాత్మునక్కు నతని
ఘన ప్రజాహేతుకవ్రత కర్శితాంగు
నూతనోదయుఁ జూచి సంతోషపడిరి
ప్రజలు చందురుఁగనుఁగొన్న పగిది నపుడు 120

క. పురము పురందర సంప
ద్భరితుఁడు మణికేతన ప్రభారమ్యంబున్
దరసి యహితుల్య బలవ
త్కరమున మగుడం ధరించె ధరణీ భరమున్ 121

**మత్తకోకిల**

వ్యోమమంత్రి మహామునిక్షణ యోగ్యసంభవ విస్ఫుర
ద్ధామముంబలె గంగ పావక దత్త శాంభవ సత్ప్రభా
స్తోమసంపదఁ బోలె నన్వయ తుష్టికై నృపపత్ని యు
ద్ధామ గర్భముఁ దాల్చె దిక్పతి దైవతాంశల పుంజమున్ 122

చ. పెనిమిటికి న్మనోరథము పేత ఫలంబుగ పండు వెన్నెలన్
గనుఁగొని నట్లు నెచ్చెలుల కన్నులు చల్లదనంబు దాల్పనా
వెనుక సుదక్షిణాసతికి విప్పుగ దౌహృద చిహ్నమేర్పడన్
మను తనయాన్వవాయ నర నాయకవంశ సమృద్ధిమూలమై 123

## సుదక్షిణాదేవి దౌహృదవర్ణనము

ఉ. అంగము చిక్కుటం, దొడవు లల్పతఁదాల్పమొగంబు తెల్పుతో
డంగడు నొప్పఁగా, నొడలు డాబుగ నూండుట వీడి లోధ్రపూ
భంగిగ నుండ, నయ్యతివ భాసిలె, నీరస చంద్ర తారకా
సంగయునౌచు, నాలుగవ జాము తుదందగు శర్వరిం బలెన్ 124

ఉ. ఆసతి మృత్తికా సురభిళాస్య సుగంధము మంతనంబునన్
వాసనఁజూచి భూమిపతి వర్యుఁడు తృప్తి వహింపఁడయ్యెన

ట్లా సురభి వ్యపాయమున నంబుద వారికణాభిషిక్త త
న్యాస ముదీర్ణపల్వల విహారము మానని దంతి చాడ్పునన్ 125

తే. స్వర్గమింద్రుఁడు బలిచక్రవర్తి యగుచు
నవని! నీగర్భగత బాలుఁ డనుభవింప
గలుగు టెఱిగించు కరణి నక్కాంత హృదయ
మన్య మొల్లక మృత్తి యంద తగిలె 126

మ. దళమై పర్వెన సిగ్గునందెలుప దంతర్వాంఛ నాతోడ నీ
కలకంఠీమణి దీని కిత్తఱినిఁగాంక్షా తృప్తికే వస్తువు
ల్వలెనో యప్పుడు మీరకించు కడుగ న్వల్లొడ్డు నత్యాదృతిన్
బలుమారున్ బ్రియురాలి నెచ్చెలుల భూపాలుండు వాలయమున్ 127

చ. దోహద ధుఃఖశీలయగు తొయ్యలి యెయ్యది యారగింపను
త్సాహము చేసె నయ్యభిమతంబగు వస్తువుఁదెచ్చి యిచ్చున
బ్బాహుబలాఢ్యుఁడల్ల త్రిదివంబున నైన నసాధ్యముండునే
యూహ మొనర్చి చూడ గుణయోజిత చాపు నకాన్ప భర్తకున్ 128

తే. అంతనొక కొన్నినాళ్ల కయ్యలరు బోణి
శ్యామముఖ తుంగ లీన కుచద్వయంబు
షట్పదాగ్ర సుజాత కంజాత కోశ
రమ్య లక్ష్మి సమృద్ధిఁ దిరస్కరించె 129

చ. క్రమమున దోహదవ్యథ నిరస్తముఁజేసి ప్రచీయమాన వి
భ్రమ సకల ప్రతీకమయి రాజిలె నా లలితాంగి పద్మ ప

త్రములు దొరంగినన్ పిదప నవ్యమనోహర పల్లవంబులన్
గొమరు వహించినట్టి యతికోమల వల్లరి వోలెనెంతయున్ 130

తే. జఠరశ్రీ నహుతాశన శమినివోలె
నతులితాంతః పయః సరస్వతిని బలెను
సరస నిక్షేప గర్భ భూస్థలిని మాడ్కి
మనుజభర్త ససత్త్వయౌ మహిషిఁదలఁచె 131

తే. నాతి యనురాగమునకు మానసవికాసి
భర్త దిగ్జయలబ్ధ భూనిభృతికినిఁ
దగిన చొప్పునఁ గ్రమమున ధరణిభర్త
యపుడు పుంసవనాది కృత్యములు నడిపె 132

మ. కకుబంతాశల కూటమింగనిన తద్గర్భంబు భారంబు వ
ల్నా కడుంగష్టముఁదాల్చి పీఠమొక చందానన్విసర్జించి దీ
ర్ఘకర ద్వంద్వ కృతాంజ లిత్వము పచారగ్లాని సూచింపఁదో
చు కురంగేక్షణ చేత సంతసిలు నాక్షోణీశుఁడిల్చేరుచున్ 133

## సుదక్షిణాదిలీపులకు పుత్రసంతానము గల్గుట

ఉ. బాల చికిత్సనేర్పు, హితభావముఁ గల్గిన వెజ్జులంతటన్
దాలిమి గర్భరక్షణ మొనర్పఁగఁ గాలము నందున బ్రీతం
బై లలినొప్పు నాకముఁగ్రియం బ్రసవోన్ముఖియైన గేహినిం
జాలఁబ్రతీతుఁడై కనియె క్ష్మావలయేశుఁడు నెయ్యమేర్పడన్ 134

ఉత్సాహ

అహి మహీశుబోలు నృపుని యతివ గనియె నత్తఱిన్
గ్రహములైదు నస్తమయము గల్గి యుచ్ఛనుండి స
న్నిహిత భార్య యెఱుక పరుప నెగడఁగల కుమారు న
య్యహత సత్రికరణ శక్తి యక్షయార్థమును బలెన్ 135

## దిలీపుని పుత్రోత్సాహ సంరంభము
## నవజాతి శిశువుకు నామకరణ మహోత్సవము

చ. దెసలుఁ బ్రసన్నతంబొరసె ద్రిమ్మరఁ జొచ్చెసుఖప్రదాతయై
శ్వసనుఁడు హవ్యముం గొనఁగ సాగెఁబ్రదక్షిణహేతియై సమీ
ర సఖుండు నగ్నియున్ శుభకరంబులు నయ్యెఁదదీయ సంభవా
వసరమునందుఁ దాదృశ భవంబు జగత్కుశలంబుఁ గూర్పదే!
136

తే. పురిటి యింటను శయ్యపై బొరలు నతని
దేహ దీప్తులచే హత తేజమగుచు
నన్నిశీథిని దీప చయంబె సంగెఁ
జిత్రలిఖితాకృతి స్ఫూర్తిఁ జెందినట్లు 137

చ. మధుర సుధా నిభాక్షర సమన్వితమైన కుమారజన్మ పుం
గథ యెఱిఁగించు నంతిపురి గల్గిన వారికి నియ్యరాని వ
య్యధిపతి కొక్క మూడుఁగన నయ్యెలెవ్వనఁజామరద్వయం
బు ధవళచంద్రమండల సముజ్జ్వల కాంతియుతాతపత్రమున్
138

మ. ఆ సమీరస్థలవారిజస్తిమిత దీర్ఘాక్షిద్వయున్ చిరమ్యా సు
తాస్యేందునిఁజూచు రాజునకు నాత్మం బుట్టి హర్షంబు పూ

ర్ణసుధాంశుఁగనుఁగొన్న సాగరము పూరంబుంబలెన్ మేరల్లే
క సమీచీనతఁదాల్చి లోన నిముడం గానేర కుత్క్రింతి యై 139

చ. వనమున నుండి వచ్చి యిన వంశపురోధస మౌనిరాజు పా
వనములు జాతకర్మముల వశ్యము లన్నియుఁ జేసినన్ దిలీ
పుని తనయుండుఁ బెంపొదవు బూనిక తోడుత సాన బట్టినం
గని నుదయించినట్టి మణి కాంతివహించి వెలుంగు చాడ్పునన్
140

చ. తిలకిత హర్షవారియువ తీనటనా సహితంబులై శ్రవం
బులకు సుఖంబుగా నపుడు మ్రోయ దొణంగె గణంగి తూర్యముల్
సలలిత మాగధీపతిని శాంతమునన్ దననేల యన్ని చో
టులను నమర్త్యవర్తన గడున్పురటిల్లుచు నుండు మెండుగన్ 141

చ. అతనికిఁగాకఁబోయె నపు డాదృఢబంధము బుత్రజన్మహ
ర్షితుఁడగుచున్ నృభర్తవిడ జేసెనొ దేని బిత్రూణనామకో
న్నత తనుబంధనంబు వలనన్ బెడబాసె సమస్త వర్ధర
క్షితయగు నమ్మహేశ్వరుఁ డశేష ఋణక్షయ మయ్యెఁగావునన్
142

ఉ. పారము బొందుఁబోరుల సపత్న్యవిభంజనకేళియందు వి
స్తారతర శ్రుతి ప్రబల చర్చలయందునటంచు శాస్త్రిమా
ధారముగా నెఱింగి గమి ధాతువుకర్థముఁజేసి పుత్రకుం
బేరిమితో రఘుండనెడి పేరిడి యన్నర నాథుఁడొయ్యెనన్ 143

తే. ధనికవరుఁడైన తండ్రి యత్నంబువలన
బొదలె నఖిలాంగవృద్ధి నబ్భూప శిశువు

దినదినము నందు సూర్యకాంతి ప్రవేశ
మున ప్రకాశించు బాలసూర్యుఁడునుఁబోలె 144

చ. ఉమయు వృషాంకుడున్ శరవ ణోద్భవు చేతంబలె, శచీసతీ
నముచిరిపుల్ జయంతు జన నంబునఁబోలె, జయంతు షణ్ముఖో
పముఁడగు సూనుచేత నతి భాసుర సమ్మదపూర్ణులైరి త
త్సములు దిలీపమాగధులు స జ్జన సంస్తవ నార్హులెంతయున్ 145

ఉ. ఏయనురక్తి కోకముల యిచ్ఛలకుంబలె భావబంధనం
బై యితరేతరాశ్రయము నై విలసిల్లె దదాశయంబులం
దాయనురక్తి యేకత నయప్రవిభక్త గతి న్వహించియుం
బాయని వృద్ధిఁజెందె, నస మస్థితిఁగాంచుచునంతకంతకున్ 146

## రఘువు బాల్యదశా విశేషములు

తే. దాది యాడిన మాటలు తానుఁబలుక
దానికరశాఖగట్టిగాఁ బూనిపట్టి
నడచుఁబ్రణిపాత్ర శిక్షచే నమ్రుఁడగుచు
నందుచేఁదండ్రి నలరించు నర్భకుండు 147

తే. మేనఁ దనుయోగ భవ సుఖా మృతము గురియ
కొడుకుఁ దొడమీఁద నిడుకొని కొంతఁదడవు
కన్నులరమోడ్చి యమ్మహీ కాంతమౌళి
తనుభవ స్పర్శ రసికత దాల్చి వెలిగె 148

శా. ఆదిత్యాన్వయ మిప్పరార్థ్యజనిచే, నస్మత్తనూజాతుచే
బోధైసుస్థితి మంతమౌ ననుచు స మ్మోదంబునం జెందె, మ
ర్యాదా స్థాపకుఁడా దిలీపుఁడు పర బ్రహ్మంబు సత్వాదులం
బ్రాదిన్గన్న స్వమూర్తి భేదమునఁ బెం పుంగాంచు సృష్టింబలెన్ 149

మ. సవయః శోభితులం బ్రధానసుతలం చాంచల్యయః కాకప
క్ష విలాసాఢ్యులఁ గూడి చౌలయుతుఁడాక్ష్మాపాల పుత్రుండు వ
ర్ణవివేక జ్ఞతచేత వాఙ్మయ సముద్రంబుం బ్రవేశించి దీ్వ
పవతీ ముఖ్యముఖంబుచేఁ బలెయథా వర్ధ్మాహక శ్రేష్ఠుఁడై 150

తే. విధివ దుపనీతు గురుభక్తి విశదబుద్ధి
నతని శిక్షించు గురువులు విధత యత్ను
లైరి పాత్ర ప్రయుక్తంబు లైన క్రియలు
ఫలితములు లేక యేలవై పల్యమొందు 151

తే. ధీసమగ్ర గుణంబుల నాసుబుద్ధి
రఘుఁడు క్రమమున నాల్గునీ రధులఁబోలు
నాల్గువిద్యలుఁ గడచె గంధవహవేగ
హరులచే దిక్కులు తరించు తరణి కరణి 152

తే. పూతరుఁడు చర్మధారియై భూపసుతుఁడు
తండ్రి వద్దనె యస్త్ర మం త్రములు నేర్చె
తజ్జనకుఁడేక మేదినీ ధవుఁడనంగ
నెల్ల ధరలో విమర్శింప నేకధన్వి 153

## రఘువు వివాహము - యౌవరాజ్య పట్టాభిషేకము

చ. కలభము దొడ్డయేనుగను క్రైవడి వేగ మహోక్షవర్యమై
వెలసిన రీతి యౌవనము పెంపున బాల్యముఁ బారఁదోలియు
జ్జ్వలుఁడగు నా రఘుండు దివ సక్రము పుష్పమనోహరాంగుఁడై
చెలువు వహించెఁ జూపరుల చిత్తములెల్లను చాలరంజిలన్ 154

శా. గోదానహ్వాయ కర్మమైన పిదపం గొన్నాళ్లకుందండ్రి యా
హ్లాదం బొప్పగ పెండ్లిచేసె నృపక న్యల్వానిఁజేపట్టి యా
హ్లాదంబందిరి, దక్షనందనలు సోముస్సత్పతిం బెండ్లియై
ప్రాదుర్భావముదంబునం బొదలు నట్లత్యంత సౌఖ్యంబునన్ 155

చ. యుగ సమదీర్ఘ బాహులు వయోవిభవంబును నంసలత్వమున్
సొగసు కవాటవక్షమును సుందరకంధరమున్వహించి య
మ్మగధ తనూజ ముద్దులకు మారుఁడు తండ్రి తనుప్రకర్షచే
తగిలిచి మించియున్ వినయదార్ఢ్యముచేఁ గననయ్యె నమ్రుఁడై
156

చ. తడవులనుండి మోసిన నితాంతభరంబగు భూమి భారమున్
సడలుచుకోఁదలంచి నృప సత్తముఁడైన దిలీపుఁడా రఘుం
గడు వినయాన్వితుండని మ నంబునఁ జర్చయొనర్చి యిచ్చె ని
ప్పుడమికి నుత్సవంబెసఁగఁ బూనికతో యువరాజ శబ్దమున్ 157

చ. అసమగుణాభిలాషగల యానృపలక్ష్మి దిలీప నామకా
వసథము నందు నుండి తరువాత రఘున్ యువరాజసౌంజ్ఞితున్
మసలకచెందె బ్రహ్మజన నంబునఁ బోల్చిన తమ్మినుండి దీ
ప్త సుమ నవావతార కుము దంబునఁజేరిన శోభయుంబలెన్ 158

చ. చ్యవన సహాయము న్గనిన పావకుకైవడి, మబ్బువిచ్చినన్
రవి వెలుఁగొందురీతి, మద రాజితమైన గజంబు చాడ్పునన్,
చివచివ రాజ్యలక్ష్మి తను జారగ వచ్చిన నా దిలీప సం
భవుఁడతి దూస్స్రహుండగుచు భాసిలెఁ బ్రాభవవర్ధనీయుఁడై 159

ఉ. రాచకుమాళ్లఁ గొందఱ నరాతి పురారుల వెంటనిచ్చి ఖై
ర్యాచలమున్ ధనుర్ధరుని నా రఘువున్ హయమేధ వాహమున్
గాచికొన న్విడించె సవ నంబులు తొంబది తొమ్మిదంతరా
యా చరణంబుఁ జెందకప్రి యంబునఁ జేసె, దిలీపుఁడంతటన్ 160

చ. మగుడఁ దురంగము న్విడిచె మానవనాథుఁడు సోమయాజియై
తగిన తెఱంగున న్క్రతు శతంబునుఁ బూర్తియొనర్చు బుద్ధితో
నగపడకుండ గూఢ తనుఁడై మఘవుండు హరించె దాని బే
రుగల దనుర్ధరాగ్రణులె ఱుఁగక యుండగ వచ్చి గ్రక్కునన్ 161

వ. ఇట్లు శతక్రతుండు క్రతుహర్తయైన, నక్కుమారుండిది యింద్ర కృత్యంబని యాలోచించి యతని నుద్దేశించి.

## యజ్ఞాశ్వమును హరించిన యింద్రునితో రఘువు సంభాషించుట

చ. తెలియగ దివ్యదృష్టిఁగల దేవుఁడవంతియఁగాదు ముజ్జగం
బులకు ప్రభుండవే! దివిజ పుంగవ! నిశ్చయ మా మఖద్విషుల్
దలఁపఁగనీ నియమ్ములిది తథ్యము, దబ్బఱయేని ధర్మచా
రుల శుభకర్మ విఘ్నవిధి రోయుచు నుండుదె, నీవు రోధసిన్ 162

చ. క్రతువునకున్ ప్రధానముఁ దురంగము రాజముఁగాన యజ్ఞ దీ
క్షితమగు హాయనంబునెడ సేయక క్రమ్మఱనిచ్చు టొప్పు, స
న్మతులకుఁజెల్లునే మలిన మార్గవిహారము, వారు సత్పథ
వ్రత పరిపాలనంబు గల వారని మున్వినవే! యెఱుంగవే! 163

చ. అనుచు దిలీప భూసుతుఁడాడిన కొన్ని ప్రగల్భ వాక్యముల్
విని దివిషత్కులాధిపతి విస్మయమానసుఁడై రథంబు న
య్యెన మరలింపుచు న్నిలిచి యాతనితోఁ ప్రతిభాషలాడ బ
ర్వినపెనువేడుక న్మొదలు పెట్టెఁ,దటాలున మాటలాడఁగన్ 164

చ. నృపసుత! యెద్దియాడితివి నీవదిసత్యము,కీర్తికాములె
ల్లప్పుడు యశంబె రక్ష్యమని యాత్మఁదలంతురు నీ గురుండుమ
ద్విపుల సమాఖ్య నెల్లెడల విశ్రుతిఁగాంచిన దాని విద్యచే
నిపుడఖిలంబుఁదానె హరి యింపఁగ నాయితమయ్యె నొయ్యనన్
165

మ. మతినెన్నన్ పురుషోత్తముండనెడునా మంబొక్క దైత్యారికిన్
సతమైనట్లు, మహేశ్వరాహ్వయము య జ్ఞధ్వంసినే కాని, త
ద్వ్యతిరిక్తున్గయికోని చందమున సం దర్భించెనన్నున్ శత
క్రతుఁడన్పేరు, ద్వితీయగామికగునే రాజన్య యీ శబ్దముల్ 166

చ. అది గనుకన్ శతక్రతు సమాహ్వయకాంక్షకుఁడై ద్వితీయతం
బొదలు దిలీప భూమిపతి పుంగవు యజ్ఞతురంగమంబునిం
పొదన హరించితిం, గపిలు నోజ నికం దురగప్రయత్నమున్
వదలుము, నీవు తత్సగర పార్థివపుత్రుల త్రోవఁబోకుమీ 167

తే. అనిన మొగమునఁ జిరునగవంకురింప
బలికె భయమేది, హరి కశ్వ పాలుఁడిట్టు
యిదియ నిశ్చయమేని విల్లెక్కువెట్టు
మింద్ర రఘుఁగెల్వ కశ్వము యేలఁగలుగు? 168

## రఘువు యింద్రుని యుద్ధమునందోడించుట

వ. అని

ఉ. ఈగతి నింద్రునిం బలికి సజ్య శరాసునుఁడై తనర్చి యే
లాగున వీరయోధు లచల స్థితి సంగర ధాత్రినిల్తు, రా
లాగున నిల్చె గాత్రదృఢలక్షణ శిక్షిత ఫాలనేత్రుఁడా
సాగరమేఖలావలయ శాసక పుత్రకుఁడాజిఁగోరుచున్ 169

తే. ఆ రఘుని యమ్ము హృదయ మధ్యమున నాట
మఘువుఁడప్పుడు చాల సమర్షఁజెందె
జలదతతికి ముహూర్తలాం ఛనతఁదాల్చి
వింట శరముసంధించి యవ్వీరునేసె 170

ఉ. ఆ విశిఖంబు తద్రఘు భూ జాంతరసీమఁ బ్రవేశమై వెసం
ద్రావ దొణంగె శోణితము రాక్షస రక్తమె కాని యెన్నడున్
వావిరి నాబఁదీఱ రుచివన్మను జాస్రము నానలేమి గాం
క్షావశవర్తియై వెడలఁ గానని కైవడి మర్మలగ్నమై 171

సీ. సురుచిర భానుతేజోభాసమాన ప్ర
తాపార్జిత సపత్నవ్రజుండు

హర సుశిక్షిత మహితాస్త్రకోవిదుఁడైన
విభుదసేనానాథ విక్రముండు
రఘుఁడప్పు డలిగి యైరావతా స్ఫాలన
పరుషతారాంగుళీ పంచకంబు
ప్రణుతి పాత్రవిలాస భవ్యపులోమజా
హారి పత్రవిశేషకాంకితంబు

తే. నైన యాఖండలుని దృఢాయత భుజమున
నాటె నిజబిరుదాంక సనామ చిహ్నా
తాతి నిశితాగ్ర ఘోర సాయకము మిగుల
రోషభీషణ మూర్తియై క్రోధమడర 172

చ. మఱియు, మయూర పక్షకృ తమంజుల పుంఖశరంబుచే బురం
దరుని మహాశని ధ్వజము ధారుణిపై బడనేసె దానవా
హరిసుర రాజ్యలక్ష్మి బలు పంతయు ద్రుంచెను వీడటంచుదు
ర్భర తరకోపమా రఘుని నుదయించినఁ బేర్చెనంతటన్ 173

తే. అయ్యో! జయకాంక్షులగువారికాలమూర్ధ్వ
మునకు క్రిందికి నిగుడ సంపూర్ణపక్ష
సహిత భుజగోపమములైన శరచయముల
సిద్ధసైన్యంబు లోకవంకఁ జేరి చూడ 174

చ. అలయిక లేక దట్టముగ నమ్ములు గ్రక్కున గుప్పిగుప్పియుం
గెలువఁగ నోపఁడయ్యె రఘు నిన్ రిపుదుస్సహ తేజునింద్రుఁడు
జ్వల నిజరూపధారియగు వాని హుతాశను నెన్నివానలం
జలదము శాంతుఁజేయుటకు జాలనికైవడి నద్భుతంబుగన్ 175

చ. సముచిత గంధరమ్యాహరి చందన చిహ్నిత వాసవప్రకో
పమునఁ బ్రమథ్యమానకల శాంబుధికైవడి మ్రోగుచున్నయ
య్యమర వరేణ్యు మౌర్వీరఘుఁ డర్ధశశాంకశిలీముఖంబునం
దమకము మీఱఁగా దునిమె దారుణ విక్రమశాలి వీడనన్ 176

చ. భిదురియుఁ గేలి విల్విడిచి పెట్టె యమర్షమువృద్ధిఁబొందగ
ట్టెదుటఁజెలంగు విద్విషుని మృత్యువుఁ గూర్పఁదలంచి పర్వత
చ్ఛద సముదాయ భేదన విశంకటమై తనరారుకైదువున్
గొదఁగొని పూచి పట్టె యతికోపనుఁడై గనుపట్టెబెట్టుగన్ 177

వ. ఇట్లుఁగనుపట్టి యతని వక్ష స్థలంబుపలక్షించి వజ్రాయుధంబున
నడచిన

చ. కులిశము వచ్చి పేరురముఁగ్రుచ్చికొనన్ నిజసైనికాశ్రమం
డలముల తోడఁగూడి మరణంబునుఁ జెందిన యట్లధారుణీ
స్థలముల వ్రాలి వెంబడిన తద్వ్యథఁబోకడఁ బెట్టిలేచెను
జ్వలతరవాహినీప్రబల సమ్మద పూరముకన్నమున్నుగన్ 178

తే. అట్లు నొచ్చియు, వాడి వజ్రాయుధంబు
సరకు చేయక వైరరోషములుఁ బూని
వెనుదివియని రఘుస్థైర్య వీర్యములకు
శక్రుఁడెంతయు మదిని సంతసించె
గుణము గలచోట వైరియు ఘనతమెచ్చు 179

చ. బలిమిని జేసి శైలములపై జనియెన్ నీ యకుంఠిత స్థితిన్
వెలయు మదాయుధంబునిక నీవొకరుండవు దక్కనోర్చు వా

డిలగలఁడే? మదీయమతి హృష్టతఁజెందె నహో సుపుత్ర! య
వ్వలి కడనుంచి వేడుమ నివారణ నిచ్చెద నీయభీష్టమున్ 180

వ. అని వాసవుండు మందస్మిత భాసురాననుండై పలికిన

చ. విని, నృప సూను డంపదొన వెళ్లఁ బెకల్చిన పుంఖ లిప్త కాం
చన రుచి రంజితాంగుళిని శాతశరంబున సంహరించి సాం
త్వన వచనంబులం బ్రియము పల్కు పురందరుఁజూచి విస్ఫుర
ద్వినయ విశేష భూషిత మతిం బ్రతివాక్యము లాడె నీగతిన్ 181

చ. సవన గృహంబునందు విలసద్గతి నధ్వర దీక్షఁబూని శాం
భవమగు నంశచేఁబొదలి మాకు దురాసదుఁడై వెలుంగు భూ
ధవునకు నానుపూర్వముగ తావకదూతనుఁగూడి చెప్పుచు
న్వివరము లన్నియు న్మగుల నేర్పున నీసెలవైన వాసవా 182

వ. అనుటయు

చ. నృపసుత! నీ మనోరథ మెఱింగి యొసంగితి నివ్వరంబు నే
గృప ననుచున్ యథేచ్ఛ జనియెన్ బలసూదనుఁడా రఘుండు న
చ్చపలకుతూహలంబుల సజావుగ నాత్మను దాచలేక యూ
ధపులునుఁ దానును న్మరలెఁ దండ్రి వసించిన యజ్ఞశాలకున్ 183

చ. తొలుత బలారి దూత తనతోనపుడైన యుదంత మంతయున్
దెలిపిన సమ్మదాశ్రుజలదిగ్ధకరంబున నాదిలీపుఁడ
క్కులిశహతి వ్రణాంకములఁగూడిన యా రఘురాజు దేహమ
య్యలయిక దీరగా నిమిరి యా వెన్కంగొనియాడె బుత్రకున్ 184

తే. ప్రబల శాసనుఁడా దిలీపక్షితీశుఁ
డొకటి తక్కువగా నూరునుజ్జ్వలాశ్వ
మేధములు చేసి దివికేగ మెట్లుఁ గట్టి
దలఁచెనో యాయువు నశించు తరికి ననగ 185

వ. ఇట్లశ్వమేధంబులు తొంబది తొమ్మిదియునుం జేసి కొన్నివాసరం
బులు గడచిన పిమ్మట.

చ. కరుణ యౌవనశాలికిన్ సుతునకున్ క్ష్మాభర్త శాస్త్రోక్త సుం
దర రీతిన్ నృపలాంఛనంబైన శ్వేత చ్ఛత్రమర్పించి సుం
దరితో నుండెఁ దపోవనిన్ విషయ చింతల్మాని యిక్ష్వాకువం
శ రసాస్వాముల వార్ధకోచిత కులాచారంబు లిట్లే గదా! 186

వ. ఇట్లఖిలావనీ భార దురంధరుంజేసి, దిలీపుండుఁ దపోవనంబున
కరిగినందదనంతరంబ.

## ఆశ్వాసాంత పద్యములు

ఉ. నిర్గుణ వస్తురూప! తటనిర్ఝృతి దీప్తజటాకలాప స
న్మార్గ చరాధిప ప్రకట మౌళి మణిద్యుతి యుక్త పాదధీ
స్వర్గవరేణ్య కల్పిత వికస్వర సంస్తుతి మోద విస్ఫుర
న్మార్గ సహాయనామ! పరతత్త్వ నిజాకృతి పార్వతీపతీ 187

క. కుసుమాయుధ దేహోద్భవ
భసిత సమగ్రాంగరాగ పాండుర గాత్రా!

శ్వసన వయస్య సుధాకర
వసుపతిమయనేత్ర! యక్షవల్లభ మిత్రా! 188

మాలిని

పరమ పద నివాసా! పాలితాత్మీయ దాసా !
తరుణ శశి వతంసా! తత్త్వమార్గ ప్రశంసా!
ద్విరసన గణ హారా! దేవ వంద్య ప్రచారా!
గరుడ గమన రూపా! కాంచనాహార్య చాపా! 189

## గద్య

ఇది శ్రీమదాపస్తంబ సూత్ర భారద్వాజ గోత్ర తిమ్మరాజపుత్ర మార్గసహాయేశ్వర చరణారవింద మిళిందాయమానమానస బచ్చలి కులపయః పయోధి రాకామృగాంక వీరవెంకప్రధాన ప్రణీతంబైన రఘువంశంబను మహా ప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.

* * *

# రఘువంశము

## ద్వితీయాశ్వాసము

కం. శ్రీనాథ నలిన భవముఖ
నానాదివిజాదిభక్త నవనిజమాయా
మౌనిధ్యేయా గౌరీ
మానిన్యాశ్లిష్టకాయ మార్గసహాయా! 1

వ. అవధరింపు మనంతర కథా ప్రవర్తనం బదెట్లనిన

### రఘుమహారాజు అభ్యుదయము

తే. అతఁడు గురుదత్తరాజ్యంబు నధిగ మించి
కడుఁబ్రకాశించె దివసాంతకాలమపుడు
జలజబాంధవ నిహిత తేజంబు చేత
జాలఁ జెలువొందు నల హుతాశనుని పగిది 2

ఆవె. తద్దిలీప నృపతి తర్వాతఁ బుడమికి
దొరతనంబు జెంది మెఱయు నతని
నెఱింగి వైరిజనులకెదలో మునురాజు
నగ్గిమంట పుట్టినట్టు లుండె 3

ఉ. ఆ రఘురాజశేఖరుని యభ్యుదయంబుఁ బ్రఫుల్లనేత్రులై
వారిదవాహనధ్వజము వంటిదిఁ గన్గొనినప్రజల్ ప్రజల్
పౌరులు మంత్రిపుంగవులు బంధుజనంబులు నెయ్యులుం జెలుల్
మేరయిడంగరాని యెలమిందలఁ గొల్చిరి నెమ్మనంబులన్ 4

చ. ద్విరదవరేణ్యయాన పరి దీపితుఁడైన రఘుక్షితీశుచే
ఖరకరతేజుచేత సమ కాల సమక్రమితంబులయ్యె బి
తృరుచిర సింహపీఠమున నంబుధివేష్టిత మేదినీ తలాం
తరవిచరత్సపద్మజన నాయక శంఖము పుంఖితోద్ధతిన్ 5

చ. తన నిజరూప మన్యజన తాదృగగోచరమై యొసంగగా
వనరుహగేహ వాసరము వచ్చి భజించె వసుంధరాధిప
త్యనిబిడ దీక్షచేఁబొదలు నవ్విభునుత్కట కాంతి విస్ఫుర
ద్వనజ సమాతపత్రమున వైరులగుండెలు తల్లడిల్లఁగన్ 6

ఉ. వందిజనంబులందుఁ బ్రతివారము కల్పిత సన్నిధానయై
కంద సితార్ద్ర వైభవ వికస్వరసంస్తుతివాక్యరూపమున్
జెంది సరస్వతీకమలనేత్రి నిరంతరమున్ భజించు నా
చందిరచంద్రికాధవళచారుయశోవృత విష్టపత్రయున్ 7

క. మనుముఖ మాన్యమహీశుల
కనుభవమున్ మున్నొసంగినది యయ్యు ధరా
వనిత రఘుక్షితిపతియుం
దనన్యపూర్వవలె నుండెనత్యనురక్తిన్ 8

తే. యుక్తిదండంబుఁగైకొని యొప్పెనతఁడు
సకల జనముల మనములు సంతసిల్ల
జేసె నత్యుష్ణసీతము ల్పొందనీక
మలయు మలయ భూధర పవ మానుమాడ్కి 9

తే. తనదు సుగుణాగణాధికత్వంబుచేత
గుణచయోత్కంఠమందతఁ గూర్చెనతఁడు
ప్రబల సహకార ఫలముల బల్మిచేత
తతసమోద్గమ నిబిడితఁ దరిగినట్లు 10

తే. అభినవోన్మేషమతియైన యతనియందు
నయవిదుల్సభనాడెడు నయములెల్లఁ
బూర్వపక్షంబులై పెనుపొందెఁగాని
యుత్తరంబులుఁ గావయ్యె నూహసేయ 11

తే. పరమపావనగుణముఁ బంచ భూతముల
సముత్కర్షఁబోషించె బుణ్యుఁడతఁడు
కొత్తరాజ్యమేలు నా క్షోణివిభుని
యందు నన్నియుఁ గ్రొత్తలె యయ్యెఁజూడ 12

తే. ఇందుఁడాహ్లాదనంబున నెట్టు లెట్లు
భాస్కరుండు ప్రతాపంబు వలననట్లు
వెలసె నన్వర్థనాముఁడై విబుధులలర
ప్రకృతిరంజనంబున నా ధరావిభుండు 13

తే. ఆననాలంక్రియామాత్ర మయ్యెనతని
కక్షియుగ్మంబు శాస్త్రము ర్యాదచేత
సూక్ష్మకార్యార్థ దర్శన స్ఫురణఁజేసి
నయనవర్త్మతఁగల్గె సం స్తవ్యమగుచ 14

వ. అంత

తే. స్వస్థు లబ్ధప్రశమను, నాజనవరేణ్యు
నలరఁజేసె శరల్లక్ష్మి యంబుజాత
లక్షణోపేత రెండవలలన మూర్తి
నమరిఁజెందిన సామ్రాజ్య రమయఁబోలె 15

చ. కలిగిన నీర మంతయునుఁగార్చి లఘుత్వముఁ జెందియున్న యా
జలధర పంక్తి పద్ధతి యొసంగిన దుస్సహ తద్రఘుక్ష మా
తలవిభు చిత్రభానుల ప్రతా పములూల్కొన యొక్కమాటు ది
క్కులు పది యాక్రమించె తమ కుంప్రతిరోధము లేక పేర్చుచున్ 16

తే. వాసవుండును, రఘుఁడును వార్షుకంబు
జైత్రమునునైన విండ్లు హస్తములఁగొనిరి
చతురులయ్యిద్దరు ప్రజార్థ సాధనంబు
లందుఁ బర్యాయకృత చాపులగుట యరుదె 17

తే. పుండరీకాత పత్రంబు ఫుల్లకాశ
చామరంబులుఁ గల్గి యా శరదవసర
మతనివలె నుండియునుఁ జెందదయ్యె మగుడఁ
దన్మహాశ్రీ సమృద్ధిని దానొకింత! 18

చ. అలఘుతర ప్రసాదముఖుఁడైన రఘుక్షితినాథునందు ని
ర్మల విశదప్రభానివహమంజులుఁడైన సుధాంశునందు క
న్నులుఁగలవారికెల్లనుఁ గనుంగొను ప్రీతి సమప్రకారమై
వెలసెనతిస్ఫుట ప్రబల విభ్రమమైయపుఁడేమిఁజెప్పుదున్ 19

తే. హంసతతియందు తారల యందు కుముద
సముదయములందు వాహినీ జలము లందు
నభినవ విభూతిఁ గననయ్యె నన్నరేంద్రు
పాండుర యశోవిలాసంబు నిండినట్లు 20

తే. చెఱుకుఁదోటల నీడల జేరినిలచి
యతని యాబాల్యగుణకథా వ్యక్తమైన
యశముఁ గీర్తింపుచుండుదు రనుది నంబు
శాలిపాలికలుత్సాహ సహితులగుచు 21

క. కుంభజుని యుదయ సంపద
నంభస్థితి యచ్ఛమయ్యె నరుల మనంబుల్
గాంభీర్యముడిగి కలిగెన్
జృంభద్రఘు పరిభవంబు జెందునటంచున్ 22

తే. అమ్మహీనాథు విక్రమ మనువదించు
నట్టు లేరుల దరుల గో రాడఁ జొచ్చె
నాముక మహోక్ష నిచయంబు లంపలంబు
లైన మూపురములు చాల నందమొసఁగ 23

తే. కలభ మదగంధమునుఁ బోలు వలపుఁగల్గు
సప్తవర్ణసమంబుల చందమెఱిగి
ఈర్ష్యచేబలెఁదద్వాహి నిభచయంబు
సప్తవిధముల మదవిస ర్జనము చేసె 24

తే. వాహినుల గాలి నడఁగల పాటిఁజేసి
మార్గముల నల్పతర కర్దమములఁ జేసి
దండయాత్రార్థ మమ్మహీధవ వరేణ్యు
నపుడు ప్రేరేచెఁదచ్ఛారదాగమంబు 25

## రఘుమహారాజు దిగ్విజయయాత్ర

క. తురగారాత్రిక విధికై
పరువడిఁ బూజించి వేల్వఁ బడిన కృశానుం
డర విడిచి తెల్పె రఘునకు
నరి జయ శుభముఁ బ్రదక్షిణార్చిః కరుఁడై 26

శా. విప్రాశీర్వచన ప్రభావ విలసద్వృద్ధి ప్రభన్ గుప్తమౌ
లప్రత్యంతుఁడు శుద్ధపార్ష్ణి హృదయోల్లా సుండునై దిగ్జయే
చ్ఛాప్రాగల్భ్యము చూపుచున్ వెడలె రాజన్యుండు షడ్రూప సై
న్యప్రావీణ్యము మెచ్చుచున్ వివిధ తూర్యధ్వానముల్ నిండగన్
27

క. పురజరతాంగనలా భూ
వరుపై నాచారలాజవర్షము లెలమిన్
గురిసిరి మురహరుపై మం
ధరద్రుతబిందువులు పాలతరగల వోలెన్ 28

క. అమరేంద్రుఁబోలు నా భూ
రమణుండు తొలిసారి నడిచె ప్రాగ్దిశ కనుకూ
ల మరుత్కంపిత కేతన
సముదయముల శాత్రవులకు జడుపెదఁబొడమెన్ 29

క. రథఘుటితరేణు పటలిన్
పృథులాంబుద తుల్యదంతి బృందమ్ముల చే
తధరణి గగనము తారా
పథము ధరాభాగమగుచు బాటల నడిచెన్ 30

తే. ముందరఁ బ్రతాపమావెన్క భూరిశబ్ద
మంతట రజంబు దాని యనంతరంబ
రథకదంబంబు నగుచు శీఘ్రముగ నడిచెఁ
జటుల తత్సైన్యతతి చతు ష్కంధ వోలె! 31

మ. మరుదేశంబు లనూపముల్ తరణి గమ్యప్రోది నూల్కొన్నడల్
హరిదశ్వప్రభకుం బ్రవేశమొక నాడైనన్ గనరాని భీ
కరకాంతారము లిండ్లుతోటలు నునైకన్పట్టె నమ్మేది నీ
శ్వరుసామర్థ్యమునన్ జమూతతికిఁ ద్రోవంబోవుచోనంతటన్ 32

తే. అమ్మహితసేన తన వెంట నంటి నడువ
నాతఁడు వెలింగె భర్గజూటాంత రాళ
గళిత నిర్ఝర దాని సాగరము కడకుఁ
బ్రమదమునఁ దెచ్చునల భగీరథుని పగిది 33

తే. చాపకట్టుగణ బడి ఫలచయమురాలి
విఱిగి తఱచుగఁ బుడమిపై నొరిగియున్న
వృక్షములచేత నమ్మహీ విభు మతంగ
జముల కుల్చుణ మయ్యె మార్గముఁదనర్చి 34

క. తాళికుఁజని నిబిడాటవి
నీలంబగు కదలిపొంత నృపమణి చేరెన్
చాలన్మ్రందర నగపడు
మేలగు గ్రామంబు లాక్రమించుచుఁ గడిమిన్ 35

తే. సింధు వేగంబువలనఁ బోషింపబడిన
యట్లు నమ్ర సముద్ధ ర్తయగుటఁజేసి
రక్షణంబందె నమ్మహారాజు చేత
వైతసీ వృత్తిఁ గైకొని వైరి గుణము 36

ఉ. ఓడలు సాధనంబులుగ నుద్ధతులై తనతోనెఁ దీర్చిపో
రాడెడు వంగ భూపతుల నందఱఁగయ్యమునం జయించి యా
ప్రోడసురాప గార్ఘుర సమూహము సంధుల యందు నిల్పినా
గౌడ జయాక్షరాంకితములై కనుపట్టెడు గెల్పుగంబముల్ 37

తే. తొలుతఁ బెకలింపఁబడి వెన్క నిలువబడుచు
కలములునుఁ బోలె సుహ్మ భూకాంతులెల్ల
నతని పాదాబ్జములకు సాష్టాంగ మెఱఁగి
కానుకలొసంగి వెస ననుగ్రహముఁగనిరి 38

మ. కపిశానామతరంగిణీమణిని తుంగప్వాంగ మాతంగ సే
తుపథంబూని తరించి యుత్కళ జనస్తోమంబు మార్గంబుచూ
ప పదాత్యశ్వ రథేభ సంఘములతోఁ బ్రద్యోతనాంశు ప్ర
తాప ప్రతిష్ఠుండరిగెన్ కళింగమునకున్ పాదోధి ఘూర్ణిల్లగన్ 39

ఉ. అంత మహేంద్ర శైల శిఖరాగ్రము దీక్ష నిజప్రతాప స
క్రాంతముచేసి భానుకుల రంజకుఁడైన రఘుండు దానదు
ర్దాంతగజంబు కుంభముల దాపున శాతముఖాంకుశాగ్రమున్
యంత దృఢ ప్రయత్నపరుఁడై తన నెర్పునఁ జేర్చు కైవడిన్ 40

చ. అదిగని దీర్ఘరోష వివశాత్మకుఁడైన కళింగనాయకుం
డెదిరిచె నమ్మహీవిభునవేక నిశితాంబక పంక్తిచేత ప
క్షదళన బుద్ధితో నశనిగైకొని వచ్చిన పాకశాసనుం
గదిసి శిలాసమూహములఁ గప్పగణంగిన యద్రికైవడిన్ 41

తే. అహిత నారాచదుర్దిన మహిమ నోర్చి
మంగళస్నాతుభంగి నమ్మనుజ విభుఁడు
సంగ్రహించెను జయరమా సంగమంబు
సైన్యములుఁ ద్రావె నారికేళాసవంబు
రిపుయశఃపాన మంగీక రించినట్లు 42

తే. ధర్మ సంగ్రామ విజయి యా ధరణినేత
యమ్మహేంద్రాధి నాథుని యాజిఁబట్టి
విడిచి, యాతని సిరిఁగొని పుడమి మగుడ
నిచ్చి, బహుమాన మొనరించి యింటికనిచె 43

క. ఫలవత్పూగ శ్రేణులుఁ
గలిగి పయోరాశి వేలఁగను పెడుఁద్రోవన్
బలవంతుఁడాతడరిగెన్
వలనొప్పఁగఁ గుంభభవ నివాసకు దెసకున్ 44

తే. కరటి సందోహమద గంధ గంధిరైన
సైన్యపరిభోగ మహిత లక్షణము చేత
శంకనీయను(గావించె జలనిధాన
మునకు( గావేరి నద్ధరాభుగ్వి విభుండు 45

శా. హారీత ప్రకర ప్రచార రమణీయానేక శుంభన్మరీ
చారామంబుల( బోలు చందనగిరి ప్రాంతస్ఫువద్భూములన్
జేరెం దిగ్విజయేచ్ఛ చే(బయనముల్ సేయంగనూల్కొన్నయ
వీరాగ్రేసరు సైన్యమున్ రిపుజనుల్వీక్షించి భీతిల్ల(గన్ 46

క. తురగ ఖురక్షుణ్ణైలా
సరస ఫలక్షోద మెనసి సమగంధములై
మెరయు కరిగండ తటముల
బరివేష్టింపుచు నొసంగె( బరిపరిగతులన్ 47

క. ద్విరసన వేష్టిత చందన
తరువుల తరులందు( ద్రిపది దళన సమర్థ
ద్విరదగ్రైవేయంబులు
సరసములై కట్టినట్ల జారకయుండెన్ 48

క. ఏ దిక్కునందు భాస్కరు
మేదుర రుచిమంతంమగుచు మెల(గు(దదాశన్
వేదన( గయికొనిరి రఘు
క్ష్మాదయితుని తేజమోర్వ( జాలక పాండ్యుల్ 49

తే. నిజ సమార్జిత సితయశోనికరమట్ల
తామ్రపర్ణి సమాగమోదన్వదుదర
జాత మౌక్తికరాసు లొసంగిమ్రొక్కి
రంతకాశామహీశులయ్యధిప మణికి 50

చ. దరులను చందన ద్రుమ కదంబముఁగల్గి కృతాంతు నాశకున్
గురుకుచవిభ్రమంబు లొనగూర్చెడు చందన దర్దురాద్రి సుం
దరతట సీమలందుఁ బ్రమదంబున కొన్నిదినంబులుండి భా
స్కరకుల దీపకుం డతఁడు గంధగజాశ్వ రథాళిఁ గొల్వఁగన్ 51

క. దూరత్య క్తాంబు ధియై
జారిన వస్త్రంబుఁగల రసా కటిపొలుపున్
మీరిన సహ్యగిరిన్ దు
ర్వార పరాక్రముండు రఘుఁడు వడిలంఘించెన్ 52

తే. పారశీక జయోత్సాహ భరితమైన
యతనిసైన్యంబు విడిచిన నంబురాశి
రామమార్గణ దూర నిరస్తమయ్యు
సహ్యగిరి చేరియుండిన చందమొందె 53

క. భూరి భయముక్తభూషణ
కేరళ భామాలకములఁగీల్కొలిపెన్ సే
నారజము నతఁడు చూర్ణ
స్ఫారతరాలేపములకుఁ బ్రతినిధిగాగన్ 54

క. మురళా పనవోద్ధతమగు
సురుచిరకైతక రజంబు సొబగు వహించెన్
వర తద్రఘు భట కంచుక
పరిసరములు నప్రయత్న పటవాసగతిన్ 55

క. చరదశ్వ నివహదేహ
స్థిర వర్త్మజ శింజితముల చేతంజెందెన్
పరిభవమునల సమారుత
పరికంపిత రాజతాశవన నినదంబుల్ 56

మ. కమనీయాకృతి వైభవోచ్చల లసత్ఖర్జూర శాఖా నిబ
ద్ధమదేభా ప్రతిమాన దాన సలిలోద్గార స్ఫురద్గండ దే
శముల రాలె ద్విరేఫముల్ వికచపుష్ప వ్యాప్త పున్నాగ వృ
క్షములందుండి తటాల్న వచ్చి యతి శశ్వత్సౌర భాపేక్షచేన్ 57

క. అవకాశమిచ్చె రాముని
కవిరళ సంప్రార్థనమున నంభోనిధియా
యవనినాథున కపరాంత
తవిభువ్యాజమునఁబన్ను తానె యొసంగెన్ 58

తే. దీప్తమాతంగ సందోహ దీర్ఘ రదన
సముదయోత్కీర్ణ సువ్యక్తిచటుల శౌర్య
లక్షణయుత త్రికూటంబు నాక్షమాధి
పతి జయస్తంభముగఁ జేసె బలిమినచట 59

తే. పారశీకులఁ గెలువ నప్పార్థివుండు
స్థల పథంబున నరిగె వశ్యత దొఱంగి
వరలు విషయాఖ్యశత్రువంచుకొనఁగ
తత్త్వ విజ్ఞానమూదిన తపసికరణి 60

క. యవనీముఖ పద్మంబుల
దవిలిన మధు జనితమదముఁ దద్రఘు ధాత్రీ
ధవుఁడోర్వఁడయ్యె నబ్జో
త్సవరవిరశ్ములు నకాల జలదము భంగిన్ 61

క. హయసాధనులు తురుష్కులు
రయమున నెదురింపఁదుముల రణమపుడయ్యెన్
భయద ధనుర్నాదజ్ఞే
య యియుత్సు విరోధి వీరమగు రజమడరన్ 62

క. శరకృత్త శ్మశ్రుల, యవ
నరనాథోత్తమాంగనద్ధము చేసెన్
సరఘా వ్యాప్తక్షౌద్రో
త్కరములచే బోలె రఘుఁడు తద్రణ ధాత్రిన్ 63

క. కిరణముల చేత రసముల
హరియింపన్ సూర్యునట్లు లంబకముల చే
వరుస నుదిచ్యులఁ బొరిగొన
నరిగెన్ రఘుఁడుత్తరాశ కభి ముఖుడగుచున్ 64

తే. అజిన రత్నాస్తరణాఢ్యంబులైన
ద్రాక్ష పందిళ్ల క్రింద తదృట చయంబు
లపనయించిరి నిజవిజయశ్రమముల
మధురమధుపానముల చేతఁ బథము నందు 65

క. మణిమయ మూర్ధ త్రాణము
లణకువతో దీసి శరణమందిరి శేషుల్
ప్రణతి ప్రతీకారంబులు
గణుతింప మహాజనముల గాథామర్షల్ 66

క. వేలా వినేష్టనంబులు
దూలిన మార్గశ్రమంబుతో నారఘు భూ
పాలుని హయములు విడిసెన్
కీలిత కంధర కుసుంబకేసర తతులై 67

తే. అందు హూణావరోధరాకేందు ముఖుల
సుందర కపోలములకు నస్తోకనిబిడ
పాటలాదేశియయ్యె స్వభర్తృ ఘటిత
శౌర్య రఘు భూమిపాల ప్రచారమపుడు 68

ఉ. ఆజనపాలు విక్రమము నాప సమర్థుఁడు గాక వచ్చి కాం
భోజులు సాగిలింబడిరి పూర్ణమదోదక గండ భాగవి
భ్రాజిత మత్తదంతి నికరంబులకుం దగు కట్టుగొయ్యలై
రాజిలు నూడుగున్ గడుసుమ్రాకులతోనతి నమ్రమూర్తులై 69

ఉ. కోసల దేశరాజగు రఘుక్షితి నాథునిఁ జేరె నిర్భర
త్రాస సమేత తన్నరవర ప్రకరార్పిత వాహనోత్తమో
ద్భాసిత విత్తరాసులు పతానివహంబు జారవయ్యె న
వ్వాసవ సన్నిభున్ గెలుపు వల్ల జనించిన గర్వలేశముల్ 70

క. అక్కాకుత్థ్సుడు హిమగిరి
యెక్కెన్ హయసాధనంబు లెసఁగఁగనంతన్
జక్కని తత్కూటంబులఁ
గ్రిక్కిటిసిన ధారజమును వృద్ధింబొందన్ 71

ఉత్సాహ

అంత మంచుగొండ యెక్కె నద్ధరాభుజుండు ని
శ్చింత దురగ సాధనములు చెలంగద చ్ఛిఖాళికిన్
చెంత నెగయు ధాతురజము చేతవృద్ధినీయఁగా
నంతరంగమందు నంటి నుండు వాడు నుంబలెన్ 72

చ. వినుత గుహాంతరంబులఁ బ్రవేశముఁగైకొని నిద్ర జెంది లే
వని రఘుతుల్య పత్వయుత పంచముఖంబుల వెన్కచూపుల
మ్మనుజవరేణ్య సైన్య పరిమాణ దరిద్ర పిటిష్ఠ గోష్ఠమం
దును హరి కోటి సంభ్రమము దూరము చేసెనటంచుఁ దెల్పెడిన్ 73

తే. భూర్జముల యందు మర్మరీ భూత మగుచు
కీచక ధ్వని హేతువై యేచిరాగ
శకరంబులతోఁ గూడి సేవ చేసె
నయనమున నారఘునకు మందానిలంబు 74

చ. నిబిడిన మేరువృక్షముల నీడలలో మృగనాభి వాసనన్
బ్రబలిన మంజులోపల పరంపరలందుఁ దదీయ సైనికుల్
సొబ గమరంగఁ జేరుకొని సొక్కినయట్టి వథ శ్రమంబు ధీ
బలబల విశ్రమించిరి పరస్పర వాక్యము లాలకింపుచున్ 75

చ. సరళ మహీజబద్ధగజసంచయ సంగతకంఠశృంఖలా
స్ఫురిత రుచిచ్ఛటా కలిత భూరితరోషధులవ్వసుంధ రా
వరునకు రాత్రులందు ననవద్యతి లారసశూన్యదీపి కో
త్కర విభవంబు చూపెనుచిత ప్రబలత్వముతో వెలుంగుచున్ 76

చ. తెలిపెఁ గిరాత వీరులకు దీర్ఘ గజవ్రజ కంఠరజ్జు ని
ర్దళిత విశాలవల్కల నితాంతమనోహర దేవదారువుల్
బలవదినేకప ప్రకర వర్ష సమున్నతి నమ్మహీశుఁ డు
జ్జ్వలుఁడయి నిల్చి పిమ్మట విసర్జన చేసి నివాస భూములన్ 77

చ. అచట రఘుక్షమాపతికి నయ్యెను ఘోరమృగంబు పార్వతే
యుచయముతోడ బాణఘటనాశ్వసముద్భవమై మహోగ్రమై
ప్రచుర శిఖా సమూహమయి రాజకమందుచు భీమరూపమై
వచన విలక్షణంబగుచు వహ్ని రణావని నిండఁబర్వఁగన్ 78

క. అమ్ముల నుత్సవ సంకే
తమ్ములు గల పార్వతేయతతి నిగతోత్సా
హమ్ముగఁ జేయుచు భుజవిజ
యమ్మున్ బాటించె కిన్నరావళి చేతన్ 79

తే. వారుపాయన పాణులైనవచ్చి నిలువ
నప్పుడన్యోన్య విజ్ఞాతలై తనర్చి
ధరిత్రీనాథుని సారమయ్యావని విభుఁడు
నవని విభూసార మద్రి నాయకుఁడు నెఱిఁగె. 80

క. అందక్షోభ్య యశంబులు
నందముగఁ బ్రవేశఁబెట్టి యాతఁడుదిగియెన్
క్రిందికి పౌలస్త్యుని బో
ల్పందగు నగ్గిరికి సిగ్గుపచరించు గతిన్

తే. అతడు విస్తీర్ణ తాహితుండైన మాత్ర
మున వణంకెను ప్రాగ్జ్యోతిష నగర పతి,
తద్గజాలానతాప్రాప్తిఁ దనరి యున్న
ప్రబలకారాగరుద్రమ వ్రజము తోడ

తే. అపుడు ప్రాగ్జ్యోతిషేశ్వరుఁడా వృతార్క
మంబు దాచ్ఛన్న దుర్దినంబైన యతని
*రథపథ రజంబు పటిమ కోర్వక కలంగె*
సేన పెంపున కోర్వమి చెప్పనేల! 81

చ. మునుపరికట్టునే గజ సమూహము జేరి రిపురాజకోటి న
య్యనుపమ భిన్న గండయుగ హస్తిగణంబుల తోడ బాక శా
సను భుజవీర్య ధిక్కరణ శాలి నిజస్ఫుట శౌర్యు నారఘుం
గనుఁగొని కామరూపపతి గ్రై కొనియెన్ వెస నమ్రభావమున్ 82

తే. కామరూపేశ్వరుండైన క్షామవిభుండు
హైమ పీఠాది దేవతయైన యతని
పదయుగచ్ఛాయనిర్పించె భక్తితోడ
రత్న పుష్పోప హార పూరములచేత 83

క. ఈగతి దిగ్విజయంబును
రాగముతోఁజేసి మలిపె రథమున్ ఛత్ర
త్యాగ ధరిత్రీశ శిరో
భాగ పరివ్యాప్త రేణు పటలంబెసఁగన్ 84

తే. మరలి సర్వస్వదక్షిణాభరణమైన
విశ్వజిన్నామ యజ్ఞమవ్విభుఁడుజేసె
సత్పురుషులుఁ గావించిన సంగ్రహంబు
విడుపునకుఁ గాదె మేఘ నివృత్తి పగిది 85

సీ. విశ్వజిద్యాగ మివ్విధమున నొనరించి
సవనాంతమున మహీధవులఁబిలిచి
బహుమానము లనేక భంగులనొనరించి
వారి పరాజయ వ్యసనముడిపి
చిరవియోగోదయ విరహవైధుర్య శు
ద్ధాంత కాంతా దర్శనాంతరంగ
బంధురోత్సాహ సంపన్నులుఁగావున
సచివోక్త దీర్ఘ విచారుఁడగుచు

తే. ప్రియవధూ మధుర సాశ్వాస భయ నివార
కా సమ స్నేహ వాక్కుల నలరఁజేసి

యాత్మ విషయంబులకు నేగుఁ డనుచు నపుడు
సెల వొసంగెను కాకుత్థ్స కులవిభుండు 86

సీ. అమ్మేదినీనాథు లందఱు నాత ప
త్రాంకుశ హలకులి శాదిభాగ్య
రేఖా కలాప పరిష్కృతము బ్రసా
దలభ్యంబునైన తల్లలిత చరణ
యుగళినంగుళులందు నొయ్యనఁబ్రస్థాన
యోగ్యప్రణతులచే నుత్తమాంగ
మంజుల ప్రక్చ్యుత మకరంద రేణు
పురముచేత గౌరవర్ణంబుఁగలుగు

తే. వానిగాఁజేసిపోయిరి తమ పురముల
కలఘు మదకల దంతి వాహన పదాతి
బహుళ వాహిని వెనువెంట బలసి నడువ
నందలము లెక్కి యుచిత ప్రయాణములకు 87

## రఘుమహారాజు ఔదార్యము

తే. విశ్వజిద్యాగ మొనరించి విత్తమెల్ల
దానమొసఁగిన యమ్మహీధవరేణ్యుఁ
జేరె కౌత్సుండు పరతంతు శిష్యుఁడప్పు
డాత్మ వేద్యుండు గురుదక్షిణార్థి యగుచు 88

వ. అతియశుఁడాతిథేయుడు ననర్ఘ్యగుణ ప్రథమాన శీలుఁడా
నతుఁడును వీతధరాను రాగుడు మృదుజ్వలపాత్ర నర్ఘ్యమున్

జతనముగాగ నుంచుకొని సంయమివర్యుశ్రుతప్రకాశున
య్యతధి నెదుర్కొనెన్ నిజగృహాంగణ దేశమునందు భక్తితోన్ 89

ఉ. మానధనాగ్రగణ్యుఁడు సమస్త విధిజ్ఞుఁడు కృత్యవేత్తయున్
మానవ భర్త యా మునికుమారుని సంయమి యోగ్యవిష్టరా
సేనుని శాస్త్ర చోదిత విశిష్ట సపర్యలఁదేల్చి తత్సమీ
పాన వినమ్రతాంజలి నిబంధనుఁడై వసియించి యిట్లనున్ 90

మ. కుశ బుద్ధి!కుశలంబె నీగురునకుం గూఢార్థ శాస్త్రంబు లా
రసి లోకోత్తము చేనెఱింగితివె జీవశ్రేణి ముష్మాంశుచే
విశదీ భావము గాంచె నట్లతడు సంవిత్ప్రౌఢ వాచంయమీం
ద్రశరణ్యుండును నగ్రగణ్యుఁడు గదా సర్వజ్ఞులందెంతయున్ 91

తే. వాఙ్మనః కాయ కృతమును వజ్రధైర్య
హానికరమునుఁద్రివిధంబునైన యతని
తపముఁ బ్రత్యూహముల చేతఁదరిగిపోక
దినదినోన్మేషమున నున్నదె మునీంద్ర 92

తే. ఆలవాలంబు లొనరించి యాత్మ జాధి
కముగఁ బెంచిన యాశ్రమ క్ష్మారుహముల
కలతఁ దొరగించు వానికి నాశుగాది
బాధ లేకున్న యదిగదా సాధువర్య 93

చ. మునులు దయాళులౌటకు, శముల్నియమ వ్రజసాధనంబులై
నను, దమమెంత మానక యనారతముంబెనుపంగ వృద్ధిఁగై

కొనుచుఁ దదంగ తల్పములకున్ గళిత స్వకనాభినాళ మం
డలము లొసంగుచుండు హరిణంబుల పిల్లలు లెస్సయున్నవే 94

చ. అనయము నేమిటన్గలుగు నందరి కిన్నియమాభిషేకమున్
దనర బితాళ్లకున్గలుగుఁ దర్పణ దాన విధాన నేమిటన్
దినదినముంచ షష్ఠములఁ దింఛ్రిలు నెచ్చటి సైకతంబు లౌ
ఘన భవదీయ తీర్థములుఁ గై కొనునే యభిరామవైఖరిన్ 95

చ. సమయ సమాగతాతిథి నిసర్గహిత ప్రతిపాదకంబు వ
న్యము మునిజీవనాస్పదము నై పరిపాకము నొంది తావ కా
శ్రమమున దీప్తమౌని పరిగ్రామ నివాస కడంగబృందము
దములు మొఱంగి మేయవు గదా వనసీమకు వచ్చి చెచ్చఱన్ 96

చ. సకలజనోపకార కృతి శక్తి ధరించి ద్వితీయతాస్థితిన్
బ్రకటితమైన యాశ్రమ భరంబు వహింపఁగ నీకు నిప్పుడిం
చుక సమయంబు నిచ్చెనతి శోభితుఁ జేసి ప్రసన్నుఁ డైన తా
వక గురు నాజ్ఞపుచ్చుకొని వచ్చితివయ్య గృహస్థుఁడౌటకున్ 97

చ. వనమున నుండి మీగురుని పంపున వచ్చితి, నీవెనన్నుఁ బా
వనుని నొనర్పవచ్చితొ, భవద్వినుతాభి గమంబు చేత నా
మనమిది తృప్తినొందదు సమగ్రతరార్హత నొప్పు నీవనం
బనిచిన యప్పనిన్ బరమ భక్తిఁ దలిర్పఁగ జేయకుండినన్ 98

తే. అర్ఘ్యపాత్రాను మితధను త్యాగియైన
యతని గంభీర వాక్యంబు లాలకించి

యాత్మకార్యంబు పై దుర్బలాశుడఁగుచు
నతని వరతంతు శిష్యుఁడిట్లనుచుఁ బలికె 99

చ. అలఘు సుఖంబు మాకుఁ గలదంచు నెఱుంగుము రాజ నీవు భూ
వలయము నేలగాఁ బ్రజకు వచ్చునె కీడు, దివాకరుండు ని
ర్మల రుచిఁదేజరిల్లఁగఁ దమంబు జనంబుల దృష్టి కేగతిన్
వెలయఁగఁ జేయు నావరణ విభ్రమ మున్నరలోక నాయకా 100

ఉ. భూవర! మీకులోచితము పూజ్యులపైఁగడు భక్తిసేత పూ
ర్వావని పాలురన్నడచి తందున నాకు విషాదమయ్యె యా
చ్నావశ కీర్తినై సమయసంగతిఁ గానక యిప్పుఁడేను ని
న్నీ విధి వేడవచ్చుట నికేమని పల్కుదు నన్య వాక్యముల్ 101

తే. సార్వభౌముండ వయ్యు యజ్ఞంబు కతనఁ
గడు దరిద్రుండవై నీవుఁ గానఁబడితి
కొఱఁతఁగాదిది కళలెల్ల సురలకొసఁగి
క్షయము నొందియు విభుఁడు శ్లాఘ్యత గనండె! 102

చ. జనవర పాత్ర యోజిత విశాలత రర్థిదనర్చి యిత్తరిన్
దనుభృతి నుండి మాత్రము నితాంతము లల్గెదరణ్య వాసు లె
ల్లనుఁ దన పెంపునున్నఁ బ్రబలత్వముఁ డీల్వడినట్టి గంట జి
క్కిన నివ్వరిబలెన్ భువనకీర్తిత దాన వినోదశాలివై 103

చ. అదిగన కవ్వదాన్యుని త్వదన్యుని వేడియు నన్యకార్య సం
పదగల యేను మద్గురుని మన్ననఁగాంచెద విత్తమిచ్చి పో

యెదను శుభంబు నీకగును హీనజలోధరమైన శారదాం
బుదమున కేల యానపడు మున్పటికైవడి చాతకంబిలన్ 104

చ. అని చనబూను కౌత్సుని ప్రయాణము మాన్పి రఘుక్షితీశ్వరుం
డనియె మహాత్మ! త్వద్గురు సమర్పణ యోగ్య పదార్థ మెద్ది?యా
ధన పరిమాణ మెంత? విశదమ్ముగ నానతి యిమ్ము, రిత్త వో
వునె నను( గూర్చి వచ్చిన ప్రయోజన, మల్పులె భానువంశజుల్
105

చ. అనుటయు నాయథావిధి కృతాధ్వరు నాశ్రమ సర్వవర్ణ పా
లన చణునిన్ స్మయోదయ విలక్షణునిన్ రఘువున్, విచక్షణుం
డన(దగు బ్రహ్మచారి భరితాదరు(డై పరికించి బ్రస్తుతం
బునయ వాక్య పూర్వమున నంతయు( దెల్పె సవిస్తరంబుగన్
106

తే. చదువు చాలించి వేడితి గురునినెంత
యు దక్షిణ( గొనుమటంచు నొజ్జయస్మ
త్కృపాస్థలితోపచార భక్తిలెక్కిం
చె మును మున్ను నిర్దయ ప్రాకటముగ 107

వ. తదనంతరంబ మ త్ప్రాణ నిర్బంధంబునం గనలి

చ. ఎదనితఁడర్థ శూన్యు(డని యెన్నకపల్కె గురుండు పార్థనా
పద దృఢరజ్జు బంధనము పాల్పడి కోపము పుట్టి నాకడం
జదివితి(గాదె నీవు పదునాలుగు విద్యలు వాని సంఖ్యతో(
బదియును నాల్గు(గు గోటులు సువర్ణము లిమ్మని రాజశేఖరా!
108

శా. ఆనేనిప్పుడు నిన్నుఁబార్థివ సమాఖ్యాశేషుగా సర్వపా
త్రానిర్మాణముచే నెఱింగికొని నిర్బంధించుటల్ మానితిన్
న్యూనత్వేతర మచ్ఛ్రుత క్రయము ధన్యుల్ గాక రిక్తుల్ ధరి
త్రీనాథాగ్రణులైనఁ జేయగలరే తాదాత్మ్య పూర్ణంబుగన్ 109

వ. అని

ఉ. వేదవిదగ్రగణ్యుఁడగు విప్రకుమారకుఁడిట్లుఁదెల్పు దా
రాదయితోపమానుఁడు నిరస్తతరౌఘ నిజాక్షవృత్తి య
మ్మేదిని పాలశేఖరుఁడు మిత్రకులాఢ్యుఁడు మందలించె ద
ద్భూ దివిజావతంస మగు పుణ్యునిఁ గౌత్సుని క్రమ్మఱింపఁగన్ 110

మ. శ్రుతి పారంగతుఁడాశతో ధనము యాచింపంగ నేతెంచి కా
మితముంజెందక తావదాన్యునొరునిన్ భిక్షింపనేగెన్ రఘు
క్షితి పాలోత్తము నొద్ద నుండి యను దుష్కీ ర్తి ప్రచారంబు నా
నా వృతమౌ గాత మునీంద్ర నా కినకులావిర్భావ సంప్రాప్తికిన్ 111

చ. అతి మహితాస్మదీయ విదితానలగేహము నందుఁ బావక
త్రితయముమధ్యనుండుముత్వదీయహుతాశను పోల్కి రెండుమూ
డు తిథులు కౌత్స నీవు గురుఁడుంబ్రియ మందగనేఁ బ్రయత్నమ
ప్రతిహత శక్తినై యొనరుపం గలవాఁడ ద్వదిష్ట సిద్ధికిన్ 112

ఉ. భూమి సురుండు నట్లయగుఁ బొమ్మనుమంత్రియమంది యాధరా
స్వామి యమోఘ సంగర మవార్యమటంచు గ్రహించెఁ బార్థివుం
డీ మహియాత్తసారయని యెన్ని కుబేరునిచే ధనంబు గై
కోమది నిశ్చయించి మునిగోరిన యంతయు శౌర్యధుర్యుఁడై 113

చ. అపుడు వశిష్ఠమంత్ర సలిలాభిషవాత్త మహాప్రభావమై
నృపుని రథప్రచారము గిరివ్రజ సాకరపుష్కరంబులం
దీపగత విఘ్నమయ్యె పృషదశ్వ సహాయము నన్బలాహకా
నుపమ విహార మప్రతిహతోద్ధతిరైయి కనుపట్టు చాడ్పునన్ 114

చ. ప్రయతుఁడు ధీరుఁడున్నగు నృపాలకుఁడా రఘుఁడెక్కెఁబొద్దునన్
జయదము నస్త్ర గర్భితము సజ్జితమున్నగు తేరిపైఁగుభృ
చ్ఛయములోన నితండొక రసాపతి యన్మతి రాజరాజున
వ్యయ బల సంపదన్ గెలువ నాత్మఁదలంచి ప్రతాప శాలియై 115

క. ప్రాతః ప్రయాణ యుతుఁడగు
నాతని కెఱిఁగించె ధనగృహాధ్యక్ష చయుం
దేతెంచి కనకవర్ష వ్రాతం
బర్థాలయమునఁ బడియె నటంచున్ 116

చ. అలఘు తరాస్యమానుఁడగు నైలబిలుండొనఁ గూర్చ నొప్పు, ను
జ్జ్వలతర భర్మరాశి నరపాలకుఁ దర్పణ చేసి సర్వముం
గులిశ నికృత్త మేరుగిరి కూటము కైవడిఁ బోలుదానిఁ గే
వల దృఢభక్తిఁ గౌత్సముని వర్యునకున్ గురు దక్షిణార్థికిన్ 117

చ. అడిగిన యంతకంటె నధికార్థమొసంగు నృపాలకుండు, దా
నడిగిన యంతె కాని, మఱి యన్యము నొల్లని యాచకుండు, నె
క్కుడు నుతిగాంచిరిద్దఱునుఁ గోసల పార్థివ రాజధాని నుం
డెడు జనకోటి చేతఁ బ్రకటీకృతులారఘు కౌత్సులిద్దఱున్ 118

చ. అతి ముదితాంతరంగుడయి యంతట కౌత్సు(డు లెస్స(గాగ బ్ర
స్థితు(డగుచున్ గ్రమేళక సతీ తురగీ శతబాహితార్థునా
నతనిజపూర్వకాయు నరనాయకు హస్తమునన్ స్పృశింపుచున్
చతురవచో విలాసములు సన్నుతికెక్క(గ బల్కె(గూర్మితోన్ 119

చ. వసుధ ప్రశస్త వృత్తముల వర్తిలు రాజులకిష్ట దొాత్రి రైయి
పొస(గుట యబ్బురంబె నృపపుంగవ! నీమహిమంబు పెంపు మా
నసమున కప్రతర్క్యమభినంద్యము వ్యోమము నీ మనీషితం
బసమగతి న్వెసం బిదికె నందఱు( జూడ(గ( జిత్రమెంతయున్
120

మ. సకల శ్రీనిధివైన నీకు నితరాశా న్యోఘముల్ పొనరు
క్త్య కథల్యాని పనేమి! తావక గుణోత్కర్షాను రూపు స్గుమా
రకు నత్యుత్తమ వర్తనుంగనుము వీరశ్రేష్ఠు నాభీల కా
ర్ముక విద్యా విధు నిన్ను మీ జనకు(డుం బోలెన్ రఘు గ్రామణీ!
121

వ. అని

## అజ మహారాజు వృత్తాంతము

మ. క్షితి బర్హిముఖవర్యు( డిప్పగిది నాశీర్వాదమర్పించి య
ప్రతిమాన ప్రమదంబునన్ గురువరప్రాంతంబునం జేరె భూ
పతియుం బుత్రుని(గాంచె శీఘ్రముగ విప్రశ్రేష్ఠు వాక్యంబు చే
నతులాలోకము జీవ లోకము తమిస్రారాతి చేతంబలెన్ 122

చ. ప్రమదారత్నము రాజపత్ని గనియెన్ బ్రాహ్మీ ముహుర్తంబునన్
సుమహద్విక్రమ బాహులేయుని( దనూజున్వాని తత్కాల జ

న్మమునం బోలిన మేటిగావున సన్మానార్హుఁడంచున్ సమ
స్తమునుల్వల్కిన ఁదండ్రిచేసె నజసంజ్ఞా సంజ్ఞితున్ వేడుకన్ 123

ఉ. రూపముఁదేజమున్నతనిరూఢ తమస్ఫుట వీర్యమున్ రఘు
క్ష్మాపతి యట్ల యా శిశు శిఖామణి కయ్యెనుఁ గార్యకారణా
రోపిత భేదమేమియు నెఱుంగక రాక ప్రదీప జాతమౌ
దీపము భంగినంచు వినుతింప దొణంగిరి లోకులర్భకున్ 124

ఉ. వేద విధిజ్ఞ సద్గురు నివేదిత విద్యలునేర్చి యౌవనో
ద్భేద విశేషకాంతియయి పేర్చునజుంగని రాజ్యలక్ష్మి యా
మోద మభర్తయందుఁగల ముద్దియ తండ్రియనుజ్ఞ గోరున
ట్లాదరణంబుతో గురుని యానతి గోరుచునుండె నెమ్మదిన్ 125

వ. తత్సమయంబునా

## ఇందుమతీ స్వయంవరాహ్వానము

తే. అనుజయగు నిందుమతి స్వయంవ్వరంబు
చాటుకొని గ్రథకైశికేశ్వరుడు భోజు
డజుని రప్పించు వేడుక నాత్మదూత
నొకని నని చెను రఘురాజు నొద్దకపుడు 126

చ. తనయుని పెండ్లియాడును విదర్భ మహీపతి వియ్యమందగాఁ
దనకనురూపుఁడౌటయునుఁ దత్ప్రహితానుచరుండు వచ్చెస్వాం
త్వనమున విన్నవించుట యెదందలపోసి రఘుండు వచ్చె నం
దనుని నపార సైన్య సహితంబుగ భోజుని రాజధానికిన్ 127

ఉ. జానపదాపథా చయ విశాలతచేఁ బొగడొంది వన్యము
ల్గాని సమస్త వస్తువులుఁ గల్గి వెలుంగు పరోపకారి కా
స్థానములధ్వ దేశమునఁ జాలమనోహరలీలఁదాల్చి యు
దాన్య విహార సన్నిభము లయ్యె రఘుక్షితిపాల సూతికిన్ 128

చ. అతఁడు యలంఘితాధ్యుఁడయి యంబుకణార్ద్రమరుచ్ఛటా ప్రకం
పిత తర శక్తమూలముల బేర్చిన నర్మదయొడ్డునం బ్రవే
శితముగఁ జేసెగ్లాంతము నశేషము సాంద్ర రజోతి భూసురా
యత బహుకేతు బృందమునునైన పతాకిని నాదరంబునన్ 129

## ప్రియంవదుని శాపవిమోచనము

చ. అపుడు పరిభ్రమన్మధులిహంబులు ప్రాగ్గల జాతవారి తే
ట పరుప ధూత గండ నికటస్ఫుట దూషణ దాన పంకమై
ద్విపమతి దీర్ఘ దేహ పరిదీపిత మావటికంబు తన్నదీ
విపుల మహాప్రవాహమున వెల్వడియెన్ జనభీకరంబుగన్ 130

మ. జల నిశ్శేష విధూత కల్మష సుపార్శ్వోద్ధ్వ రేఖావళీ
కలనాకర్బురమై శిలానిహతి మొక్కల్పోయి యున్నట్టి యు
జ్జ్వలదంతద్వయ ఋక్షవద్గిరి తటీ వప్రక్రియాకేళికన్
దెలుపం బొల్చువహించి పోల్చు నిభమున్‌దిఙ్నాగ సాదృశ్యమున్
131

ఉ. సంకుచిత ప్రసారయుత సత్వరిత క్రియఁగల్గి తొండమా
తంకము లేక చాచి వితతధ్వని తోడఁ గరళ్లఁగొట్టుచున్
గొంకక తీరదేశమునకుం జనుదెంచుచు కట్టుఁగొయ్య ని
శ్శంకగదల్ప డీకొనిన చందమునన్ గజమొప్పె నెంతయున్ 132

చ. మునుపుగ నెక్కఁదీరతలము న్గరిపిండిత వారివాహినీ
వినుత మహాప్రవాహ మటు వెన్కనధిష్ఠిత మయ్యె సామమ
ద్భుత తరదేహమగ్గజ మఖర్వ భుజాంతర కృష్ణశైవలీ
లనఁదగు గుచ్ఛ జాలముల పెంపు వహింపుచు నద్భుతోద్ధతిన్
133

ఉ. ఆ గజగండ భిత్తుల ననర్గళ వారి విహాస సంపదన్
ప్రాగుపశాంతమైన మదభారముఁ గ్రమ్మఱనుద్భవించె న
చ్చోగహనోదయేతర ఋజుక్రమ కుంజరపుంజ నో
ద్యోగముచే నపారతర దుర్దిన సంభవవారికైవడిన్ 134

మ. వరసప్తచ్ఛద గుప్త సౌరభము లోర్వన్ రాని విన్నైన త
త్కరి గండచ్యుత దానవాసనల నాఘ్రాణించి యాధోరణో
త్కర నిష్పాదిత తీవ్రయత్నములు లెక్కల్ సేయ వాజిన్ చమూ
ద్విరదంబుల్ చనియెన్ బరాఙ్ముఖములై విభ్రాంత చిత్తంబుతోన్
135

చ. తొడిఁబడిఁ గట్టుఁద్రాళ్లుఁదెగి దూరముగాఁ బరుగెత్తు గుఱ్ఱముల్
సుడివడి యక్షముల్ విఱిగి చూర్ణములైన శతాంగ బృందముల్
పడతులఁగాచియుండుటకు పాయముఁ దోచక బ్రుంగు రాచవం
గడములు ఁగల్గి వేలము చికాకు పడెన్ ద్విరదంబు చేష్టచేన్
136

చ. వనకరిఁ జంపరాదు జనపాలు రకంచు వచించు శాస్త్రమున్
మునువిని యున్కి నానృపతి పుత్రుఁడ దీర్ఘ వికృష్టమై శరా
సనము వెలుంగు బాణము నిశాతము నాట మరల్పఁ బూని ధా
వనమొనరించుచున్న గజవర్యము కుంద యుగంబు నం దొగిన్
137

తే. దెబ్బదగిలిన మాత్ర నా ద్విరదతనువు
విడిచి యక్కరి తత్సేన విస్మయమునఁ
జూడ నొక ఖేచరుండయ్యె సూర్య సదృశ
కాంతిమండల విశ్రాంతి కాంతుఁడగుచు 138

తే. అట్లు నిర్జరుఁడై యతఁడజుని మీద
సరస మందార కుసుమ వర్షములు గురిసి
దశన దీప్తులుగ స్థల తారహార
ములకు వన్నియ యియ్యఁగాఁ బలికెనిట్లు 139

ఉ. ఏను మతంగ శాపమున నేనుగనైతిఁ గుమార! గర్వినై
వీనులు చల్లగా వినుము, పేరుప్రియంవదుఁడంద్రు ఖేచరుల్
సూనుఁడన ప్రమేయ గుణశోభితుఁడై ప్రియదర్శనాహ్వయం
బూనిన యక్షనాథునకు నూర్జితకీర్తి విశాలశాలికిన్ 140

ఉ. శాపమొసంగి నావినయసంపద చేతఁ బ్రసన్నుఁడయ్యె నా
తాపసు లట్లకాదె జలధార హుతాశన సంగమంబునం
దాపరమైన యష్ట గుణ ధర్మము తోడనె యుజ్జగించదే
యాపిదపన్ సమగ్ర సహజాయత శైత్యము తన్నుఁజెందినన్ 141

మ. ఎప్పుఁడిక్ష్వాకు కులోద్భవుండజుఁడు నీమీదన్ శిఖాగ్రోత్కరా
ళపృషత్కంబున కుంభపీఠమడలంగా నేయు, నీపూర్వపున్
వపువున్ దాల్చెదు వైభవంబునని యావాచంయమి స్వామినన్
గృపతోఁబల్కె మహర్షి కోపము తృణాగ్నిం బోలె యొప్పంగదా
142

చ. తడువులనుండియున్మదిని తావక దర్శనమేనుఁ గోరగా
వడినిపుఁడేగుఁదెంచి బలవంతుఁడవై మునశాపతీవ్రతన్
సడలిచి తేను నీకు జనసమ్మతిగాఁ బ్రియమియ్యకుండినన్
జడమయి పోదె నాదు దివిజత్వము ఁజెందుట యెల్ల ఁబార్థివా!
143

మ. ఇదిసమ్మోహన నామకంబు సఖుఁడా! యీ యస్త్రమంత్రంబు భే
దదశంజెందు ప్రయోగ సంహృతులు గాంధర్వంబు నేనీకు ని
చ్చెదగైగొమ్ము ప్రయోక్తకున్ విజయలక్ష్మిన్ గూర్చు హింసా గతిన్
కదనాచారము లేక నేసకల లోక శ్రేణి ఁగీర్తింపఁగన్ 144

మ. ఇతనిం గొట్టితి నన్న శంక విడుమో యిక్ష్వాకు వంశేశ! నా
కతి వాత్సల్యము సేత గాని యితరంబై తోచ దట్లొట నా
తత మత్ప్రార్థనచేత నీవు మదితత్సంకోచము న్నిల్పబో
కు తపస్వి ప్రవరాగతవ్య సమునిన్ గోల్పొవ నీచే నృపా! 145

చ. అనుట యునట్ల కాకయని యానృప సోముఁడు నర్మదాసరి
ద్వనమున నాచమించుచు నతన్ముఖుఁడై గతశాపుఁడైన యా
తని వలనన్ గ్రహించె బ్రమదంబలరారగ నస్త్రమంత్రమున్
వినుతము నస్త్రవేదియగు వీరుఁడితండని లోకులెన్నఁగన్ 146

చ. తెరువున నిటులిద్దరి కదృష్ట వశంబున నెయ్యమైన నొ
క్కరుఁడల కాపురీ నికట కమ్రవనస్థితి కేగె నన్యుఁడున్
సురుచిర సర్వ సౌఖ్య పరిశోభితమైన విదర్భ భూమికై
యరిగె నచింత్యహేతువగు నద్భుత లాభముఁజెంది పిమ్మటన్
147

చ. అపుడటు లేగుదెంచి నగరాంతిక ధారుణి నున్న యా యజున్
నిపుణ తదాగమాభ్యుదిత నిర్భర హర్ష సమేత చిత్తుఁడై
నృపమణి యవ్విదర్భ నరనేత యెదుర్కొనియెన్ సుధాంశునిన్
విపుల తరంగమాలియగు నీద నిధాన మెదుర్చు కైవడిన్ 148

వ. అట్లు చిత నయ వినయంబులతో నెదుర్కొని

చ. పురమునఁ జేర్చియయ్యజుని (బూజయొనర్చి విదర్భ ధారుణీ
వరమణి యగ్రయాయి పరివార సమర్పిత భోగభాగ్య వ
స్తురచనఁ దత్పురీజు లజునే దొరగాఁదమ నెమ్మనంబులన్
బర విషయాంతరాగతుగ భావన సేయుచునుండునట్లుగన్ 149

ఉ. ఆనతులై విదర్భ వసుధాధిప భృత్యులు చూపుచుండ ద్వా
రానఘ వేదికా నిహత రమ్య హిరణ్మయ పూర్ణకుంభ శో
భానవ సౌధమున్ రఘునృపాలక సూతిఁ బ్రవేశమయ్యె బా
ల్యానకు నవ్యమైన దశ నా జలజాత కదంబుఁడుంబలెన్ 150

శా. కన్యాభూషణమున్ స్వయంవర దిదృక్షా సంగతానేక రా
జన్యాళిం గమనియఁగైకొను నపేక్షంబోలు కాకుత్థ్స భా
వన్యాయం బునఁదాఁదలంపిడిన తన్వంగింబలెన్ రాజమూ
ర్థన్యాలోకన సీమ ళేకొనియె నిద్రా చేష్ట యాశర్వరిన్ 151

సీ. మహనీయతర కర్ణమండన సందోహ
పీడిత నిస్సామ్య పీవరాంసు
శయ్యాతలోత్తరచ్ఛద విమర్ద ప్రాప్త
భంగ భంగీ లక్షితాంగ రాగు

వేదాంత విజ్ఞాన విద్యా విచక్షణ
విప్రస్తుత ప్రథిత ప్రబోధు
నాకార రేఖా జితానంగ వైభవు
శుభలక్షణోపేత సురుచిరాంగు

తే. రఘు తనూభవు నజుని నిద్రా సమేతు
నుచిత వాక్కుల మేల్కొల్పి రుదయవేళ
వావదూకులు గంభీర వాక్యయుతులు
సమ వయస్కులు సూతాత్మ జన్మజనులు 152.

## వైతాళికుల మేలుకొలుపులు

చ. అరిగె త్రియామమో, మతి మదగ్రణి! తల్పము నుజ్జగింపుమం
బురు హభవుండు లోకభరముం ద్వివిధంబున నేర్పరించిన
వ్వేరవున దాని నొక్కరుఁడ వేడ్కవహించె భవద్గురుండుమో
పరితనమూది నీవిపుడు పాల్పడినాడవు దానిఁ బూనఁగన్ 153

చ. అవనిప! నిద్రకున్వశుఁడవై తనుఁజూడకయున్న లచ్చిరే
యవమతి ఖండితాయువతి యట్ల వినోదమొనర్చె చంద్రుతో
గవుగిట నిన్నుఁ గూర్చి మతిఁగల్గియు సోముఁడు నస్తమింపుచున్
భవద సమాన వక్త్రరుచిఁ బాసె ప్రబోధముఁ జెందఁబోలదే 154

చ. ఖరకరుఁడుద్గమించు తఱిఁగాన వికాసము నొక్కతేపనే
యెఱిఁగి చలోరు తార పరుషేతర తావక నేత్రయుగ్మమం
దురుతర కాళిమన్నళి కదంబ కదంబ మయోరుహంబులన్
స్వరతులఁగాంచుఁగాత నరపాల! మనోజ్ఞ విలాస సంపదన్ 155

మ. అరుణాంశుచ్ఛవి సిద్ధకంజ సముదాయా శ్లేషముం జేయుచున్
తరువృత్త శ్లథవిస్ఫురత్ప్రసవ సంతానంబులన్ రాల్చు చుం
జరియింపం దొణగెన్ప్రభాత పృషదశ్వ శ్రేణినైసర్గిక
స్ఫురణన్ తావక వక్త్రగంధలహరీ బొల్పొందు వాంఛంబలెన్ 156

మ. తరుతామ్రోత్తర పల్లవాపతితమై ధౌతాచ్ఛ హారస్ఫుర
ద్గురుముక్తావిశదంబు సాంద్రహిమబృంద శ్రేణి యెప్పెన్మనో
హరవంతచ్ఛవి యుక్త మంద హసిత వ్యాపారముల్ తావకా
ధరబింబంబునుఁ బొల్చు చందమున నుత్కర్షా విశాలస్థితిన్ 157

చ. పురుషవరేణ్య! నీవు రిపుపుంజ విభంజన మూనుదాకనీ
గురుఁడరి మర్దన ప్రతిభఁగూడినవాఁడు దివాకురుండు వి
స్తర రుచిచేర్చునంతకు నుదగ్రతమఃప్పటలీ విదారణం
బరుణుఁడు సేయు చందమున నప్రతిమ ప్రతిభ ప్రతాపుఁడై 158

చ. గిరితట ఘట్టనా సమయ కీలిత గైరిక రక్తిమంబనన్
తరుణ దివాకరాంశుతతి దంతములంబ్రసరింప నెంతయున్
మెరయ దొణంగెఁ బక్ష్మయుగ నిర్గత నిద్రలు శృంఖలా ధ్వని
స్ఫురణలునై భవత్కరులు భూవర మేల్కని శయ్యఁ బాయుచున్
159

ఉ. ఆయత నస్త్రమంటప తలాంతర బద్ధవదాయుధేశ్వ శో
భాయుత వాహముల్ నృప! ప్రభాతముఁగాన ముఖోష్మచేత వి
చ్ఛాయముఁజేయుచున్ నయవిసైంధవ రమ్యశిలా సమూహమున్
స్ఫాయదనేక భిత్తము నుపాత్తరబద్ధమహా మహీశ్వరా! 160

మ. నిను మేల్కొల్పెడు నస్మదీయ వచనానీకంబులొబల్కెడిన్
పెనుపుం గీరము పంజరస్థమను జోన్మేషంబు మానెన్ ప్రదీ
పనికాయంబు వికీర్ణ భక్తిఁదెలిపెన్ బ్రమ్లాన పుష్పోపహా
రనితాంత స్ఫురణంబు మేల్కొనదగున్ రాజన్వయ గ్రామణీ! 161

వ. అని

ఉ. సూతకుమారులిప్పగిది సూచన సేయ వినిద్రుఁడైయజుం
డాతటి తల్పము న్విడిచె హంస నినాద వితాన బోధితంబై
బై తెలివొంది గాంగ ఝుర మంజుల సైకత ముజ్జగించు వి
ద్యోతిత సుప్రతీక విబుధోత్తమ మత్తగజంబు కై వడిన్ 162

చ. దివస ముఖోచిత స్మృతి విధిప్రథిత క్రియలెల్ల దీర్చి యు
త్సవ సమయార్హ వేషమున తద్దయు నొప్పి స్వయంవరాగతా
నవర సలీలాసరాజ సభకల్లన వచ్చె కకుత్థ్సమేదినీ
ధవకుల దీపకుండజుఁ డితండని పౌరులు సంతసింపఁగన్ 163

## ఇందుమతీ స్వయంవరము

వ. ఇట్లేతెంచి

మ. అతఁడచ్చోనుపచారవర్ధనకచా మగ్రంబునంగాంచెను
న్నత సింహాసన వాసులన్మణి విమానస్థాన దీప్తామరా
యత లీలాహృతి చంచు వైభవముల రమ్యాస్తో క్త వేష ప్రభా
స్వతులన్ భాస్కర చంద్రవంశభవులన్ విశ్వేభ్యులన్ రాజులన్
164

మ. అపుడారాజులడెందమిందుమతిపైనాసన్విసర్జించె న
చ్చపు భక్తిన్ రతివేడుకొన్న భవుఁడాశ్వాసంబుతోఁ గ్రమ్మఱన్
గృప నర్పించిన దేహయష్టిఁగల ప్రాగ్దిఙ్నాగజుండుం బలెన్
విపుల శ్రీనలరారు చున్నయజునిన్ వీక్షించి ఁదోడ్తోడుతన్ 165

చ. ఉరుపాషాణ విభంగతుంగమగు శైలోత్సంగభాగంబుఁ గే
సరి శాబంబు బలెన్ విదర్భనృపుభంగిన్ హైమ సోపాన భా
సురమార్గంబున సింహపీఠము రఘుక్ష్మోణీశ సూనుండు రూ
పరమానందనుఁడెక్కె బంధులును సంబంధుల్ ముదంబందగన్
166

మ. తతవర్ణాస్తరణోపపన్నమగు రత్నప్రస్ఫురత్పీఠ మా
క్షితిపాలాత్మజుఁడెక్కఁబోల్పఁదగియెంగా కింద్రపృష్ఠంబునన్
ప్రతినామప్రభునాశ్రయించిన కుమారస్వామితో, దేవతా
పతి, విస్తారచమూపతిత్వ పదవిన్ భాసిల్లు ధన్యాత్ముతోన్ 167

శా ఆ రాజన్య సమూహమధ్యమున రమ్యశ్రీఁబ్రకాశించె న
వ్వీరుండద్భుత భావిశేషభరదుత్ప్రేక్షత్వముం దాల్చి శృం
గారంబేర్పడ వేయుభంగుల విభక్తాత్మాంగుడై వారి భృ
ద్ధారాప్రోజ్జ్వల దప్రమేయరుచి శంపావల్లి చేతంబలెన్ 168

మ. అతిరమ్యోచిత వేషధారలు మహార్హస్వర్ణ సింహాసన
స్థితులున్ ధీరులునైన యానృపులలోదీపించెఁగాంతిన్ రఘు
క్షితిపాలనందనుండమర శాఖశ్రేణిలోఁబారిజాత
తతరుప్రక్రియనెల్లవారలకు నుద్యత్ప్రీతి సంధిల్లఁగన్ 169

చ. పురజన దృష్టపుంజములు భూపకుమారుల నందతిన్ వెసన్
బరిహృతిఁజేసెయయ్యుఁజుని పై నిలచెన్ గత పుష్పభూరుహో
త్కరముల మాని తుమ్మెదల తండము వన్యము నై మదాంబుని
ర్ఝురయుతమైన గంధ గజరాజము పైపడి వ్రాలు కైవడిన్ 170

ఇక్కడ తాళపత్రప్రతిలోనే ఒక సీసపద్యము లుప్తమైయున్నది

చ. అలఘు మృగేంద్ర పీకముల యందు శరీరములున్న మాత్రము
ల్గలిగి నృపాలు లక్షి శతలక్ష్యము నిందుముఖీమయంబునై
తలపఁగ నొప్పు పద్మజా విధాన విశేషమునం బ్రవిష్టులై
వెలసిరి మానసాంబు రుహ విశ్రుత లీలల చేతనత్తతిన్ 171

ఉ. ఆరుచిరాంగి గూర్చి ప్రకటాత్మ మనోరథులైన యమ్మహీ
దారులకయ్యెడన్ బ్రణయతత్వ విధాయక దూతికాభ శృం
గార విశేష చేష్టలధికంబుగఁ గన్పడఁ జొచ్చెఁబల్లవ
శ్రీరమణీయ లక్షణ మశేషమహీరుహ జాతికింబలెన్ 172

చ. ఒక జనవల్లభుండు కరయుగ్మముచే నుపగూఢ నాళమున్
బ్రకట చలద్దళాభిహత బంభరమున్ సుమనోరజః కృతా
ధిక పరివేషబంధియును దీర్ఘము నైనవిలాస పద్మమున్
సకల జనంబులున్ బొగడ సయ్యనద్రిప్పుచు నుండె నయ్యెడన్ 173

తే. వెనుక నొక భూమిపతి కొనవ్రేళ్లు వంచి
తీయగా వ్యాప్త నఖ రుచి దీప్తమైన
యంఘ్రి తలములు లిఖియించె హైమపీఠి
కించి దావర్జితాక్షి రుగ్వ్విసరుఁడగుచు 174

తే. అంసమున నుండి జారి రత్నాంగదంబు
గోటిఁ దగిలిన హారమంగుళిని దిగిచి
తొంటితోడనె సవరించె దొర యొకండు
వేగసాచీకృత ముఖారవిందుఁడగుచు 175

తే. తన యథాస్థానమున నుండుయును నొకింత
యొఱిగినట్లున్న మకుట శేఖరమునందు
రత్నరుచి గర్భితాంగుళి రంధ్రమైన
పాణిఁజరియింప జేసె భూపతి యొకండు 176

ఉ. మేచక కుంతలాంజనము మెచ్చి యొసంగు విలాసదంత ప
త్రాచరణంబు గల్గి సితమై తగు కైతకముం బ్రియా నితం
బోచిత సన్నివేశముల నొప్పు నఖాగ్రములన్ విపాటితం
బై చెడఁజేసె మానవ నియామకుఁ డొక్కరుఁడా సభాస్థలిన్ 177

మ. మనుజేశుండొకఁ డాసనార్థమున వామంబైన కేలుంచి దా
ననితాంతోన్నతి గన్నయంసమున నందంబొంది యా మల్లడం
బున భిన్నత్రికహారుఁడై హితునితోఁ బుంఖీభవద్రాగ వ
ర్తనఁ గన్పట్టక ముచ్చటాడఁ దొణగెందత్పాల యోగ్యంబుగన్ 178

మ. ధ్వజలేఖాంకితమున్ కుశేశయదళాతామ్రంబు నౌపాణి నీ
రజమున్‌జూచి దురోదర ప్రియుఁడనన్ రత్నాంగుళీయ ప్రభా
వ్రజమున్గూడిన పాచికలర్ధరణి భృద్వంశావతంసంబొకం
డు జనాశ్చర్య విధాయినైపుణముతో డొప్పెన్ విలాసంబుగన్ 179

శా. అంతన్ సర్వనృపాల కాన్వయచరిత్రాభిజ్ఞ వాచాల శు
ద్ధాంతాత్త ప్రతిహారపాలకి సునందామ ముమ్మున్నుగా
కాంతన్మాగధరాజునొద్ద నిలువంగా బంచి క్రియన్
స్వాంతామోదముగా వచింప దొణగెన్ చాతుర్య వాగ్వైఖరిన్ 180

మ. చెలి! యీరాజు పరంతపాహ్వయుఁడు చర్చింపన్ యథార్థాభిదం
బొలు పొందున్ శరణోన్ముఖాఖిల శరణ్యుండిద్ధరా నేతకున్
నిలయంబా మగధాఖ్య దేశము కడున్ ధీరస్వభావుండు వీ
డలరించున్ బ్రజ నంద నందునకు భవ్యఖ్యాతి చేకూరగన్ 181

శా. రాజుల్వేల తరంబులుందు రితరుల్ రాజన్వతీ సౌజ్ఞ యా
రాజన్యోత్తము చేతగాంచె ధర తారాస్తోమ ఋక్ష గ్రహ
శ్రీజాల న్విలసిల్లి యీక్షణ దయా శీతాంశు చేఁగాదె వి
భ్రాజత్కాంతి వహించె మించి మిగులన్ రమ్యత్వ ముందాల్చుటన్ 182

మ. సతతానుష్ఠిత సప్తతంతుఁడగు నీక్ష్మానేతయూహూతదై
వతరాజైయనువాసరమ్మును శచీవామా శిరోజాత సం
తతులం బాండు కపోలలంబములు మందార ప్రసూనా పరి
ష్కృతులుంగా నొనరించి వీని బొగడన్ శేషాహియున్ శక్తుఁడే! 183

క. ఇతని వరేణ్యునిఁ గైకొన
మతిఁగల్గినజేయుమక్షిమక్షి మహితోత్సవమో
యతివా హర్మ్యగవాక్ష
సిత పుష్ప పరాంగనలకు జేరిన వేళన్ 184

చ. అనుచు సునంద బల్కుటయు నాతనిఁజూడక యించు కంతజా
రిన శతపర్వికాంకుర పరీతమధూక లతాంతమాలయై
వనిత మరేమియున్ ననక వందన ధర్మముచేత నామహీ
శుని బరిహార పాత్రమనుచున్ వివరించె నిజాప్త కోటికిన్ 185

శా. వైదర్భీ వనితా మనోగత మహా వైరాజ్ఞ విజ్ఞాన యై
యాదౌవారిక జేర్చెరాట్టు నయ నవ్యాధీశ సామీప్యమున్
ప్రాదుర్భావ ముదంబుతో పవన సంపర్కంబు దోడ్తోన వి
చ్ఛేద స్వాదుపయోరుహాంతరము హస్తింజేర్చు చందంబునన్ 186

వ. ఇట్లు సేర్చి

చ. పలికె సునంద యాధరిణిపాలకుమారిక కింత యీ మహో
జ్జ్వల యశుఁడంగరాజు దివిజప్రమదార్థిత భవ్య యౌవనం
డిల జరియింపుచుండియు నింద్రపదానుభవంబుగాంచె వి
చ్చలవిడిఁదెచ్చి యిత్తురిభశాస్త్రమతజ్ఞులు వీనికేనుగల్ 187

చ. అరినృప కామినీకుచములందతి పీవర మౌక్తికాభసుం
దరము యనాంబు బిందు సముదాయము లీనరనాథి చేత బ
ల్మరు నెరయింపఁగాఁబడి చెలంగెను సూత్రములైన హారముల్
వరుస సమర్పితంబులగు లాగున నీతని శౌర్యమెట్టిదో! 188

చ. ఒక చోనుండని భారతీ జలధి జాయుగ్మంబు నీరాజనం
దు కడున్నెయ్యముతోడ నిల్చె బుతవాగ్దుర్ధర్షకాంతిచ్ఛటా
ధికవై యొప్పిన నీవు నీ నృపతి నెంతే ప్రీతిఁ గైకొన్న వా
రికడన్మోడవ దానవై నిలుతు వుర్వీపాల పుత్రీమణీ! 189

సీ. అని మాతృ సఖిఁదెల్పనయ్యిందుమతియంగ
విభునిఁ జూడక చూడ్కివెస మరల్చి
పలికె సునందతో పదపద యోద్వార
పాలికా సముదయ ప్రథమగణ్య!
యనుచు నా భూపాల తనయుండు కోరంగఁ
దగనివాఁడని పల్కఁ దరముఁగాదు
సౌష్టవాసౌష్టవ సందేహ నిర్ణయా
చార్య సేవధియై తనర్చు నిందు

తే. మతియునుం గీడు మేలేర్పరింప నేర్వ
నేరదని పల్కఁదగదు వర్ణించి చూడ
భిన్నరుచిలోకమని తొంటిపెద్దలాడు
భాషణంబులు సత్యమిప్పట్టునందు 190

ఉ. ఆ వెనుకన్ సునంద యభియాతి నిషూదనశీలు నొక్కధా
త్రీవరుఁజారు సౌష్టవ రతీరమణీవరు నూతనోదయ
శ్రీవరణీయ శీతలమీచియపోలె వెలుంగు వాని వీ
క్షావ శవర్తిఁ జేసి విలసద్గతి వోయి విదర్భకన్యకన్ 191

చ. చెలియ! యితండవంతిపుర శిక్షకుఁడర్గళ దీర్ఘబాహుఁడు
జ్జ్వల తనువృత్తమధ్యముఁడు చారువిశాల భుజాంతరుండు క
ట్టలుకన మర్త్యవర్థికి రయంబునఁ బట్టుక సానఁబెట్టి మొ
క్కలమునఁద్రిప్పినన్మెఱయు కైరవ వైరియపోలెవెల్గెడిన్ 192

ఉ. ఇంతి !సమగ్రశక్తియగు నీతని యగ్రశరాశ్వజాల దు
ర్దాంత ఖురాహతక్షితిజ దారుణ రేణువు వైరిమేదినీ

కాంత కిరీటరత్నచయ కాంతులు అస్తమయం బొసంగె న
త్యంతము వీడు దిగ్విజయయాత్రలు సేయుచునుండు వేళలన్
193

తే. నాతి! యితఁడు మహాకాళనామ చంద్ర
మౌళి చేరువనుండి తమః ప్రచార
పక్షముల యందుఁ బ్రియులతో బడయగాంచు
జంద్రికాయుక్త కాంతుల సౌఖ్యభరము 194

క. అతివ! నవయౌవనాన్వితుఁడైన యితని
తోడ శిప్రానదీ జలస్తోమ సిక్త
పవన కంపితవనకేళి పరిఢవిల్ల
గలుగు నీరాజును వరింపఁదలఁచి తేని 195

చ. వికసిత బంధు పద్మఁడును విక్రమ శోషిత శత్రుకర్దమ
ప్రకరుఁడునైన యా మనుజపాలకునందు సమగ్ర సౌకుమా
ర్య కలిత యాలతాంగి తన యాశయమున్ దవులింప దయ్యెన
ర్భకరవిపైఁగుముద్వతి విరక్తి వహించి యొసంగుకైవడిన్ 196

చ. సుదతి సునంద తామరస సుందరనేత్రిని బ్రహ్మసృష్టి సం
పదకు ఁబ్రసిద్ధిఁదెచ్చు సుకుమారి ననూనగుణాభిరాము, న
మ్మదవతితోడిఁదెచ్చియసమాన పరాక్రముఁడౌననూప భూ
మిదయితు ముందర న్నిలిపిమించిన వేడుకఁ బల్కెఁ గ్రమ్మఱన్
197

ఉ. ఆహవ రంగ సంభృత సహస్రభుజుండితరావనీధవ
వ్యూహ విస్పృష్టరాజపదయోగ్య చరిత్రుఁడు కార్తవీర్యుఁడు

త్స్పహ గరిష్ఠుడే లెవరుసన్ బదునెన్మిది దీవులన్ మహా
బాహుఁడు యూపముల్ నిలిపి పార్థివయోగియనంబ్రసిద్ధుఁడై
198

సీ. ఆశయంబున నెవ్వఁడన్యాయ చింతనే
వేళ నష్టాదశ ద్వీపములనుఁ
గావించునప్పుడే కార్ముక హస్తుఁడై
పొడకట్టు వానికి భూతలేంద్రు
డంత శ్శరీరంబు లందుఁ బ్రవేశించి
ప్రజల దుర్గుణములఁబాపె నెవండు
జ్యాతంతు బంధన శాంతచేష్టిత బాహు
వింశతియైన వక్త్రవితతియందుఁ

తే. దరచు నిట్టూర్పులొలయ సుత్రాముగెలిచి
నట్టి రావణుఁడెవఁడు పొమ్మన్నఁదనక
బంధిగమ్మునబడియుండె బంధయగుచు
నతఁడునుతి కెక్కె కార్తవీర్యార్జునుండు 199

సీ. ఆ కార్తవీర్యుని యన్వయంబునఁ బుట్టె
నాగమవృద్ధసేవాన్వితుండు
పేరుప్రతీపుఁడై పృథ్వీతలాధీశుఁ
డాశ్రయ దోషంబునధిగమించె
మించిన సహజాతిచంచల యనియెడు
నపకీర్తి యిందిర కపనయించె
యుద్ధసహాయుఁడై హుతవహుఁడుండంగ
రాజన్య జన కళారాత్రియైన

తే. పరశురాముని యతితీక్ష్ణ పరశుధార
నుత్ఫల ఫలాశనిభము రానూహ సేయు
నప్రతీప ప్రతాపుడీ యవని విభుఁడు
రాజమాత్రుండె సంపూర్ణ రాజవదన! 200

తే. లలన! దీనికి నుత్సంగలక్ష్మి యగుచు
సరస మాహిష్మతి వప్రగురు నితంబ
కాంచియగు నర్మదావేణిఁగనుఁగొనంగఁ
బ్రమదమగునేని సౌధజాలములనుండి 201

తే. మిగుల ఁబ్రియదర్శనుండయ్యు మగువకతఁడు
మనసు రాదయ్యె శరదృతు ముదితవారి
దావరోధంబుఁగల తుషారాంశు పూర్ణ
కళలు నల నీలతకుఁగౌరఁగానియట్లు 202

వ. అట్లతనినంగీకరించకున్నంబోయి వేఱొక్కరాజుంజూపి

ఉ. వారిజనేత్ర! వీడు భయవంశ పవిత్రచరిత్రుఁడుత్తమా
చారుఁడు శూరసేన విలస ద్విషయేశుఁడు మూఁడులోకముల్
వారక యెప్పుడున్ బొగడు వావిరి నీతనిపుణ్యకీర్తులన్
బేరు సుషేణుఁడంచు వినుపించెసునంద విదర్భపుత్రికిన్ 203

తే. నిషధ వంశంబునందు జన్మించె నితఁడు
యజ్వయమ్మేదినీ పతినాశ్రయించి
పగలు విడనాడి మనుదురు ప్రజలు తాప
సాశ్రమా శ్రయ సింహగజాదులట్లు 204

ఉ. బాలకి! యీమహీవిభుని బంధుర తేజముచంద్రకాంతియుం
బోలెని జేష్ఠమందిర సమూహములన్నయనాభిరామమై
వ్రాలుఁ దృణాంకుర వ్రజకరంభిత సౌధ విరోధి మేదినీ
పాలగృహంబులందు దవపావకచందము చూపుభీమమై 205

మ. జలకేళీ సమయంబులం దితని యోషాపీన భాస్వత్కుచాం
చల లిప్తా లఘుచందనంబు తను ప్రచ్ఛాదింపఁగాళింది ని
స్తూల గంగోర్మి వితాన సంగత వలెన్ శోభిల్లునొప్పున్
గలకంఠీకుల ముఖ్యతామధురచెంతన్ జేరికన్పట్టియున్ 206

మ. యమునావహినినుండి కాళియుఁడు తార్క్ష్యత్రస్తుఁడైయిచ్చె నూ
త్నము రత్నంబును రంబునం దది సముద్యచ్ఛోభ యర్పింపఁగా
కమలానాభుని కౌస్తుభాభరణు శిక్షాదక్షుమందాక్ష సం
క్రమితుంజేయుచునుండు నీనృపతి యోరమ్యాంగ్య సామాన్యుఁడై
207

తే. ఈ సుషేణునిఁబతినిగా నిచ్చగించి
తేని చైత్రరథంబు తోడీటువచ్చు
పూత బృందావనోద్యాన పుష్పశయ్య
ననుభవించెద యౌవనప్రాప్తి ఫలము 208

తే. లలితశైలేయ గంధగంధిలములైన
వర్షనవబందు సిక్త గోవర్ధనాద్రి
దరుల శిలలెక్కి యుద్ధత కలాపి
నర్తనంబులు చెలియ వర్షర్తువందు 209

వ. అనుటయు

తే. అబ్ధికడ కేగునది శైలమడ్డమైన
వడి యడంచిన మాడ్కినావర్తనాభి
యువిద యమ్మాట చెవిచేర్పనొల్లదయ్యె
నన్యనృపతినిగాన్మన్ను దగుటఁజేసి 210

వ. తదనంతరంబ

ఉ. అంగదకాంతిభాసుర మహోభుజయుగ్మగళింగనాథు హే
మాంగదనాము సాధిత ఖరారిధరాధిప పక్షుఁజూపి త
న్వంగి నిజాల చంద్రముఖి నాగ్రధకైశిక రాజపుత్రి న
య్యంగనఁబల్కె నిట్లనుచు నాదరణంబుదొలంకుచుండగన్ 211

సీ. ఇంతి యీరాజు మహేంద్రాది సమసత్త్వ
డింతియకాదు మహేంద్రగిరికి
నంబురాశికి నితడధిపతి యిద్ధరా
నాయక ముఖ్యసేనాముఖమున
గండ స్రవన్మద సింధుర కైతవ
మున నమ్మహేంద్రశైలము చరించు
నగ్రేసరండు బాణాసనాధరులకు
వీని బాహులను మౌర్వీ కఠోర

తే. ఘర్షణోదయ కిరణముల్ఁ గ్రాలుచుండు
నలఘు బందీకృతాన్యభూతల వరేణ్య
విపుల లక్ష్మీదృగంజనా విల వినిర్గ
తాశురేఖలకైవడి నంబుజాక్షి! 212

చ. అంతిక దేశవాసియగు నంబుధి మంద్రనినాద దీర్ఘ యా
మాంత గభీరతూర్యరవుఁడంచిత హర్మ్యగవాక్షవీక్ష్య దు
ర్దాంత తరంగుఁడీతనికి తానెప్రబోధమొసంగు నింటిలో
నెంతయు నిద్రఁగూరినపుడున్ దగు నేచెలి మాటలేటికిన్ 213

తే. ఇతనితోఁగూడ వహరింపు మిందువదన
తాళవన మర్మరాంబోధి తటములందు
నత్తరీపాంత లవంగహారి యైన
వాతపోతంబు స్వేదంబు వాపుచుండు 214

వ. అని సునంద బోధించుటయు నతిసుందరాంగి యగునయ్యిందు
మతి యతిప్రయాసంబు నందెచ్చిన లచ్చిదైవ ప్రతికూలంబునం
బురుషుబాయు చందంబున నా హేమాంగదునొద్ద నిలువక
మగుడె; నంత నాదౌవారిక యబ్బాలిక నమర్త్య సమానుండగు
నురగపురవల్లభు నొద్దకుందెచ్చి యాచకోరలోచన నిట చూడుమని
పూర్వప్రకారంబు నందెలుపందొణంగె,బాలాతపరక్తసూను దూషిత
ప్రవాహ భాసురుండగు నద్రిరాజు పగిది హరిచందన లిప్తాంగురా
గుఁడై తేజరిల్లునియ్యంస ద్వయ ప్రలంబతారహారుండు పాండ్య
దేశాధీశ్వరుండు విని, మఱయు నిట్లనియె

చ. రవిగతికడ్డమై పెరిగి క్రాలెడు వింధ్యనగంబు నెవ్వఁడి
య్యవని నణంగఁద్రొక్కె లవణాంబుధినెవ్వఁడు ప్రక్కలించె న
య్య విరళ కీర్తి కుంభభవుఁడంగన యీతని కశ్వమేథమందవబృథ
వేళనె
దవబృథవేళనెయ్యమున నానతియిచ్చు దదర్ఘమంత్రముల్ 215

ఉ. దానవభర్తయున్ ప్రబల దర్పసమన్విత మూర్తియున్ జన
స్థాన విమర్దశంకియు నుదగ్రుఁడునైన దశాననుండు మా
జాని వరంబుచే నసమశస్త్రముగైకొని యొప్పువానితో
మానుగ సంధిచేసి బలమర్దను వీటికి దాడి వెట్టడే! 216

తే. ఈతఁడు మహాకులీనుఁడోయింతి ! నిన్ను
సవిధిగా జెట్టవట్టిన సవతివగుదు
రత్నయుదవార్థి మేఖలారాజమాన
దక్షిణా శా పసుంధరా తరుణి కీవు 217

తే. నాగవల్లీ లతాపరిణద్ధ పూగ
ములును నేలాలతాశ్లేష లలిత చంద
నములు దాపించె దళవిష్ఠరములునైన
మలయ తటులందు విహరింపుఁదలపుమబల 218

మ. ఇతఁడిందీవర నీలవర్ణ తనుఁడీ వెన్నంగ గోరోచనాం
కిత లావణ్య తనూ విలాసినివి లక్ష్మివృద్ధి యన్యోన్య మ
ప్రతిమ ప్రక్రియఁ జెల్లుచుండఁగఁదటిత్పాదోధరద్వంద్వసం
గతి చందంబున నెంతయున్ రుచిరమై కన్పట్టుగా కంగనా! 219

చ. అనుచు సునందనెయ్యపున నాడిన వాక్యము నా లతాంగికిన్
మనసునఁబట్టవయ్యె నినమండల మక్షిగతంబుఁగాక యుం
డిన ముకుళించు పద్మినికి నిర్మలచంద్రమరీచి సొంపుసై
చన గతి నాన్నృపాలుని ప్రసంగము సర్వము భస్మహార్యమై 220

ఉ. అవ్వల నివ్వలన్ క్షణదయన్ జరియించెడు దీపమట్ల తా
నెవ్వని నెవ్వనిన్ విడచి యిందుమతీ సతిదాటివచ్చెనో
యవ్వసుధాధినాయకుల యందరిమోములు నైల్యధర్మముల్
రివ్వన నిండెనట్టముల లేచిన చీకటి గుంపు కైవడిన్ 221

ఉ. అంత విదర్భకన్య తనయంతికసీమ నలంకరింప నీ
యింతి వరించునో మగుడయేగునొ యంచును సంశయావిల
స్వాంతము తోడ నుండె రఘు సంభవుఁడాతని నంగదంబుని
శ్చింతుని జేసి నిస్సరణచేష్టలచేఁగుడికాలఁగ్రాలుచున్ 222

ఉ. ఆ చెలియ ప్రతీప సకలావయ వప్రకరా నవద్యగాం
తాచయకంతు నయ్యజు నుదారుఁగనుంగొని యన్యరాజులన్
జూచు తలంపు మాని పెరచేటికి బోవక నిల్చెధాత్రిలో
పూచిన చూతము న్వదలి పోవునె తుమ్మెద యన్యశాఖికిన్ 223

ఉ. ఆతనిపైఁబ్రసక్తమగు నాశయముం గలదానినిందు వి
ఖ్యాత విభాభిరామముఖినాగ్రధకైశిక కన్యఁజూచియు
ద్యోతిత వాక్యజాతముల నొయ్య వచింప దొణంగి సర్వ భూ
మీతల నాయకక్రమ సమేధితమేధ సునంద యీగతిన్ 224

మ. చెలి!యిక్ష్వాకుకులంబునందు ప్రభవించెన్ మున్ కకుత్థ్సుండు రా
జులలోనుత్తముఁడుర్వరా వహన దక్షుండవ్విభుండాదిగా
గల తద్వంశజులందఱుంగనిరనంగాకుత్థ్స సౌజ్ఞన్ దదీ
యుల కాయ్యుత్తర కోసలంబులు ప్రభుత్వోత్పత్తి కిన్ మూలముల్
225

సీ. ఉక్షరూపముఁదాల్చియున్న మహేంద్రుని
వీఁపెక్కి యుద్ధంబు నేసరేశు
డీశాను చందంబు నెనసిన బాణంబు
లసురయోషిత్కపోల సమము
మకరికా పత్రముల్మాయించి నావెన్క
నిజమూర్తి గైకొన్న నిర్జరేంద్రు
నర్ధాసనంబున నైరావతాస్ఫాల
నశ్లథంబైన రత్నాంగదంబు

తే. తోడఁదన యంగదంబు కాపాడుచుండు
నుండె నెవ్వాఁడు దిక్పాలు లొక్కచక్కి
నమరు లోకచక్కిఁ గీర్తింప నతఁడు వెలయు
నాజి దోహలుఁడు కాకుత్స్థుఁడర్కవిభుఁడు 226

చ. అతని కులంబునన్పొడమె నన్వయ దీపకుఁడష్టదిఙ్ముఖాం
చిత యశుఁడొక్కయధ్వజనము చిక్కఁగనూరునుఁజేసె జన్మముల్
శతముఖుఁడభ్యసూయ తనస్వాంతము నందిడు నంచుఁగాని యా
క్రతువునఁజేయఁగా గలడరాతిహరుండు దిలీపనాముఁడై 227

ఉ. ఏనృపుఁడియ్యె లాతలము నేలుచు నుండ విహార మార్గమ
ధ్యానుగతోరు నిద్రలను నాఁటపొలంతుల యంశకంబులన్
బూనికందెల్పఁలేడు పవనుండును హస్తము సాపిపుచ్చుకో
మానవుఁడెవ్వఁడోపు ప్రభుమాత్రుఁడె యన్న దిలీపుఁడంగనా 228

చ. అతని తనూభవుండు రఘుఁడట్లధరాతలమేలుచుండి వి
శ్రుతమగు విశ్వజిన్మఖము సొంపునజేసి చతుర్థిగంతరా

హ్పాత్కనకంబు యాచకుల కిచ్చు స్వకీయ గృహంబుమృత్తికా
కృత బహుపాత్రికా గణపరిష్కృతవేశ్మముజేసెదాతయై 229

ఉ. ఎవ్వని కీర్తియిట్టిదని యెన్న నశక్య మదెట్లనన్
రివ్వనఁగొండలెక్కిమఱిసీరధులన్నియుఁదాటి యంత బో
కల్విష భృన్నివాస భువనావచు లెల్లనుఁజూచి వేడ్కతో
జివ్వన చౌకళించె దివిజప్రభు వీటికి శాశ్వత స్థితిన్ 230

ఉ. బాలకి! యా యజుండమర వల్లభునల్ల జయంతునట్లు శో
భా లసమానుఁడై రఘునిభావము రంజిల జేసెతన్మహో
త్తాల భుజాగ్రరుధ వసుధాభరమున్ దదనంతరంబతా
దాలుప నున్నవాఁడితఁడుఁదండ్రికిఁదుల్యుఁడు మేటియన్నిటన్
231

చ. కనకము రత్నముంగలయుకైవడి కాంతిఁగులంబునన్ వయ
స్సున వినయప్రధాన గుణ సుస్థితవృత్తుల చేతనీకు నీ
మనుజవరేణ్య పుత్రుఁడు సమానుఁడు నీకు నితండు నీవు నీ
తనికినిఁ దగ్గవారలు యధార్థము సుమ్ము వరింపు మీతనిన్ 232

తే. అనుచు బల్కి సునంద యెడపక నూర
కున్న నృపకన్య యీలువు వోవఁద్రోచి
సంవరణ మాల్యవోలెఁబ్రసాద విమల
దృష్టి యా రాజసుతుమీద దీటుఁగొలిపె! 233

చ. అతులిత యౌవ్వనాఢ్యుఁడగు నయ్యజుపై నభిలాషఁదెల్ప, న
య్యతివకు సిగ్గుచేఁబొసఁగదయ్యె శరీరముగోమహర్షణా

న్వితమయి నొప్పె,నాస్ఫురణ నిద్దపుమేను చెమర్చ వెచ్చనం
చిత పులకాంకురంబు లవిచారిత మోహకమై పెనంగొనన్ 234

ఉ. ఆసతి యింగితం బెరిగి యంత సునందయు నవ్వుటాలకున్
హాసమునివ్వటిల్ల చెలి యాలసమేటికి పోదమన్య భూ
శాసను నొద్దకన్న విని సంభృత రోషకషాయితాక్షియై
చూసె సఖీ నిజాశయము చొప్పలచూపెరిగింప నెంతయున్ 235

చ. పసపునుఁబచ్చనై శుభము భంగులఁ దేల్పు మధూక ధామమున్
లసిత నిజాంగరాగతను లక్షణ లక్షితమైన దానినా
ప్రసవ సుగంధి నెచ్చెలి కరంబుల చే నజుకంధరంబునన్
వెస దవులించె తానె మెడవ్రేయుట కన్యక నర్హమౌట చేన్ 236

ఉ. మంగళపుష్పజాలముల మంజులమైన శుభవ్రజంబు చే
తంగమనీయ వక్షము వృతంబుఁ గడుందల పోసె నయ్యజుం
డంగన బాహుపాశముల నావృతమైన భుజాంతరంబు తో
డంగడు నొప్పువాని గడంక మెయిందన మానసంబునన్ 237

ఉ. నీరద ముక్తుఁడైన విధునిన్ మృదు చంద్రికవోలె యోగ్యమౌ
వారినిధానమున్ దివిజవాహిని కైవడి నారఘుక్ష్మమో
దార కుమారుఁ జేరిన విదర్భ సుతంగని పౌరులర్హ వా
క్పూరిత వక్త్రులైరితర భూపతి కర్ణకటుక్రమంబునన్ 238

చ. అపుడు స్వయంవర స్థలము హర్షవికాసముఖాబ్జ పక్షమై
విపుల విషాద ఖిన్నముఖ వీక్షపరావ నిభృత్సమూహమై

తపనుఁడుఁదోచిన న్వివుల తామరసంబు నిమీలితోత్పలా
నుపముమునౌ కొలంకువలె నుండి ప్రియాప్రియయుగ్మలక్ష్య మై
239

## ఇందుమతీయజుల వివాహ కోలాహలము

తే. అంత ననురూపుఁడగు నుపయంతఁగూడి
బాహులేయుని సంగతిఁ బరగు దేవ
సేనవలెఁ బోలు చెల్లెలు తాను భోజుఁ
డభిముఖుండయ్యె నగర ప్రయాణమునకు 240

ఉ. ఇందుమతీ స్వయందిదృక్షకులై చనుదెంచినట్టి రా
జ్ఞందను లందఱున్ దమ కణంకలు మాని విభాతవేళలన్
మంద రుచి న్వహించిన హిమాంశుముఖగ్రహ బృందమట్ల వి
న్నందన మూది చేరిరి మనంబుల నీర్ష్యలుఁ గ్రమ్మ వేలముల్ 241

శా. ప్రత్యూహంబు స్వయంవరంబునకు నాపాదించు వారల్ శచీ
సత్యా క్షేపితులై కృశింతు రను శాపంబున్కి నద్దేవి సాం
గత్యంబచ్చటఁగల్గుటన్ నృపతి వర్గంబా రఘుక్షోణి పా
పత్యంబుం జెనకం దలంచియు శమప్రాప్తిన్ వెలింగెంగడున్ 242

శా. ఆకాకుత్థ్సుడు కన్యకాసహితుఁడొయ్యె న్నొప్పె నింద్రాయుధ
శ్రీకమ్రద్యుతి తోరణాంకితము నీక్షిత్వాభిరామధ్వజా
నీకచ్ఛాయ నివారితాతపము నున్మేషాభితః కీర్ణపు
ష్పాకల్పంబును నైన రాజపథమున్ వ్యక్తోత్సవోపేతుఁడై 243

తే. తప్త కాంచన జాలసౌధముల నుండి
యజునిఁగనుఁగొను వేడుకలాత్మఁగలుగు
పురసతుల చేష్టితంబులు ముక్త సకల
కార్యచయ సనాథంబులై కాననయ్యె! 244

తే. రయము మెఱయు నాలోకమార్గమున నరుగు
నొక్క యువతికి మనమున నొలయఁదయ్యె
గర నిరుద్ధమయ్యును శీఘ్ర గమన వాంఛ
మాల్యమగు కొప్పు ముడుచుకోన్మతి యొకింత 245

మ. జలజాతాక్షి యొకర్తు పాదము కొనన్ సైరంధ్రిలాక్షా రసం
బలదంబిట్టిన సద్రవాత్మపద మొయ్యందీసి మాద్యంతలీ
లలఁబోనాడిన వేగిరింప నడుపుల్సంధించి మార్గంబునన్
గలుగంజేసిన లక్తకాంకముల సంఘంబా గవాక్షుంబునన్ 246

తే. నాతియొక్కతె దక్షిణ నయన మంజ
నమున గైసేసి వామనేత్రమున నిడక
కజ్జల శలాక పూని శీఘ్రముగఁ జేరె
సంతసంబున వాతాయనాంతికంబు 247

చ. జవగమనంబునన్ సడలి జారిన నీవి బిగించి క్రమ్మఱన్
సవర గజాయగా వెఱవుఁజాలకనాభిగతాత్మకంకణో
ద్భవరుచిరైన హస్తమున వల్వదృఢంబుగఁ బట్టివేడుకన్
యువతి యొకర్తు నిల్చె నతి యోగ్య గవాక్ష సరత్కటాక్ష యై 248

సీ. కోమలి యొక్కతెఁగూర్చుండి మేఖలా
సూత్రంబు బొటవ్రేలఁజుట్టిపట్టి
ముత్తియంబులు రత్నములును గ్రుచ్చుచునుండి
యంత తత్కలకలం బాలకించి
సత్వరంబున లేచి చనునెడ గడుగున
మును సగపడ గ్రుచ్చినట్టి మణులు
రాలెడు చొప్పు మదిఁ బరికింపఁక యజు
దర్శనార్థియయి వే యరుగునపుడు

తే. వామలోచన మొలనూలు వర్తిఁదగిలి
గళిత నిశ్శేష మౌక్తిక కాండమగుచు
మొనసి కనుపట్టె నంగుష్ఠమూలనిహిత
సూత్రమాత్రావశిష్టమై చూపరులకు 249

ఉ. ఆసవగంధగర్భమును నక్షిమధువ్రతమైన మేదురో
ల్లాస తదంగనాస్య పటలంబు నిజాంతర మావరించినన్
భాసిల జొచ్చె నత్తఱి గవాక్ష సమూహము పద్మభూషణా
లీసమలంకృతంబయిన లీల మనోహరకాంతిసంపదన్ 250

తే. అయ్యజునిఁజూచి నంగనలన్య విషయ
ముల్ గ్రహింపక యుండిరా చెలుల శేష
కర్ణ ముఖ్యేంద్రియ చరిత్ర కన్నుఁదోయి
యంద సర్వాత్మతన్ జేరినట్లు యుండె 251

ఉ. ఎన్నఁడు మున్నుచూడని మహీశు లనేకులు వేడుచున్న న
య్యన్ను స్వయంవరంబె హృదయంబున మంచిదిగాఁ దలంచెఁగా

కున్న సుధాబ్ధికన్యక ముకుందునిఁ గైకొని నట్టు లెట్టుగాం
చున్ని జలక్షణాను గుణశోభన రూపవిలాసు వల్లభున్ 252

చ. ధాత పరస్పరాభిలషితద్యుతి నిమ్మిథునంబు గూర్చి వి
ఖ్యాతి వహించి యొప్పెనిది యన్యముఁ జేసిన నీద్వయంబునం
దాతఁడు రూపనిర్మితికినై యొనరించిన సర్వయత్న సం
ఘాతములెల్ల వ్యర్థములుఁగాక ఫలించి వెలుంగ నేర్చునే! 253

సీ. సకల జగద్గేయ సహచరులగు రతీ
మన్మథులీ యిందుమతియునజుఁడు
నైపుట్టిరిది నిశ్చయంబట్లుగానినాఁ
డధిప సహస్ర మధ్యంబు నందు
వెలుగొందు నీతని వెదికి యాత్మప్రతి
రూపునిఁదన కనురూపుఁడనుచు
నైజతజ్ఞత యభినందితంబై యొప్ప
బరమప్రియమున నిబ్బాలయేల

తే. పతినిగా వరించుఁ బరిశీలనము సేయ
నీ విదర్భదేశ నృపతి యనుగుఁబట్టి
యాశయంబునుభళిరె! జన్మాంతరంగ
సంగతి జ్ఞాన మానస సంశయంబు

మ. అని పౌరాంగన లాడు వాక్యములు శ్రోత్రానంద సంధానముల్
వినుచుం బోయి కుమారరత్నము శుభావిర్భావముం దెల్పు శో
భన వస్తు వ్రజ భూషితంబై కడున్భాసిల్లి కన్పట్టు భో
జుని యిల్చేరి దిదృక్ష కోటులకుఁ జక్షుఃప్రీతి సంధిల్లగన్ 254

ఉ. చేరి సపర్యలంది నిలిచెన్ దదనంతర మగ్నికల్పుఁడా
చార విధుండు భోజనృపచంద్ర పురోహితుఁడాజ్య ముఖ్యసం
స్కారము లిచ్చి పెండిలికి సాక్షిగఁ బావకునుంచి వేదిపైఁ
గూరిచె నవ్వధూవరుల గూఢ పరస్పర రాగయుక్తులన్ 255

ఆ. అపుడు పెండ్లికూతు హస్తంబు నిజహస్త
మున గ్రహించిరాజ తనయుఁడొప్పె
సవిధ వర్తశోక నవపల్లవం బాత్మ
శాఖఁబొదుగు చూత శాఖియట్ల 256

ఉ. ఆరమణీలలామమున కంగుళి పంచక మార్ద్రమయ్యె భూ
దారకుమారు ముంజెయి నితాంత సకంటక లీలదాలిచెన్
వారిహృదంతరాళ భవవర్తన పాణి సమానమంబ నే
కారణశక్తిచే సమముగా విభజింపఁగ నయ్యెనోయనన్ 257

ఉ. దీపితముల్ పరస్పర సతృష్ణములంచడపాంగ పద్ధతి
వ్యాపితముల్ క్రియాసముపపత్తి నివారితముల్ మనోజలా
భూప తనూభవా రఘువిభుప్రియసూనుల దృష్టుప్రీడకున్
జేపడి రమ్యసంకుచిత చేష్టలుఁగైకొని యుండె నత్తఱిన్ 258

చ. ఉరుతర హేతిమాలికల నున్నతి గన్నఁగృపీట యోనికిన్
వరుసఁబ్రదక్షిణంబుల నివారణఁజేయుచు నవ్వధూవరుల్
మెరసిరి రెండునుంగలసి మేరు మంధర నాథుచుట్టునుం
దిరిగెడు రేబగళ్ల బురుణింపుచుఁ బెండ్లియరుంగు చెంగటన్ 259

తే. గురుతర నితంబ మత్త చకోర నయన
రుచిర మందాక్షవతి యాసరోజవదన
యంబుజాసన సంకాశుడైన గురుని
పనుపుచే లాజలు విభావసునకు నొసంగె 260

తే. మేదుర హుతలాజ హవి శమీ కిసలయ
గంధము పవిత్రము తదీయ గంధభాక్షి
ఖాహుతాశన ధూమమేకక్షణంబ
సిత కరాస్యకు కర్ణోతల్పలత వహించె 261

తే. అంజనోపేత బాష్పవిలాక్షి యగుచు
మ్లాన బీజాంకుర సహిత లలితకర్ణ
పూర మతిపాటల కపోలములును నయ్యె
యువతి నెమ్మోము ధూమసంయోగము నను 262

ఉ. స్నాతకుల్ సబాంధవ రసాతల వల్లభుండు బురంధ్రులుఁ
బ్రీతిగమంబునందలల బెట్టిన మంగళహేతుకాక్షత
వ్రాతముఁదాల్చి రాసతియు రాజతనూభవ రత్నమున్ మణి
స్యూత నిజాంతరాంతర మహోన్నత భర్మమయాసనస్థులై 263

తే. వంశదీపకుఁడా భోజ పార్థివుండు
చెల్లెలి వివాహమీభంగిఁజేసి యంత
నృపుల బ్రత్యేక మందఱి నెఱిఁగి పూజ
నెరుపుడని పంచెనధికారపురుషవరుల 264

చ. ఘనతర కోపచిహ్నములుఁ గన్పడనీయక గూఢవక్త్ర వ
ర్తనములుఁగల్గియున్ తమ ఝురంబుల యందు బ్రసన్నవృత్తి దా
ల్చిన నదులట్ల యానృపతిఁజేసిన పూజ నిజోపధాచలం
బున మరలంగ నిచ్చివెసబోయిరి రాజులు హృష్టులుంబలెన్ 265

చ. జగడము చేతగాని యిక చంద్రముఖీమిషభోగ్యవస్తువున్
దగదుగ్రహింపనంచు జననాథులుమున్ సమయంబుచేసుకొం
చగణితవాహినీసహితులై రఘుసూనుఁడు వచ్చుత్రోవలో
నొగి నరికట్టు గానిలిచి రుజ్జ్వల బాణకృపాణ పాణులై 266

చ. కృత సహజా వివాహ పరికర్తృకుఁడాగ్రధకైశికేంద్రుడున్
జతురత లెక్కకెక్కఁదన సంపదకుం దగినట్లు వారికు
న్నతమని భూషణాదుల రణంబు లొసంగి యజున్ సతీసమ
న్వితునని చెన్ బ్రియంబుఁబ్రభవింపగఁదా వెనువెంటనేగుచున్ 267

తే. త్రిజగదభినుతకీర్తియౌ నజునిఁగూడి
త్రోవలోనొక మూడురాత్రులు వసించి
మరలె భోజుండు పర్వవాసరముచనిన
నరుణు నెడవాసివచ్చుచందురుని కరణి 268

చ. తమ ధనమెల్లమున్ రఘుఁడు దాకొని దిగ్విజయంబు నాడు కా
ర్యమున గ్రహించుటన్ మనములందతిమత్సరులైనవారు గ
న్కమనుజనాయకుల్గములుఁగట్టి తదాత్మజు ఢీరురత్న లాం
ఛనమున కోర్వ రైరి శలభంబులు వహ్నిసమృద్ధి నింబలెన్ 269

తే. ఇందుమతిఁదెచ్చునజుని భూమీశగణము
త్రోవ నరికట్టి మొత్తమై తొల్లిబలిస
మర్పిత శ్రీవహించిన మధువిరోధి
ప్రథమ ప్రహ్లోదుఁడాగిన భంగినపుడు 270

చ. రవికులదీపమై రఘురాజతనూజుఁడు కమ్మకట్టు రా
ఘవనుఁబ్రధానులన్ తనయనుంగుల నింతికిఁగాపువెట్టి యు
య్యవనిప వాహినిం గణక నప్పుఁడెదిర్చె ముకుందపాద సం
భవనది నుత్తరంగ చయ బంధురశోణ నదంబు చాడ్పునన్ 271

ఆ. రవుతు తోడ రవుతు, రథికుతో రథికుండు
హస్తిపకునితోడ హస్తిపకుడు
బంటు తోడ బంటు, పగచాటి కదియుచు
ద్వంద్వయుద్ధ ముభయ బలముఁజేసె 272

చ. మురజ రవంబు తూర్యముల మ్రోతయు నిండిన మాట కర్ణముల్
చొరమిని వంశనామముల చొప్పువచించు తెఱంగుఁగాన కొం
డొరుల కెఱంగఁజెప్పికొని యూర్జితమౌ తమపేరు బెపునన్
శరలిఖితాక్షరంబులనె చాపధరు తొలుతారెసంబునన్ 273

చ. తురగ ఖురాహత క్షితిజ ధూళి శతాంగ సమూహ చక్ర ని
ష్ఠుర తర నేమి ఘట్టిత వసుంధరఁబుట్టినరేణుపంక్తి తో
బెరసి నితాంతసాంద్ర గతిబేర్చి మతంగజ కర్ణవీజనో
త్కర చలనంబుచే నెగసి కప్పెఁబతంగుని కోక చాడ్పునన్ 274

తే. మత్స్యరూప ధ్వజంబులు మారుతవశ
వివృత ముఖములై ధ్వజని ప్రవృద్ధరజము
మ్రింగి విలిసిల్లె నా విలామిత వినోద
కములు ద్రావెడు తథ్యమత్స్యములు వోలె 275

మ. తరువారంబెరవారు నన్న యవబోధం బిచ్చెనా రేణుసం
తమసంబంధు భటావళుల్ రథములుం దంతి వ్రజంబుంబ్రభూ
త్తమ నామగ్రహణంబు నం ఘటితసాంద్రస్వీయ చక్రధ్వనిన్
బ్రమదాపాదక ఘంటికారవము నందత్సైన్యవీరాళికిన్ 276

తే. అక్షి మార్గంబుఁగప్పిన యా రణావ
నీరజోగాఢ తిమిర సంచారమునకు
శస్త్ర తాడిత మాతంగ సైంధవ భట
దేహ రుధిరంబు బాలార్కదీప్తియయ్యె! 277

చ. బలయుగ కుంజరాశ్వభట వర్గ తనుస్రవ దస్రవృష్టిచే
బులిపులియై మొదలు చెడినధోగతిచే నటమీద ధూతమై
పొలిసె పరాగపూగముడివోయి వెలుంగుటమాని నిప్పులై
పొలిచిన హవ్యవాహనుని పూర్వసముద్ధత ధూమముంబలెన్ 278

ఉ. జోదులు శస్త్రఘాతములఁజోకిన మూర్ఛఁదొఱంగి యాలపున్
మేదినిఁబాపి తెచ్చిరని సూతులదిట్టయు కోపగించిన
శ్వాదుల సైన్యమున్ మఱల జేరిచి నేడు గుఱాలతేరునా
మోదిరిమున్నుతమ్ముఁజెడమొత్తిన వారల గుర్తువట్టుచున్ 279

మ. ఆ రుద్రోప పరాయణంబులును హస్తాత్యంత కౌశల్య వ
ద్ధారాసార పృషత్కముల్ నిజవరేణ్యాపార యోగ్యంబుం గా
పారుష్యాశుగ శస్త్రఖండములచేఁబ్రాగ్వన్వినిర్దిష్ట దు
ష్కార్యేక్షా ద్యుతిఁజేసి చూపరుల కాశ్చర్యంబు సంధిల్లఁగన్ 280

తే. మదగజాయోధనంబును మావటీల
తలలుచక్రక్షురాగ్ర కృత్యంబు లగుచు
శ్యేన నఖరాంచలంబుల శిఖలుఁదగిలి
తడవు వ్రేలాడి యంతటఁబుడమిఁబడియె 281

తే. ఒక్కగుఱ్ఱపురౌతు మున్నొకని నరికి
ప్రతివిధానాసమర్థుఁడై వాజికంధ
రమునవ్రాలిన యావైరి బ్రదుకవలయు
నని తలఁచెఁగాని క్రమ్మఱ నడవడయ్యె! 282

తే. కాయముల యాస విడిచిన కాల్బలముల
యొరలు వెడలిన కత్తుల యొఱపుఁగనిన
వలుద కొమ్ములుఁబుట్టిన వహ్నినార్చె
జడసి కరశీకరముల గజవ్రజంబు 283

చ. శరదళితోత్తమాంగ ఫలసాంద్రయు ప్రస్తశిరస్థపాత్రికా
భరితయునంతరాంతరవిభాసురశోభిత మధ్యవాహినీ
ఝురయునునై రణావని యొసంగె నిరంకుశ మృత్యుదేవతా
దర రమణీయ పావన సుధాతల ముంబలెఁదేజరిల్లుచున్ 284

మ. ఖర చంచూపుట కుట్టనంబులు విహాగ్రశ్రేణిప్రాంతంబులన్
నెఱపంద్రెస్సి ధరాస్థలింబడిన వానింజూచి మాంసార్థియై
చుఱకుల్పుట్టఁబసిండి బాహుపురియంచుల్దావులన్ దాకగా
కరఖండం బొకనక్క యీడ్చుకొనివేగంబేగెదూరంబుగన్ 285

చ. అరికరవాలకృత్త శిరుఁడై యొకడప్పుఁడు దేవభావమున్
బొరసి విమానమెక్కి సురపుంగవవారవధూటి నొక్కతెన్
గరమనురక్తితోగుడిదిఁగాని తొడన్వెలయించి తాండవ
స్ఫురణము సంగరక్షితినిఁజూపు కబంధముఁజూచి వేడుకన్ 286

సీ. అన్యోన్య సూతుల ప్రాణముల్గొనితార
రథులు సారథులునైరణమొనర్చి
యావెన్క నితరేతరాశ్వముల్గూలిన
విరథులై యరదముల్విడిచిపెట్టి
పరుషగదా మిథఃపాణులై క్షణమాత్ర
పొలివోని మగటిమిఁబోరిపోరి
తదనంతరమ గదాదండముల్పొడిమైన
మహిత పరస్పరామర్షులగుచు

తే. నవిరళాయోధనోత్సాహ వివశమతులు
మల్ల సంగ్రామనైపుణు లుల్లసిల్ల
రెండు వాగుల జోదులు గండుమిగిలి
బాహు పటిమల జూపిన పౌరుషంబు 287

క. ఇతరేతర శస్త్రక్షత
మృతులై దేవత్వమంది రిద్దరు వీరుల్

మతిమచ్చరమొక యచ్చర
కతమునఁబుట్టియు పెనగిరి కౌశికుని పురిన్ 288

వ. ఇవ్విధంబునం బోరిపోరి వెనుక ముందరం బొలయుగంధవాహ సంబంధ ప్రవర్తనంబుల వలన సంలక్షిత వృద్ధిక్షయంబులగు సాగ రోత్తుంగ తరంగబుల భంగిన భయంబులగు నుభయ వ్యూహంబు లుపోరును కొనసాగింప లేకపోగా స్వయంవర రాజపుత్రులుఅజుని విజయంబునంగీకరించినంత, నజసైన్యంబులు జయజయధ్వానం బులు చేసిరి, ఇట్లు జయ పరాజయంబులు నిశ్చయింపబడగా నంత, నరాతివాహినీ శమిత సాహసోత్సాహంబగు నిజధ్వజనింగ నుంగొని సమీరణుని కారణంబునధూమంబు నివారణంబునొంది, గందళిత కీలాకలాపంబుతో నేపుఁజూపు నింగలంబు తెఱంగునన్ బరాక్రమాభిరామ భుజుండగు నజుండు మహిత గమనంబున నహితసేన కెదురు నడచి, యుత్తుంగ సభావలంచిత నిషంగు డును, బాణితల భాసమాన బాణాసనుండును, భర్మమయవర్త్మ ప్రచ్ఛాదిత మర్మస్థలుండునునై, పథంబున రథచిత్రగతులు నెరయ నయ్యేకవీరుండు ప్రళయకాలంబున జలరాశి జలంబులు గలంచు నాలోకభీకరంబగు నాది సూకరంబు వడువున మత్తంబగు విపక్ష మేదినీ కాంతులమొత్తంబునం దత్తర పడఁజేయుచు, నక్షుద్రప్రతి పక్ష శిక్షణ ప్రశస్తంబగు దక్షిణ హస్తంబుసుందరంబుగా నమంద తూణాగ్ర కోణంబున మెలంగ సకృదా కర్ణ దిశాకృష్టంబగు గొన యంబు వినయ పరస్పర సమూహ విపిన దాహదోహల శిఖి శిఖ రంబులు విశిఖంబులనిన, జిష్ణుండగు నయ్యుష్ణాంశు వంశవర్ధనుం డు త్రోవ దష్టాతి రక్తాధరోష్ఠంబులును, బ్రకటిత కృతోర్ధ్వరేఖా భృకుటి సమేతంబులును, హుంకార గర్భంబులును, నిశితాగ్ర

మార్గణలుంఠిత కంఠంబులును, నైన భీషణద్వేషిణ ప్రకరోత్తమాం
గంబులు, సంగరసర్వంసహాంగణంబంతయు గప్పెనప్పుడు

చ. అలిగి వసుంధరాధిపతులందఱు గూడి గజ ప్రధానమౌ
బలమును వర్మనిర్మిథన వల్గు సమస్త నిశాత శస్త్రముల్
వలనను సర్వయత్నముల వారణవర్తిల నా రఘుక్షమా
తల విభు సూతి మీద బెడిదంబుగ రొప్పిరి క్రోధదీప్తులై 289

తే. అరిజనాస్త్ర వృతాత్మ శతాంగుఁడగుచు
నతఁడు ధ్వజమాత్ర రక్షితుడయ్యె నపుడు
సాంద్రనీహార మగ్నవాసర ముఖంబు
స్వల్ప కిరణార్కు చేఁదెల్పబడినయట్లు 290

వ. అమ్మాడ్కి నరిజనంబు గ్రమ్మిన

మ. ప్రసవాస్త్రాభుఁడు జాగరూకుఁడు మహారాజత్మజుండయ్యెజుం
డసమక్రోధముతో నృపప్రజునిపైన నత్యంత నిద్రాపదా
నసమర్థంబుఁ బ్రియంవద ప్రబల గంధర్వ ప్రదత్తంబు న
ర్కసమద్యుతి భాసురంబుఁ బరపెంగాంధర్వనామాస్త్రమున్ 291

ఉ. ఆ విశిఖప్రభావమున నన్యపతాకిని కయ్యెగాఢ ని
ద్రావశవర్తనంబు ధ్వజదండ నిషణ్ణతనుత్వమున్న మ
ద్గీవలు వచ్చి రస్త్రతయుఁ గీలిత కార్ముక సూత్రకర్షణా
భావకరత్వముం బ్రధన పాటవ విస్మృతియుం ధృఢంబుగన్ 292

వ. అంతా

ఉ. ఇందుమతీ గృహీత లలితేష్టరసంబగు మోవి మీద బొ
ల్పొందఁగ శంఖము న్నిలిపి మ్రోయఁగ జేయుచు నాతఁడొప్పెన
స్పంద భుజాబలార్జిత యశస్సుధనాకృతిగన్నదాని నా
నందము తోడ ద్రావఁగొనినాడని కన్గొను వారలెన్నఁగన్ 293

చ. మునుపు భయంబుచే జగడమున్విడనాడి పలాయమానులై
చనిన యనీకినీపతులు శంఖనినాద మెఱింగి భీతి న
య్యినకులు సన్న శాత్రవు ననేకనిమీలిత పద్మమధ్య వ
ర్తనగతి చంద్రబింబము విధంబున నుండగఁజూచి రర్మిలిన్ 294

చ. క్షతజ జలాభిషేక విలసద్విశిఖాగ్రములన్ శరాహిత
క్షితిపతి కేతనంబు లలితోరు రఘుండును బోలె నిప్పుడే
నతుల భవద్యశోహృతికి యత్నము చేసితిగాని ప్రాణమా
రుతములుఁ బ్రాణసర్పముల గ్రోలఁగ నీయవటన్న వర్ణముల్ 295

వ. తదనంతరంబ

చ. ఒక చెయి వింటి కొప్పుపయి నుంచి లలాటముగ్లాని సంభవా
ధికతర ఘర్మ బిందువులు తేకువ చూప శిరస్థ ఘట్టనన్
పెకలిన మౌళిభాగమున బీటలుఁ గన్పడవ్రచ్చిలించి భీ
తికిఁగడు విహ్వలాంగి యువతింగని పల్కెనజుండు వాక్యముల్ 296

చ. కనుఁగొన నో విదర్భ నృపకన్యక యర్భకహార్య శస్త్రిలన్
మొనసిన శత్రురాజుల ననుజ్జయొసంగితి, నిట్టి యుద్ధవ
ర్తనమున వీరు మత్కరగతున్ నినుఁగోరక దావహించునం
చనుటయు దైన్య మోటమియు నార్తియు నస్త దిషువ్రజంబుచేన్ 297

వ. అనుటయు

తే. శత్రుయూథాగత విషాదశాంతివలన
నిందుమతి మోముకాంతిచే నెసఁగు చుండె
నూరుపుల వల్న తగ్గిన యూరటమున
ముఖము కన్పించు నట్టి దర్పణము వోలె 298

చ. పెనిమిటి పౌరుషంబునకుఁ బ్రీతివహించి యుసిగ్గుఁ గ్రమ్మి తా
వినుతి యొనర్ప దయ్యేదన ప్రేష్యులచే బొగడించె వృష్టిసం
జనిత నవాంబు సిక్తవనచారు వసుంధర మత్తబర్హి ణీ
వనరుహనేత్ర వారిధరునిం బొగడించిన చందమేర్పడన్ 299

ఉ. ఈ గతి వామపాద మవనీశుల మౌళుల నుంచి కుత్సితో
ద్యోగ వివర్జితుం డజుఁడ దోషగుణన్ సతిబెండ్లియాడె గాం
ధాగణముఖ్యయా తరుణి దద్రథరేణు పరీతకుంతలా
సాగర పుత్రికారమణి శ్రీవిభు వక్షము చేరినట్లుగన్ 300

సీ. తనయుని పరిణయోత్సవమును విజయ సౌ
రభమునాతడు రాకమును పె
వినియున్న రఘుఁడు వచ్చిన పుత్రుకునిశ్లాఘ్య
జాయా సమన్వితు సమర జయుని
గొనియాడి యతనిని గురుతర సంసార
భారమంత యునుంచి పక్వమైన
తన మనోవిభవ మందఱకుఁదేటపడఁగ
శాంతిమార్గస్థిరోత్సాహి యయ్యె

తే. వారిదగు సంప్రదాయ ప్రవర్తనంబు
యిట్టిదే కదా యాత్మజ్ఞుఁడితఁడుఁదెలియ
మందిరభరంబుఁగడప సమర్థుఁడైన
నొల్లరు గృహస్థధర్మంబు ద్యుమణికులులు! 301

## ఆశ్వాసాంత పద్యములు

మ. సముదీర్ఘాయతలోచనాగ్నిహుత భాస్వత్కీర్త ఘోటీ సుర
ద్రుమ పుష్పాసవతుల్యసార కరుణా తుష్యత్కిరీటీరణో
ద్యమ దైత్య త్రిపురాపహారచరణా బాహాదర్ప ధాటీ మహో
ద్యమ సందర్భిత మానసాంబురుహ ధ్యాయోగ్రజ్జటీ! ధూర్జటీ! 302

క. అర్ధాంగాంగీకృత గో
వర్ధనధర భక్తాలోక వర్ధన వినమ
త్స్వార్థేప్సితాస్త్రదాయక
నిర్ధూత సమస్తపాప నియమి కలాపా! 303

భు.ప్ర. హిమాహార్యపుత్రీ! గృహీతార్ధమూర్తీ!
సమాప్తీ కృతాస్తోక సాధు వ్రజార్తీ!
సమారాధకామర్త్య సంఘానువర్తీ!
సమస్తాశ్రితా భీష్ట ప్రసంగ ప్రపూర్తీ! 304

## గద్య

ఇది శ్రీమదాపస్తంబ సూత్ర భారద్వాజగోత్ర తిమ్మరాజపుత్ర మార్గ సహాయేశ్వర చరణారవింద మిళిందాయమానమానస బచ్చలికుల పయః పయోధి రాకామృగాంక వీరవెంకప్రధాన ప్రణీతంబైన రఘువంశంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

* * *

# రఘువంశము

## తృతీయాశ్వాసము

కం. శ్రీదివ్యకపర్ద నిరు
ద్ధాదిత్య తరంగిణీ మహత్తోయ, నమ
చ్ఛీద్రద ప్రమధ నికాయ, యు
మాదేవీ కలితకాయ, మార్గసహాయా 1

వ. అవధరింపు మనంతర కథాప్రవర్తనంబెట్టి దనిన

చ. అట రఘురాజమౌళి లలితైక వివాహకుతూహలంబు బూ
నుట ఘనుఁడైన తన్నిజతనూజాన కన్యమనంగ నొప్పు ప్ర
స్ఫుట గుణశాలి యిందుమతి పోల్కి చతుర్జలరాశి ముద్రితో
త్కట వసుంధం గరాంతరగతం బొనరించె సమంచితాత్ముఁడై
2

సీ. రాజతనూజులేరాజ్యంబు గరళప్ర
యోగ పాపాది కుయుక్తిగతుల
నైననాత్మాధీనమాచరించుటకునై
యత్నంబుసేయుదురట్టిరాజ్య
భూతియుఁదనుదానె పొందుటఁ బ్రీతిన
య్యజమహీపతి తండ్రి యాజ్ఞయనెడి
హేతువు వలన గ్రహించె నింతయ కాని
భోగేచ్ఛచేకాదు భూమి యందు

తే. మతి వశిష్ఠ సంపాదితామల జలముల
నజునితో నభిషేచన మనుభవించి

నిర్మలోచ్ఛ్వసిత ధ్వని నెగడిరపుడు
వర కృతార్థత్వమునుఁదెల్పువారి కరణి 3

క. పురుషవరులెందు మదిఁదా
మరుల జయింపంగ సద్గుణావళిఁదమ్మున్
వరసుతుఁడుఁగెలువఁగోరరె
ధర రఘునరనాథుఁడట్టి తనయుని వడసెన్ 4

చ. అనిశ మథర్వణార్థవిదుఁడైన వశిష్ఠునిచే కృతాభిషే
చన మహిమంబుఁగల్గిన యజక్షితిపాలకుఁడెట్టి కష్టసా
ధనమునవైన వైరులకుఁదాను దురాసదుఁడయ్యెఁ క్షాత్రవి
ద్యను ద్విజవిద్యఁగూడుట రయంబ వనానల యోగమౌ కదా! 5

## అజుని పట్టాభిషేక మహోత్సవము

మ. మనుజాధీశుఁడై నాయజు న్నమల సోమాన్వితుఁగాజేసి పా
వనుఁడైనట్టి రఘుక్షితీశ్వరునిగా వర్ధించి రెట్లన్న న
జ్జన నాథాగ్రణి తండ్రి సర్వధరణీ సంపత్తినే కాదు ధై
ర్యనయౌదార్య దయాపరాక్రమ చిరప్రజ్ఞాతతింబూనుటన్ 6

తే. రెండు భద్రమైన రెంటితో నొప్పె, పి
త్రీయమై సమృద్ధిఁదేలు రాజ్య
మజునితోడ గూడి యతని కోమల యౌవ
నము జితేంద్రియాభినయత నెనసి 7

సీ. అచిరోపగత చతురబ్ధి పరీత స
ర్వంసహా చక్రమారాజమౌళి
యై మహాభుజుఁడైన యజుఁడు నూతన వివా
హంబైన పంకరుహాయ తాక్షి
గతిప్రీతి భోగించెఁగడు బలాత్కారసం
గతి భయంపడు నను కారణమున
జనులయందుల సమస్తము నజక్షితిపతి
కేన యిష్టుఁడనని యెంచెమతిని

తే. నంబుధికి నిమ్నగా శతం బట్లనతఁడు
చతుర గతిని నొకానొక జనవిషయము
నేర్పుఁజాలమిఁగల్గిన నిగ్రహించి
యెన్నఁడవమాన మొందింపకున్న కతన 8

చ. అమితబలాఢ్యుఁడయ్యజధరాధిప మౌళి నిరంతరంబు ని
క్కము బహుతీక్ష్ణవర్తనుఁడు గాక సమస్త సపత్నరాజి సం
ఘమతి మృదుప్రవర్తనుఁడుగాక సమీరము ధారుణీ రుహౌ
ఘమును బలెంమహోద్ధతి పెకల్పక నమ్రులజేసె నెంతయున్ 9

వ. తదనంతరంబ

మ. తనయుండైన యజుక్షమావిభుని మేధాబోధచే భాగ్యరే
ఖనమత్యాది జనావళిన్ దృఢపదుంగా బుద్ధినీక్షించి స్వ
ర్గనివాస స్థితిగన్నదైన విషయవ్రాతేచ్ఛ నిత్యంబు గా
దను చింతన్ రఘుభూవరుండు ధృతిచే నంతంతవీడెన్ స్పృహన్
10

చ. వరుస దిలీపవంశజులు వార్ధికతన్ గుణవత్తనూజులన్
దురు నిజ రాజ్యలక్ష్మి నిడి యోపికనైష్ఠిక మూని వల్కలాం
బరధరులైన సంయముల మార్గమునం జనువారు గాన న
ట్టి రఘునృపాలుఁడవ్విధి కొడంబడుటే యుచితక్రమంబెకా! 11

వ. అప్పుడు

## రఘుమహారాజు తురీయాశ్రమము స్వీకరించుట

క. వనవాసోన్ముఖు జనకుని
తనయుఁడజుఁడు వేష్టనావృతంబగు శిరమా
తనిపదములపైనిడికొని
తనయపరిత్యాగమార్తతన్ యాచించెన్ 12

క. తనయుఁడె ప్రియుండు గాఁగ
ల్గిన రఘువంశజుల సహిత ఖిన్నాననునం
దను కోర్కెనొసఁగి సర్పం
బును కూసము రీతి త్యక్తభువిఁగొనడాయెన్ 13

ఉ. ఆ రఘువంత నాలువదిరైయెన యతిత్వముఁబూని పట్టణ
ద్వార బహిఃప్రదేశమున దావసియించి జితేంద్రియైక మే
ధారతినొప్పికోడలి విధంబున నందన భోగ్యయైన ధా
త్రీరమచే భజింపబడి దివ్యతపోధృతి సల్పె నిచ్చలున్ 14

తే. శమితరఘువునభ్యుద్యతాజాక్షమాధి
పతియు గల తత్కులం బస్తమిత శశాంకుఁ

డుదిత రవిఁగల్గి మిక్కిలి యొప్పురాక
నాటి నిశి తోటి దా సమానత వహించె 15

సీ. యతినృప చిహ్నాల నమరఁబూనిన రఘు
రాఘువు ల్మోక్షసంరాగ రక్తి
గల్గియుండి నివర్తక ప్రవర్తక ధర్మ
ముల యొక్క భూమిని బొందినట్టి
యంశల కరణి జనావళి చే జూడ
బడి రజతపద లాభంబు కొరకు
నీతి కోవిద మంత్రి నిగమనంబునతో న
జుండెడనెడఁగూడఁ బడియె రఘువు

తే. పరమ ముక్తి పదప్రాప్తి కొరకు నాప్తు
లై యదార్థ దర్శన వక్తలైన యోగి
జనుల రావించి యాత్మవిచారనిష్ఠ
గోష్ఠిఁగావింపవారితోఁగూడఁబడియె 16

శా. కార్యార్థి ప్రబలంగృతాకృత పరీక్షా యుక్తి నీక్షింపఁగా
హర్యాక్షాసనమాశ్రయించె కడు ప్రేయఃప్రాప్తుఁడై యయ్యజం
డార్యప్రోక్తజరాతనూ రఘువుచిత్తైకాగ్రతన్ ధారణా
మర్యాదంగుశపూత విష్టరమునం బ్రాపించె నేకాంతుఁడై 17

తే. స్వావనీతరపార్ష్ణి గ్రహాది నృపులఁ
నజుఁడు ప్రభుశక్తి సంపద నడుగు పరచె
గాత్ర గోచర పంచాశుగముల రఘువు
వరుస ప్రణిధాన యోగ్యత వశులఁజేసె 18

క. నవవిభుఁడజుఁడవనీ రిపు
ప్రవరుల ఘనకర్మఫలము భస్మము జేసెన్
స్వవశ జ్ఞానాగ్నిని క
ర్మవితతి దహనమును రఘువు ప్రబలంజేసెన్ 19

తే. సంధి మొదలైన షడ్గుణ సమితి తత్ఫ
లోదయము నాత్మ భావించి యొందె నజుఁడు
ద్రిగుణములఁదుల్య భావత దేలి రఘువు
నిష్ఠదాసమానావస్థ నిలువజేసె 20

## రఘుమహారాజు అస్తమయము

సీ. స్థిరకర్ముఁడై నవేశ్వరుఁడైన యజుఁడు ఫ
లోదయ పర్యంతము చిత కర్మ
ములదదారంభంబు వలన నివృత్తుండు
గాడయ్యె స్థిరబుద్ధిఁగల్గు రఘువు
పరమాత్మ దర్శన పర్యంతమును యోగ
విధి నివృత్తుఁడు గాక వెలయుచుండె
నీగతిసార్థ ప్రవృత్తిఁగల్గియు ప్రసి
ద్ధారుల యందింద్రియముల యందు

తే. నప్రమత్తులై యభ్యుదయాప వర్గ
సంతతానుభవ ప్రాప్తి చింతనొప్పి
యజు రఘు లిరువురాయుభయ ప్రసిద్ధ
సిద్ధిబడసిరి నిహపర శ్రీల నలరి 21

ఉ. అంత సమస్త భూతముల యందు రఘుండు సమానదర్శన
స్వాంతముఁగల్గి యయ్యజుని వాంఛితమైన నిరోధవృత్తినే
కాంతత కొన్ని వత్సరము లచ్చటఁబుచ్చి సమాధియోగ వి
శ్రాంతి తమః పరావ్యయ విరాట్పురుషుండగు బ్రహ్మనొందినన్ 22

తే. అగ్నిచిత్తైన రాఘువుండంత జనక
మృతినివిని కొంతఁదడవశ్రుతతిని విడిచి
యతులతోఁగూడి వేచని యగ్నిరహిత
మైన నైష్ఠిక విధినిఁదానర్థి నడపె 23

క. పితృకార్యవేది రఘుజుఁడు
పితృభక్తిఁదదౌర్ధ్వలోకవిధులొనరించెన్
సుత దత్తోదక విధినభి
మతయోగత్యక్తతనులు మతిఁగోరరెకా 24

మ. సుగతింబొంది వెలుంగు తండ్రికజుఁడక్షోభత్వమూహించి స
త్వగుణాచార్య సమాజసేవ శమిత వ్యామోహుఁడై విక్రమిం
చిగుణంబెక్కిడినట్టి చాపమున నాజిన్ వైరులం దోలి యీ
జగతిఁ బ్రీతి ననన్యశాసనముగా శాసించె నుద్యద్గతిన్ 25

సీ. క్షితియును మఱి యిందుమతి యనుసతి యగ్ర్య
పౌరుషు నజరాజు పతినిఁగాఁగఁ
బొంది యందగ్రమై పొలుపారు భూదేవి
బహురత్నగర్భమై ప్రభవహించె
నిటరెండవదియైన యిందుమతీదేవి
యతిప రాక్రమశాలి సుతునిఁగాంచె

దశదిశావృత మహాయశముఁగల్గుట దశ
శతరశ్మితో దీప్తి సాటియగుట

తే. దశ శిరోధి విరోధికి తండ్రి యగుట
యెఱిఁగి నామముచే బుధులెల్లమదిని
దలఁచి దశ శబ్దపూర్వరథంబు గల్గు
వానిగానెంచి రేమనవచ్చు మహిమ 26

వ. ఇవ్విధంబున

తే. ఆ నృపతి వేదయాగ సంతానములను
వెలసి ఋషిదేవపితృదేవతల ఋణంబు
నీగి పరివేషముక్తుఁడై యెసఁగ మెసఁగు
తరణి కరణి ప్రకాశించె తాల్మికలిమి 27

క. ఆ దొర కేవల ధనమె
కాదు గుణములును పరోపకారముల నఘుం
డై దీనులఁబ్రోచు బలము
వేదజ్ఞుల సత్కంచు విద్యఁగల్గుటన్ 28

వ. ఇవ్విధంబున రఘునందనుండు దీనజనదైన్య దవానలంబు నిజదానజలధారా ప్రవాహంబుల నడంచి, శాత్రవగాత్ర కాంతారంబుల నిజనిర్వక్ర పరాక్రమానలంబున దహింపంజేసి భూలోకవాసవ భాసమానుండై పుత్రమిత్ర కళత్ర బాంధవ సహితం బుగా నిరంతర నిరంతరాయ సంపదలనుభవింపుచు, చతుస్సముద్రముద్రితాచ్ఛిద్రనృపపూజ్యరాజ్యం బేలుచు మఱియును.

మ. సుతవంతుండయి నిర్భయంబున మనుష్యుల్ ప్రీతినెందైన న
మ్మితనుంగొల్వఁగ తత్పురోపవన భూమింగామినీ రత్న సం
గతుఁడై. తానొకనాఁడు నందన వనాగారంబు లందున్ శచీ
యుతుఁడై యొప్పునగారి వైఖరి కరంబొప్పారి క్రీడింపఁగాన్ 29

## ఇందుమతి అకాలమరణము

ఆ. దక్షిణాంబురాశి తటమున గోకర్ణ
నిలయుఁడైన శివుని నికటమందు
వీణమెఱయఁజేయ వినువీధి సౌరమా
ర్గ మున నారదుండు కడకవచ్చె 30

వ. ఇట్లభ్ర మార్గంబున నారదుండు పోవుచున్న సమయంబున

చ. అతని విపంచికాగ్రథితమై మృదుసౌరభ దివ్యపుష్ప సం
గతమగు మాలికన్ జవన గర్వమునంజరియించు ధూర్తమా
రుతము లతాంతగంధముల రోయుచు వచ్చి తదీయ్యవాసనా
గతమతిఁగల్గు వాని కడకంగదు వేగహరించె నెంతయున్ 31

క. కుసుమానుసారషట్పద
విసరయుత స్రగ్వరమును వీణయు విడిచన్
శ్వసన జవాధిక్షేప
ప్రసవాంజన కలుషమైన బాష్పము రీతిన్ 32

సీ. తన మకరంద గంధముల విస్తారత
నా దివ్యమాలిక యవనిఁగల్గు

శాఖుల మాధుర్య సౌరభ శ్రీలఁది
రస్కరింపుచు నజరాజుదేవి
వక్షోజముల తుదఁవ్రాలె నంతటను జా
తములైన తద్వధూస్తనయుగమున
క్షణమాత్రము సుఖింపఁగా దానిఁగనుఁగొని
యయ్యిందుమతి వివశాత్మయగుచు

తే. సంహికేయునిచే గతచంద్రయైన
కౌముది విధంబు సమదృష్టిఁగల్గు కతన
నపహృత స్వైర సంకల్పుయైన తృష్ణ
పోల్కిలోకాంతరమునకుఁబోయె నహహ! 33

వ. అంత

తే. ఇంద్రియ త్యక్త తనువుతో నిలనుఁబడుచు
నిందుమతి నాథుబడవైచె నిట్లుఁగాదె!
గళితఘనతైల సేచక కణముతోడ
గూడి దీపార్చి ధరణిపైఁగూలుటెల్ల! 34

క. ఆ యిరువురి పార్శ్వచరుల్
పాయకదుఖించు ధ్వనికి భయపడి, కాసా
రాయత ఖగాదు లచ్చట
నాయత సమదుఃఖులట్ల యాక్రందించెన్ 35

వ. ఇట్లయ్యిరువురు భూమిపయింబడియున్న సమయంబున పరిజనంబులు చికిత్సాద్యుపచారుబులంజేయుచు పరితపించుచున్నయవసరంబున.

చ. జనపతి మూర్ఛ యా సదుపచారవిధిం గతతేరెగాని య
వ్వనిత తదీయపాత దురవస్థయనే జలరాశి లోపలన్
మునిగి తరింప దయ్యె జనమోహితరైన చికిత్సయాయువు
డిన ఫలకారిరైయె బలముడింపక రోగనివారిమౌ గదా! 36

ఉ. అంతన సుప్లవంబున సమంచితతంత్రి సమాజయోజితా
త్యంత విపంచితో సదృశమైన యవస్థనుఁబొంది యున్న య
క్కాంతను కేవల ప్రియముఁ గల్గిన నాథుఁడుఁజేరదీసి, లో
కాంతరమేగితే! యనుచు నంకతలంబునఁజేర్చి యేడ్చుచున్ 37

మ. అవనీనాయకుఁడప్పు డింద్రియ చయాపాయంబుచేనిర్గత
చ్ఛవిరైయె యంకతలంబునందుగల యోషారత్న శాపంబుచే
దివిప్రాతస్సమయంబునన్ మలినకాంతిన్ వెల్వెలంబో రాం
కవరేఖన్ ధరియించి నట్టి శశి వీకం గాననయ్యెన్ భువిన్ 38

మ. సహజంబై తనరారినన్ ధృతి నజుక్ష్మాభర్త పోనాడి దు
స్సహతన్ గద్గద కంఠుఁడై గళిత బాష్ప ప్రేక్షణుండై వ్యథా
బహుళుండై విలపించె, కారినుము తప్తంబైనచో మార్దవ
గ్రహణంబౌనన, దేహభృద్విషయ మింకంజెప్పఁగా నేటికిన్ 39

## అజవిలాపము

వ. మఱియు నవ్వసుమతీశుండతి వ్యామోహ చేతస్కుండై యిట్లని
విలపించె.

చ. విరులును మానవాళి మృదువిగ్రహ సంగమతన్ దదాయువున్
హరణముఁజేయఁబూనుట మహాద్భుత మంతము నొందఁజేయు,దు
స్తర విధికిన్ దదన్యమయి దారుణమైతగు యట్టివస్తువుల్
సరభాసవృత్తి జంపటకు సాధనముల్ భువిఁగాక పోవునే! 40

తే. అదియుఁగాకున్న శమనుండు మృదులవస్తు
సమితి మృదువస్తువుల చేతఁజంపఁబూనె
గాదె హిమసేచన విపత్తి గల్గు నలిని
నాకు పూర్వ నిదర్శనంబై కడంగె 41

సీ. ఈ విరి దామంబు జీవితాపహకారి
యైనచో నాహృదయంబునందు
నిడికొన్న నన్నేలఁబడవైవఁదెట్లన్న
నొగి యీశ్వరేచ్ఛచే నొక్కచోట
నమృతంబుఁగడు విషంబౌ విషం బమృతంబు
నొగదా తన భాగ్యమంతరించు
వలన నిను మదామమల వేధ చేదారు
ణాశని కల్పిత మయ్యె నహహా!

తే. యవని నెవ్విధినైన నీ యశని చేత
తరు సముఁడ దానుఁబడనైతి తద్ధరిత్రి
జాశ్రిత లతాసమానవై యలరుచున్న
ప్రియవధూ రమ మూరక చిట్టుమడిసె! 42

వ. మఱియు, నేను మున్నపరాధంబు లెన్నిఁజెయుచున్న వాఁడనైన
నేహేతువు వలన నవజ్ఞను సేయనిదానవైతి, వాహేతువు వలన

నిప్పుడు నిరపరాధినైన నన్ను సంభాషింపందగినవానిగాఁ
దలంపుపు

ము. శతముల్ తప్పులు చేసినన్ కపటవాత్సల్యుండ నంచున్ శుచి
స్మిత నీచే విదితుండనైతి, నది యే సిద్ధంబు, నీవే నిమి
త్తత యీలోకము నుండి నన్ను వెలిగా ధర్మానుకూలామరా
వృత లోకంబున కేగితే, య పునరావృత్యర్థ మింకేమనన్ 43

క. నాకష్టజీవితము ని
న్నే కూడెన్ మున్నుఁజనుట నిజమైతె తా
నేకత మరల న్నేనా, య
వివేకపు చేష్టలను ప్రబల వేదన నోర్తున్ 44

క. సురత శ్రమ ఘర్మలవో
త్కర జననం బాస్యమందు గలవట్లయ్యున్
ధరబడితివె రూపంబున
తరుణీ ప్రాణుల యశాశ్వతము నిందింతున్ 45

మ. మును నాచే మతి చేతనైన విరసంపుంబల్కులున్ విప్రియం
బును సేయంబడలేదునీకు, నిపుడేమో బాయుచున్నావదే,
ననునే ధాత్రికి శబ్దమాత్ర విభుఁడన్, భావప్రశంసాత్త వా
గను కూలాది నిబంధనారతియు నీయందేసుమీ సుందరీ! 46

చ. అళికులతుల్య! నీలరుచులై కుసుమోత్థ చితంబులై వళుల్
గలిగిఁదనర్చు యుష్మదలకాప్రతతిన్ కదలించు కోమలా

నిలుఁడు మదీయచిత్తమును నీదగు జీవిత శంక యిప్పుడున్
గలిగినదాని జేయు సరిగా కరభోరువు లొప్పుకామినీ! 47

మ. చెలి పూర్వేరిత కారణంబు వలనన్ శీఘ్రప్రబోధన్ న్వని
శ్చల దుఃఖంబును రాత్రియోషధి విశేషంబౌ తృణజ్యోతి ప్ర
జ్వలితంబైన నిజప్రకాశత హిమజ్యాభృద్గుహంజేర్చు దు
ర్మలిన ధ్వాంతము వైఖరిం దగుదువే రామా నివారింపగన్ 48

సీ. కలితకుంతలములుఁగల్గి నివృత్త స
ల్లాపమైఁదగు భవల్లలిత ముఖము
రాతిరి ముకుళించి రహిత భృంగ ధ్వని
గలముఖ్య వనజంబు కరణినన్ను
నురుతాప మొందింపుచున్నది శర్వరి
చంద్రుని ద్వంద్వమై సంచరించు
చక్రవాక పతత్రి చక్రవాకము నర్థి
గ్రమ్మఱ వేడుక గవయుచుండు

తే. నా కళాద చక్రవాకద్వయము విర
హావధిని సహించు ననుదినంబు
నాత్మనిది యెఱింగి యపునరావృత్తి గా
టించు నీవు నను దహించవేల? 49

ఉ. అమిత వినూత్న పల్లవ సమర్పితమయ్యును నీదుత్వజ్మృదు
త్వము గలదె తనూచయ వతంసములందు దపింపు చున్నదో
సమకర భోపమోరు యుగ చయ్యన తత్తను వేగతిన్ సమి
త్సమితి చితాధిరోహణముఁదాను సహింపఁగ నేర్చుచెప్పవే! 50

క. గతి విభ్రమోప రమతన్
గత ధ్వని రహస్స్ఖియగు ఘనమేఖలయ
ప్రతిబోధ జన్మనీతో
నతి దుఃఖత జనినరీతి నగుపడెడుఁగదే! 51

సీ. కలభాషితంబు కోకిల లందు గతిపొందు
కలహంసలందు చూపుల బెడంగు
హరిణములందు వాతాధూత కోమల
లతలందు నతులవిలాస గరిమ
నీరీతి పూర్వసమీరిత గుణముల
పరభృతాదుల యందు కరుణనన్ను
విరహాసహునిగాఁగ నెఱిఁగి సత్యంబుగా
పుడమి నీచేనుంచఁబడియెనేమొ!

తే. యిట్టులుండియు మఱియవి యెల్ల నీదు
విరహవేదన నతిదుఃఖ వృత్తిఁబొగలు
నాదుహృదయంబు నొందించి బోదుసేయ
శక్తములుఁగావికేమనఁజాలువాఁడ! 52

ఉ. ఈ సహకార భూరుహము నీపవినీలత మోవెలంది నీ
చే, సుకమారతన్ మిథునశేఖర భావముఁగల్గియున్నవే
యాసల తల్లతాక్షితిరుహంబులకుం గడకన్ దయామతిం
జేసి వివాహసత్క్రియలు జేయక ముందుగఁబోవనొప్పునే? 53

మ. కడు నీచే కృత దోహదంబగు నశోకంబె ప్రసూనంబునే
ర్పడఁబ్రీతిన్ వికసించునో వెలఁది నీ రమ్యాలక శ్రేణికిం

గడిమిన్ భూషణమై తనర్చు తదశోక క్ష్మాజ పుష్పంబు ని
ప్పుడు నేనెట్లు నివాపమాల్యతనుఁగాఁబొందింతు నిర్మోహినై 54

తే. ఇప్పుడు దుర్లభమై రవోపేత నూపు
రములుఁగల్గిన పదతాడనముఁదలంచు
గతి సుమాసవ వర్షంబుగలయ శోక
తరువుచేత సుగాత్రి సంతాప పడెదు 55

మ. తగ నీ నిశ్వసితానుసారి వకుళోద్యత్పుష్ప సంఘంబుచే
నగుచుంగిన్నర కంఠి యీ క్షణమునన్ నాతోడ లీలాగతిన్
సగమౌనట్లు రచింప నొప్పెడి విలాస శ్రీకళామేఖలన్
మిగులం బూర్ణము సేయ కీగతినయో! నిద్రింపఁగాబోలునే! 56

చ. సమసుఖదుఃఖిరైయె సఖులజాడనటించెడి యీకిశోర స
త్తముఁడు ద్వితీయనాటి హిమధాముని సన్నిభుఁడే సమానురా
గముఁగలవాఁడ నట్లయినఁగాని యశక్యముఁగాఁగఁదోచు భా
వమునఁదలంచు వారికి భవద్వ్యవసాయము నన్నుబాయుటన్ 57

మ. ధృతియుం బ్రీతిఁదొలంగె యిప్పుడు రతిక్రీడావిలాసంబు వి
చ్యుతమయ్యెన్ మృదు తూలికాశయనమున్ శూన్యత్వముం
బొందెనే
ఋతుకాలోత్సవముల్ నిరుత్సవములయ్యెన్ భూషణవ్రాతమున్
గతమయ్యెన్ మృదుగానవిద్య విరతాఖ్యంబయ్యె నింకేమనన్ 58

ఉ. నీవె కళత్ర రత్నమవు నీవె మహామతివైన మంత్రియున్
నీవె రహస్యమిత్రుఁడవు నీవె కళానిధి శిష్యురాలవున్

నీవె సమిష్టిరూపివగు నిన్నుహరించిన నిర్గతాను కం
పావిధి యేమిఁగైకొనదు మామకముల్ ప్రియురాల చెప్పవే! 59

క. మదిరాక్షి తీయనైనా
వదనస్థితమైన యాసవముద్రా విన నీ
విదె యశ్రుతప్తమగు పర
సదనార్థాంబులివి యెట్లు చవిగొనియెదవే! 60

తే. భాగ్యమున్నను యుష్మదభావమగుట
నాకు నింతకేసౌఖ్య మెన్నబడుఁగాక
ప్రీతి విషయాంతరముల హరింపఁబడిన
యఖిల విషయంబులెల్ల త్వదాశ్రయములు 61

వ. ఇవ్విధంబున నయ్యజక్షమా వల్లభుండనేక ప్రకాంబుల శోక రసార్థ గ్రథితమౌ నట్లయ్యిందుమతీ దేవినిం హూర్చి విలపించు చున్నవాడై వృక్షసమాజంబును స్రుత శాఖారస భాష్ప రూషితంబుగాజేసె నయ్యవసరంబున

మ. స్వజనంబయ్యజురాజమౌళి విపులోత్సంగస్థయైయున్న యం
బుజపత్రాక్షి శవంబతిశ్రమము నం బోద్రోచి వేవేగ ము
ఖ్యజల స్నానము నంత్యమండన విధుల్గావించి దివ్యాగరూ
ర్విజదారు ప్రబలానలామల మహార్చిన్ వేల్చిరాత్త ధ్వనిన్ 62

చ. నరపతి యయ్యు నయ్యజుఁడనారత దుఃఖముచే విలాసభా
స్వర సతితోడనె చనినవాఁడు సుమీయను వాచ్య దర్శనాం

తరమున దెల్పునిందవలనన్ పతిదేహము నివ్వజాలడా
యురుతర వహ్నికిం బ్రదుకునోయను వాంఛనుగాదు చూడగన్ 63

ఉ. అంతట పట్టణో పవనమందు సమస్తమెఱింగియున్న భూ
కాంతునిచే దశాహమున కంటె పరంబున జాయనొప్పు వి
క్రాంత సమృద్ధియైఁబరగు సత్క్రియలాగమ సమ్మతంబు గా
నెంతయు శ్రద్ధఁజేయఁబడియెన్ దరుణీమణి గూర్చియత్తఱిన్ 64

క. తరుణీవియోగతన్ శ
ర్వరి గడచిన విధుని గతి ధరాపతి పురసుం
దరుల ముఖాశ్రువులను ని
ష్ఠుర దుఃఖోర్మలనుఁ జూచుచుం బురిఁజొచ్చెన్ 65

తే. అట మఖార్థము దీక్షితుఁడైవశిష్ఠు
డాశ్రమ స్థితుఁడై దివ్యమైన దృష్టి
వలన నజుని జడాత్ముఁగాఁదెలసి బోధ
జేయ పూర్వోక్త విధి నిజ శిష్యుఁబనిచె 66

## శోకతప్తుఁడైన అజమహారాజుకు వశిష్ఠుని సాంత్వన సందేశం

వ. ఇవ్విధంబున విశిష్ఠునిచే ననుజ్ఞాతుండై తత్ప్రియ శిష్యుండజుని సన్నిధికిం జనుదెంచి యుచిత క్రమంబునం గాంచి మృదు మధుర వాక్యంబుల నతని కిట్లనియె.

సీ. ఏ హేతువున సంయమీశుండ సంపూర్ణ
ఘన సవనుండొ తత్కారణమున

భవదీయ కాంతా విపాక రూపప్రాప్త
దుఃఖ సంతాపహేతువు నెఱింగి
యుండియు ప్రాకృతచ్యుతుఁడవై యున్నని
న్నుద్ధుర ప్రకృతి యందుంచు కొఱకు
నతఁడు రాడయ్యె సదాచార యిక లఘు
సందేశ పద యగు సంయమీంద్రు

తే. వాక్కు నాయందుఁగలదు విశ్వప్రకాశ
మైన విభవంబుఁగల్గిన యజనరేంద్ర
మౌళి వినుమది నేడునీ మానసమున
దానినెఱిఁగి ప్రతిష్ఠింపఁదగుదు వీవు 67

మ. అమలంబై యభవ త్రివిక్రమ పదాఖ్యంబైన లోక త్రయిన్
సమతీతంబు సువర్తమానము భవిష్యత్కార్యమున్ శాంతి భా
వముచే నప్రతిబంధమై తనరు దివ్యజ్ఞాన దృష్టిన్ వశి
ష్ఠముని శ్రేష్ఠుఁడుఁ జూచు చుండెడు గదా సర్వం సహావల్లభా 68

వ. అట్లుంగావున నమ్మునీంద్రుండిందుమతీదేవి పూర్వజన్మ వృత్తాం
తంబు నాకెఱింగించె నది విన్నవించెద సావధాన మానసుండవై
చిత్తగింపుము

చ. మును బహు తీవ్రమైన తపముందృణబిందుఁడు చేయు చుండనా
తని వలనన్ భయంపడి శతక్రతుఁడు తపస్సమాధి భే
దిని హరిణీ సమాఖ్యగల దివ్యవధూమణి నామునీంద్ర చం
ద్రుని కడకున్ మనోభవ నిరుద్ధుని జేయఁగఁబంపెఁ బంపినన్ 69

వ. ఇవ్విధంబున సురేంద్ర ప్రేరితయై హరిణియను నయ్యచ్చరతృణ బిందుని తపోవనంబుఁబ్రవేశించి యతని సమీపంబున నృత్యగీతం బు శ్రవణ సుఖంబుగా నొనరింపు చున్నంత

మ. శమవేలా ప్రళయోర్మి యైన నియమాచార వ్రతాపాయమై
న మహాక్రోధముచే సమీపమున గానవ్యక్తి నర్తించు దా
ని మరుత్సుందరి నిద్ధరన్ మనుజ యోనింబుట్టు మంచున్ శపిం
చె మునీంద్రుండు తదాగ్రహంబున సునాసీరుండుఁగంపింపగాన్ 70

వ. ఇట్లు తృణబిందు మునీంద్రుండు శపించిన నయ్యచ్చర కరంబులు ముకుళించి భయంబు గదుర మధుర వాక్యంబుల నిట్లను,తపోధ నా! యీ ప్రపంచ సంచారజనంబు పరాధీనంబైనది మీరెఱింగియు న్న వారేకదా! యిప్పుడు భవత్తపోవిఘ్నకారి యగు మదీయా పరాధంబును సహించి నన్నుఁ గృపాదృష్టిఁజూడమని శరణంబు వేడిన ప్రసన్నుండై మునీంద్రుండు దివ్యప్రసూన దర్శనపర్యం తంబు మానుష వేషంబున మర్త్య లోక స్థితవు గమ్మని దాని శాసించె, నంత,

క. అది క్రథకైశిక కులమున
నుదయంబై నివ్వరించియును చిరకాల
త్రిదివచ్యుత కుసుమముగని
ప్రదరాహతరీతి వివశురాలయ్యె నృపా! 71

తే. దాన తదపాయ చింత యింతకును జాలు
పుట్టువారికి యాపద లొప్పడముఁచుండు

పుడమినీ చేత భోగింపబడుట దగదె
వసుధచే రాజులు కళత్రవంతు లనఘ! 72

సీ. అభ్యుదయము ప్రాప్తమౌచుండ నిందను
బోకార్చి యవికల బుద్ధిఁగల్గు
నీ చేత శాస్త్రోక్త నిర్మల జ్ఞానంబుఁ
గడు ప్రకాశింపంగఁబడుతదీయ
విజ్ఞాన మాత్మకు విపదుపస్థితమైన
ధైర్యమున మరలఁదనరు గాక!
విలపించు నీ చేత వెలది యవ్విధి బొందఁ
బడు గూడ జనిననప్పణతి చెలిమి

తే. నృప! యసంభవమగుఁగాదె నీకు దేహ
ధారులకు బొందఁదగిన పదంబు లెల్ల
తమరు చేసిన పుణ్యపాపముల చేతఁ
దెలుపఁదగినట్టి మార్గముల్ గలవిఁగావె! 73

ఉ. కావున నీ వశోకమతిఁ గల్గి కుటుంబిని గూర్చి సద్గతిం
బోవ నివాపదత్తినిట ముందఱఁదృప్తినిఁబొందఁజేయుమా
కేవల బాంధవాస్య పరికీర్ణతరాశ్రుకణస్ఫుటార్చులన్
దేవ పదార్థులైన మృతదేహుల ఁగాల్చు మనూక్తి పద్ధతిన్ 74

క. ప్రకృతి మరణంబు బ్రదుకుట
వికృతి యనుచు బుధులచేత విదితంబీలా
గొక క్షణము బ్రదుకుచుం గొం
కక నుండెటి దేహి మేలు గలవాడు జామీ! 75

తే. ఇష్టనాశమునజ్ఞుండు హృదయ నిహిత
శల్యముగ నెన్ను బ్రాజ్ఞుండు చతురయుక్తి
నదియె నిర్వాణ సాధన మౌట చేత
దాని పెకలించినట్ల చిత్తమునఁ దలఁచు 76

క. తనదేహాత్మలు శ్రుతి సూ
చన సంగత విగతములు నిజంబుగఁగలవం
ద్దున దారాది వియోగము
ఘను నెవ్వనిగాఁగ నెట్లుఁగలఁచుం జెపుమా! 77

తే. మతి జితేంద్రియ వర్య! పామరుని రీతి
దుఃఖమున కిట్లలోగి కుందుటకు తగవు
తరుగిరుల కట్లయేమి యంతరము, నగముఁ
గదలునే గాలివీవ వృక్షంబు పగిది 78

వ. అని యివ్విధంబున శోకచ్యుతుండవుఁగమ్మని ప్రకృతి పదస్థుండవై
రాజ్యంబేలు చుండమని, తెలుపుటయు

## దుర్భరదుఃఖానలతప్తుఁడైన
## అజుడు నిరశనుఁడై ప్రాణత్యాగము చేయుట

చ. యతివరు ధర్మసూక్తి నిచయంబును శిష్యముఖంబుగా మహీ
పతి విని యాతనిన్ మరలఁబంచె, నృపాలుని శోకసాధనా
హత హృదయంబు నందు జొరదయ్యె తదుక్తి, నదెట్టులన్న యా
శ్రిత వరదున్ వశిష్ఠముని ఁజేరఁగఁబోయిన దాని వైఖరిన్ 79

వ. అంత

ఉ. పుత్రుఁడు బాలుఁడంచు తలపోసి పటస్థితయైన పత్ని గ
ర్మత్రితయ క్రియంగనుట మానక స్వప్న సమాగమ క్రియా
సూత్రములం బ్రయాస గతి సూనృత వాది ధరాధి నాథుచే
రాత్రు లహంబులుంగడచెఁ బ్రాకృత సంఖ్యనె యష్టవర్షముల్ 80

చ. పతి హృదయంబు హర్మ్యమును ప్లక్షకుజాంకురముంబలెన్వధూ
సతత వియోగ దుఃఖమను శంకువుమించి పెగల్చెనౌ భిష
క్షతికి నసాధ్యమైన తనరు తత్పృథు శంకును జాగుసేయకన్
మతిఁదలఁచెన్ బ్రియా సంగమన త్వరచే నజుఁడాత్మమేలుగాన్
81

మ. నృపసంస్కార వినీతుఁడై కవచహారి ప్రాయుఁడౌ పుత్రునా
త్మపదం బందు యథావిధిన్నిలిపి యార్తోద్విగ్న చేతస్కుఁడై
వపురార్తిన్ విడనాడగా నిరశనా వస్థం బ్రవర్తించె ని
ష్కపట స్వాతంత సూనుఁడౌ దశరథక్ష్మా భర్త సేవింపఁగాన్ 82

క. గంగా సరయూ తటీ నుల
మంగళ తోయములుఁ గలసి మలయుచు నుండెన్
సంగమ తీర్థంబున మే
నుంగేవల నిష్ఠ గడిపి నూతన మహిమన్ 83

ఉ. అప్పుడె దేవతాగణన నంటి మహింగల నాటికన్న తా
నొప్పుల కుప్పయౌ తనఁగృశోదరిఁగూడి మరుద్వనంబులన్
బుప్పొడిమేనులంట తలపుల్ మమతన్ వివరించిగొంచు దా
నెప్పుడు నయ్యజుండు రమియింపుచు వేడుకనుండె నద్దివిన్ 84

వ. అంతనిచ్చట

## ధశరథ మహారాజు అభ్యుదయము

చ. అతుల మహారథుండయి సమాధి జితేంద్రియుఁడై తపోధనా
శ్రిత యమవజ్జనావన ధురి స్థితుఁడై జనకాంతరంబునం
దతగుణశాలియై దశరథ ప్రభుఁడుత్తర కోసలంబులన్
జతురత నాక్రమించి బలసత్త్వ సమృద్ధిగఁబ్రోచె నెంతయున్ 85

తే. ప్రాప్తమై స్వాన్వయోచితమై సరాజ
ధాని జనమైన ప్రకృతి పదంబు నెట్లు
మనిపె విధ్యుక్తముగ దాన ఘనగుణములు
నదియుఁగలదయ్యె గుహశౌర్యుఁడైన పతికి 86

క. ఘను నింద్రుని ధనికుండై
మనుకులజుండైన పతిని మానక కాలం
బున వర్షించుట నర్థుల
తనుపుదురీ యిద్దఱంచు ఁదలఁతురు విబుధుల్ 87

చ. శమరుతుఁడై సుపర్వ సదృశ ద్యుతుఁడైన యజాత్మజుండు స
ర్వమహికి నాథుఁడై వెలయ వ్యాధి వసించుటకుందదీయ దే
శముఁజొరజాలదయ్యెనన శాత్రవ సంభవమైన భీతి యే
క్రమమునఁగల్గనేర్చు మఱి కాఱులు మూడు ఫలించుధాత్రియున్
88

చ. జిత దశకాష్ఠుఁడౌ రఘువుచే నిజతేజము నెట్లుబ్రోచెనో
క్షితి తదనంతరంబజునిచే నిజతేజము నెట్లుబ్రోచెనో

ద్యుతి బలపూర్ణుఁడౌ దశరథున్నిజనాథునిగా వరించి సం
తతము తదీయ తేజమునుఁదాల్పక పోవుట లేదు చూడగన్ 89

చ. నృపతి సమానుఁడౌట వసువృష్టి విసర్జన యుక్తి నొప్పుటన్
జపలులఁగూల్చుటన్ వరుణ సంయుతులైన యమార్థనాథులన్
విపుల పరాక్రమ క్రమ నవీనతనూత్తమ కాంతిచే, తమో
రిపుని బలాఢ్యుఁడై యనుసరించె తదీయ మహత్త్వమేమనన్ 90

ఉ. ఆయత బాహుశక్తి నిరతాభ్యుదయంబునకై ప్రయత్నముం
జేయు నృపాలు వేటపయి చింతఁదలంకిఁదొలంగె జూదమున్
డాయదు చంద్రకాంతిఁబ్రకటంబగు మద్యముజేరదుత్తమ
ప్రాయము ఁగల్గి యొప్పు పరభామలుఁగోర రిదేమి చిత్రమో! 91

ఉ. ఆ నరనాథుచేఁ ద్రి భువనాధిపుఁడైన ధరాధరారి యం
దైనను దీనసూక్తి పరిహాసము నందును వ్యర్థసూక్తి రో
షానల శాంత వృష్టి హృదయాంబుజుఁడౌట విరోధులందు నే
పూనికలన్ మదిం బరుషముల్ బలుకం బడ వెంత చిత్రమో! 92

తే. అభ్యుదయ నాశములు నృపులజకుమారు
వలనఁదలఁచిరి యతఁడాజ్ఞ నలరి మోచు
వారలకు మిత్రుఁడగుట గర్వమున మీరు
వారికెల్ల నయోమయ స్వాంతుడగుట 93

ఉ. ఆతడధిజ్య చాపధరుఁడై చతురబ్ధిపరీతమైన ధా
త్రీ తలమెల్ల వేడ్కనొక తేరునఁగిట్టి జయించె నా జయ

ఖ్యాతి నివారణాది చతురంగ సమన్వితమైన సేన వా
క్చాతురి యట్లు దుందుభులఁజాట దొలఁగె సమస్తదిక్కులన్ 94

చ. తన పెనుఁబ్రాపుఁగాంచిన రథంబొకటన్ ధనురస్త్రధారుఁడై
వనధిపరీతధాత్రిని జవంబున గెల్చి కుబేరలక్ష్మి గై
కొనిన యజాత్మసంభవునకున్ జలదధ్వని గల్గువార్ధులె
ల్లను జయభేరులయ్యె దిశలంగడు మ్రోయుచు చిత్రమెంతయున్
95

చ. అనిమిషనాయకుండు నిఖిలాద్రులనేశతకోటిచే బడం
దునియె మహోగ్రతన్ దశరథుండు మహాశరవృష్టిచే ఘన
స్వనమున నొప్పుచున్న దృఢచాపముచే నరిసేనఁగూల్చి యా
తనికి సహాయుఁడై తనరె తద్గురుసైన్యబలంబు లొప్పుటన్ 96

వ. ఇట్లు శత్రుసంహారార్థంబు నిఖిల దేశంబులఁ బరాక్రమించి సంచ
రించునెడ

తే. నృపతి శతముల కరముఖండిత పరాక్ర
మాఢ్యు దశరథు నింద్రుని యమరులట్లు
యతని నఖకాంతి నరుణత నలరుమకుట
ముఖ్యమణిరుచి నంఘ్రుల ముట్టిరెలమి 97

ఉ. కలుష విదూరలై సచివకారిత బాలతనూ భవాంజలుల్
గలిగి హతాలకత్వములుఁగైకొనినట్టి సపత్నకోటి ప
త్నుల ఁగరుణించి యయ్యలక తోదులఁదూగుపురంబు గూర్చియ
జ్జలధి తటంబు నుండి యతిశాంతమతిన్ మరలెన్ విభుండొగిన్
98

చ. అనల శశి ప్రభుండను దితాన్యసితాతప వారణుండనం
దనరియజాత్మ సంభవుఁడు ఁదానుఁబ్రధాన మహీతలేంద్రుఁడ
య్యునుఁదనచే జయింపబడకుండెడు వైరి పురంబులుండునో
యనుమతినే ప్రయోజనములందు ఁబ్రమత్తుఁగాడుఁజూడగన్ 99

చ. అమల పతివ్రతా తిలకమైన సరోభవ యైనలక్ష్మినె
య్యముఁదళుకొత్త నాత్మభవుఁడై పురుషోత్తముఁడైన విష్ణువున్
సమధి గతంగకుత్సకుల సంభవుఁడై కృపణావళిన్ గురు
త్వముఁగల యమ్మహీ విభునిఁదక్కగ నన్యుల జేర నేర్చునే! 100

మ. ప్రియుఁడె దేవతఁగాఁగ నొప్పుమగధోర్వీకోసలక్షోణి కే
కయ దేశంబుల నేలు రాజుల సుతల్ గాంభీర్య చిత్తల్ సుమి
త్రయు కౌల్యయుకైక యీ రమణి వారాశిన్ నిజేచ్ఛన్ శిలో
చ్చయ జాతాపగలట్లఁబొందిరి యజుక్ష్మానాథజున్ భర్తగాన్ 101

మ. అరి సంహారమునన్ సమర్థుఁడగు గోత్రాధీశుఁడారాజశే
ఖర పుత్రీత్రితయంబు తోడఁబ్రజలం గారుణ్యతంబ్రోవ న
త్యురు బహోబల యుక్తిచేతఁబ్రభు మంత్రోత్సాహ శక్తిత్రయిన్
ధరణిం బొందిన యింద్రునట్ల పెలిగెందానత్మవాంఛింపుచున్ 102

చ. అవని మహారథుండజ నృపాత్మజుఁడాహవ భూమిదేవతా
ప్రసరున కర్థిఁదోడయి శరంబులచే నవధూత భీతలై
దివిని జరించు దేవయువతీ ప్రతతిన్ నిజబాహు వీర్యమున్
నవ మధురోక్తిగానము నొనర్పఁగఁజేసెఁగదా ముదంబునన్ 103

మ. హయమేధంబులయందు వీతమకుటుండై సంతతత్యక్త దు
ర్ణయ హృత్తామసుఁడై భుజార్జిత దిగంతద్రవ్యుఁడౌ రాజుచే
ప్రయత శ్రీదమసా పవిత్ర సరయూ ప్రాంతంబులం గర్బురో
దయ యూపంబుల పంక్తి యెత్తబడియెన్ దద్ధాత్రి శోభిల్లగన్ 104

సీ. అఖిలేశ్వరుండు కృష్ణాజి నౌదుంబర
దండంబుల భరించి దర్భరచిత
మేఖల యుక్తమై మితభాషణము (గల్గి
హరిణ శృంగము (బూని యాగచిహ్న
లెల్లగల్గిన యమ్మహీశుని తనువున
నధివసించుట నేమొ యనుపమాన
కాంతి (బ్రకాశింప(గాజేసె నవబృథ
స్నాన పవిత్రుఁడై శమిత విషయ

తే. యుక్తి దేవ సభాసీన యోగ్యుఁడైన
యా నృపాలుని యున్నతంబైన శిరము
వంచె వృష్టిప్రదాయియై మించునముచి
వైరి కొకనికి యతని దేవత్వ మెన్ని 105

వ. అంత

ఉ. ఏకరథ ప్రవీణత సురేంద్ర పురోగమన ప్రసిద్ధి వి
ల్లేకొను వారిలోన ప్రబలించి తరస్వి సమాఖ్య గన్నయి
క్ష్వాకు కులీనుచేత బహువారమి నాభి ముఖంబులైన య
స్తోక రణావనీరజము దూలె సురారుల రక్తధారలన్ 106

వ. మఱియును

## వసంతవర్ణనము

చ. యమ, ధనదోదకేశ్వర బలారులతోడ సమానమైన భా
రము సముదంచిత క్రమ పరాక్రమమున్ నిరతైక భూపతి
త్వము గల యవ్విభుం గొలుచు వాని విధంబున నూతన ప్రసూ
నముల వసంతుఁడెల్లెడ గనం బడుచుంజనుదెంచె నిచ్చలున్ 107

తే. రవి కుబేరుని దిశకు జారంగఁగోరి
సూత పరివర్తితాశ్యుఁడై శీత తుహిన
విదళనమున నహర్ముఖవేళ నిర్మ
లంబు ఁజేయుచు మలయా చలంబు విడిచె 108

క. తొలుత విరులంత కిసలయ
ములు పిమ్మట భృంగ పిక సమూహ రవంబుల్
గలుగుట యీక్రమ మెడలక
చలమున వనభూములన్ వసంతుఁడు బ్రబలెన్ 109

చ. ఘన గుణ వృద్ధియున్ సదుపకార గుణంబును ఁగల్గియున్నయా
యనఘుని భాగ్యలక్ష్మి బహు యాచకులుంబలె నొందె నవ్వసం
తుని పెను ఁబ్రాపునంబ్రబలి నూతనకాంతి సరస్సమాఖ్యతం
దనరు కొలంకు జీవన పతత్రులు, షట్పదముల్ ముదంబునన్ 110

క. ఋతుభవమై నవశోభా
వృతమైన యశోక కుసుమమే కాదు వధూ

శృతి సంగత తరుణీ మద
యిత పల్లవ సమితి విరహహేతువుగాదా 111

సీ. ఉపవనలక్ష్ముల కౌగి వసంతుని చేత
విరచింపబడిన నవీన మకరి
కాపత్రముల మాడ్కిఁగనుపట్టి మధుదాన
కుశలత్వములు గల కుర్వకములు
భ్రమర ఝుంకారైక రవ కారణత్వము
నొందినవయ్యె నింపొంద మఱియు
తరుణీ గణాస్య మధ్యమున బుట్టంబడి
బంధుర తత్తుల్య గంధ గుణము

తే. నొంది కుసమోద్గమము మకరందలోలు
పంబులయ్యెను విస్తారపంక్తి నొప్పు
షట్పదంబుల వకుళ వృక్షంబు వ్యాకు
లంబుగల దానిగా ఁజేసె లలిత గతిని 112

వ. ఇవ్విధంబున మఱియు నవ్వనలక్ష్మి చేతంగింశుక వృక్షంబునందు నిలుపంబడినచిరినిగ్గు మొగ్గల తండంబు నుదయార్పిత లజ్జయగు ప్రమదాశిరోమణిచే బ్రియునియందు ఘటింపంబడిన నఖక్షతంబ ను భూషణంబు విధంబున ఁబ్రకాశించెనప్పుడు

సీ. పురుషదంతక్షతంబుల దుర్భరంబైన
స్త్రీజనాధరములచే సహింప
నిష్ఠురంబు జఘననిర్విషయీకృత
మేఖలఁగల్గిన మృదుహిమంబు

నర్కుఁడామధుకాల మందె నిశ్శేషంబుఁ
గా ఁజేయ శక్తుండుఁగాక పోయె
నభినయంబులు సలయంబుగా ఁజేయుట
కైతల చూపిన వగుచు మలయ

తే. వాయుకంపిత నవపల్లవంబు నగుచు
కలికెలనుఁ గూడి కడు సహకార లతిక
విగత కలికాముకుల చిత్తవృత్తి నైన
నెంతయు మదింపఁజేసె వసంత వేళ 113

తే. పరిమళము ఁగల్గి పుష్పించి వరలు వనము
లందు పిక కామినులచేత నాది బలుక
బడిన పలుకులు ప్రవిరళ ఘణిత ముగ్ధ
నారి వాక్యంబులట్ల వినంగఁబడియె 114

చ. అమల లతాంత దంతరుచులై శ్రవణోత్సవ భృంగనాద గా
నముల దనర్చి యయ్యుపవన స్థలతల్ పవనాహతం లై
యమరిన సప్రభాకి సలయంబులచే నలయంబులైన హ
స్తములునుఁ గల్గు కాంతల విధంబునఁజెన్ను వహించె నెంతయున్
115

తే. లలిత విభ్రమ బంధ విలక్షణంబు
సురభి నిర్జిత వకుళ కేసరము రసవి
ఖండ వర్జిత మతను సఖంబు మద్య
మంగనలు ఁద్రావిరి ప్రియ ప్రియంబు గరము 116

చ. ఉరు వికచాబ్జముల్ మదకలోదక లోలఖగంబు లంబు భా
సుర గృహదీర్ఘికా చయము సొంపువహించె రహించె నెంతయున్
చిరునగవుల్ దృగంతములఁ జెన్నువహింపుచు ఁజారుచున్న సుం
దర తరమేఖలల్ గల సుధా సదృశా ధరలట్ల నత్తఱిన్ 117

క. మధు సమయ విఖండితరై
విధూదయ ధవళిత ముఖత వెలసిన రజనీ
వధువిష్ట యోగ నివృత్తి
మధురాధరి తుల్య కార్శ్య మూర్గము నొందెన్ 118

క. విధుఁడప తుషారతన్ బహు
విధ సిత రుచి సురతరాగ విగతజనమనో
వ్యధలు గల కిరణములమ
న్మథుని వెలుంగిచె సుదిత మకరధ్వజుగాన్ 119

సీ. హుతహుతాశన దీప్తినొప్పారి మృదుకర్ణి
కార ప్రసూన మక్కాల మందు
వనలక్ష్మి తప్తకాంచన భూషణమునకు
ప్రతినిధియై తోచె భాసమాన
పృథుదళకేసర పేశలంబై ప్రియా
హితమైన తత్పుష్పమతివె లెల్ల
తతకుంతలంబుల ఁదాల్చిరి మఱియునీ
లాంజన కణమనోహరములగుచు

తే. విరుల పంక్తుల వ్రాలు బంభరగణంబు
చేత చిహ్నితమై విలసిల్లు తిలక

భూరుహశ్రేష్ఠమంగన పోల్కి గడు ప్ర
కాశ మందక యున్నది గాదు వనిని 120

క. తరుచారు విలాసిని సుం
దర తర సప్తలమనే లతాతిలకము బం
ధుర మకరందపు గంధము
సురగంధముగ ఁగల్గిఁదాన సొంపుదలిర్పన్ 121

తే. పల్లవాధర సంగత ప్రభవహించి
పుష్ప సంపాదిత స్మిత పూర్ణకాంతి
తోడ ఁగనుగొను వారి బంధుర మనంబు
గరము మదియింప జేసె నక్కాలమందు 122

చ. సురత విలాసులైన పురుషుల్ తరుణారుణకాంతి మించి సు
స్థిర మగు భాసురాంబర తతిన్ శ్రవణస్థయవాంకురంబులం
బరభృత బృందనాదముల భామల యందె నిరంతరాను రా
గ రస నిమగ్న చిత్తములు గల్గిన వారయి రెంత చిత్రమో! 123

క. ధవళరజః పరివృధ్య వ
యవ షట్పద పంక్తి యోగమైన తిలక సం
భవ మంజరి యల కావృత
నవమౌక్తిక కాంతిఁగల్గినది యై తోచెన్ 124

తే. అళిగణంబు ధనుర్ధరుండైన వరుని
ధ్వజ పటంబై ఋతుశ్రీకి వన్నెయగుచు

వదన చూర్ణత నవవనోప వన జనిత
కుసుమ కేసర రజముల ఁగూడి చనియె 125

తే. అతుల నూతన డోలోత్సవానుభవము
గల సతుల్ నెర్పుమై ప్రియకంధరాను
షంగ వాంఛ నాసన రజ్జు సంగ్రహమున
నిజ భుజాలత జడత నొందించి రెలమి 126

ఉ. ఓ పికవర్య విగ్రహము లొప్పవు మందగుణంబు మానుమా
కోపము నుజ్జగింపఁదగు కోర్కులుఁదీర్చుకొనంగ చన్నదు
షాప్రపణమైన యౌవనము రాదిక నంచు ననంగసంగతుల్
స్త్రీ పికముల్ వచింప యువతీ విషయంబిక చెప్పనేటికిన్ 127

చ. సహజగుణంబులన్ హరివసంత మనోజుల బోలి కామినీ
సహచరుఁడై ఋతూత్సవ విశాల సుఖంబులచే సఖుల్ రఘూ
ద్వహు డని యెన్నగా దశరథక్షితి పాలుఁడుఁ దృష్టిఁబొంది స
న్నిహిత మహామృగావృత వనింగని వేటకుఁజొచ్చె చెచ్చెరన్ 128

## దశరథుడు వేటలాడుట

సీ. ఈ మృగయాసక్తి యిట చల లక్ష్య ని
పాతనంబుల నన్ను పరిచయంబు
గొల్పుచున్నది భయక్రోధంబులను తదిం
గిత బోధనము మేను కృచ్ఛ్రజయము
వలననుఁబ్రగుణత గలదానిగాఁజేయు
చున్నదియని విభుండున్న సచివ

సమ్మతిఁగాన కుఁజనియె నప్పుడు మృగ
ప్రాప్తికి ననుగుణమైన వేష

తే. ధారియై స్థూలకంఠస్థ ధర్మ్మఁడగుచు
ధరణి పురుషోత్తముండైన దశరథుండు
హయఖురోద్ధిత రేణు సమావృతమున
గగనమును తుచ్ఛమౌ దానిగాఁగఁజేసె 129

తే. వరతరుచ్ఛద సమవర్ణ వర్మధరుఁడు
మరకత కిరీట భాసుర మౌళిభాగుఁ
డశ్వవల్గిన చాలనాందోళ గతుల
నతఁడు దీపించె హరిణి చేష్టిత ధరిణిని 130

చ. మృదుల లతా నివేశిత సమిద్ధత పుష్కర భంగ భావనా
స్పద విపులేక్షణల్వ్యాపిన పంక్తి చరద్వన దేవతాసదు
ల్పదయు నయాభి నందిత నిసర్గ శుభాంచిత కోసలున్ జయ
ప్రద భుజవీర్యు నధ్వమున బంక్తి రథుంగని రాదరంబునన్ 131

చ. వలలును వేటకుక్కలును బట్టుక ముందర కొందఱేగ దొం
గలకు దవాగ్నికిన్ వసతి గాక యపంకిలమైన పానమం
జుల మయి పక్షులుం గవయ సూకర శంబర భల్లుకంబులు
న్గలిగిన యొక్కకాననము గ్రక్కునఁజొచ్చె విభుండు ధీరుఁడై 132

తే. కనక పింగ తటిద్గుణ ఘటిత నేత్ర
చాపము భరంబుచే నభస్యంబు వోలె

సజ్య కోదండ ధరుఁడొప్పెఁ బ్రజనవిభుండు
సింహనాద వికంపిత సింహచయుఁడు 133

చ. మృగయ పయింగుతూహలము మించి చనంగగు రంగమండలం
బగపడి యాన్నృపాగ్రణికి నగ్రత కృష్ణమృగంబు కానలో
నగుపడి సార్థఖండ మనుయాయి పయః పరిపాన శాబకా
దిగణ నివారితాధ్వగతి పాటవ ఋశ్య సతీక మవ్వనిన్ 134

చ. జవన తురంగ పాదియు నిషంగ ముఖోద్ధృత మార్గణుండునై
కవసిన భూవిభుం గనినకావకలైన కురంగ కామినీ
నివహము చేసె నవ్వనము నీలముగా జలదిగ్ధ దృష్టిచే
బవన హతోత్పలచ్ఛద నిపాతము సొంపు కొలంకు నుంబలెన్
135

సీ. ఒక కృష్ణసారంబు నొడలు లక్ష్యము చేసి
కర్ణాంత పర్యంత గాఢ కృష్ణ
బాణాసనుండయ్యె ఁబరిచిత కోదండ
కౌశల్య కలితుఁడాక్ష్మావిభుండు
మగనిపై దరగని మమతచే తనదేహ
మా యిట్టి మేనున కడ్డ మిడిన
యేణి ఁగన్గొని కృపామృదులాంతరంగుఁడై
శరము నేయక యుపసంహరించె

తే. భాసురాఖండలాఖండ భాగ్యభరితు
డంగనాలోలుఁడంగజ న్యాయవిదుఁడు
దశరథుండాత్మ శుద్ధాంతశశివదనల
యనుగు తన మిట్లె తన యెడనని తలంచి 136

చ. మఱియును నన్య వన్యమృగమండలి నేయదలంచి నట్టి యా
నరపతి గాఢముష్టి శ్రవణస్థల నిష్ఠిత మయ్యువిశ్లథ
స్ఫురణ నెసంగిద్రాస పరిపూర్ణ కురంగ విశాల నేత్రముల్
సరసనిజప్రియా నయన సంభృత లీలలుఁదెల్పినందునన్ 137

తే. శైత్యయుత పంకపల్వల చయము వాని
పరచు పందుల వెంబడి బడియె నృపతి
తడియడుగుల జాడలను వాంతంబులైన
తురంగ కోటికి నే మరుల త్రోవఁజూప। 138

సీ. మారుత ఖగ రాణ్మహిత నసాధ్యేయ జ
వంబైన తురగోత్తమంబు నెక్కి
యొక్కింత వంగిన యూర్ధ్వకాయము గల్గి
తముకు వేధ యొనర్పఁదారసిలన
వసుమతీపతి జూచి కొసవెంట్రుకలు రిక్క
రించి మత్తవరాహసంచయము నిగుడ
మ గుడి యవ్వేలుకాని మర్దింప ఁదలఁచె నిం
తియకాని తచ్ఛరంబు నిశితంబు

తే. ప్రాంశు జఘునాశ్రయ మహిజ పటలి తోడ
నాత్మ చరమాంగళంబు లిట్టట్టు గదల
మెదల కుండంగఁగట్టుట హృదయసీమ
నూహసేయంగ నేరక సాహసమున 139

చ. జనపతి యిట్లు వన్యమృగ సంఘములన్విదళింపు చుండు చో
వనమహిషంబు తన్నొంపడవ వచ్చిన లోచన రంధ్ర పద్ధతిన్

జొనిపి నయమ్ము తత్తనువు నొచ్చియు శోణితలిప్త పుంఖమై
మును పదిఁగూలినన్ పిదప భూస్థలి వ్రాలె నిమేషమాత్రలోన్ 140

తే. గండక విషాణములు సాయకముల ద్రుంచి
తచ్ఛిరోభార మెడలించి ధన్వియతఁడు
పరుల శృంగంబు లెడపకే భంగి నోర్చు
శర విదారణ శీలుఁడౌ జన విభుండు 141

చ. అల విపినంబు వెడలి యాసరవృక్షచల త్ప్రఫుల్లని
స్తుల విటపంబు లట్టు లతి తుంగ శరీరములై యెదిర్చు బె
బ్బులులు మొగంబుల స్వశిఖపుంజము నించి నిషంగ భంగులై
వెలయఁగ జేసె చేతులకు విశ్రుత నైపుణిఁగల్గి నందునన్ 142

మ. పొదలన్దూరిన కేసరి వ్రజమునాభూనేత హింసింపనె
మ్మది నూహించి ధనుర్గుణ ప్రభవశుంభన్నాద నిర్ఘాత సం
పదచేక్షోభముఁజెందఁజేసె మృగ దీప్యద్రాజి శబ్దంబు పెం
పుదిత క్రోధుల ఁజేయదే నృపుల వీరోదగ్రులంగ్రక్కునన్ 143

చ. కరరుహలగ్న మౌక్తిక నికాయములన్గరి బద్ధవైర భీ
కరములునైన సింగముల ఁగాలుని ప్రోలికి నంపి ఘోరసం
గరజయ సాధనంబులయి క్రాలు గజంబుల యప్పు దీర్చినా
శరము లటంచు సంతసిలె స్వాంతము నన్నరనాథుఁడవ్వనిన్ 144

చ. తురగము తద్వన స్థలిని త్రొక్కని చోటుల ఁద్రొక్క బాణముల్
గురియుచు విల్లు కర్ణపుట కోణమున న్విహరింప వాలచా

మరములతో నృపమండలి నింబలె నంత శాంతుఁడై
పొరిగొనఁడయ్యె నవ్విభుఁడు భూరి కృపం జమరీ మృగంబులన్
145

చ. తురగము దాపున న్చెదరి తోయద పద్ధతి కుద్గమించు సుం
దర రుచి బర్హబర్హిగని ధార్మికుఁడౌ నృపుఁడేయఁడయ్యెశం
బర రిపు సంగర చ్యుత సుమంబును విశ్లథకేశబంధ బం
ధురమునునై తనర్చు తన తొయ్యలి కొప్పెద లోనఁదోచినన్ 146

తే. కర్కశ విహార జనిత జలము
నాసన విలగ్న బిందువు నాచమించె
భిన్న పల్లవ పుటము నాసన్న తుహిన
శీతలమునై నమల యాద్రివాత శిశువు 147

తే. ఆత్మనృపధర్మ సకల కార్యములు మఱచి
రాజ్యమునకెల్ల సచివుల (బ్రాపు చేసి
సంచరించు నృపాలుని న్వివశుఁజేసిఁ
జతుర కామినివోలె నుజ్జ్వల మృగన్య 148

చ. విరళపరిచ్ఛదుండు పృథివీపతి వచ్చెఁబ్రసూన పల్లవా
స్తరణములందు నోషధి వితానములుజ్జ్వల దీపమాలికా
సురుచిర కాంతులందములు చూప సుఖాస్పదమైన నిద్రచే
నురుమృగయా పరిశ్రమము నోసరఁజేయుచు నాటిరాతిరిన్ 149

ఉ. అంతట తెల్లవారుటయు హస్తి సముత్కర కర్ణతాళ సం
క్రాంత నినాదముల్ పటహగాఢ విరావము లవ్వసుంధరా

కాంతుని మేలుకొల్పె విహగ వ్రజ కూజిత వంది మంగళా
తాంత రవంబు లన్వినుచు దద్దయు సంతసమందె నాతఁడున్
150

తే. అంత నొక లేడి వెంబడి నతఁడు పార్శ్వ
చరులు గానక యడవిలోఁ దిరుగఁజేసె
నురుగు దొబ్బలు శ్రమమున దొరుగఁజరచు
వీతితో గూడఁ దమసానదీ తటమున 151

వ. ఇట్లు తమసానదీ తీరంబు చేరి

## దశరథుని శాపమే వరముగా పరిణమించుట

ఉ. ఆ నదిలోపలంగలశంబు నిమగ్నము (జేయు చప్పుఁడ
మ్మానవ నాథమౌళి వినిమత్త గజధ్వని శంకచేత మౌ
ర్వీనినదంబు యడరించె రయంబున శబ్దవేధి నా
మా నుపమాన సాయకమునచ్చట నుండి సమగ్ర నైపుణిన్ 152

చ. కలనునగాని వద్దు కరిఖండన రాజులకంచు శాస్త్రముల్
దెలుపు టెఱింగియున్నరపతి ప్రవరుండ్డి షువుజ్జగించె భూ
తలమున రాజసా వృతులధర్మ పథంబున సంచరించుటన్
దలఁపఁగ నబ్బురంబె బుధలక్షణ లక్షితులయ్యు మత్తులై 153

సీ. అట్లేసి తమసా మహత్తరంగిణి యందు
వింత సంచయముల లోవెడలుచున్న
హాతాత యనియెడు నాక్రందితము విని
యిది యేమి యోయని మదిఁగలంగి

వెదకుచు ఖిన్నుఁ డై వెస జని శరవీథు
జలకుంభమునఁబ్రాలి జలదరించు
సంయమి సుతుఁజూచి సంతప్త చిత్తుఁ డై
బాణవేధితు నట్ల పరితపించి

తే. గుల్మమునుఁడిగ్గి యుత్తమకులుడతండు
వాని యన్వయ గోత్రముల్ వరుస నడిగి
తెరువు మరుపులతో వాడుఁదెల్ప నరిగె
నద్విజు తపస్వి సుతుఁడని యతని తెలిగు 154

వ. ఎఱింగి వగచుచు నతండు తన తల్లిదండ్రుల కడకుంగొనిపొమ్మను టయు నంగీకరించి శరంబూడంబెరుకక యజ్ఞాత్యంధులగు నతని జననీ జనకులున్న యెడకు భుజంబున నిడుకొని పోయి యేక పుత్రుండగు నతనిం దత్సమీపంబున దించి వేతస నిగూఢుండగు ట,నెఱుంగక యేనుంగు యనుబుద్ధి నిట్లు చేసితిననితనచరిత్రంబు యెఱింగించుట నయ్యంధ దంపతులనేక ప్రకారంబుల శోకించి, యిబ్బాలునినేసిన వాఁడ వీవ వీని రొమ్మున నాటిన యయ్యమ్ము క్రమ్మఱ నూడదీయుమని, యతని చేత నయ్యంపకట్టె యబ్బురం బుగా వెలికి తీయించి దాననాడింభకుని యసుసంరంభంబు శాంతి నొంది కార్తాంతిక నిశాంతంబు చేరుటయు వృద్ధవానపస్థుండు శోకంబుపెల్లున నుల్లంబుఁదల్లడిల్లిపోయి కన్నీరు దోయిటంబట్టి "యింత చేసిన వాఁడవీవును మాయట్ల వార్ధకంబునఁ బుత్రశోకా క్రాంతుఁడవై తనువు యుజ్జగింపు మని," చరణాహతిం బొరసిన యురగంబులుకం గరచిన వడవున నపరాధాప్రకారియగు నతనిం గుఱించి శాపించె; నా శాపం బతః పూర్వదృష్టాత్మజానన పుండరీ కుండగు భూమండలపతి దైవయోగంబునవచ్చిన యనుగ్రహంబు

తెలియంగని యంతరంగంబునం దోచిన కర్షకు నిధనంబు దరికొల్పి కాల్చిన యవని బీజప్రరోహ హేతువై యూరడిల్లంజేయు చందంబున సమ్మతంబయ్యెనంత నమ్మౌని యునుంబరాసుండయిన కుమారుని తోడనె, మానినియుం దానునుంబరలోకంబునకుం జనందలంచిన "కృపాశూన్యుండ మీకు నమాన్యుండ! వధ్యుండ! నింకనాకు నెయ్యేది కర్తవ్యంబని" తనకడ నడలుచున్న దశరథుం జూచి, తమ నిశ్చయం బెఱింగించి మాకు నేధస్సమేధితంబైన యనలం బొసంగుమని యాచించిరి, తదనంతరంబున,

చ. మునుపొకడయ్యు భృత్యజనముల్ దనుఁజేరంగ నేగు దేర వా
రును మఱితాను సంయమి వరుండెఱిగించిన చొప్పుచేసి యా
వెనుక నఘంబుచేత ధృతివీడఁగ నౌర్వహుతాశనంబు దా
ల్చిన జలరాశి చందమున చిత్తమునం దెగనేగె వీటికిన్ 155

క. హరిహయ తేజున కిమ్మై
ధరయేలు ననూన వృద్ధి ధన్యున కాపం
క్తి రథు నకుం శరద యు తం
బరయం గాకించి దూనమ గుచుంజరిగెన్ 156

క. పితృ ఋణము ఁబాప వెరవగు
సుత నామజ్యోతి నలఘు శోకధ్వాంత
చ్యుతి కరముఁగా నడయ్యెను
సితకీర్తి యతండు ముదిమి జెందియునైనన్ 157

తే. కారణాపేక్షఁదనయులు ఁగలుగకున్న
తడవ పుత్రకుఁడై యుండె ధరణి విభుఁడు

త్రచ్చుటకు మున్ను గర్భరత్నముల వెడలఁ
గాయకున్నట్టి పాథోధి కరణిఁదనరి 158

## దశరథుని పుత్రకామేష్టి

చ. అతిని యతేంద్రియ ప్రకరులైన మనీషులు ఋశ్యశృంగుఁడౌ
యతిని బురస్కరించుకొని యాజకులైధృవు ఁబుత్రకామమన్
క్రతువున కూలుకొల్పి సవనక్రియ సల్పుచు నుండి రత్తఱిన్
శతముఖుఁడాదిగా ఁగల్గు సర్వనుపర్వులు రావణార్తులై 159

చ. హరిని గుఱించి మొఱ్ఱయిడ నందఱు బోయిరి గ్రీష్మతప్తులై
తెరువరులెల్లనీడగల దీర్ఘమహీజము నాశ్రయింపఁగా
నురువడి నేగునట్లు కలశోదధి చెంతకు విష్ణుదేవుఁడే
శరణముఁగాక వేరొకఁడు చాలునె యాపద వాప సన్మతిన్ 160

## వేల్పులు విష్ణువునాశ్రయించుట

తే. యోగనిద్రాసమాసక్తి నుజ్జగించి
బోధమునఁబొంది నయ్యాది పూరుషుండు
అవని నాక్షేప ముడుగుటరయ భావి
కార్యసిద్ధికి హేతువుఁగాదె తలఁప 161

ఉ. చూసిరి వేల్పులన్ బల నిషూదన ముఖ్యులు భోగిరాజ భో
గాసన సన్నివిష్టుని దదంచిత మస్తమణి ప్రరోహ శో
భాసముదీర్ణ విగ్రహుని ఁబద్మదళాక్షుని నాదిదేవునిం
దాసహృదంతరాళ పరితాప నివారకు లోక భారకున్ 162

తే. జిలుగు వెలిపట్టు పుట్టంబు చెరుగు క్రింద
మణిరశన మొప్ప వికచ పద్మమునఁగూరు
చున్న సిరికేలు ఁదలిరాకులునుప మెఱయ
తొడలపై నంఘ్రియుగ్మంబు నిడినవాని 163

తే. అంచితారంభ సుఖదర్శనాభిరాము
గ్రమబాలాతపః నిభాంశుకంబు వానిఁ
జారుతర పుండరీకాక్షు శారదా హ్వా
మునకు బోలిక వెట్టంగ ఁబొసఁగువాని 164

చ. సిరికి విలాస దర్పణము చెల్వువహించిన దానఁగాంతి చే
నురమున నున్నమచ్చకు ననూన రుచిం దనరారు దాని దు
గ్ధరుచిరవార్ధి సారము విధంబున దీంద్రిలు దానిరోమ్మునం
దిరవుగ కౌస్తుభంబు నెనయించిన వాని దయామయాత్మకున్ 165

చ. మణిమయదివ్యభూషణ సమాజము చేత నలంకృతంబులై
ప్రణుతి నెక్కు చేతులను బంధురశాఖలుఁ గల్గి నిమ్నగా
గణవిభు మధ్యసోమ నధికద్యుతి దీంద్రిలు కల్పవృక్ష ల
క్షణము వహించియున్నము రఘు స్మరు నింస్మరకోటి సుందరున్
166

చ. అసురసతీ కపోల ఫలకాశ్రయ వన్మద పూర్ణరేఖలున్
విసవిస నన్నిటిందుడుపుఁబెట్టెడు నందకముఖ్యశస్త్రముల్
పొసఁగ సజీవులై నిలిచి భూరి జయధ్వను లీయ హృష్టుఁడై
యొసఁగెడు వాని ఫుల్ల కమలేక్షణు సంయమిలోక రక్షకున్ 167

చ. కులిశపు తాకు చేనయినగొప్ప కిణంబు శరీరయష్టిపై
వెలయఁగ శేషసఖ్యపరివేష్టిత హృజ్జల జాతుఁడైన కుం
డలి పరిపంధి యంజలి నిటాలమునం ఘటియించి నమ్రుఁడై
గొలువఁగ నుల్లసిల్లు ననఘున్ హరి నచ్యుతు నాదిదేవునిన్ 168

చ. తన సుఖసుప్తి చందము నితాంతముదంబున (బృచ్ఛసేయు స
న్మునుల భృగుండు ముఖ్యుఁడుగఁబోల్చిన వారల యోగనిద్ర మే
ల్కని యతి పావనంబుగల కన్గవ చూపుల నాదరించు దే
వుని నజు నవ్యయుం బరమ పూరుషు సంస్తవనీయ పౌరుషున్
169

చ. కనుఁగొని మొక్కి వేలుపులు కర్బుర దోర్బల శాంతి మూలమై
తనరిన వానిఁ దల్చను చతుర్ముఖుఁడొందిన వాక్చతుష్టయం
బుననుఁ గన్గొనరావు గద, పరమపూరుష మిమ్ము వేదుటల్
కనకన నంతు చిక్కని యమానుష తత్త్వమనంత మవ్యయా 170

## వేల్పుల విష్ణుస్తవము

తే. మొదల విశ్వంబుఁబుట్టింప పిదపఁబ్రోవ
తుదను మడియింప విధి చతుర్భుజుఁడవు
నీశుఁడవు నౌచు వర్తింపు నిట్టి నీకు
ప్రణుతి చేసెద మయ్య యో పద్మనాభ 171

చ. అతిమధుర ప్రకారమగు నంబుద శంబర మూషకాది సం
గతి గని చెందు నుప్పనయిఁగారమునైన తెఱంగునన్ వికా
రతతులు లేని నీ వరయ రాజస తామస సాత్త్వికాఖ్య వి
శ్రుత గుణ యుక్తిచేఁద్రివిధ రూపమునన్ జెలువొందు దీశ్వరా! 172

తే. ఒక్కరుఁడవయ్యుఁగారణ యోగమూది
వరుసనరైయ్యె యవస్థల బొరలు నీకు
బరగె నానాత్వముజ్జ్వల స్ఫటిక మితర
వస్తుసంగతి తద్రీతి వరలునట్లు 173

సీ. ఇట్టివాడని నిన్నునెవ్వరు నెఱుఁగరు
నిర్ణయింపఁగ నతిని స్పృహుడఁవు
ప్రార్థనావహుఁడవు పరికింప హిత లోకుఁ
డవు సదా జయశీలుఁడవు పరులకు
గెలువ శక్యముఁగాని బలవత్తరుండవు
వ్యక్తకారణ మసత్యంత సూక్ష్మ
మూర్తి విహృన్మధ్య వర్తివయ్యును విప్ర
కృష్టుండ వగుదు వొక్కంరైయెన

తే. కాంక్షలేకుండియుఁ దపస్వి కరణిఁబొదలు
దతి దయాళుండ వయ్యు నఘావృతుండ
వగుదువు పురాతనుఁడ వయ్యు నజరసౌజ్ఞ
దాల్చు తందురు పెద్దలందరును నిన్ను! 174

తే. సకలము నెఱింగియును నవిజ్ఞాతవైతి
నఖిలజన కారణమ వయ్యు నాత్మభూస
మాఖ్యఁగైకొంటి వొక్కరుండ వయ్యు విశ్వ
మంతయును నీకు యైతి వనంతశయన! 175

వ. నిఖిలభువన ప్రభుండ వయ్యునుం గానియట్ల యున్నవాఁడ
వదియునుంగాక

తే. సప్తసామంబులు నుతింప సప్తసాగ
రాంబు శయనంబుఁ గలిగి సప్తార్చియనెదు
మొగముతో సప్తవిష్టములును నేలు
చుందు వందురు బుధులు గోవింద నిన్ను! 176

సీ. కామార్థ ధర్మమోక్షములను నభిధల
వరలు చుండెడు చతుర్వర్గఫలము
అతులిత జ్ఞానంబుఁ గృతయుగ ప్రముఖన
తుష్కము పరిమాణ స్థితియు గతియు
మఱియుఁ జతుర్వర్ణమయ లోక తతియు జ
తుర్ముఖ రూపంబుతో నెసంగు
నీ వలనసె పుట్టి నిశ్చలాభ్యాస శి
క్షిత మానసేంద్రియుల్ యతులు నిన్ను

ఆ.వె. నంతరాత్మవగుచు నంతరంగము నాశ్ర
యించియున్న వాని నిద్ధతేజు
సూరినుత చరిత్రు జ్యోతిర్మయా కారు
వెదుకు చుంద్రుముక్తి యొదవు కొఱకు 177

చ. అ పగత జన్మ వైభవుఁడవ్యయుఁడుఁబుట్టుచు నుండు నిస్పృహా
నిపుణుఁడ వయ్యుఁ జంపుదువు నేర్పున వైరుల సర్వసాక్షి వై
యపరిమిత ప్రబోధమున నారయు చుండియు యోగ నిద్రచే
నెపుడును గూర్కుచుండుదు యికనెవ్వఁడెరుంగుత్వదీయ
తత్త్వమున్ 178

సీ. దశరథ వసుదేవ తనయాఖ్య మూర్తుల
శబ్దాది విషయ విశ్రాంతి నొంద

నారాయణారాధ్యు చారురూపులు (దాల్చి
దుష్కరతపముతో తుల్యులగుచు
లోక కంటకులైన రాకాసి గుంపుల
ఖండించి భువన రక్షణము సేయ
యెందు వాడవు(గాక యేమియు నెఱు(గని
కరణినౌదా సీన్యగతి వహించి

తే. నతి సమర్థత్వ మరయనీ యందు(గలిగె
నన్నిలకు నిట్టి యుభయ ధర్మానువర్త
నంబు శక్యంబె నిన్ను వర్ణనము సేయ
నెంతవారము జలధీశ శయన శార్‌జ్ఞి 179

చ. త్రయియును, సాంఖ్యమాదియగు దర్శనము ల్పురుషార్థ సిద్ధికై
యయనము లెన్నియో నొదవు నన్నియునుపాయముల్ వత్సమా
శ్రయణ విధాయికంబులగు జాహ్నవినైన మహాప్రవాహ సం
చయములు వార్ధిఁజేరు క్రియ జాడలు భిన్నములయ్యె కేశవా।
180

క. నీయందు మనసు (జేర్చిన
ధీయుతుల న్వీతరాగ ధిషణులనిక
వ్యాయత కర్మము లర్పణ
సేయు మహాత్ములను నీవ చేర్తువు ముక్తిన్ 181

తే. ఎదుట నుండియు కలరూపు నెఱుకపడవు
భూమిముఖ పంచభూతముల్ నీ మహిమము
లాప్త వాక్యాను మానసాధ్య ప్రకార
శీలు(డవు దేవ। నీకథల్ చెప్పనేల। 182

చ. తలచిన యంతనే నరు నాధార్మికునైనఁ బవిత్ర మూర్తిరై
వెలయఁగఁజేయుచుండు మవివేకముతో నిను నాశ్రయించినన్
తెలివి యొసంగఁజొచ్చి నమధీనిధిరైయె సతతంబు భక్తితో
గొలిచిన దానికిన్ ఫలమగోచర మందురు తత్త్వదర్శినుల్ 183

తే. జలధి రత్నంబు లట్లు భాస్కరుని కిరణ
సముదయంబుల వోలెనో కమలనేత్ర
స్వాంతవచనంబులకు నగోచరములైన
నీ చరిత్రలు నుతుల నన్నిటిని మించు 184

తే. పొంద వచ్చిన యదియును పొందరాని
యవియులే దొక్కటియు నీకునంబు జాక్ష!
జగదనుగ్రహహేతువు చర్చసేయ
ప్రకట భవదీయ జన్మకర్మముల తెఱఁగు 185

ఉ. నీ మహిమంబు లన్నియు గణించు నెడన్ వచనంబు లేమియో
క్షామము ఁజెందెడిన్ శ్రమము గైకొని యో సకలంబు ఁదెల్పఁగా
దామసమర్థు లౌటనో మితంబు గుణంబుల యందు లేమినో
మే మెఱుగంగనేరముఁదమి ప్రకరాశయ పద్మమందిరా! 186

చ. అని వినుతించి దేవగణ మమ్మధువైరిఁబసన్నుఁజేసె ద
ద్దనుజ విపక్ష సంచయ కృతస్తుతి నా పరమేష్ఠి నార్తి చే
ర్కొనియె ఁబ్రశంస వట్టిదనుకో దగదంతయు తథ్యమమ్మహా
త్మునిఁ దగు పేర్మికాన వనముల్ నిజభంగిని ఁదెల్పఁజాలనే!
187

వ. ఇట్లు బ్రసన్నుంజేసి

తే. కుశల సంప్రశ్నచేఁ దమకుంబ్రియంబొ
సంగు శౌరికి ఁదెల్పె నా సౌరగణము
విలయ సమయంబు లేకనే వెల్లి విరిసె
నట్టి రాక్షస వార్థి చేనైన భయము 188

క. వేలావలయ మహోన్నతు
శైలంబులు తోడువలుక సాగరఘోషన్
బలువడజేయు స్వరమున
వేలుపుల న్గూర్చి పలికె వెన్నుఁడు కరుణన్ 189

## విష్ణువు అవతరించెదనని అభయమిచ్చుట

క. స్థాన ప్రయత్న ఫణితుల
తో నాప్రత్న కవి యతి మృదు క్రియ బలుకం
గా నెగడిన సంస్కారా
నూన సరస్వతి కృతార్థానుగతి ఁగనకున్నే! 190

వ. నిరుపమ దంత చంద్రికల నిగ్గులతో మధువైరి యాననాం
బురుహమునం జనించి కడుఁబొల్పు వహించె వచోలతాంగి త
చ్చరణ తలంబునం బొడమి చక్కఁగ నూర్ధ్వ ముఖప్రవాహమై
పరగుచుఁగొంతఁజిక్కిన సుపర్వ నదిం బురణింప యోగ్యమై!
191

వ. ఎఱుఁగుదు దేహధారులు వహించిన సత్త్వరజోగుణంబులన్
గిరిఁగొని తామసంబు దొలఁగించున కైవడి వేల్పులార! మీ
పరుష పరాక్రమంబును ప్రభావము నుద్ధరుఁడైన రావణా
సురుఁడుదమంబు చేతఁదన శూరతఁజూపివె సంహరించుటల్ 192

తే. కోరకయె ఘోరకలుషంబు చేరి సాధు
నరుల చిత్తంబుఁగలిగించి చెరుచునట్లు
వాడు భువనత్రయంబును వంతఁగూరఁ
జేయుచుండుట యెఱుఁగుదుఁ జెప్పనేల! 193

చ. ఇరువు మేకకార్య నిహతేచ్ఛలమౌట బలారి కార్యముల్
పరువడిఁజేయ మంచు నను ప్రార్థన సేయక యున్న నైన నే
వెరవున దీర్ఘకృత్యములు వేడక మున్నె ప్రభంజనుండు స
త్వరుఁడయి వీతిహోత్రునకు తానె సహాయము సేయు కైవడిన్
194

చ. తలలుని జాసిచే భవుని దన్నుట కుంవిదళించు నప్పుడా
ఖలుఁడు ప్రధానమైనతల ఖండనసేయక యట్టెయుంచె నా
బలితపు చక్రధార కది పాలిడి నట్టులు లభ్యా భాగమై
వెలసిన దానినే గదన వేళన వశ్యము ద్రుంచి వైచెదన్ 195

క. పరమేష్ఠి వరము కతమున
దురితాత్మకుఁడైన రిపుని దోర్బలవృద్ధిన్
భరియింపవలసెఁజందన
తరువహి పూర్ణత్వ మోర్చి తనరెడు భంగిన్ 196

క. తపుమునకుమెచ్చి వరముం
గృపఁజేసిన యజుని నడిగె ఋభు, సంతతిచే
తపరాసుఁడుఁగాకుండంగ
నపుడు నరులపైన నాస్థయతనికిం బొడమెన్ 197

క. కావున దశరథ పుత్రుఁడ
నైవెస తద్దైత్య శీర్ష నలినంబులు యుద్ధా
వని కర్చాసుమములు
గావించెద తీక్షణబాణ గణముల చేతన్ 198

శా. ఆలస్యం బికలేదు యజ్యతతి శాస్త్రార్థంబు లాసక్తితో
నాలోచించి యొనర్చు జన్నములలో హవ్యంబు లాక్రవ్య భు
గ్జాలంబుల్ హరియింపకుండ మగుడన్ గల్పింతుసర్వంబు మీ
పాలై యుండెడు నింకమీరలు భవద్భాగంబు గ్రాసింపుడీ! 199

క. దేవతలారా! విడువుడు
వావిరిఁబుష్పకముఁజూచి వనధర సంగం
బావరణంబుగఁడాగెడు
రావణ సాధ్వసముఁగృతులరై గగనమునన్ 200

తే. శాప సంత్రస్త శయ బలద్గ్రహణ మెఱుఁగ
కార గల దేవతాంగనా కచానూన
గఱు సుబంధనములు బాపగలరు మీరు
నిర్జరులు పోయిరండు మీ నిలయములకు 201

క. అని దశకంఠావ గ్రహము
మున వాడిన యమర సస్యము న్వాగ మృతం
బున దడిపి కాంచనాంబర
వనదంబంతట నదృశ్య వర్తనఁజెందెన్ 202

క. పురుహూత ముఖామరుల
మర కార్యద్యుక్త సర్వమయు నంశలచే
హరినను చరింప సాగిరి
తరువులు కుసుమములచే సదాగతి బోలెన్ 203

తే. అంతట నృపాల పుత్ర కామధ్వరంబు
తుద సదస్యుల వెలుగుతో నుదయమందె
ఋత్విజ పవిత్రమంత్ర ప్రవృద్ధి సహిత
వహ్నినొక దివ్యపురుషుఁడు జ్వాలతనుండ 204

## దివ్యపురుషుడు పాయసాన్నము నిచ్చుట

క. పరపురుష దివ్యతేజః
పరిపూర్ణం బగుటఁజేసి భరమైన పయ
శ్చరు భరిత కనక పాత్రిక
కరముల ధరియించి యతఁడు ఁగన్పట్టె కృపన్ 205

చ. తనకు నొసంగినం దశరథక్షితిపాలుఁడు దుగ్ధవార్ధి పా
వన సుధ నిచ్చినన్గొనిన వాసవుకైవడి బ్రహ్మవేత్తయై
తనరిన యమ్మహామహుఁడు దత్తము చేసిన పాయసాన్నమున్
వినయము భక్తియుఁదొడర వేగమ పుచ్చుకొనెన్ ముదంబునన్ 206

ఉ. ఏనరనాథు గర్భమున నీ భువనత్రయ జన్మకారణం
బైన జనార్దనుండుదయ మందఁదలంచె మహాత్ముఁడందునన్
మానవ నాథులందతని మంజుల సద్గుణ పుంజమన్యభూ
జానుల యందు లేదని ప్రసంగము చేసిరి పండితోత్తముల్ 207

క. చరునామ విష్ణుతేజము
ధరణీపతి పంచి బెట్టెఁదన భార్యలకున్
హరిదశ్వుఁడు రోదసులకు
కిరణంబులు పంచియిచ్చె క్రియనిద్దరకున్ 208

సీ. కౌసల్య పెద్దది గావునఁదనకతి
బహుమాన యోగ్యమై బరగుననియు
కైకపై నెయ్యంబు కడు పెద్దదై యున్కి
నాపెను మాన్యగా నాత్మఁదలఁచి
వారలిద్దఱు సుమిత్రారాజముఖిడెంద
మంశార్పణంబున నలరఁజేతు
రనుచు మహీనాథుఁడట్ల చేసిన వారు
నుచితజ్ఞుఁడగుభర్త నూహ యెఱిఁగి

తే. సవతు లిద్దఱు నిజభాగ చరవులందు
సగము సగమా సుమిత్ర కుత్సవము మెఱయ
బంచియిచ్చిరి దాన సంప్రాప్తహర్ష
భరితమయ్యె సుమిత్రయు బొరువు లేక 209

తే. ప్రణయ మిరువురు సవతులపై సమాన
మగుచు విలసిల్ల నా సుమిత్రాబ్జవదన
తనరె కరిగండ యుగళ మద ప్రవాహ
రేఖల సమంబుగాఁ జూచి భృంగిభంగి 210

## కౌసల్యాదుల గర్భధారణము

చ. అరుణుని పైఁ బొసంగు నమృతాహ్వయ నాళులు దీప్యదమ్మయ
స్ఫురదురు గర్భభారముల బోల్చిన కైవడి వారు ముప్వురున్
వరుస బ్రజావిభూతి చెలువంబు వహింప మురారి యంశలన్
బొరసినఁ బ్రాణముల్తమకు పోడిమిఁగూర్ప వెలింగి రెంతయున్ 211

ఉ. వాసవ ముఖ్యదేవతలు వాంఛ ఫలించె నటంచు నుబ్బఁగా
నా సతు లేక కాలమున నందఱు గర్భిణులౌటఁబాండు శో
భా సముదీర్ణ కాయముల ఁబ్రబ్బిరి లోన ఫలోదయంబు చే
భాసిలు సస్యసంపదల భంగి నభంగుర దివ్యదీప్తితోన్ 212

తే. శంఖ కౌమోదకీ చక్రశార్ఙ్గనంద
కాంతితాకృతులైనట్టి హ్రస్వతరుల
చేత గుప్తాత్మఁగాంచిరి చిగురుబోండ్లు
స్వప్నసమయంబులందు లోచనము లలర 213

సీ. బంగారు రెక్కల ప్రభఁలు మిన్నున బర్వ
జవముచే మబ్బుల నవియఁజేయు
తార్క్ష్యనెక్కినవాని తమ్మియు వ్యజనంబు
పాణిద్వయంబునఁబరిఢవిల్ల
కఠినకుచద్వయి కౌస్తుభన్యాసంబు
వెలయంగలచ్చి సేవించువాని
గంగోదకస్నాన కలిత సప్తర్షులు
వేదపాఠము సేయ వినెడువాని

తే. గలలుఁగన్గొని గేహినుల్ ఁదెలుప నెఱిఁగి
సంతసింపుచు దశరథక్ష్మావిభుండు
తనుఁబరార్థ్యునిగా నాత్మఁదలఁచుచుండె
గురుఁడు తానల్ల లోకైక గురున కగుట 214

తే. ఒక్కఁడయ్యును శ్రీనాథుఁడుండె ముగురి
గర్భముల యందు మతి భక్తి గతి వహించి
నిర్మలోదక నిమ్నగా నివహ కుక్షి
సీమల వెలుంగు ప్రతిబింబ సోమునట్లు 215

వ. అంత

## శ్రీరామాదుల జననము

క. రాజాగ్ర మహిషి గనియెన్
వైజననము తారసిలిన ధ్వాంతాపహరున్
దేజస్వీఁదనయు నోషధి
రాజన్నిశయందుమేటిరంగును ఁబోలెన్ 216

క. రమణీయమైన తద్దేహ
హము ప్రేరేచిన రసాతలాధిపుఁడొసగెన్
కొమరునకు రామనామము
నమలంబును భువనమంగళాధ్వము నెలమిన్ 217

క. అసమానతేజుఁడును రఘు
వసుధాధిప వంశతిలక వర్తనుఁడును నగునా

యసురారి చేరి రక్షో
వసుధోజ్జ్వల దీపకాంతి వారితమయ్యెన్ 218

తే. తల్పగతుఁడైన రాముచేఁదనరెఁగృశత
లగ్నకౌసల్య సైకత లక్ష్యమాన
పుండరీకోపహార విస్ఫూర్తి సహిత
పట శరత్కృశ జాహ్నవీ పగిది నపుడు 219

క. భరతుఁడును పేరి పుత్రకుఁ
డురు శీలుఁడు కేకయాధి పోద్భవకుదయిం
చి, రుచిన్ జననికి నొసఁగెను
గురు వినయము యింపు సొంపు గూర్చిన పగిదిన్ 220

తే. లలితరూపయుతుల లక్ష్మణ శత్రుఘ్న
లనెడు సుతులఁగనియెనల సుమిత్ర
కవలవారి లెస్సగా నభ్యసించిన
విద్య వినయబోధ విధులఁబోలె 221

చ. అపుడు వసుంధరాభువనమంతయు భూరిగుణాభిరామముం
దపగత దోషమున్నగుచు వైభవపూర్తి వహించె విష్ణుఁడా
దిపురషుఁడీ ధరిత్రి కరుదెంచిన స్వర్గము వెంటవచ్చునో
విపుల సమృద్ధితో ననుచు వేయి విధంబుల లోకులెన్నఁగన్ 222

తే. పరమపురుషుండు నాల్గురూపముల బొడమ
రావణత్రస్తవిభు చతుర్ద్వారిదబలుల

ముఖకమల సంభవో చ్ఛ్వాసముల విధమున
గత రజోగంధ వహములు గలయఁబర్వె 223

క. రావణ బాధితులగు రవి
పావకుల ప్రసన్నభావ పరిహృత ధూమ
త్వావస్థలతోఁదనరిరి
భావస్థిత దుఃఖభరము బాపిన భంగిన్ 224

క. రావణ కిరీట వజ్ర
గ్రావవ్యాజమున నవనిన్ రాల దొణంగెన్ దే
వారి శ్రీనేత్రయుగా
విర్భవ దశ్రుకణములప్పుడుఁదరుచై 225

క. తనయోదయంబునప్పుడు
జనపతి సేయించు తూర్యశబ్దమునకు నా
ద్యనినాదములై నాకంబున
నినదంబులు దేవదుందుభులవి మ్రోసెన్ 226

క. సంతాన కుసుమ వర్షం
బెంతయుఁదద్గృహమునందు నెనసి వెలుంగెన్
చింతిత మంగళ రచనా
సంతతి కాద్యోపచార సత్క్రియ యగుచున్ 227

చ. జనకుఁడు జాతక కర్మముఖ సంస్క్రియలెల్ల నొనర్పనెంతయున్
దనరుచు భక్తియుక్తముగ దాదు లొసంగిన చన్నుబాల నే

దనివి వహింపుచున్ సముచితంబుగ వర్ధన మొందిరా కుభృ
త్తనయులు నల్వురగ్రజా విధంబున రాజలు తండ్రి వేడ్కతోన్
228

క. హుతవహుని సహజ తేజము
ఘృతముఖ హవ్యములచేతహెచ్చిన గతిరా
సుతల నిసర్గ వినీత
స్థితి యొప్పెన్ వినయకర్మ శీలత చేతన్ 229

క. ఇతరేతర సఖ్యోన్నతి
బ్రతిలేని కుమారవరులు రఘువశంబున్
నుతి కెక్కఁజేసిరి దై
వత వనమున్ ఋతువు లట్లు వర్ణ్యచరిత్రుల్ 230

తే. రామలక్ష్మణు లొక్కజోడైమెలంగి
భరత శత్రుఘ్నులొక జత మెఱయు చుండి
రిరివు రిరువురు నిరువురు నిరువుర గుచు
నలువురు సమాన సౌభ్రాత్ర కలితులగుచు 231

ఉ. ఈ కరణి న్విభేద మొకయించుక యేనియు లేక జోకలై
రాకొమారుల్ చరించి రనురాగముతోడ బయోనిధాన ముం
గోక విరోధియుం బలె మనోహరులై మరుదగ్నులట్లు
సౌఖ్యాకరులై సమస్తభువనామిత సమ్మదహేతుభూతులై 232

క. తేజోవినయంబుల నా
రాజసుతుల్ ప్రజలమతులు రాగము నొందం

గాఁజేసిరి గ్రీష్మాంత
భ్రాజిత నీలాభ్ర దివస పటలియ పోలెన్ 233

తే. పరమ పురుషుండు నలుగురై పరగినట్టి
రాజనందను లెంతయుఁదేజరిల్లిరి
చటుల ధర్మార్థకామమోక్షములు నాల్గు
నొడలుఁగైకొని యవతార మొందినట్లు 234

క. గురు వత్సలులగు వారలు
గురుని న్వినయాధి ముఖ్యగుణముల బూజిం
చిరి సాగరమున్ నాధర
ధరణీశుని మణుల చేతఁదనిపిన భంగిన్ 235

## విశ్వామిత్రాగమనము

సీ. దళిత దానవ రిష్టిధారా చతుర్దంత
సహితాదితేయ గజంబువోలె
ఫలసిద్ధి కారణోపాయ ద్వయాద్వయ
చాతుర్య సముపేత నీతి భాతి
నతిగాఢ సార స్ఫుటాయత యుగదీర్ఘ
శయ చతుష్టయ యుక్తశార్ఙ్గభంగి
విశ్వోపకారక వేదవిద్యాన్వితా
స్య చతుష్కరాజిత స్రష్టపగిది

తే. మాధవాంశ సముద్భవాత్మజులు యచట
నలుగు రనుదిన ప్రబలప్రదిని వహించి

ముదముఁగూర్పంగ నెంతయుఁబొదలు చుండె
ధరణిపతి శేఖరుండైన దశరథుండు 236

క. కాకపక్షాన్వితుని రాము కౌశికుండు
వచ్చిమఖ విఘ్నశాంతికై వసుమతీశు
నడిగె బంపుమటంచు వయః ప్రకార
మరయరెవ్వారుఁదేజాస్యులగు నరులకు 237

చ. అతఁడు విచక్షణుండగుట నగ్రతనూభవునిన్ సలక్ష్మణున్
వెతపడి కన్న పుత్రుఁడని వీగక సంయమి వెంట బంపె జీ
వితములనైన యాచకుల వేడినచో రఘువంశసంభవ
క్షితిపతులందు యాచ్నవృథ సేయుటఁగల్గునె యెన్నడేనియున్.
238

తే. ఎపుడు పంక్తిరథుండు మౌనీంద్రు వెంట
సుతుల బంపుటకై పురస్రుతులు భూషి
తములు సేయుమనె నప్పుడె సమరుదభ్ర
చయముఁగురిసెఁబుష్పయుత వర్షంబు లచట 239

మ. జనకాజ్ఞా కరణోద్యతుల్ విశిఖ చంచచ్చాప హస్తుల్ సుతుల్
వినయోపేతుల వచ్చి మ్రొక్కుటయు నుర్వీభర్త రాల్చెన్ వినూ
తన బాష్పాంబు కణంబు లిద్దఱవయిన్ తాదృక్ప్రయాణ ప్రవ
ర్తనలం దాల్చిన రామలక్ష్మణులపై ప్రస్ఫీత హర్షంబునన్ 240

చ. యతిపతివెంట బోఁదొణఁగి రానృపసూనులు రామలక్ష్మణుల్
పితృ నయన ప్రభూత జల బిందునిరర్గళవృష్టికించి దు

క్షిత నిజకాకపక్షులు ప్రసిద్ధ ధనుర్యుత పాణిపంకజుల్
కృతపథ తోరణాయత పురీ జనవీక్షుణు లప్పుఁడిద్దఱున్ 241

క. యతిఁగోరె రామలక్ష్మణు
నితరుల బరిహృతులఁజేసి యెప్పుడటంచున్
ప్లుతనలఁబంపక యాశీః
ప్రతతుల బంపు నవియ రక్షణ కొప్పున్ 242

తే. తల్లులకు మ్రొక్కివారు ప్రఫుల్ల తేజుఁ
డైన కౌశికు మార్గంబు ననుసరించి
కడు వెలింగిరి మార్తాండు గతివశమున
బొదలునల చైత్రవైశాఖముల విధమున 243

తే. వీచి చంచలభుజుఁడగు రాచకొడుకు
లగతి శోభిల్లె శైశవ లౌల్యమయ్యు
నుద్యభిద్యాభిధల్గల యుభయ నదుల
సిద్ధనామానురూప చేష్టితములట్లు 244

ఉ. వారలు రత్న కుట్టిమ నివాసముఁగైకొన నర్హులయ్యు న
ధ్వారచితోగ్రమైన యలతంబడరైరి తపస్వివర్యు చే
జారు బలాబలాఖ్యల నెసంగిన విద్యలు రెండుఁగాంచి కాం
తారము నందుఁదల్లిక్రియఁదన్మను దివ్యబలంబు ప్రోవగన్ 245

చ. జనకసఖుండుఁబూర్వ బహుశాస్త్రవిదుండు నునైన కౌశికుం
డనుపమ సత్కథా కథన మధ్యము నందొనరింప రాఘవు

ల్వినుచు గజాది వాహన నివిష్టుల కైవడిఁబాదచార సం
జనిత విశాలఖేదముల చందముఁదల్పరొకింతయున్మదిన్ 246

చ. రస సహితోదకంబుల సరస్సులఁగర్ణసుఖావహధ్వని
ప్రసరణ కూజితావళులఁబక్షులుఁబుష్పపరాగ సౌరభా
నుసరణచేత గాడ్పులు మనోహర లీలఁదనర్చు నీడలన్
నిస్పృమర వారివాహములువేడుకసేవ యొనర్చె వారికిన్ 247

చ. అలయకఁదీర్చ వృక్షముల యాకృతిఁగన్గొనియున్ మహోత్తలో
జ్జ్వలజలదర్శనంబునను సంతసమందరుమౌను లిష్టమై
వెలిసిన రామలక్ష్మణుల విభ్రమసంపదఁగాంచి యాత్మరం
జిలిన విధంబునన్ వెలుఁగుఁజెందిన డెందము తోడ నెన్నడున్
248

చ. సవన విరోధి తొల్లి సుమచాపునిఁగాల్చిన తత్తపోవనంబు
బువిపుల కార్ముకు రఘుముఖ్యుఁడు సొచ్చి మనోజ్ఞమూర్తిచే
బువువిలుఁదట్టు జోదునకు బోలికయై విలసిల్లెగాని హృ
ద్భవునకు చేష్టచే సముడితండనరాదు విమర్శచేసినన్ 249

చ. కలశజ శాపసంభవ వికారశరీరను తాటకాహ్వయా
బలను సుకేతుయక్షునకు బర్విన కూతురికౌశికుండొగిన్
దెలుప నెఱింగి రాసుతులధిజ్యశరాసనులే ధనుర్గుణం
బులు మొఱయించి రయ్యువతి మోసము సేయుచునుండు
త్రోవలోన్ 250

ఉ. వారిధనుర్గుణోద్భవరంబులు వీనులుసోకి త్రోవలో
జేరె బలాకినీ నివహ సేవిత వారిద పంక్తి కైవడిన్

ఘోర కపాల కుండల యకుంఠిత విభ్రమ కృష్ణపక్ష దు
ర్వార నిశీథినీ రుచి విపాటక తాటక ఖేటకంబుతోన్ 251

చ. అతిజవపాతితాఖిల నిజాయన వృక్షయుఁబ్రేత చీవరా
వృతయునునాద స్వరజన భీకరయు న్మసనంబు వాత్యకుం
బ్రితియునునైన యాగడుసు రక్కసిచే నభిభూతుఁడయ్యున
ప్రతిమ పరాక్రముండు రఘురాముఁడు తమ్మునితోడుఁగూడఁగన్
252

చ. ఒక చెయి మీదికెత్తుకొని యొయ్యనవచ్చు నిశాట కామినిన్
ప్రకటిత పూరుషాంత్ర కృతబంధుర మేఖలఁజూచి రాఘవుం
డుకలికిఁజంపని యనూన జుగుప్సయు శాతవక్త్రసా
యకమును గ్రక్కున న్విడచె నాశ్రయణాగత చాపమౌర్వి యై
253

## తాటకాసంహారము

చ. పది యరదంబులం దనరు పార్థివు పట్టి శరంబు తాటకా
మదవతి రాతి వంటి భుజ మధ్యమునం దొనరించినట్టి బె
ట్టిదమగు తూఱురాక్షసకుటీరములందు ప్రవేశమౌటకుం
బదవి యెఱుంగకున్న సమవర్తికి వాకిలి యయ్యెనొయ్యనన్ 254

క. శరభిన్నహృదయ తాటక
ధరగూలి చలింప జేసె తానుండు వన
స్థిర నొక్కతెనే కాదు
ధ్ధుర రావణ భువన విజయ దోహల లక్ష్మిన్ 255

తే. రామకందర్ప శరహతోద్ధామ హృదయ
యగు నిశాచరి గంధవద సమరు దీర
చందనోక్షితమై జేరె జవము మెఱయ
జీవితేశ నివాసంబుఁద్రోవ యెఱిఁగి 256

చ. తత నిజవీర్య హర్షయుత తాపస ముఖ్యుని వల్న మంత్ర సం
యుతమును రాక్షసఘ్నమును నొక్కమహాస్త్రముఁదాట కాంతకుం
డతఁడొసగంగ్రహించె సమిదాయతి సేయు హుతాశ నెంతయున్
స్తుతమగు సూర్యకాంతమణి సూర్యుని చేత గ్రహించు చాడ్పునన్. 257

వ. తాటకా మరణాంతరంబున

తే. యమివరుండిది వామనాశ్రమ మటంచు
నొక వనము చేరి చెప్పినసుత్సవమున
బొదలె రాముఁడు తనదైన పూర్వజన్మ
చేష్ట లన్నియు విస్మృతిఁజెందియైన 258

## విశ్వామిత్రయాగ సంరక్షణము

ఉ. ఆవెనకన్ స్వశిష్యనివహ ప్రతిపాదిత పుష్పముఖ్య పూ
జావిధియోగ్య వస్తువును శాఖలసత్పుట పల్లవాంజలిన్
భూవినుత ప్రభావ నిజమూర్తి విలోకన సమ్మదిన్మమ
ద్గ్రీవమృగంబున మ్మునివరేణ్యుఁడు చేరెఁదపోవనావనిన్ 259

ఉ. చేరి సమగ్రదీక్షను భజించిన గాధి తనూజమౌని న
వీరులుఁగాచి యుండిరొక విఘ్నముఁజెందక యుండనమ్ములన్

సారమయూఖ పుంజములు సాపి తమిస్రము వల్నలోకమున్
సూర శశుల్ క్రమోదయగుణుల్ పరిరక్షణ సేయుకైవడిన్ 260

మ. నవబంధూక తరు ప్రసూన పృధువుల్ నాకప్రవృష్టాస్రబిం
దువులం తన్మఖవేదిఁగప్పుటయు సద్యోముక్త బోధక్రియా
నివహుల్ స్రస్త వికంకత స్రువులు భ్రాంతింజెంది యయ్యాజ్ఞికుల్
సవనాపేక్షులు మానిఁడాగిరి నికుంజశ్రేణిలో దూరుచున్ 261

క. అపుడు న్ముఖుఁడై రాముఁడు
విపులనిషంగంబు లోని విశిఖముఁగొని వి
ష్ణుపదమునం గ్రద్దలప
క్షవన చలత్కేతు దైత్య సైన్యముఁజూచెన్ 262

మ. కని తత్సేనల నన్నిటిన్ విడిచి రక్షశ్రేష్ఠులైనట్టి వా
రిని మారీచ సుబాహులన్ గురి యొనర్చెన్ శాతమౌ బాణపు
న్మొనకుం గ్రూర భుజంగ శత్రువు సుపర్ణుడొప్పునేడుండు భా
హిని రోధంబున కప్పుయఃఫణిగణంభీష్యన్ విజృంభించుచున్
263

శా. వాయవ్యాస్త్రము నారిగుర్చి విశిఖవ్యాపార పారంగతుం
డా యుర్వీశ సుతుండు వైచుటయు శైలాకారు పాండు చ్ఛద
చ్ఛాయందాటక పెద్దపట్టిఁగొని యాశాచక్ర మల్లాడ సు
నాయా సంబుగ పోయివైచె నుదధి ప్రాంతంబునం జంపకన్ 264

క. మాయలు నెఱపుచు రెండవ
మాయావి సుబాహుఁడున్న మనుజేశ సుతుం

డాయత శరమున దునకలు
సేయుచు (బక్షులకు(దత్పిశితము నొస(గెన్ 265

తే. ఇట్లు మఖ విఘ్నముడిపిన నృపతి సుతుల
విక్రమమును(బొగడుచు ఋత్విజుల మౌన
సహితు(డైయున్న గాధేయు సవన కార్య
మంతయును దీర్చిరి కొంత యడర నీక 266

తే. అవబృథాప్లుతు(డైన సంయమివ్రుండు
దుఃఖయుత పాణిమేనులు(దడవి(దడవి
పాదనతులకు చలకాక పక్షకులకు
నొస(గె దీవనల్ రామలక్ష్మణుల కపుడు 267

చ. సవన నిమిత్తమై తగిన చందమునంగృతవస్తు సంగ్రహుం
డవు జనకుండు కౌశికుని నప్పుడు రమ్మని పిల్వబంప రా
జ వశియు గ్రక్కున న్మిథిలచక్కటికేగుచు దీర్ఘతద్ధను
శ్రవణజ కౌతుకాత్మకుల రాఘవులంగొనిపోయె వెంబడిన్ 268

## అహల్యాశాపవిమోచనము

ఉ. అచ్చట గౌతమాఖ్యముని యింతి యహల్య బలాసురాంతకున్
పచ్చని వింటివాని కదనంబున( బిల్చేక్షణంబు తద్ధ్వనిన్
జొచ్చిరి ప్రొద్దుగ్రుంకు తఱి సూర్యకులోద్భవులున్మ నీంద్రుడున్
వచ్చిన పద్ధతిన్ శ్రమనివారణ మచ్చట(జేయు బుద్ధితోన్ 269

చ. పెనిమిటి శాపమిచ్చుటయుఁబెంపరి ప్రస్తరమైన గౌతమాం
గన నిజసుందరాకృతిని గైకొనె క్రమ్మఱఁబెక్కునాళ్లకుం
జన దురితాపహార దృఢశక్తి వహించిన రామపాద పా
వన తరకేణ్వనుగ్రహము వల్ననగదా శిలయొప్పటింతియై 270

## మిథిలానగర ప్రవేశము

తే. రాఘవుల తోడవచ్చిన రాచ తపసి
రాక జనకుండు విని సపర్యాయుతముగ
నపుఁడెదుర్కొనె మునిరాజు నర్థకామ
బద్ధదేహంబు ధర్మమున్బలె ముదమున 271

చ. స్థిరకల మింటనుండి చనుదెంచిన రమ్యపునర్వసండు వి
స్ఫురదధి దేవతాద్వయము పోలికఁ దాల్చిన రామలక్ష్మణుల్
దిరముగ బ్రీతిఁగన్గొను విదేహపురీ జనమానసంబులా
వరణములందు నెంచుకొను వ్రాలెడు కన్నుల రెప్పపాటులన్ 272

తే. అధ్వరక్రియలు సమాప్తి యైన వెనుక
నవసరజ్ఞుండు కౌశికుఁడపుడుఁదెలిపె
జనకునకు రామచంద్రుని చాపదర్శ
నోత్సుకత్వంబు నేర్పును నుగ్గడించి 273

చ. జనకుఁడు సుప్రసిద్ధకుల సంభవుఁడౌ రఘురాము లేతమే
నున రుచిరత్వముంగని ధనుర్గ్రథిమంబును చింతచేసి యా
తనికి కుమారి నిచ్చుటుచితంబగు నైనను బిడ్డకోరికై
యొనసిన విల్లు బాలుఁడు వహించునె యన్వేతగుందె నెమ్మదిన్ 274

చ. అని తలపోసి యమ్మునికి నా జనకుండును, నో మహాత్మ! క్రొ
వ్విన మదదంతి కోటులకు వెన్కసమైన కఠోరకర్మముం
బనుపఁగ నర్హమౌనె, కలభంబు నొనర్పుమటంచు హెచ్చరిం
చినటులు సేత వ్యర్థమని సాహసమేనెదఁజేయ కుండితిన్ 275

తే. తండ్రి! యీవిల్లు గని బహుధరణిపతులు
ధన్వు లయ్యును సిగ్గున తొత్తులగుచుఁ
జనిరి జ్యాఘాత కర్కశ చర్మనిజ భు
జముల ఁదిట్టుచుఁదమతమ స్థానములకు 276

చ. అనుటయు గాధిసూనుఁడను నా జనక క్షితినాథు తోడ నీ
యన బలశాలి యంచుఁ దెలియన్పలుక న్వలదింక దచ్ఛరా
సనమె యితండు మిక్కుటపు సారము వాడని నీకుఁదెల్ప ప్రా
దిని దిటవంతయు న్వసుమతీజము తేటయొనర్పు చాడ్పునన్ 277

చ. జనక నరేంద్రుఁడాప్పుడగు సంయమి మాటలచేత నమ్మెచే
ర్కొనఁదగు గాథవిక్రమము కూకటి జుట్టున బోల్చురామచం
ద్రుని కడనున్కి తథ్యమని తుచ్ఛపుఁబుర్వగు నింద్రగోప మ
ట్లొనరిన నప్పునందుఁజారుకుండెడు కైవడి నంచు నెమ్మదిన్ 278

క. జనకుండు పనిచె భృత్యుల
ధను వచటికి దేనసంఖ్యదశగలవారిన్
తన వింటి ప్రవర్తన కై
వనదములఁబురందరుండు పనిచిన భంగిన్ 279

శా. ఏవింటన్ విశిఖంబుఁగూర్చి గిరిశుండేసెన్ భయభ్రాంతమై
నేవేగంబరు నెత్తు యజ్ఞమృగమున్వోన్నాడి యావిల్లుని
ద్రావార్వోరగ భీమముం జనక భృత్యవ్రాతముల్ దెచ్చినం
దావీక్షించి కడంకఁబుచ్చుకొనియెం రాముండు నిశ్శంకతోన్ 280

వ. ఇట్లు విల్లందుకొని

## శివధనుర్భంగము

తే. సభ సవిస్మయముగ ఁజూడ శైల సార
మైన విల్లెక్కు వెట్టెనా యూస పడక
దాశరథి పేలవంబైన తమ్మిపువ్వు
విల్లు మదనుండు వెసనెక్కువెట్టు కరణి 281

క. అతిమాత్రాకర్షణ చే
శతకోటియ పోలెమ్రోగె చాపము విఱిగెన్
భృతకోపుఁడైన యాభృగు
సుతునకు క్షత్రియునిన్ సూచించు గతిన్ 282

మ. హరకోదండమునందు జూ నబల వ్యాపార శుల్కంబుచే
నురుసమ్మోదముఁజెంది మైథిలిన్ నృపుండొప్పించె సీతాఖ్యన
ధ్వర భూమిన్ జననంబుఁగలిగిన సుతన్ తామ్రోష్ఠిఁదన్వంగినిం
దిరనుం బోలినదాని రాఘవునకుం బ్రీతాత్ముఁడైగ్రక్కునన్ 283

చ. జనకుఁడ సత్యసంధుఁడయి చాపవిభగ్నము చేసినంత రా
మునకు నయోనిజన్మ పరిపూర్ణ సుధాకర సుందరాననం

దనయ నొసంగెఁ బావకు విధంబున దీండ్రిలుచున్న తత్తపో
ధనజనమౌళినేత పురోహితంబనిచె నీతివిచక్షణుఁబూజ్యవర్తనున్
284

తే. దశరథుండును కోడలు ఁదగునటంచు
హర్షమునజెందె విప్రుండు నర్వ భంగి
నతనికెఱిఁగించె పుణ్యుల యభిలషితము
కల్పఫల రీతి నప్పుడె పక్వత వహించు 285

క. శతమఖుఁడు స్వతంత్రుం
డతఁడర్చ యొనర్చి జనకుడంపిన విప్రో
చిత వాక్యము విని కదలెన్
బృతనారేణువులు తపన బింబముఁగప్పన్ 286

క. సేనాపీడిత వృక్షో
ద్యానం బుగ మిథిలచుట్టు నాతడు విడిసెన్
మానినిఁదన భోగభవ
గ్లానింబలె తిరోధగతిఁబుర మోర్చెన్ 287

## సీతాకళ్యాణము

సీ. పాథోధిరాజుతో పాక శాసనుతోడ
సంప్రత్ప్రతిష్ఠల సాటిందాల్చి
యాచార నియతిచే యభినుతిఁగైకొని
పరగిన యిరువురు ధరణిపతులు
జనకుండు దశరథక్ష్మాభర్తయును గూడి
యాత్మజామణుల సీతాది సతుల

రామప్రభృతి పుత్రరత్నంబుల వివాహ
కౌతుకంబు త్రిలోక గణ్యమగుచు

తే. బరగఁదమవైన యమిత ప్రభావములకు
వరుస ననుకూలమై పేర్చు వైభవంబు
విస్తరిల్లంగ నడిపించి వెలసిరపుడు
మూడు లోకము లానందమున ఁజెలంగె 288

సీ. సవన శాలావనీ భవయైన సీతను
శ్రీరామభద్రుండు చెట్టవట్టె
జనకుని కడుపున జనన మందిన యూర్మి
ళాదేవి పెండ్లాడె లక్ష్మణుండు
జనకావరజుఁడు కుశధ్వజుండను వాఁడు
గన్నకూతుల్లదజత్ప్రసిద్ధ
రూపసుల్మాండవీ శ్రుతకీర్తి నామక
న్యకల సౌశీల్య సౌందర్యవతుల

తే. భరత, శత్రుఘ్నులిద్దఱు గురుజనాను
మతిఁబరిగ్రహించిరి సౌకుమార్యయుతులు
వారునలుగురు నిట్లు శృంగార మమర
బరిణయము లైరి లోకముల్ప్రస్తుతింప 289

తే. నలువురు నృపాత్మభవులిట్లు నలువుర
నుఁబరిగ్రహించి వెలిఁగిరి పృథివినాథు
సామ దానాద్యుపాయముల్ సరసద్ధి
సంగతి వహించి యొప్పిన చందమమర 290

చ. నలుగురు మైథిలీసతులు నల్గురు దాశరథుల్పరస్పరా
స్కలిత సమాగమంబుల బ్రకాస్తి వహించి పొగడ్త గాంచి రు
జ్జ్వల తర శబ్దశాస్త్ర విలస ప్రకృతుల్మరి ప్రత్యయంబులన్
గలసివెలుంగు చందమున గన్గొను వారలు సంతసిల్లగన్ 291

చ. తనయ చతుష్కముం దశరథక్షితిభర్త విదేహరాజనం
దనల దృఢానురాగ సహితంబుగఁ బెండ్లి యొనర్చి యంతటన్
దన పురిదారికిన్మరలెఁదన్నను పందనవెంట వచ్చినన్
జనక నృపాలు మూడు పయనంబుల పిమ్మట గమ్మతింపుచున్ 292

చ. అతని సమస్త సైన్యముల నధ్వమునం బ్రతికూల వాయువుల్
వెతవడఁజేసె కేతుగణవృక్ష నిపాతన మాచరింపుచున్
వితత జల ప్రసార తటనీ పటు వేగము కృత్రిమ స్థల
ప్రతతికి పీడ సేయు గతి రాగిడి మిక్కలి గాఁగ వీచుచున్ 293

## పరశురామ సమాగమము

చ. కనుగొన నయ్యేనంతట వికర్తన బింబము భీకరోగ్ర బం
ధన పరివేష మండల యుతంబై తేజముఁదప్పి పన్నగా
శన శమితాహిశీర్షతల సాధు నివాసముఁదాల్పలేక జా
రినమణి చాడ్పునందన మరీచి విలాసము లెల్ల బొల్లులై 294

ఉ. శ్యేనగరుత్సమూహ పరిశీలిత ధూసర కుంతలల్ రజ
స్థానలు రక్తసాంధ్య జలదక్షత జార్ద్రపటల్ దిశల్గనన్
రానివి యయ్యె నయ్యవసరంబున నందఱికిన్ రజస్వలా
మానినులుం బలెన్ నయన మార్గ విరుద్ధములైన రూపులన్ 295

క. ఏదిక్కున రవి యున్నా
డాదిక్కునఁజేరి నక్కలడలగఁ జొచ్చెన్
భూదైత్య శోణిత నివా
పోదకుఁడగు పరశురాము నూల్కొలుప్పగతిన్ 296

మ. ప్రతికూలానిల ముఖ్య దుశ్శకునముల్ రాజన్యుఁ డీక్షించి త
త్ప్రతికారంబు వశిష్ఠమౌని నడిగెన్ తద్దోష శంత్యర్థమై
యతఁడందానికి దగ్గ చందమున మంత్రావృత్తి గావించి భూ
పతి డెందంబునఁగల్గు వంతయుడిపెన్ భావస్థితుల్ దెల్పుచున్
297

చ. పృతన మొగంబునం బ్రళయ భీషణ వహ్నియ పోలె నొక్క య
ద్భుత మగుతేజ మందఱికిఁ దోచెననంతరమెల్ల సైనికుల్
కౌతుక కన్గవల్ దుడిచికొంచు గనుంగొన నుగ్రపూరుషా
కృతి నదిగాననయ్యెఁ బరికింపుచు నుండగ వీక్షణీయమై 298

సీ. పిత్య్రమై యంతయు బెంపొంది కన్పట్టు
బ్రహ్మవర్చశ్చిహ్నఁ బరిధవిల్ల
మాతృసంబంధలక్షం బైన యూర్జత
కోదండ వహనంబు కొమరు మిగుల
చంద్రుతోఁగూడిన సప్తాశ్వు కైవడి
వ్యాళ చందనద్రుమ శాఖి వోలె
దనరు నెవ్వఁడు మేరఁదప్పిన వాఁడైన
నతిరోషపరుషాత్ముఁడైన తండ్రి

తే. యాజ్ఞలో నిల్చి తల్లడంబందు చున్న
తల్లి తలద్రుంచె తొలుఁదొల్త దయను గెలిచె

నా వెనక గెలిచె మేదినీ నంతవట్టు
న క్కతోరుని యౌద్ధౌత్య మడుగనేల 299

తే దక్షిణ శ్రోత్రలంబమానాక్ష బీజ
వలయమున నెవ్వఁడెంతయు పొలుపుఁదాల్చె
క్షత్రియ వధైకవింశతి నక్ష సంఖ్య
మాలనెపమునఁ దాల్చిన మాఢ్కి యెసఁగ 300

చ. జనకుని జంపుటన్గనలి క్షత్రియవంశము నీఱుసేయ బూ
నిన జమదగ్నిసూను నతనిం గని శతాంగుఁడాత్మలోఁ
దన ముదిమిన్గుమారుల నితాంత శిశుత్వము భార్గవోగ్ర వ
ర్తనమును లెక్కవెట్టి బెడిదంబుగ ఖేదముఁజెందె భీతుఁడై 301

చ. అమల చరిత్రుఁడైన సుతు నందు భయంకర శత్రునందునున్
సమముగనున్నరామ శుభనామము హృద్యము భీతిదంబునై
యమరాదులంపనా దశరథావని భర్తకు దారహారస
ర్పములు వహించినట్టిరు చిరాజిత రత్నకులంబు కైవడిన్ 302

చ. కనుఁగొనఁ డర్ఘ్యమర్ఘ్యమని కట్టెదుటన్ నిలుచుండివేడు న
జ్ఞనపతి దిక్కు చూడక కృశానుసమానుఁడు భార్గవుండు రా
మునిదెస కున్నిగుడ్చి మదిఁబుట్టిన రాజుల మీదిరోష వ
హ్నినిఁబ్రకటంబు సేయు నిజనేత్రయుగోద్భవతామ్రదృష్టులన్
303

చ. స్వరమును స్వాంగుళీ వివరచారి యొనర్చుచు యుద్ధకాంక్షచే
కరకృత బద్ధముష్టియయి కార్ముక మొప్పక భార్గవుఁడు దా

శరధికి నిర్భయాత్మునకు సన్నిధియందు చిత్రప్రకార ని
ర్భర గతి నున్నవానికి నభంగురపరాక్రమ శాలి కిట్లనున్ 304

ఉ. నా కపకారులైన జననాథుల (గొందఱు(బెక్కుమార్లు క్రో
ధాకుల వృత్తినై తునిమి యంత నలంత వహించి యున్ననన్
దాకొని నిద్రవోయెడు పృదాకువు నాయత దండ ఘాత ను
ద్రేకము(జెంద జేసిన గతి న్గలచెన్భవదీయ శౌర్యముల్ 305

చ. నరపతు లందఱున్ మునుపు నమ్రముగా నొనరింపలేని దు
ర్భర మగు చాపమున్ జనకరాజు నియోగముచేత నీవు నే
విఱిచితి వన్న వార్త విని వీని కతంబున భగ్నమయ్యె మ
ద్భరిత బలప్రభావ మని తల్చితి నేను మనంబులోపలన్ 306

చ. జగములకెల్ల రాము(డను శబ్దము నీ యుదయంబు కన్న ము
న్నగ పరచున్ననన్, దశరథాత్మజ! యిప్పుడదన్యగామియై
నెగడుట(జేసి, సిగ్గువడి నీచము వచ్చెనటంచు నెమ్మదిన్
బొగలుచు నున్నవా(డ, భృగుపుంగవు(డీ దశ(జెందుటర్హమే! 307

చ. శరదృఢ శక్తిక్రౌంచమను శైలముపై నెఱయించి యొప్పు నా
కిరువురు మేటి శత్రులు సదృక్షమహాగసు లెవ్వరంటివా
గురువరు వ్రేల్మియా దరపు కూతురి మ్రుచ్చిలినట్టి హైహయుం
డురుతర కీర్తి తస్కరణ కూల్గొను నీవును రాజనందనా! 308

చ. ఉరువడి యొక్కమా రవని నెల్లెడ నుండిన మండలేశులన్
బొరిగొని తెచ్చుకున్న గెలుపుల్ ననునూరుట(జెందనీవు, ని

నొ్నరసి జయింపకున్న(దృణయూథములో బలె వార్ధియందునం
దరికొని మండకున్న దహనత్వము గల్గునె కృష్ణవర్త్మకున్ 309

చ. తనుకలుగా నొనర్చితిని ధూర్జటి విల్లని నిక్కబోకు త
ద్ధనువతి దార్ఢ్యమెల్ల మును దానవవైరి హరించె వాహినీ
వనజవ ఘూతమూలతట పాదపమున్ మృదువాయు వైనమే
దినిఁ బడ(ద్రోయు నట్లగుట ధీరుఁడవంచు గణింప నిన్మదిన్ 310

ఉ. కావున నస్మదీయమగు కార్ముకముం గొనయంబుగూర్చి నీ
వీవిలుగాఢ కృష్ణము దృఢేషువుతో నొనరించితేని నీ
చేవ యెఱింగి భండనము సేయుటమానిననుం జయించె నీ
భూవర పుత్రుడంచు తపబొందుచుఁబోయెద యేనుఁగమ్మఅన్ 311

ఉ. ఉదిత మహోమహోస్తుతుల నొప్పెడు నాదు కుఠారధారకుం
బెదిరిమనంబులోనెఁగడు భీతి వహించితేని, జ్యాకిణా
స్పదకర శాఖలునొ్పదలు తావక హస్తయుగంబుఁ గూర్పుమి
చ్చెదనభయ ప్రదాన మెడసేయక వేడిన నీకు రాఘవా 312

చ. అనుచు భయంకరుండయిన యాజమదగ్ని కుమారుఁడాడినన్
విని చిరునవ్వుచే నధరిబింబము కంపము నొంద రాజనం
దనుఁడు తదీయ కార్ముకముఁదాల్చె కరంబున భార్గవోక్తి కా
తని విలుకేలుఁదాల్చుటు చితంబగు నుత్తరమన్ తలంపునన్ 313

తే. పూర్వజన్మాను చాపమప్పుడు ధరించి
యతఁడతి ప్రియదర్శనుఁడై వెలింగె

రమ్యమై యొప్పు నూతనాభ్రంబు శక్ర
ధన్వలాంఛితమై చాలఁదనరు పగిది 314

క. బలవంతుఁడైన రాముం
డిలపైనొక కోటిమోపి యెక్కిడె చాపం
బల భార్గవుండుఁదేజముఁ
దలఁగి నిలిచె ధూమశేష దహనుఁడ పోలెన్ 315

ఉ. దాకొని యున్న వారి కృశధర్మ మహోన్నత వృద్ధధర్మముల్
గైకొని యున్న ఁదేజములుఁ గల్గినవారి ఁబవిత్రరామ సౌ
జ్ఞాకుల నిద్దఱం గనిరి సర్వజనంబులు బర్వవాసరాం
తైక తల స్థితాంబు జహితేందులనుంబలెఁబుణ్యమూర్తులై 316

ఉ. స్కంద సముండు రాఘవుఁడు గాఢకృపామృదు భావుఁడత్తఱిన్
మంద పరాక్రముండగచు బ్రాన్పడి యున్న కుఠారినిన్నిజా
స్పంద ధనుర్గుణ ప్రహిత శాతకఠోర శిలీముఖంబునం
దంద కడంకఁగన్గొనుచు నాభృగు రాముని తోడ నిట్లనున్ 317

శా. ఈవైతే ననుఁదూల పోఁబలుకుటన్న హింస్యుండవేయైన భూ
దేవగ్రామణివౌట, నిందును, మమద్దీప్తేషు వువ్యర్థ మౌ
నా విప్రోత్తమ! దీన నీ పదయుగం బొకింత ఖండింతునో
నీ వార్జించిన పుణ్యలోకములు హానిం గూర్తునో తెల్పవే! 318

ఉ. నావుఁడు భార్గవుండు రఘునందను తోడ మృదూక్తి నిట్లనున్
నీవు సనాతనుండ విది నిక్కముఁగాఁగ నెఱింగినైన ల

క్ష్మావిభు తేజమైయిటకుఁజేరిన చొప్పు పరీక్ష సేయ మ
ద్భావము ఁగోరుటంగుపితు భంగి నటంచితి నిట్లు రాఘవా! 319

చ. జనకుని కెగ్గుచేసిన రసాపతులన్నునుమాడి వార్ధి వే
ష్టన గల ధాత్రియంతయు దృఢవ్రతులైన మహీ సుపర్వనం
దనులకు నిచ్చిపేర్పడిన నాకుఁ బరాజయ మాదిమూర్తి యీ
యన యన చేర్చు నీ వలన నబ్బుట శ్లాఘ్యము గాక యొచ్చమే!
320

చ. వినుమువివేక ధన్య! పృథివిన్గల పావన తీర్థసేవకుం
జనవలెఁగాళ్లు ద్రుంపకుము స్వర్గసుఖాను భవాతి నిస్పృహన్
దనరిన నాకు సిగ్గుఁబరితాపముఁ జేయదు భిన్నమయ్యె గా
వున సురలోక పథ్యపయి నొయ్యన నీ చిలుకున్నిగుడ్పవే! 321

తే. అనుచు నంగీకరింప యయ్యమ్ము విడిచె
ప్రాఙ్ముఖుండయి దశరథరాజు పట్టి
యదియు దిన్ననిదయ్యును నష్టమయ్యె
పరశురాముని సురలోక పద్ధతికిని 322

క. క్షమియింపు మనుచు రాముఁడు
జమదగ్నిజుఁజేరి మ్రొక్కె చరణములకు వి
క్రమ వంతులఁగెల్చి యు
గ్రమమున వినయంబు సిత ఘనయశము గదా 323

ఉ. మాతృక రాజసప్రకృతి మానిచి పితృశమం బొసంగి తో
భూతలనాథ పుత్రపరి పూర్తిగ నాకెటులట్ల నీవు వి

ఖ్యాత ఫలంబు గర్వితమునునౌ సురలోకముఁద్రోవ ద్రుంచుటన్
బూత చరిత్ర నిగ్రహమనుగ్రహ మయ్యె విమర్శ సేయఁగన్ 324

ఉ. దైవత కార్యనిర్వహణ దార్ఢ్యమనోగతి నైన నీ కవి
ఘ్నావహమౌ సమస్తము నటంచు సలక్ష్మణ లక్ష్మణాగ్రజున్
దీవెన చేతఁదన్పి చనుదెంచిన మార్గము పట్టె భార్గవుం
డ్డోవసుధావరేణ్యతన యోత్తమ పోయెద నంచుఁ బల్కుచున్ 325

మ. జమదగ్ని ప్రియనందనుండరిగినన్ సాకేతరాజాత్మజా
రమణీయున్ జయవంతుఁ గౌగిట గభీరస్నేహియై నిల్పెడిం
దమునం గ్రమ్మఱ బుట్టెనంచుఁ దలచెన్ దావాగ్ని సంతాపి త
ద్ద్రుమమున్ వృష్టియ పోలె హర్షమతనిన్ దుఃఖిన్ వెసన్దేకొనెన్
326

చ. సరణిని వస్త్రగేహముల శర్వనిభుండొక కొన్నిశర్వరుల్
జరపి విదేహ భూప తనుజా నవదర్శన లాలసాంగనా
వరనయనోత్పలాంచిత గవాక్షతలంబున యోధ్యచేరెను
ద్ధుర రిపుజిష్ణుఁడా దశరథుండు స్నుషాసుత సంయుతంబుగాన్
327

## ఆశ్వాసాంత పద్యములు

చ. అమర సమూహ భూరి నియమార్జిత దైవతరూపసేవధీ!
సమరజయప్రతాప విలసత్పుర దానవ జీవితావధీ!
ప్రమథగణార్చనా కుసుమ భారవహచ్చరణా సముద్విధీ!
కమలజ సారథీ! కదనకాల పృషత్కధిమత్పయోని ధీ! 328

క. వ్యాళ ప్రభు కేయూరా
హాలాహల హార వృషభయాన విహారా
బాలగ్లౌకోటీరా
కైలాస నగేంద్ర గేహ ఖండిత మోహా 329

మాలిని

వారిధి తూణ దివాకర కోటిసుపర్ణ విభా విభవ ప్రణవా
చారణ కిన్నర సాధ్యముఖ త్రిదశస్తుత తాండవ సంభరణా
శారద నీరద చంద్ర సుధాఘన సారపటీర తుషార నిభా
నారద కణ్వసనందన ముఖ్య సనాతనమౌని మనస్సదనా 330

## గద్య

ఇదిశ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజ గోత్ర తిమ్మరాజపుత్ర
మార్గసహాయేశ్వర చరణారవింద మిళిందాయమాన మానస
బచ్చలి కుల పయఃపయోధిరాకామృగాంక వీరవెంకప్రధాన
ప్రణీతంబైన రఘువంశంబను మహాప్రబంధంబునందు
తృతీయాశ్వాసము.

* * *

# రఘువంశము

## చతుర్థాశ్వాసము

క. శ్రీ భాసురాష్టధా పరి
శోభిత సితకాయ కాయజోన్మూలన వీ
క్షా భీకర కంధర సీ
మా భూషిత కౌద్రవేయ మార్గసహాయా! 1

వ. ఆకర్ణింపు మనంతర కథా ప్రవర్తనం బెట్లనిన.

### శ్రీరాముని యౌవరాజ్యపట్టాభంగము

తే. దశరథుండబ్ధి వేష్టిత ధరణివలయ
నేత యనుభూత విషయ సుస్నేహుఁడంత
సంగతవశుండు ప్రత్యూష సమయదీప
మట్టులాసన్న నిర్వాణుఁడై యొసంగి 2

క. వెఱయను నెపమున చెలి ద
గ్గఱ నొయ్యనఁజేరి ముదిమి క్షితిపతి బలికెన్
సిరి రాఘవునకు నిమ్మని
వెఱపెదఁగైకేయి వలన వెలసినదిఁబలెన్ 3

క. పురజన కాంక్షితుఁడగు రఘు
వరు నభిషేక ప్రవృత్తి పౌరుల హర్ష
స్ఫురితుల నొనర్చెను పవన
తరు సముదాయములఁగుల్యఁదనిపిన పగిదిన్ 4

క. రామాభిషేక కల్పిత
సామాగ్రి స్థాపితముగ సయ్యనఁజేసెన్
భూమిపశోకోష్ణాశ్రు
స్తోమముచేఁగేకయేంద్ర సుత దుర్మతియై 5

చ. పెనిమిటి బుజ్జగించినను బీరముఁదప్పక కోపనాంబు జా
ననతను మెచ్చితొల్లి యొకనాడు ధవుండను రక్తి తోడ ని
చ్చిన వరయుగ్మముం వెడలజేసె మనంబునఁడాగనీయకన్
ఘనజల సిక్తధాత్రియు రగద్వయముంబిల లీనముంబలెన్ 6

తే. ఒక వరమున ఁబదునాలుగేండ్లు రాము
డడవి నుండ నీరెండవదగు వరమున
భరతు డిద్ధాత్రియేకాత పత్రమమర
యేలుచుండఁగ కైకేయి యిచ్ఛఁజేసె 7

తే. మొదల తమ తండ్రి రాజవై పుడమియేలు
మనిన ఖేదంబుతో రాముఁడది గ్రహించి
పిదప నడవికిఁబొమ్మన్న ప్రీతుఁడగుచు
జనక దత్తాజ్ఞ కెంతయు సంతసించె 8

## శ్రీరామవనాగమనము

క. సరస మంగళ సూచక క్షౌమధారి
యైన సమయంబునను వల్కలాంబరములు
గట్టినప్పుడు నేకలక్షణముఁదాల్చు
నతనిఁగన్గొని విస్మితులైరి జనులు 9

క. సీతాలక్ష్మణ యుతుఁడై
యాతఁడు నిజజనకు సత్య మాపాద్యముగా
ప్రీతిన్ సుజనులు ఁజెందఁగ
నాతతగతి బోయి దండుకాటవి ఁజేరెన్ 10

క. సుతవనగమనార్థంబై
క్షితిపతి ముని శాపమపుడు కీడొనరింపన్
మృతుఁడయ్యెథనుత్యాగము
కృత కర్మముఁబాపుననుచు నెన్నొడు మదితోన్ 11

తే. ప్రోషిత కుమారమును మృతకళేబరం
బునై యున్న కోసలరాజ్యమపుడు సుషిగ
వేషణ పరరిపుక్షోణి పతుల కపుడు
ననుభవార్హ పదార్థమై యమరి యుండె 12

తే. మేనమామల యిండ్లలో మెలగుచున్న
భరతుని నమాత్యులాప్తుల బనిచి తండ్రి
మరణ లక్షణ మచ్చట నెఱుఁగ కుండఁ
దోడి తెప్పించి రేలిక ద్రుంగ నుండి 13

క. జనకునిమరణము చందము
విని భరతుఁడు తక్షణంబ విముఖుండయ్యెన్
జననికి రాజ్యానుభవం
బునకున్ విస్తారశోక పూర్ణుండగుచున్ 14

సీ. అంతట రఘువీరుఁడాగినత్రోవ చో
ప్పరయుచు ఁబ్రబల సైన్యాన్వితముగ
జనిజని వనవాసులనువార లెఱిఁగింప
సౌమిత్రితోఁగూడ రామచంద్రు
డలయిక శమియింప నిలిచిన తరువులు
కన్నీరు వడుపునుఁగాంచి కొనుచు
చిత్ర కూటంబును చేరి వారలఁజూచి
దైవత నగరికి తండ్రి జనుట

తే. సూచన యొనర్చి యగ్రజు సులభ హృదయు
నపుడ భక్త గుణోత్కర్షరైన లక్ష్మ
చేతనాహూతుఁగావించె భ్రాతృవత్స
లుండు భరతుండు వినయైక మండనుండు 15

తే. అన్నయ స్వీకృత శ్రీగ్రహణకృత ప్ర
తిజ్ఞఁదొటనతఁడు హృత్సీమదలఁచె
యేను పరివేత్త నగుదు మహీపరిగ్రహము
న కొడబాటుఁగలవాఁడ నైతినేని 16

వ. అనితలంచి

## పాదుకాప్రదానము

తే. అన్నయస్వీకృత శ్రీగ్రహణకృతప్ర
తిజ్ఞఁదొట నతడు హృత్సీమదలఁచె

యేను పరివేత్త నగుదు మహిపరిగ్రహము
న కొడబాటుఁగలవాడనైతినేని 17

మ. జనకాజ్ఞా పరిపాలనవ్రతు రఘుస్వామిన్ మహీపాలనం
బునకున్ రమ్మనఁజేతఁగాకఁడిగె నైపుణ్యంబుతో బావులా
యన నిమ్మంచు ధరాధి దేవతులుగా నప్పాదుకల్ నిల్పి య
ర్చన గావింపుచ జస్రమున్నడుపు వాంఛన్రమ్రొక్కుచుంగ్రక్కునన్
18

తే. రాజ్యకాంక్షా పరాఙ్ముఖ ప్రతిభుఁడౌ, త
దగ్రజుని యందు దృఢభక్తి యాచరించె
తల్లి తేసిన పాపంబుఁదలంగు కొఱకు
నిష్కృతి యొనర్ప నూహించె నితడనంగ 19

సీ. తమ్ముఁడు పాదుకల్ దయసేయుమని వేడ
నట్లకానిమ్మని యన్న యొసఁగి
పనిచిన చనుదెంచి భరతుండు సాకేత
పురినుండ నొల్లక ధరణి యరసి
కొనుచు నందిగ్రామమున నుండి రాజ్యంబు
సేవధి బోలె రక్షింపు చుండె
రాముండు జానకి సౌమిత్రుల నుఁగూడి
కందమూలముల నాకలి యడంచి

తే. వనమున జరింపు చుండి రిక్ష్వాకు కులులు
వృద్ధు లెటువంటి వ్రతముల వెలసిరట్ల
వయసు వాడయ్యు శాంతుఁడై వాంఛలుడిగి
దృఢతరవ్రతనిష్ఠ వర్తింపు చుండె 20

## కాకాసుర వృత్తాంతము

వ. అంతనొక్కనాడు స్థిరీకృత వాక్ఛాయంబగు నొక్కవనస్పతి క్రింద నీషత్పరిశ్రమ సమన్వితుండైన వాని పగిదింగౌసల్యా జానకీ మనో హరోత్సంగంబు తలదిండుగాశయనించి యున్న సమయంబునం బాక శాసన తనయుండు కాకాసురుండు కాకపక్షిరూపంబున వచ్చి ప్రియోపభోగ చిహ్నచిహ్నితంబులగు మైథిలీస్తనంబులు గనుంగొ ని దోషైక దృగ్ఘన సంబంధ కర్మంబు లాచరింపుచుం దిరుగ, నత్తె ఱగు సీత వలన నెఱిఁగిరాఘవుండు రోషభీషణుండగుచు నైషి కాస్త్రంబుదరించిన నక్కాకంబు చీకాకు పడుచు నేకనేత్ర ప్రదానం బునందన ప్రాణంబు రక్షించుకొనిరయి దాశరథియు నాసన్న దేశం బగుటింజేసి గైకేయీ కుమారుండు మగుడ నరుదేరం దలంచునో యని శంకించికురంగవర్గ నిరర్గళ విహారాభి రామకూటంబగు చిత్రకూటంబున నుండనొల్లక మెల్ల పయనంబులం దన యిల్లాలి యుల్లంబునం రంజిల్లఁజేయుచుం బోయిపోయి

చ. తపనుఁడు వార్షకంబులగు తారలయందును రాసులందు ని
ల్చుపగిది నాతిథేయులను చుం న్బొగడం దగినట్టి పుణ్యులా
తపసుల యాశ్రమంబుల ఁగృతప్రియుఁడై వసియింపుచు ధరా
ధిప తనయుండు దక్షిణపుదిక్కునకేగె ననంతరంబునన్ 21

క. కైకేయీ ప్రతిషేధముఁ
గైకొనక గుణంబులరసి కాకుత్థ్సుని తో
జోకైతిరిగెడు రాజ్యశ్రీ
కెనయై తోడనడుచు సీతఁదనర్చెన్ 22

క. అనసూయ తనకుఁబూసిన
యనుపమ గంధాంగరాగ మటవిన్ వ్యక్తా
భినవ ప్రసూన బింబము
నొనరింపఁగ జనకదుహిత యొప్పెన్ జూడన్ 23

## దండకారణ్యగమనము - విరాధవధ

క. సాయంతనాభ్ర కపిశ
చ్ఛాయుండు విరాధనామ శతమఖరిపుఁడా
త్రేయ విధుంతుఁడు కైవడి
నాయన నరికట్టెఁద్రోవ కడ్డంబగుచున్ 24

ఉ. శ్రావణభాద్రమాసముల సంధునవృష్టి నవగ్రహంబు లో
కావకరప్రచార మపహార మొనర్చు తెఱంగునం సుమి.
త్రావరపుత్ర రామవసుధాధవ మధ్యగత న్మహీసుత
న్గావరపోతువాఁడు హరణంబొనరించెఁగఠోర చిత్తుఁడై 25

చ. చెనటి నిశీథినీ చరుఁడు చేసిన చేష్టకు రామలక్ష్మణుల్
గనలి నిమేషమాత్రమునఁగాలుని ప్రోలికినంపి చేరువన్
దనరిన తాపసాశ్రమ వితానము లన్నియుఁబూతి గంధవే
ష్టనచెడునంచుఁదత్తనువుఁడాచిరి భూవివరాంత రంబునన్ 26

తే. పెరుగుటకు తానుండుఁదెరఁగుఁదాల్చి
వింధ్యకుక్షికలముండిన విధముఁదనరఁ
గలశజునియాజ్ఞనంత రాఘవుఁడు నిలిచె
బంచవటి యందు మేర ఁదప్పక ముదమున 27

## పంచవటీ నివాసము

క. రావణు చెల్లెలు శూర్పణ
ఖా వనిత లతాంత శర వికారమునన్ సీ
తావిభుఁ కదఁ జేరె నిదా
ఘావస్థకు భుజగి చందనాగమునుఁబలెన్ 28

క. చేరి యది సీత దగ్గఱ
నె రఘురాము స్వరించె నిజవంశ కథో
ద్చారణ సేయుచు నెగడిన
మారుఁడసమయజ్ఞుఁడరయ మగువలపట్లన్ 29

వ. అట్లు శూర్పణఖ తనకు వరుండవుఁగమ్మనిన రాఘవుండు దాని కిట్లనియె

## శూర్పణఖ వృత్తాంతము

క. నాతమ్ముని వరియింపుము
శాతోదరి, యే ఁగళత్ర సహితుఁడ, మఱియు
య్యాతఁడు యొంటరిగ వృష
స్యంతీ వృషస్థిత శివుఁడు చేకొను నిన్నున్ 30

సీ. అమ్మాట నిక్కువంబని నమ్మి రక్కసి
సౌమిత్రి కడ కేగి రామునొద్ద
బల్కిన కైవడి బహువిధంబుల పల్క
లక్ష్మణుండా దైత్యలలనఁ జూచి

యగ్రజన్మునిఁగోరి యరుదెంచిన లతాంగి
నవరజుండెబ్బంగి ననుమతించుఁ
గూడదు పొమ్మన్నఁగుటిల దానవి రాము
కడకేగి యాయనఁగ్రమ్మతింప

తే. మరలి లక్ష్మణు చెంతకునరిగి, తన్ని
షేధరైయె రాకపోకలు సేయుచుండి
రెండుదరులకుఁదిరుగు సరిత్ప్రవాహ
సామ్యము వహించె విసుగు లేశమును లేక 31

చ. విసువక యిమ్మెయిన్ సుభగవేషముతో నసియాడు రక్కసిన్
చెనసినతిఘోరజేసె పృథివీ తనయా స్మిత ధాళధళ్య మాశ్వా
సన విరోధమై స్థిమితవర్తన దాల్చిన వార్ధినీరముం
బ్రసభ విజృంభణంబుగ నొనర్చు విధూదయలక్ష్మిమికైవడిన్ 32

వ. ఇట్లు సౌమ్యరూపంబు మాని యతివికృతాకారయై యారాకాశి రాకాశశాంకాననయగు జానకిం జూచి, నీవుచేసిన యపహాసంబునకు ఫలంబిప్పుడ క్రూరవ్యాఘ్రాంగనం బరిహరించు హరిణ తరుణి కరణి ననుభవింపంగలవు. నన్నుంగనుంగొనుమని పలికి పుడమి చేడియ గారాబుకూతురు భయంబునం బ్రియుని యంగం బాలింగనంబు 3Bసేయ నమ్మాయావి యాతుధాన యోష నాత్మ నామధేయాను రూప రూపంబు వహించెనప్పుడు లక్ష్మణుండిది మొదలగలకంఠ రుత మధురకంఠ స్వరంబునంబలుకు పలుకులు డిగి యిప్పుడు వరుఁడు వాపోవు చందంబున బొబ్బరింపుచున్న దిశాంబరి విశారద క్రూర దనుజకామిని యగునని నిశ్చయించి యొరనున్న యసి వెరుకుకొనిఁబిరబరం బర్ణశాలం జొచ్చి స్వత

స్పిద్ధంబగు దాని వికృత వేషంబునకుంబునరుక్తి క్రమంబు కర్ణనా
శికాచ్ఛేదనంబున నొసంగి విడిచి పెట్టన నదియును

తే. వెదురు గణుపుల పోలిక వెలయుఁగఠిన
పర్వములు నంకుశాకృతి వక్రనఖము
గలుగువేలున బెదిరించె (బొలసుఁదిండి
కలికివారల గగన భాగమున నుండి 33

సీ. అమ్మాడ్కి బెదరించి యది జనస్థానంబు
నకు శీఘ్రగతినేగి నాశికాశ్ర
వణ యుగ్మ విచ్ఛిత్తి వారిచేఁదన కొట
దనుజాల మడియింపఁ దాపసులకు
కాకుత్థ్సుఁడిచ్చిన కడిదిబాస తెఱంగు
ఖరునకు నెఱిగింప గనలివాఁడు
దండు ప్రయాణోన్ముఖుండయ్యెఁ సబలుఁడై
సేనాముఖమున నాచెనటి నడువ

తే. రాఘువు నెదుర్పనరిగెడు రక్కసులకు
ఛిన్ననాశా శ్రుతద్వయాశ్లీల నబల
నగ్ర గామిని గావించి యరుగుటరయు
నపజయారిష్టములుఁ దెల్పునపశకునము 34

## ఖర, దూషణ సంహారము

ఉ. ఆయుధహస్తులై మదములంగములం గనుపట్టివచ్చు దై
తేయులఁజూచి రాఘవుఁడతిత్వర విల్గొని యెక్కుబెట్టి సీ

తాయువతిం బ్రమాదరహితంబుగ రక్షణసేయు మంచు శౌ
ర్యాయుతు లక్ష్మణుంబనిచి రాక్షససేన నెదిర్చె ధీరుఁడై 35

తే. రక్కసులు లెక్కకెక్కుఁడు రాముఁడొకఁడు
నైన రణరంగమునఁ గాననయ్యె వార
లెందరెందఱ కందరై యేమి చెప్ప
నతని కోదండ పాండిత్య మద్భుతంబు 36

ఉ. సంగర భూతులాతిశయ సాధుచరిత్రుఁడు రాముఁడాజిలో
నం గుటిలామిషాశన జనప్రహితా సమనాద దూషణో
త్తుంగ సమృద్ధి నాత్మఘున దోషమునుంబలె నోర్వకంత ద
ద్భంగ కృతి ప్రయత్నమునఁ బాటిలె శౌర్యవిరాజమానుఁడై 37

చ. క్రమమున దూషణుం ద్రిశిరు గ్రవ్యభృగుత్తముఁడౌ ఖరుం బృష
త్కముల విదేహజాధవుఁడు గప్పెడు చోవిలువల్లకుండిత
త్వమర ధురీణు బాణసముదాయములప్పుడు యౌగపద్యని
గ్గమము వహించి నట్టుల సురత్రయమున్ వెసమూగెనుద్ధతిన్ 38

క. ఒడలుచ్చిపోయి నెత్తుట
దడియక యా శాతబాణతతి వెసగ్రోలెన్
గడు పారవారి యసువులు
వెడలెడు రక్తంబు ఁద్రావె విహగవ్రజముల్ 39

క. రామాస్త్ర చ్ఛేదిత ర
క్షోమహిత బలంబు నందుఁజూడగ బంధ

స్తోమంబెకాని యితరం
బేమియుఁగన్పడక యుండె నీక్షణములకున్ 40

క. శరవర్షము గురిసెడు రఘు
వరునిం న్పొరియించు దైత్యవాహిని బోధం
జొరయని నిద్దురగూరిచె
బరివేష్టిత గృధ్రపక్ష పటలిచ్ఛాయన్ 41

క. రావణునకు రఘువరుచేఁ
జావున్గైకొన్న దైత్య సంఘము వార్తన్
వేవేగఁదెలుప శుర్పణ
ఖావనిత యొకర్త యెపుడు గతియై నిలిచెన్ 42

ఉ. చెల్లెలిముక్కు బెక్కుటయశేష సుహృద్ధనుజ వ్రజంబులన్
భల్లగణంబు పాల్పఱచి ప్రబ్బుట యున్విని పంక్తికంధరుం
డుల్లములో దలంచె నిజయోగ్యశిరో దశకంబు జానకీ
వల్లభ పాదపీఠమగు వాటముఁదాల్చె నటంచునల్కతోన్ 43

సీ. బంగారు లేడియై పరగిన మారీచ
దైత్యశాంబరి చేత దాశరథుల
వంచించి రావణుఁడించుక యంతరా
యము జటాయువుసేయ నతని జంపె
సీతాపహరణంబుఁజేసె నంతట రఘు
వీరులు జానకి వెతికి కొనుచు
చని చని యొక చోట శైలంబు కైవడి
రెక్కలుఁదెగి పడ్డ పక్కితేని

తే. కంఠగత జీవు దశరథక్ష్మాతలేశు
నతి సుహృద్భావ ఋణమందుకతన దీర్చి
రాజిలు జటాయువును గృధ్రరాజముఖ్యు
గాంచి రెంతయు నద్భుతాక్రాంతు లగుచు 44

క. కని యాతఁడు పల్కుల చే
జనక సుతన్ రావణుండు చౌర్యంబొనరిం
చిన చందము తాఁగావిం
చిన పని ప్రాణవ్యయంబుచేఁదెలుపుటయున్ 45

తే. అపుడు తమతండ్రి మృతుఁడైన యట్లయడలి
యంత వారగ్నిసంస్కార మాదిగాగ
నుత్తర క్రియలా జటాయు నకుఁజేసి
రాత్మ జనకున్బలె నధిక భక్తియుతులు 46

మ. తనచేఁజచ్చి కబంధదైత్యుఁడు నిరస్తక్రూర శాపవ్యథా
కనదాదిత్య శరీరుఁడై హితమెఱుంగం బల్కినంబోయి యా
త్మనితాంతస్ఫుట ధుఃఖ సౌమ్యదృఢ ఖేద శ్లిష్టు సుగ్రీవ నా
మునిఁగోతింగని రాఘవుండు నెఱపెన్ మోదంబుతో సఖ్యమున్ 47

క. ధాతు స్థానంబున వి
ఖ్యాతా దేశమునుఁ బోలె హరిహయతనయుం
బ్రీతుంజేసి ఖరాంతకు
డాతత తత్పదమునందు నర్కజునునిచెన్ 48

## హనుమద్దౌత్యము

వ. అంత

క. వైదేహినరయ వానరు
లాదిత్యజు నాజ్ఞఁదిరిగి రవనీస్థలిలో
ఖేదార్త రామకాంక్షా
సోదరులై సకల భువన శోధకులగుచున్ 49

క. సంపాతి వలన సీతా
శంపాంగి తెఱంగెఱింగి సామీరి కడుం
దెంపున జలధిని సంపి
త్సంపన్నుఁడ విద్యఁబోలె సయ్యనఁదాటెన్ 50

తే. లంకయందు వెదకి లక్షించె మారు
తి నాసురి తన వనజాత చేతి తీగ
గుంపుచేత నావృతమైన యోషధిలత
వోలె సీతామహాదేవి వెలుగు చుండె 51

క. కనుఁగొని యాయము కొసఁగెను
పెనిమిటిదగు నానవాలుపేత ప్రీతిన్
జనకజకానందాశ్రువు
లనివారణ బొడమ నూర్మికాభరణంబున్ 52

సీ. సీతామహాదేవి నీతెఱంగున సం
దేశ మెఱింగించి డిందు పరచి

యావెన్క దశకంధరాత్మజు నక్షుని
గడిమి చేఁబరలోక గతునిఁజేసి
యింద్రజిత్ బ్రహ్మాస్త్రమించుకసేపు పీ
డితుఁజేయుటయు దానివెతుకునోర్చి
క్షణమాత్ర నడరి లంకాపుర బంతయు
బావక జ్వాలల పాలుపరచి

తే. యాకృతి వహించి వచ్చిన యవని తనయ
యుల్లమిది యన దనరిన యుత్తమాంగ
దను పరిష్కార దివ్యరత్నంబుఁదెచ్చి
ప్రత్యభిజ్ఞాన మర్పించె రాఘవునకు 53

క. భూమీ జాదత్తముఁగని
రాముఁడు తత్సంగమాను రాగుఁడై హృ
త్సీమఁదలఁచెనుదధిన్ లం
కామండిత ఖేయ మనుచుఁ గడుఁజుల్కనగాన్ 54

క. కపిరాజు తద్బలంబులు
విపుల వ్యోమములు నిండి వేడుకఁ గొలుపన్
రిపునాశమాచరింపఁగ
నపుడా రాముండు నడచె సానుజుఁడగుచున్ 55

ఉ. దానవ రాజ్యలక్ష్మి చెవి దగ్గఱఁజేరి హితోపదేశమున్
వీనికిఁజేయబోలునన వేడుకతోడ విభీషణుండు పా
థోనిధి చెంగటన్ కపులతో దిగియున్న ఖరాసురాంతకున్
గానఁగ వచ్చె రావణ నికారముచేత జుగుప్సఁదాల్చుచున్ 56

ఉ. అతనికిచ్చె రాముఁడు నిశాటమహోన్నత రాజ్యలక్ష్మి ద
ర్వాత నమాత్యుఁజేసి తనవద్దఁ బ్రియంబున నుండబంచె వి
ఖ్యాత తదర్థకాల వినియంత్రిత మై పొలుపొందుచున్న య
న్నీతి యొసంగ దేఫల మవిందిత మెవ్వరికైన నుర్వరన్ 57

## కపిసేనలు లంకను ముట్టడించుట

క. సేతువుఁగట్టిరి ప్లవగులు
సీతాపతి యనుప లవణసింధువు మీదన్
పాతాళమగ్ర శేషుని
పీతాంబరు నిద్రకొఱకుఁ బెట్టిన పగిదిన్ 58

శా. పారావారము సేతు మార్గమును దీప్తస్ఫూర్తి లంఘించి బం
గారుంబోలిన మేనిడాల్గల ప్లవంగ శ్రేణులన్ లంకకున్
సంరోధంబొనరింపబంచెఁ గపులన్ సంవర్ధ సాలంబు లం
కారాద్ధానికిఁ గల్గె రెండవదినాగా నిల్చి రద్రుల్వాలెన్ 59

క. నగ చరులకు రక్కసులకు
జగడము భీమంబు లంక చక్కన్గలిగెన్
దిగు పొంతలు రద్రావణ
జగతీ తనయా ధినాథ జయఘోషణమై 60

క. తరు చయ శకలీకృత శత
పరిఘు పాషాణ భిన్న పటుముద్గరమున్
ఖరనఖ నిరశిత శస్త్రము
గిరి హతకరియగుచు ఁగదనకేళి యొసంగెన్ 61

సీ. అంత విద్యుజ్జిహ్వుఁడను పేరి కుటిల
రక్ష శ్రేష్ఠ శాంబరి కల్పితమును
కాకుత్థ్సమస్తక ఖండంబు వీక్షించి
ప్రాణ సంయోగంబు బాయుబుద్ధి
నున్న జానకిఁజూచి యోతన్వి యిది దైత్య
మాయ సుమ్మ, నిజంబు గాదులెమ్మ
నామాట నెమ్మది నమ్మి సుఖంచుండు
మెలమినీ కయ్యేడు నింతమీద

తే. ననుచుఁ ద్రిజటాభిధాన పలాద కాంత
ధర్మచారిణి హితురాలు నిర్మలాత్మ
యేకతంబున నంతయు నెఱుఁగ జెప్పి
చావునకు బాపి బ్రదికించె జనక సుతను 62

చ. త్రిజట కతంబునన్ రఘువరేణ్యుఁడు జీవితుఁడౌటెఱింగి భూ
మిజ యడలుజ్జగించి యెలమి స్ఫుజయించె యనంతరంబునన్
గజిబిజి యయ్యె సిగ్గువలనన్ మునినాథుఁడు హానిచెందుటన్
నిజమని విన్నయప్పుడె చలింపక యూరక యట్టె యుండుటన్ 63

తే. మేఘనాధురగాస్త్ర నిర్మిత దురంత
పీడ గరుడాగమంబున భిన్నమగుచు
దాశరథులకుఁ గలలోన ఁదారసిలిన
స్వల్పకాల వ్యథావ్యాప్తి వట్టిదయ్యె 64

శా. కాసూనామక హేతిచే నడచి లంకారాజు మూర్ఛాన్వితుం
జేసెన్ లక్ష్మణున్నందటిన్, రఘుకులశ్రేష్ఠుండు తచ్ఛస్త్ర బా

ధా సంపర్కము లేక యుండియు నితాంతక్లేశ సంతాపితుం
డై సంపూర్ణ మనోవ్యథం బొరలి నిర్వ్యాపార దోస్సారుఁడై 65

క. హనుమంతుఁడు సంజీవనిఁ
గొనివచ్చిన దానిమోహగుణముఁదొలంగన్
దనుజశ్రీ పరిదేవన
మునకున్ సౌమిత్రి బాణముల గురుఁడయ్యెన్ 66

తే. మేఘనాథునినాదంబు మేషవాహ
నాయుధోపమ ధనువు రామానుజుండు
శరదవసరంబు మేఘముఁజెఱుచునట్టు
లనవ శేషంబు చేసె జీవనము తోడ 67

## వానర, రాక్షస సంగ్రామము

చ. తరుచర సేనచే స్వసవిధంబునఁ దాను కర్ణనాసికల్
దఱుగుటఁగాంచి రావణునిఁడాసిన తమ్ముఁడు కుంభకర్ణక
ర్ఘురుఁడురు రక్తవారికణ రూషిత గాత్రము తోడ టంకజ
ర్ఘరిత విశాలధాతుయుత శైలము చాడ్పున జేసె రాఘవున్ 68

శా. నిద్రాభంగమ కాలమందొసఁగె నీ నిద్రార్థికిన్ భ్రాత మి
త్ర ద్రోహంబున కోడఁడయ్యెఁడనుచున్ రామాస్త్రముల్దాన వి
ద్యాధ్యక్షంబులు కుంభకర్ణునకు నిర్యస్త్రంబులై యిచ్చె న
చ్ఛిద్రంబై తగు దీర్ఘనిద్ర నమరశ్రేష్ఠుల్ ప్రియంబందగన్ 69

క. కపివాహిని లో నితరా
స్రప తతియు స్గూలె యుద్ధరం గోద్ధిత సాం
ద్ర పరాగ మాత్మ శోణిత
విపుల తరంగిణిని వ్రాలు విధమునఁబెలుచన్ 70

క. రావణరహితంబై నా
గావర భూభువన మింకాకుత్థ్సవరా
భావం బేమియు వెలయుం
గావలెనని వెడలె బంక్తికంధరుఁడనికిన్ 71

## రామరావణ యుద్ధము

చ. అరదముమీద రావణుఁడు నంఘ్రిచరుండయి రామచంద్రుఁడున్
దురమున కూలుకొంటఁగని తోయద వాహుఁడు బంచె తేరు దా
శరధికి గద్రువర్ణ హయసార విరాజితమైనదాని నం
బరచరులాత్మలో నల మాతలి చేత నతి ప్రియంబునన్ 72

క. సురసరి దూర్మి సమాగమ
మరుదంశు కరంబు హేతు మఘువరదంబున్
స్థిరజయము నెక్కెరాముఁడు
హరిసారథి బాహుదండ మవలంబము గాన్ 73

చ. బలరిపుఁడంపెనీ కని నృపాలతనూభవ దీనినంచు మా
తలి యొక కత్తళంబు వసుధాసతి యల్లునకిచ్చె దైత్య వ
ర్యుల నిశితాశుగ వ్రజము లుత్పల పత్రము లట్లదీనిపై
బొలసి నపుంస కత్వమున బ్రుంగు నటంచు నెఱుంగ జెప్పుచున్ 74

తే. తడవులకునైన యన్యోన్య దర్శనము న
బ్రాప్త విక్రమ సమయమై వరగు చున్న
రామ రావణ భయద సంగ్రామ మపుడు
సఫల వృత్తి వహించిన చందమొందె 75

చ. శిరములు నూరు దండములు ఁజేతు లనేకము లున్కిఁజేసి యా
సుర పరివార శూన్యుఁడగు చున్నను పట్టియు రావణుండు బం
ధురతర విక్రమ ప్రథన దుర్ఘనులైన ఫలాదు లెందరే
నిరుదెసఁగొల్వఁబేరిమి వహించిన కైవడి నుండె నయ్యెడన్ 76

చ. బలరిపు దిజ్నివహా పాలక జేతయు మస్తకార్చితా
చల తనయా విభుండు భుజసార వికంపిత రౌప్యభూధరుం
డలఘుఁడు నైన శాత్రవుని నర్కకులాగ్రణి జూచి నెమ్మదిం
తలచెనితండు యోగ్యుఁడు నితాంత బహూకృతి కంచు
మెచ్చుచున్ 77

చ. చలమున నొందుచుం జనకజా జలజాతముఖీ సమాగ మో
జ్జ్వల శకునంబుఁదెల్పు ఖరశాసకు దక్షిణ బాహుసీమ గ
ట్టలుక దశాననుండు నిశితాశుగ మొక్కటగాడనేసె వే
6Bల్పులును వనేచరవ్రజముల్దన విక్రమ మెన్నుచుండగన్ 78

క. రామక్షిప్తాశుగ మతి
భీమము రావణుని ఱొమ్ముభేదించి ధరా
ధామము సొచ్చెన్ భుజగ
స్వాములకుం బ్రియము చెప్ప చనినట్లు వెసన్ 79

ఉ. పల్కుల చేత పల్కులును బాణములం బ్రతివీర బాణముల్
పొలియజయేచ్ఛచే గదిసి పోరెడువారి యమోఘ విక్రమం
బులు కడువృద్ధిఁబొందె బుధపుంగవు లొనన శాస్త్ర వాద
ముల్సలిపెడు వాది యుగ్మము విశాల మహోర్చటి యట్టులత్తతిన్ 80

మ. సమబుద్ధిన్జయలక్ష్మి యిద్దఱి యెడన్ సాధారణత్వంబు వి
క్రమ పర్యాయముచే వహించి రణదీక్షాయుక్త మత్తేభ యు
గ్మము మధ్యంబున నెంతయుంన్పొలుచు దీర్ఘప్రస్తరాపాది తో
త్తమ భిత్త్యాకృతి వేది చందమున సందర్భంబు దీపింపఁగన్ 81

చ. ఇరువురు నొండొకళ్ల పయి నేయు శరంబుల చందము బర
స్పర విశిఖంబులందునుము పాటవమున్నని దేవదానవుల్
గురియు ప్రసూనవర్షములఁ గ్రూరకదంబకజాలముంచెనం
బరమున మీర లేమిటికి మామక పాతమె చాలు నన్గతిన్ 82

మ. జయలబ్ధంబు శతఘ్నినామము నయశ్శంకూర్జితో గ్రాయుధం
బుయమ ప్రోజ్జ్వల కూటశాల్మలి వలెంబొల్పొంది యున్నట్టి ద
వ్యయ సత్యంబునఁబూని రావణుఁడు రామాంగంబు వీక్షించి రో
షయుతుండై వెసనేసె దేవతలు త్రాసాక్రాంతులై రందరున్ 83

క. అరదముఁ జారక మున్నె
నరకెన్ దుండములుఁ గాఁగ నరపతి సుతుఁడా
సుర తృష్ణతోడ దానిన్
ఖరనారాచములు చేత కదళింబోలెన్ 84

## రావణసంహారము

ఉ. ఏక ధనుర్ధరుండు దనుజేశ వదార్థమమోఘముం బ్రియా
శోక మహోగ్ర శల్యహృతి చంచుఘనౌషధము న్వరించి నా
మాకర దివ్య పత్రిని శరాసనసీమ ఘటించె రాముఁడ
స్తోక పరాక్రముండతిరథుండు సురారులు విచ్చలింపఁగన్ 85

క. ఆపైతామహ బాణము
రూపమునన్ శోఘంబోలి రుచిమచ్ఛత వ
క్త్రాపూర్ణ ఫణవ్రజమై
దీపించుచుఁ గాననయ్యోది విషత్పదవిన్ 86

తే. మంత్రపాఠ సమేత రామప్రయుక్త
కమలజాస్త్రంబు ధరజేర్చె క్షణములోన
వ్రణ జనిత వేదనాజ్ఞాన రావణాఖ్య
దనుజకుల సార్వభౌముని తలలు పదియు 87

క. అసన్న పాత దశవద
నాసుర కాయమున నుండి యవనింబడు మూ
ర్థాసంగ మొప్పెఁగల్లో
లాసాదిత బాలభాస్కరాంగముల బలెన్ 88

మ. పునరుత్పత్తి నిబద్ధసంశయము నన్నూపాతి పౌలస్త్యమ
స్తనికాయంబులు చూచి యున్నివిజ బృందస్వాంతముల్ నమ్మవ
య్యెనిశాటాధిపు కంఠము ల్మనుపు రామేషు ప్రకృత్తంబులై
జననం బందుచునున్కిఁగన్న కతనన్ శంకాకలంకంబులై 89

చ. శతమఖ ముఖ్య దిక్పతిగజవ్రజచారుకపోలకుడ్య సం
గతి వెసనుజ్జగించి మదగౌరవ పక్షములైన భృంగముల్
జతనరుదేరఁగా దివిజసంఘకరోజ్ఝిత పుష్పవర్ష మం
చిత మణిబంధ దాశరథి శీర్షము నన్పడి మేదురంబుగన్ 90

మ. దివిషత్కార్యముఁదీర్చి హస్తముల నుద్దీపించు విల్లెక్కుడిం
చి విభీతిన్నిల్చి రామునానతిని వజ్రక్షత్తఁగొంపోయె దా
దివికిన్ రావణ నామవర్ణయుత పత్రివ్రాత సంస్యూత కే
తువునశ్వాయుత యుక్తమున్ రథము నౌత్సుక్యంబు సంధిల్లగన్ 91

వ. తదనంతరంబున.

## శ్రీరామ జయము

సీ. సత్యవాక్యప్రతిష్ఠాశ్రద్ధఁబౌలస్త్య
సామ్రాజ్యమున్వి భీషణుని జేర్చి
పావక పరిశుద్ధభార్యా పరిగ్రహ
బంధురానందంబుఁ బరిఢవిల్ల
లక్ష్మణ సుగ్రీవ లంకాధి పానుజు
ల్వినయ భారము పూని వెంటనడువ
జయపరిలబ్ధ పుష్పకనామ దివ్యవి
మానరత్నము నధిష్ఠానమమర

తే. శాఖి చరవాహినియు రాక్షసధ్వజినియు
సంభ్రమోపేత గతుల నుత్సాహ మెసఁగ

గదలె సాకేత నగర మార్గంబు పట్టి
రామభద్రుండు విజయాభి రాముఁడగచు 92

## పుష్పకవిమానమున సీతారాముల ప్రయాణము

శా. రామాఖ్యన్ విలసిల్లు విష్ణుఁడు గుణగ్రాహి వ్రజాఢ్యుండు తా
రామార్గంబు ప్రశస్త శబ్దగుణమున్ రాజద్విమాన స్ఫుర
త్సామర్థ్యంబున మెట్టి పుష్కరనిధిన్ దర్శించి పల్కెన్ మహీ
రామాపుత్రిక కేకతంబున స్మితభ్రాజిష్ణు వక్త్రాబ్జుఁడై 93

ఉ. ద్వీపవతీ కళత్రుపృథివీ సుత మత్కృత సేతుబంధ సం
దీపితు ఫేనిలున్మలయ దీప్తతటస్థలుఁజూడు మీవు ఛా
యాపథ శోభ చే దశరథచ్ఛమూప్రస్ఫుట తారకాచయ
వ్యాపన రమ్యమున్నయిన యంబరముంబలెఁదేజరిల్లెడున్ 94

మ. శతమన్యుండు మఘాశ్వమున్గపిల పార్శ్వక్షోణి బాతాళ మ
ధ్యతల స్థంబుగఁజేయఁదండ్రి పనుపన్ హర్షించి మత్పూర్వులు
ద్ధతులై తత్తురగంబు నారయు మతిన్ ధాత్రిస్థలంబెల్ల ఘా
తితముంజేసి పయోధిఁబెంచిరి సుమీ దీర్ఘంబుఁగా యుగ్మలీ 95

సీ. ఇన మరీచులుఁదాల్చునిమ్మహోదధివల్ల
నమ్మయ గర్భంబు నభినుతముగ
బహుదివ్యరత్నము ల్పరికింపఁగానీ స
రిత్పతి యందభివృద్ధి గాంచు
తన నీరు యోప్రోద్దు దగ్ధంబు గావించు
నౌర్వాగ్ని నితఁడు వర్ధనకమనుచు

నఖిలవిష్ట పచయాహ్లాదక చంద్రరూ
ప జ్యోతి యీాయన వలన గలిగె

తే. మఱియు నాయా యవస్థలు వరుస దాల్చి
మహిమ చే దిగ్దశ వ్యాప్తమానుఁడగుచు
విష్ణుకైవడి వెలయు నీ విషధి చంద్ద
మిట్టి దింతని పల్కరా దెవ్వరికిని 96

చ. సకల జగద్గణంబునుప సంహృతిఁజేసియుగాంతవేళ ను
త్సుకుఁడయి యోగనిద్ర మధుసూదనుఁడీ జలరాశియందునా
భికమల జాతధాతఁదనుఁబెక్కువిధంబులఁబ్రస్తుతింపఁగా
తెకతెకలేక గాంచు యువతీ యాడదరంబె వార్నిధిన్ 97

ఉ. తెక్కల చక్కగా నఱుకు వృత్రవిరోధ పరాక్రమంబు చే
నుక్కరి వేనవేలు తన యొద్దకువచ్చిన పర్వతంబులన్
దిక్కయి ప్రోచు నీ కడలిద్వేషణ పీడిత భూతలేంద్రులన్
మక్కువ నాదరించు నిజమండల మధ్య మహీశు కైవడిన్ 98

ఉ. ఆది వరాహరూపమున నచ్యుతుఁడు ద్వహనంబు ప్రీతితో
మేదిని కిచ్చునప్పుడు సమిద్ధములై యెగఁబొంగి వీత మ
ర్యాదఁజెలంగు నియ్యుదధి యంబువులించుక సేపుఁదాల్చునా
చ్ఛాదన వృత్తి మోమున కెసంగు ముసుంగును బోలెనంగనా 99

మ. ఇతరాలభ్య కళత్ర వృత్తి యుతుఁడై యింపొంది నీ వార్ధి యా
త్మతరంగా ధర దానదక్షుఁడగుచున్ మంజు స్వవక్త్రార్పణా

ప్రతిమాన ప్రకృతిప్రగల్భమగు సర్వప్రహ్లాదినీ సంఘమున్
సతతాస్వాదన నొందఁజేయు మఱి, యాస్వాదించు దానిన్ రహిన్ 100

చ. తెరచిన నోళ్లుఁగల్గుట నదీముఖ సత్త్వసమేత తోయమున్
వెరవున మ్రింగి రంధ్రకమనీయ శరంబుల చేత మీ దికిన్
సరస జలప్రవాహములఁజల్లెడిఁజూచితెవే లతాంగి సా
గర జఠరాంతరస్థర తిమికాండ మఖాండ వినోదవైఖరిన్ 101

చ. ఎగురు మొసళ్లపిండున ననేకప సంఘముచేత భిన్నరూ
పగతి వహించుచు న్ద్వివిధ భావముఁజెందిన వారిరాశి ఫే
నగణముఁజూడుమో, సలక్షణ శ్రుతి చామరలీలఁదాల్చి గం
ధ్ధ గతముగాన నీ నురుగు నాగ కదంబక నక్రకోటికిన్ 102

చ. చెలియలి కట్టకు న్నలయ శీతల వాయువుఁగ్రోలు వేడ్కతో
జలజ హితాంశు సంగ విలసద్రుచి మంజు ఫణాగ్రరత్నమున్
వెలయఁగ వజ్రఘోష సమవీచి నినాదము లాలకింపుచున్
బొలతుక వచ్చుచున్న యహిపుంగవులన్గను గొంటె నెమ్మితోన్ 103

ఉ. నీ యధరంబు తోడఁబగనింపెడు విద్రుమకోటి మోటిక
ల్రాయి డి నొద్దప్రాలుచుఁదొలంగని శంఖకలాపముల్మి జా
త్యాయత వీచిహస్తముల నావలికింబడద్రోయు వాహినీ
నాయకుఁజూచినావె, యుడునాథ మనోహర వక్త్రి యిచ్చటన్ 104

చ. సలిలముఁద్రావ వచ్చి రభసంబున ద్రిప్పెడు సుళ్లచేతఁ గా
ల్నిలువక దిర్దిరందిరుగు నీరదపంక్తులు నొప్పువారధిన్

జలరుహనేత్రి చూచితివె శైలవరేణ్యము చేత క్రమ్మఱన్
గలచి మథింపఁగాబడెడు కైవడి నున్నది నేత్రపర్వమై 105

శా. సారాయోమయ చక్రసామ్య లలితక్షారంబుధిస్ఫార వి
స్తారోత్తాల తమాల తాళ విటపిశ్యామ ప్రతీరంబు శోభా
భారమ్యంబదె నేత్రపర్వమగుచున్ భాసిల్లి దూరంబునన్
ధారాబద్ధ కళంక రేఖవలె గాంతా యొప్పెడింజూచితే 106

చ. తరుణి త్వదీయ బింబఫలతామ్రతరాధర బద్ధతృష్ణున
న్నరసి విభూషణావసరహాని యొసంగుటచేనశక్తుఁగా
నెఱిఁగినవాడ పోలె వెలయించె భవన్ముఖపంకజంబు నం
దురుతట మారుతంబు వికచోజ్జ్వల కేతక రేణుజాలమున్ 107

చ. పొలతి విమానవేగమునఁబొందితి మించుక సేపు లోననే
జలనిధి కూలమున్ సరససాంద్ర ఫలానత పూగమార్గమున్
సలలిత సైకతస్థల విసర్పి మహత్తర భిన్నశుక్తి ని
ర్గళిత సమగ్రమౌక్తిక నికాయములల్లవె కాననయ్యెడున్ 108

తే. అచటి కచటికి దూరమౌ నబ్ధివలన
సాటవి భూమివెడలెడు చందమొందె
వెన్కదిక్కున నో తామ్ర విద్రుమోష్ఠి
యెంత పర్యంత మునుఁజూడు మయన మీవు 109

ఉ. మానిని ఁజూడు పుష్పక విమానము నాయభిలాష చొప్పునన్
దానుఁజరింపుచున్నది ఘనంబుల త్రోవను కొంతసేపు వై

మానిక వర్త మూది యొకమారు విహంగమయూథ పద్ధతిన్
మానుగ నించుకంతవడి మైకొనియేగెడి నిర్విధేయమై 110

చ. క్రతు ఖగధీశ శుభ్రకరిగండ యుగాంచిత దానగంధి య
చ్యుత పదవాహినీ విచలదూర్మి సమాగమశీతలంబు దై
వత పథమారుతంబిది భవన్ముఖ ఘర్మలవంబులన్
దృఢన్వితమయిత్రావెడిన్ ద్యుమణి నింగిసగంబున నుండ
యుగ్మలీ 111

ఉ. పోరటఁగంట్ల రంధ్రములఁ జొన్పి కుతూహలివైన నీవు నీ
రేరుహ రమ్యపాణి వచరించి యురమ్మద చక్రసంగ్రహా
స్మేర విలాసము ల్మెరప మేఘుఁడు రెండవ భూషణంబు శృం
గార యుతంబు నీ కొసఁగు కైవడి నొప్పెడిఁగంటివే చెలీ 112

ఉ. మానవతీ కనుంగొనుము మౌనుల విఘ్నదమయ్యె నీ
జనస్థాన మటంచు మున్ను విడదన్నిన యాశ్రమ మండలంబుల
న్మానికె సాకుటిండ్లుఁదమపూర్వ నివాసములన్ రచించి ని
ష్ఠా నిరవద్యులై ప్రమదసంపద నుండిరి తొంటి కైవడిన్ 113

చ. నిను వని గోయుచుం గమలనేత్ర భవచ్చరణాంబుజంబు బా
సిన పలవంతచేత బలె స్వీకృత మౌనముఁగల్గు సొక్క శో
భన మణి నూపురంబిచట పండుపు కన్నుల కబ్బచూచి త
న్నన పటు టీప్తి పర్వి వసుధాతల మెల్ల వెలుంగ నుండఁగన్
114

శా. ఏ సూర్పంబున రావణుండు నిను నోయిందీవరాక్షి యువి
ద్యా సూత్రాత్ముఁడు సంగ్రహించి చనిరొ యెంద ద్వృత్త మీతీవియ

ల్గాముచ్చారణ సేయలేక యుదయార్ద్రస్వాంతులైనాకు శా
ఖాముఖ్యానత పల్లవంబుల నెఱుంగం జేసె నెయ్యంబుతోన్ 115

క. ఘాసాంకుర చర్వణముం
బాసి కురంగీ గణంబు నాకున్ దెలుపన్
జూసుం దక్షిణ దిక్పథ
మో సీతా నిన్ను వెదకు చుండెడు వేళన్ 116

చ. అదె కనుగొంటివే తరుణి యగ్రమునన్ గనుపట్టుమాల్యవ
త్త్రిదశ పథ స్పృగుచ్ఛిఖరదేశము నే గిరిశృంగమందు వా
రిదములు సాంద్రనూత్న జలవృష్టియు నేను భవద్వియోగ సం
పదుదయ నేత్రవారియు సమంబుగ రాల్తుము మాటిమాటికిన్ 117

ఉ. ఏ గిరి శృంగసీమ నటియించ కలాపుల కేకలున్ బయో
దాగత వారిసిక్త వివరాంతర పల్వల గంధమున్ కదం
బాగమ సామి నిర్గత మహత్తర కేసరముల్ జెలంగు త్వ
ద్యోగము లేని నాకుఁగడు నొప్పనివై గజరాజగామినీ 118

తే. ఉవిద పూర్వానుభూతనకంపోత్తరత్వ
దుజ్జ్వలాలింగనముఁదల్పుచుండి యే త
దుగు గుహావ్యాప్తఘున ఘోషమొక విధమున
గడిపినాడ జుమీ యేను కాఱు తఱిని 119

చ. వికసిత కందళి ప్రసవ విభ్రమ సంపదచేత వృష్టి సి
క్త కుతల బాష్పయోగ దృఢకారణ సంగతి వల్నసీవ్వకృతా

నుకరణమైన తావక మనోహర రూప విపాహ ధూమ ర
క్తకమల లోచన ద్వయము కాంతి ననున్వెత బెట్టునిచ్చలున్ 120

చ. నికటతటాభ్ర పుష్పరమణీయ తరుప్రకరోప గూఢమున్
వికచ చల త్పయోజ కమనీయ విలాసము దర్శనీయ మో
చకితమృగాక్షి పంపయను సన్నుతిఁగన్న కొలంకు నీరు దూ
ర కలిత మయ్యు దప్పిని నిరస్తము సేసెడిఁగన్నుఁదోయికిన్ 121

మ. అవియోగామిత చక్రవాక ఖగ భార్యాభర్తృ యూధంబు లు
ద్భవ సౌహార్ద్ర మిథ ప్రదత్తకుము దోత్యత్కేసరంబుల్ధ
భవ యీ పుణ్యసరోవరంబున కడుంభాసిల్లె డిస్ వీనినో
యువిదా చూపెద యేను నీకు ప్రమదంబుపొంగగాజూడుమీ
122

చ. స్తన సమ మంజుల స్తబక జాలవినమ్ర తటస్థమంజులా
నిను కలతంగనుంగొని విభీతమృగేక్షణ నీవు వచ్చినా
వని వెసఁగౌగిలించుకొను నప్పుడు లక్ష్మణుఁడుప్రపూర్ణలో
చనుడయి నన్ను మాన్పె రసాసుతఁగాదని తెల్పి యిచ్చటన్ 123

చ. మలయజగంధి పుష్పక విమానము సందుల వ్రేలుపైడి ఘం
టల కలనాదముల్ శ్రుతిపుటంబులు సోకి వియత్పథావలం
బులయి గౌతమీ తటిని పొంత జరించుచు నుండు బెగ్గురు
ల్వాలఁగొని నిన్నెదుర్కొనఁగ వచ్చిన కైవడి నొప్పు జూచితే 124

ఉ. పేలవ మధ్య వయ్యుకడు పెద్దపనంటుల నీవు నీరముల్
చాలగ బోసి పెంచిన రసాలములన్ జెలువొంది యున్మఖీ

బాల కురంగిరైయె తనరు పంచవటింగనుఁగొంటె నాకును
ద్వేల మనః ప్రమోద మొదవించెఁజెలీ చిరదర్శనంబునన్ 125

చ. ఉవిద మృగవ్యనుండి యనుమోదముగా ఁజనుదెంచి గౌతమీ
స్థవిర తరంగ వాయువు గతశ్రమముఁజేసిన మేనురమ్య రూప
ప విదుల మందిరస్థలి నుపాంశువునన్ భవదీయమైన యూ
రువు తలయంపి చేసుక పరుండుట యాదికి వచ్చునెప్పుడున్
126

ఉ. ఏమునిరాజు కన్బొమలొకించుక ముళ్లిడినంత మాత్ర సు
త్రాముని రాజ్య మేలుటఁదొఱంగి చెడెన్ మహిషుండు వాహినీ
స్తోమము లే మహాత్ముఁడు దితుండగుడున్ విమలోదకంబు లౌ
నాముని యాశ్రమంబిది సితాంబుజ పత్ర విశాలలోచనా 127

ఉ. ఆ గురు కీర్తి వహ్నిగృహమందుదయించిన హవ్యగంధ సం
యోగ ధనంజయత్రయ మహోజ్జ్వల ధూమమువ్యోమ యాన దే
శాగమమైన మూర్కొని మదాత్మరజోగుణమున్ సృజించి శో
భాగణనీయమై యొసఁగెఁబ్రాప్త సుధీనుత సాత్త్వికంబునన్ 128

మ. ఇది పంచాప్సర మన్కొలంకు విదితంబెల్లప్పుడున్నాంద క
ర్ణి దమీస్వామికి దీర్ఘికా విధమునం గ్రీడార్హ మీక్షించి తే
ముదితా ప్రాంత వనావళీ పిహితమై పొల్పొంది కన్పట్టెఁదో
యద మధ్యస్థల చంద్రమండలము చాయన్గేయమై యొప్పుచున్
129

సీ. కమలాక్షి యా మాందకర్ణి యాకలిఁదొల్లి
గరిక చే బాపుచు కడిది తపము

సేయుచు వనమృగ శ్రేణితోఁదిరుగంగ
నందు నభీతుఁడై యమరభర్త
పంచాప్సరోవయః పటుకూట యంత్ర బ
ద్ధునిఁజేయ నీ కొలంకు ననతండు
శంబరాంతర్నిత సౌధంబులో నెగుర
చ్చరలనుఁదానును నధివసించె

తే. దత్త్రివిష్టప వేశ్యామృదంగగాన
నినదమద్వ్యోమ దేశంబు నిండబర్వి
బుష్పక శిరోగృహంబులఁబొడమె వింటి
శ్రవణకటు ఘర్ఘర ప్రతిశబ్దమగుచు 130

ఉ. పేరు సుతీక్ష్ణశబ్దమున పేర్చినదైనను సౌమ్యవర్తనుం
డైరహి కెక్కి యాయన మహాతప ముజ్జ్వల నిష్ఠనీ సర
స్థిరము నందుఁజేసె నలుదిక్కుల నింధన దావవహ్నులున్
సారస పత్రుఁడై దవకృశాను గతిం దలమీద నుండఁగన్ 131

సీ. అమరేశుఁడీ సుతీక్ష్ణమునింద్రు ఘోర త
పంబున కెంతయు భయముఁజెంది
వ్రతభంగ మొనరింపుఁడతివలార యటంచు
నచ్చరపూబోండ్ల ననుచుటయును
జారు మందస్మిత చంద్రికాన్వితముగా
సుందరతరమైన చూడ్కినినిచి
బులుపుతో నొకనెపంబునఁగూర్చి మేఖలా
స్ఫురణమున్ పలుమారుఁజూపి చూపి

తే. మఱియు, శృంగారచేష్టలు నెరపి నెరపి
యా సుతీక్ష్ణ మహాముని యెదకు మదన
వికృతి యొదవింప నేరరైరి
సిగ్గువడి పోయిరందఱు చిగురబోణీ 132

చ. పులకిత శంకతో దివిజ పుంగవుఁడంపిన వచ్చియచ్చర
ల్విలసిత మందహాసయుత వీక్షణముల్ నిగుడించియున్ నెపం
బులు వెలయించి మేఖలల పొంకముఁజూపియు పెక్కుచేష్టల
న్నెలగియు నోపరైరి నియమి ప్రభు నిష్ఠ వదల్ప నంగనా 133

చ. తెలివ సుతీక్ష్ణమౌని యతిదీర్ఘ భుజం బెగయించి యక్షసూ
త్రరచిత కంకణ క్రియకథ వ్రజ ఖండన నైపుణ్యంబు శం
బరమును తేటమానిపెడు పాటవముం గల దక్షిణంపుఁగేల్
కరమనుకూల సత్కృతి బలంబుగ నాకొఱకెత్తెఁజూచితే 134

ఉ. బాలకి మౌనగాన ప్రతిభాషలు పల్కక తా గ్రహించె ను
త్తాల మదీయ వందన కదంబము నించుక యుత్తమాంగమున్
దాలిమితోఁగదల్చి దిననాయక బింబము మీద గ్రమ్మఱన్
వ్రాలి చేవ్యోమయానముఁదొఱంగిన నెప్పటియట్ల చూడ్కులన్
135

చ. రమణి పవిత్రరూపము శరణ్యమునౌ శరభంగ నామ సం
యమివరు నాశ్రమంబిది మహాత్ముకుఁడాహిత వీతి హోత్రుఁడౌ
దమితడ వగ్ని కాష్ఠముల దర్పితుఁజేసి యొసంగె మంత్రపూ
తముఁనదేహ మూ శిఖికిఁదద్వ్రత నిష్ఠవచింప శక్యమే 136

చ. అతిథి విధేయుఁడై మనిన యాశరభంగుని యర్ఘ్యపూజ సం
తతమును నిప్పుడున్నడచు తత్సుత తుల్యతదీయ పాదప
వ్రతతుల లంత యొన్నరసి ‹బాదుల నీడల నిల్పి రుచ్యముల్
హితములు నైన పండుల సుతృప్తులఁజేసి సుఖంబుఁజెప్పఁగన్ 137

శా. శృంగాగ్రంబు దవ ప్రపంకయుత ముత్సేధ ప్రవాహావళీ
తుంగధ్వాన దరీ ముఖంబు పోలు పొందున్ జిత్రకూటంబు త
న్వంగీ కంటివే దృష్ట దీప్తవృషభ వ్యాపారముం జూపి నా
కుంగావించె నపూర్వ లబ్ధదృఢ చక్షుఃప్రీతి యిప్పట్టునన్ 138

ఉ. ఓ కలకంఠి యీనగము నొద్దఁజెలంగెడిఁజూచినావె మం
దాకిని నానెసంగు నది ధారుణికిన్ రమణీయ కంఠహా
రాకృతి నచ్ఛనిశ్చల ఝురాంఛిత మై యసమీప దేశపున్
రాకడ నంతర శ్లథ తరంగములన్ గనుపట్టుతన్వి యై 139

చ. అచలము దగ్గఱన్ జననమైన తమాలముఁగానవచ్చె నీ
రుచిరతర ప్రవాళమునురు స్ఫుట సౌరభమున్ గ్రహించెనా
నచలిత సౌహృదంబున యవాంకుర పాండు కపోల శోభిగాఁ
నచట రచించితిన్ శ్రుతికి నాభరణంబని నీకు జానకీ 140

తే నిగ్రహా త్రాస రహిత వినీత సత్వ
మప్రసవిత్త్రసగ లభరితాగమంబు
ప్రకటితా ప్రతిమాన తపః ప్రభావ
మబల చూచితె యత్రి సంయమి వనంబు 141

చ. సతి! యిచటన్ దపోధనులు స్నాన నిమిత్తము సప్తమౌని హ
స్తతల నికృత్త కాంచన బసప్రసవంబగు దేవవాహినిన్
స్తుతహరమౌళి మాల్య ననసూయ మహాపతిభక్తిశీల యా
ధృతిఁబ్రవహింపఁజేసె నట తెల్పిరి నాకు మునీంద్రులీ కథల్ 142

చ. తరుతలవేది మధ్యముల తాపసముఖ్యులు వీరనామ సుం
దర నియమాసనస్థులయి ధ్యానము సేయుచు నుండఁబాదపో
త్కరములు వాతకంపన వికారము లేమి నచంచలంబులై
స్ఫురిత సమాధిఁగైకొనిన పోలికె నున్నది కంటె మైథిలీ! 143

క. మునునీచేఁబ్రార్థన
గైకొనునేవట మావటంబ కుంత శ్యామం
బను పమ ఫలసహితంబై
కనుపట్టె సరత్నమారకత రాశి గతిన్ 144

సీ. ఒకచోట నింద్రనీలోరు కాంత్త్యను విద్ధ
మౌక్తిక హారంబు మాడ్కిందనరి
ఒకచక్కి నీలోత్పలోపేత సితపంక
జాతాచ్ఛమాలిక భాతిఁబొలిచి
యొకక్రేవఁగల హంస యుక్త మానస సరః
శుభ్రమరాళ విస్ఫురణఁజూపి
యొకవంక నుర్వీధృతోజ్జ్వలా గురుపత్ర
యుత పటీ రాలేప ఫణితి నెసఁగి

తే. యొక్కయెడ నంధకార సంయోగదృశ్య
కౌముదీలక్షణాకార గరిమ పూని

యొక్క కడ రొకనికటవిద్యోత మాన
గగన శరదభ్రవిభ్రమ గతి వహించె 145

చ. మఱియును కాలసర్పకృత మండన భస్మవిపాండు రాగ శం
కరుని విధంబు (గైకొనిన గంగను యామున భంగసంగ నం
బర చర వంద్య (గల్మష విపాటన హేతు తరంగ(జూచి తే
తరుణి వెడల్పులైన కనుదమ్ములు విచ్చి(ప్రియంబు పిచ్చిలన్
146

క. ఈ నదులు రెండు(గలసిన
చోనెవ్వ(డు మునుగు నత(డు శుద్ధాత్ముండై
జ్ఞానము లేకనె ముక్తి
స్థానంబున(జేరు నబల సత్యము సుమ్మీ! 147

చ. ఇది చెలి! శృంగిబేర పురమిచ్చట మౌళి మణిన్ సడల్చి నే
బదిలముగా జడల్ శిరముపై(దలకొల్ప సుమంతు(డెంతయున్
మదినడలూది కేకయ కుమారి ఫలించె భవన్మనోరథం
బదవద లేక యంచు దిటమౌ పరిదేవన మాచరింప(డే! 148

చ. నిరుపమ రూపయక్ష తరుణీకుచ రూషిత శాతకుంభ పం
కరుహ పరాగ సౌరభము గల్గిన మానస నామ భాక్స రో
వర మునిదాన మీ తటిని వచ్చుటకు న్మహదాఖ్య తత్త్వ వి
స్తరమునకున్ ప్రధానము విధంబున నంచు వచించు వేదముల్
149

ఉ. తీర నిఘాత యూపయయిదీంద్రిలు నీ సరయూతరంగిణీ
వారిమ తల్లి దాల్చెమనువంశ మహీపతు లశ్వమేధ వి

స్తార మొనర్చుచో నవ బృధప్రకరంబుల చేత నయోధ్యతో
గూగిచి పూతవృత్తి సమకొల్పిన తోయములన్ తలోదరీ! 150

ఉ. ఈ నది నాత్మలోఁదలఁతు నెప్పుడు సైకత సక్తవిష్టరా
సీనులకు బయఃపృషిత జీవుల కుత్తర కోసలా వనీ
స్థాన జనవ్రజంబులకు సర్వచతుర్విధ వర్ణజన్మముల్
పూనిన వారి కందఱకు పొత్తుల తల్లి యటంచు జానకీ! 151

చ. తన కతి పూజ్యుఁడౌ దశరథక్షితిపాలుని బాసి కుందు మ
జ్జననియ పోలె దూరమగు చక్కికి నేగి పునస్సమాగతిన్
గనిన నసుందరంగ కరకంజముల న్వెసఁగౌగిలించు లా
గున ఁగనుపట్టె నీ తటని కోమలి తా తటనీత భంగ యై 152

ఉ. దూరమునం గనంబడియె ధూళి యహర్ముఖ జన్మసాంధ్య వ
ర్ణారుణ మై ధరిత్రి నుదయంబు వహించి మరుత్కుమారు చే
చేరువ కేను వచ్చుట విశిష్టముగా భరతుండెఱింగి దు
ర్వార చమూసమేతు డయి వచ్చెగృశోదరి నన్నెదుర్కొనన్ 153

చ. గురు వచన ప్రతిష్ఠ సమకూర్చి రణంబున దోర్బలంబు చే
వరుస ఖరాదులందునిమి వచ్చిన నాకు సుమిత్ర పట్టియా
దరము నగాచినిన్నతిహితంబన నర్పణ జేసి నట్టు లీ
భరతుఁడు సజ్జనుండొసఁగు పావనమైన సిరిన్ విదేహజా! 154

## భరతునితో సమాగమము

చ. గురునిఁబురస్కరించుకొని కూడిన మూకలు వెన్కమర్ల రా
బరిచర మంత్రి వృద్ధగణ బంధుల తోడుతఁబాదచారి యై
కరమున నర్ఘ్యభాజనముఁగైకొని వల్కలము ల్ధరించి యా
భరతుఁడు వచ్చెఁజూచితివె పంకజలోచన నన్నెదుర్కొనన్ 155

చ. జనక విసృష్టమంక పరి సక్తమునైన సిరిన్ ప్రపూర్ణ యౌ
వన మునఁబోల్చి యున్విడిచె వాంఛఁదొఅంగి మదీయ భక్తినీ
యనుపముఁడా సిధార మనునట్టి వ్రతంబు వహించియున్న స
జ్జనుని విధంబునన్ వికచసారస లోచన యన్నిరేడులున్ 156

వ. అని

మ. సతితో రాఘవుఁడిట్లు పల్కుతఱి దత్స్వాతం బధిష్ఠాన దే
వతఁదెల్పన్ దివి నుండి పుష్పకము తేవన్ ధాత్రికిన్ వచ్చె సం
తత సౌహార్ద్రము తోడుతన్ భరతు వెంటన్వచ్చి యున్నట్టి పౌ
రత తుల్విస్మిత చిత్తులై కనుగొనన్ రాజ్యప్రభావంబునన్ 157

ఉ. అంత బురస్సరుండగు దశాసను తమ్ముఁడు త్రోవఁజూపఁగా
చెంతఁజెలంగు సూర్యసుతు చెయ్యవలంబముఁగాఁగ జానకీ
కాంతుఁడు మంజులస్ఫటిక కల్పిత మార్గమున వ్విమానమున్
భ్రాంత వసుంధరన్ దిగియె బ్రాజ్య విలాస విరాజమానుఁడై 158

చ. కులగురుఁడౌ వశిష్ఠు నడుగు ల్వినయనంబునఁబట్టి ని
శ్చలు భరతున్ సహోదరుని జారుత రార్ఘ్యపరిగ్రహంబు చే

నలరిచిఁగౌగిలించు కొనిత్యక్త మహీ వహనాభిషేకమై
వెలసిన మూర్ధమ(స్రముల వేమరు నాన్చె సచుంబనంబుగన్ 159

ఉ. ఆనన లోమము ల్వెరియు, యంగ వికారము గూర్పనూడలన్
బూనిన ప్లక్షవృక్షములఁబోలిన పట్టణ వృద్ధులన్ పదా
బ్జానతులైన వారిఁగరుణార్ద్ర విలోకము చేత క్షేమవా
ర్తానిరవద్య యాచనల దద్దయుఁబ్రీతులఁజేసె నాదృతిన్ 160

శా. ఆపద్బాంధవుఁడీ విభీషణుఁడు నాకర్కాత్మజుండీతఁడు
ద్దీపించున్మొననంచు రాముఁడు వెసందెల్పన్ గడంకన్ సుమి
త్రాపత్యాగ్రజు మించి పోయి భరతుండా యిద్దఱన్ సౌహృద
వ్యాపారంబునఁజేసెఁబ్రీతులుగ గాఢాశ్లేష పూర్వంబుగన్ 161

ఉ. అంతట లక్ష్మణుం గదిసి యాయ నమ్రశిరస్కుఁడన్ను సు
స్వాంతుని లేవబట్టి బలశాసన జిచ్చర సంభవ ప్రణాక్రాంతు భు
జాంత రమ్మునతి కర్కశమున్ గదియింపుఁదాని చే
జింత వహించె నబ్భరతు చిత్తము లక్ష్మణు నొప్పి కోర్వకన్ 162

ఉ. రాముని యాజ్ఞచేఁబ్లవగ రాజులు మానవ రూపధారులై
యాము స్రవించి గండముల యందు వెలుంగగ నొప్పుగొప్పలౌ
సామజ కోట్ల నెక్కి రభసంబున జెందిరి తుంగ పర్వత
స్తోమ శిఖాదిరోహణ కుతూహల నామము నాత్మయోగ్యమున్ 163

చ. అనుచర యుక్తుఁడై దశరథాధిపునందనుచే ననుజ్ఞ గై
కొనుచు విభీషణుండు జవఘోట రథంబుల నెక్కెనాశతాం

గనికరముల్మనోను స్మృతి గల్గిన వయ్యు దదీయకృత్రి మో
త్తన రథశక్తి బీరికిని చేర్చక యొప్పె దిరస్కరింపుచున్ 164

చ. భరతుఁడు లక్ష్మణుండుభయ పార్శ్వములన్ మెఱయంగ జానకీ
వరుఁడు సధ్వజంబున నివారిత కామగతి న్విమానమున్
మరలఁగ నెక్కె సౌమ్యధిషణ గ్రహయోగ విధుండు చంచలా
తరళనిశా భవాంబుద కదంబముపై పదముంచు కైవడిన్ 165

చ. ప్రళయమునాడు భూమిని వరాహతనుండగు విష్ణుపోలికన్
జలధరలీన చంద్రికను శారద కాలము మాడ్కి రాఘవుం
డలచెడి రావణుండొసఁగు నట్టిది వాపి సముద్ధరించినన్
వెలసిన సీతకున్ భరతవీరుఁడు మ్రొక్కె బ్రసన్నఁజేయుచున్ 166

ఉ. కాముకుఁడైన రావణు వికారపు మ్రొక్కులఁబొల్లుపుచ్చను
ద్దామ దృఢ వ్రతంబుగల ధాత్రిజ పాదయుగంబు జ్యేష్ఠ న
క్తామల భక్తిచే జటలమౌ భరతప్రభు నుత్తమాంగమున్
ప్రేమఁదలర్పఁగాఁ గలసి పేర్చెఁబరస్పర పావనంబులై 167

సీ. అతిమందయానమై మతికి నానందంబు
పొరిఁబోరి నర్పించు పుష్పకమున
పురజనంబుల గుంపు ముందర నడువంగఁ
బ్లవగ రక్షోనాథ బలముతోడఁ
ద్రోవ యర్ధక్రోశ దూరంబు గడచి య
యోధ్యాపురోపవనోర్వియందు
శత్రుఘ్న పరిచర సముదాయ నిర్మిత
కమనీయ పటుయందిరముల లోన

తే. తూర్య మంగళఘోషమున్ తొంగలింప
నర్తకీ నృత్తనై పుణ్యములు సయముఁబెరయ
రామ చంద్రుండు కారుణ్య రస పయోధి
వీర పుంగవుఁడప్పుడు ప్రవేశమయ్యె! 168

## మాతృసందర్శనము

ఉ. కాంచిరి రామలక్ష్మణులు కాంత వినాశన శోచ్యదుర్దశా
చంచలలన్ స్వమాతల విశాల నిజాశ్రయ పాదపంబు ఖం
డించిన సొంపుఁదప్పి ధరణింబొరలాడెడు తీవలట్లయ
భ్యంచిత పూర్వశోభఁబెడ బాసికృశించిన వారినచ్చటన్ 169

చ. క్రమమున వారికిద్దఱకరాతి నరాంఘ్రులు రామలక్ష్మణుల్
ప్రమదము తోడమ్రొక్కుటయు బాష్పనిరోధకృతాంధ్యలొట న
క్కొమరులఁజూడ కుండియును ఁగూర్మలు చూపిరిపుత్రగాత్రసం
గమముల నాత్మనందనులగా మదిలోన నెఱింగి వారలన్ 170

ఉ. ఆ సుదతీయుగ ప్రబల హర్షజ శీతల బాష్పబిందువుల్
భాసుర శోకజాశ్రుఖర భావము నాచె నిదాఘ తప్త గం
గాసరయూ జలంబులను కాంచనశైల తలావతీర్ణ శై
త్యాసుర నిర్ఝరంబు చలినందగఁజేయు విధంబుఁ దోపఁగన్ 171

శా. కౌసల్యాసతియున్ సుమిత్రయు విరాట్కాంతా పరిగ్రాహ్య మై
వాసింజెందిన వీర సూపదముపై వాంఛ న్విసర్జించి ర
త్యాసన్నాత్మజ దేహయాతు శరజాతార్ద్ర వ్రణశ్రేణి వి
శ్వాసాధీన మనస్కలై మృదుల హస్త స్పర్శచే గాంచుచున్ 172

ఉ. పెనిమిటికిన్ సమగ్రమయి పేర్చిన కష్టము (గూర్చినట్టి ల
క్షణ రహిత న్విదేహనృప కన్యక నంచు వచించు సీత వం
దన మొనరించె నత్తలకు నాక నివాస గురూత్తమ ప్రియాం
గన లకు భక్తియున్వినయ గౌరవమున్ సమమైతనర్పగన్ 173

ఉ. లెమ్ము సతీమతల్లి దరిలేని మహత్తర ఘోరకష్టయూ
థమ్ముల చేత దీల్పఁడక తమ్ముఁడు దాను భవత్ప్రియుండు సౌ
ఖ్యమ్మున జెందుఁటెల్ల శుచిగర్భిత తావక వర్తనంబు చే
జుమ్మిది తథ్యమంచు హితసూక్తుల దేల్చిరి వారు కోడలిన్ 174

ఉ. తల్లుల సమ్మదాశ్రుజల ధారలు పక్రమ మాచరింపఁగా
జెల్లఁదొణంగె రామునభిషేక మమాత్యులు వృద్ధులార్యులున్
బెల్లుగ గొప్పగౌ పసిడిబిందెలఁదెచ్చిన తీర్థ తోయముల్
ఘొల్లున మ్రోయ వేదమును ఘోషము తోడుతఁగమ్మతింపగన్
175

తే. ప్లవగ రక్షోభటుల్పని భక్తిఁదెచ్చి
నట్టి సరిదబ్ధి సరసిపయః సమూహ
మతని తలమీద దొరిగె వింధ్యాద్రి యందు
వడయు మేఘోదకంబుల వలెఁదనర్చి 176

## శ్రీరామపట్టాభిషేకము

ఉ. తాపస వేషమప్పుడు నితాంత మనోహర రామణీయక
స్థాపకమైన రాఘవుని చారు శరీరము చూడునర్హమై
భూపతి యోగ్యమండన విభూషితమై పునరుక్తి దోష సం
ధాపరి పూర్తి (దాల్చిన విధంబున నొప్పె నగణ్య శోభతోన్ 177

ఉ. మూలబలంబు వానర సమూహముఁ బుణ్యడనేశ సైన్యముం
బ్రాలిన భక్తితోఁగొలువ వాద్యరవంబులు పౌరభూమి భృ
జ్జాలములన్ జెవుట్పరప సౌధవినిర్గత పుష్పవర్షమున్
లాలిత తోరణంబగు పురంబున రాముఁడు జేరె వేడుకన్ 178

చ. గుణఖనులౌ సుమిత్ర కొడుకు ల్వినయోజ్జ్వలల మూర్తు లిద్దఱున్
గణనకునెక్కు చామర యుగం బిరువంకఁజలింపఁజేయఁగా
దొణకని భక్తితోడ భరతుండు వహింప సితాత పత్రమున్
మణిరథ మధ్య భాగమున నల్వురు దాల్తురుపాయ సామ్యమున్ 179

ఉ. నాగరు లుత్సవంబునకు నాందియటంచు యొసంగఁజేయు కా
లాగరు ధూమ పంక్తి యనిలాహతి భిన్నతఁదాల్చి యుప్పె వ
న్యాగతుఁడైనవొప్పుగఁగాముడు పురాంగనమున్న వహించినట్టిసా
ధ్వీగుణ గణ్యమాన ధవవేష జటాతతి లివ్యనోయనన్ 180

ఉ. ఉత్తలలంకరించుటయు నంచిత వేషవిరాజమానరైె
యుత్తమ శాతకుంబడయనో పరిసీమనెసంగు సీతకున్
మొత్తము గట్టిహస్తములు మోడ్చిరి పౌరవధూటు లాదరా
యత్తము లైన యంజలులు హర్మ్యగవాక్షము నందుఁజేర్చుచున్ 181

మ. అనసూయార్పిత మంగరాగము ప్రభావ్యాపార విస్ఫూర్తి భా
జనమై శాశ్వత నుంగమందె సఘనా చంద్రాస్యే శోభిల్లె రా
మనరేంద్రుండు పురజనంబులకు శుంభత్తన్మన శ్శుద్ధి దె
ల్వను దారాగ్ని నిమీష జేసెననఁజాలన్గాంతి సంపన్నయై 182

ఉ. రాముఁడు మిత్రులైన దినరాజకుమార విభీషణాది నా
నామిత యూథనాథులకు సర్వనివాసములుండ నిచ్చెకె
న్గామరలన్ జలంబులొలుకంజని చిత్తరువందెకాని దే
ధామమునందుఁగన్పడని కార్యముఁ జొచ్చెఁబూజ్యమున్ 183

వ. ఇట్లు రాజమందిరంబు సొచ్చి యందు కైకేయింగినంగొని
యంజలి పుటంబు ఘటించి

ఉ. సూనృతపాలకుండగుటఁజూమ్మి నృపాలకుఁడంబర స్వర్గసౌ
ఖ్యాను భవంబుగైకొనుట యా సుకృతంబు భవత్సమాగతం
బైనదిఁగాఁగమున్ మనము నందుఁదలంచితి నంచుగైకయీ
మానిని సాంద్రలజ్జమది మైకొన రాముఁడు వల్కెనమ్రుఁడై 184

చ. ఇనజ విభీషణాదుల ననేక విధాధిక భోగ్యవస్తుక
ల్పనముల చేతఁబ్రీతులుగఁబంక్తి రథాగ్ర సుతుండు చేసె వా
రును నసమాన విస్మయ నిరుద్ధహృదంతరులైరి యెద్దిగో
రిన నది తక్షణంబున ధురిస్థితమై కనుపట్టు చుండుటన్ 185

చ. తన కభినందనంబు భరితప్రమదంబున నాచరింప వ
చ్చిన ఘటసంభవాది యమ శేఖర బూజలఁదన్పి వారిచే
వినియె నిజప్రతాప బహు విశ్రుతి కారకమైన యాదశా
స్యుని జననాది వర్తన మయోధ్య గలందఱు నాలకింపఁగన్ 186

వ. తదనంతరంబున

చ. సెలవులు (గాంచి యా నియమి శేఖరులేగిన రాఘవుండు దో
ర్బల నిధి పట్టణంబులకు బంపె సుఖంబులచే గతంబు లా
నెలలును( బక్షముల్ నెఱప నేరనివారు విదేహజాకర
స్థల కృత పూజలం దనిపి దానవ వానర వీరసేనలన్ 187

చ. తలచిన చొప్పున న్మెలగు దాని దశానను జీవితంబుతో
చలనము (గొన్నదాని దివిషత్పుర పుష్పము వంటిదాని న
య్యలక కు క్రమ్మఱంబనిచె నైలబిలున్ భజయింపు మెప్పుట
ట్టులయని పుష్పకంబున శరుల్ త్రిదశుల్ ప్రమదంబు(జెందగన్ 188

తే. తండ్రి సత్యంబు కొఱకు(గాంతార వాస
మమ్మెయి నొనర్చి మరలి రాజ్యంబు(దాల్చి
ధర్మ కామార్థముల బలె తమ్ములందు
నెనరు సమముగ నునిచి మన్నించి మనిచె 189

తే. తుల్య సత్కార వైభవంబు (దొంగలింప
సహజ వాత్సల్యముని చేత జననులందు
మొగములారిట చనుబాలు మూరుకొనుచు
కృత్తికాహర్షి యగు కార్తికేయునట్లు 190

ఉ. ధాతయు విఘ్నహర్తయు విధాననియోక్తయు శోకహారియు
నై నెతనరారు నాజనక జాధిపుచేత ధరాజనంబు వి
ఖ్యాత ధనాభిరామము( గ్రియాయుతముం జనకాన్వితంబుబు
త్రాతను వైభవాంచితమునై విలసిల్లె సుఖప్రసిద్ధమై 191

ఉ. ఆతడు పౌర కార్యముల నారయుచున్నిధిరేశ పుత్రితో
ప్రీతిఁదలిర్పఁ గ్రీడ యొనరింపుచు నుండె దదీయ దేహ వి
ద్యోతిత రామణీయకము నోజవహించిన రాజ్యలక్ష్మితో
నూతన భోగ లాలస మనో మహితోత్సుక తోడ గూడుచున్
192

చ. వన తలవాసపర్తనము వ్రాసిన చిత్ర గృహంబు లందుఁ గో
రిన గతి నింద్రియార్థములు ప్రీతి భజింపుచు రామ జానకీ
వనితలకున్ సుఖంబులయి వ్రాలె దలంచిన దండ కాఖ్యకా
నన వసుధాంతరాళ పరిణాహ సమాగత దుఃఖ జాలముల్ 193

ఉ. అంతట జానకీ రమణి యా రఘురామునకున్ బ్రమోద మ
త్యంత సమృద్ధమై వెలయు నట్లొనరించె శరస్ఫుర త్ప్రభా
వంతము స్నిగ్ధలోచనము వ్యంజిత దౌహృద లక్షణంబు నై
యొంతయు నొప్పు మోమున గ్రహింపఁగరాని విశేషకాంతిచెన్
194

వ. అంతనొక్క నాఁడు దాశరథి యక్కాంత యంతర్వత్ని యగుట నెఱింగి

## సీతాదేవి గర్భము దాల్చుట

తే. అసితవర్ణ పయోధరాగ్రాభిరామ
గృశ తనూయష్టి నధి గత హ్రీసమేత
నడిఁదొడల మీద నునిచి రహస్య మందు
సీత నభిలాషచొప్పు విజ్ఞాతుఁడగుచు 195

మ. యతి కన్యాకృత సఖ్య సౌఖ్యములు రమ్యానేక చక్రాంగ చ
ర్విత నీవార బలిప్రతానములు సాంద్రీభూత దర్భాంకురాం
కితముల్గాఁగ తటీ తపోవనము వీక్షింపంగ దా గ్రమ్మఱన్
సతివో గోరి మెఱుంగఁజెప్పె నిజవాంఛన్ రాముతోనర్మిలిన్ 196

తే. సీత కోరిక రఘుభర్త చెవినిఁజేర్చి
యంతట నయోధ్య నీక్షింప నాత్మఁదలఁచి
తత్సమయ యోగ్యభృత్య బృందంబు తోడ
మిన్ను ముట్టిన యొక పెద్దమేడ యెక్కె 197

చ. ఉరుతర నౌవిగాహ్యసర యూతటనీ మహనీయ వైఖరుల్
సరస విలాసినీ నివహ చారు విహార విరాజమాన ని
ర్భర నగరీ సమీపవన పంక్తులు దీప్త సమస్త వస్తు వార
ణరుచి పణ్యవీధి ఋజురథ్యలుఁజూచుచు నుత్సుకాత్ముఁడై 198

తే. వాగ్మిముఖ్యుండు పరిశుద్ధవర్తనుండు
శేషతను దీర్ఘ భుజుఁడు నిర్జిత విరోధి
రాఘవుఁడు భద్రుఁడచ్చర ప్రవరు నడిగె
దన చరిత్రకు జనులాడుకొను విధములు 199

## జనాపవాదము

చ. బలిమి యొనర్చితన్నడుగ భద్రచరుండు వినీతమూర్తి యై
తెలిపె విదేహ జావతికి దేవదశాన్యుని యంటనున్న దే
వుల మరలన్ గ్రహించి నది యొక్కటి దక్క భవచ్చరిత్రముల్
పలుమరు మెచ్చు చుందురు పౌరులు రాగ నిమగ్నచిత్తులై 200

వ. అని విన్నవించిన

చ. తనకుఁగళత్ర నింద బెడిదంబుగు దుర్యశమున్ ఘటిల్ల జేసి
సినఁ దపనాన్వవాయ నృపశేఖరు చిత్తమయోఘనం బుచే
నినుమును ఁబోలెఁదప్తమయి గెుంతయు దుస్సహ వేదనాభరం
బునకు నివాసదేశమయి పొంకముఁదప్పె దురంత చింతతోన్ 201

ఉ. ఏగతి నోర్తు నిట్లు జనియించిప యప్రతిమానకీర్తి నే
లాగున నుజ్జగింతు నమల స్వచరిత్రకులాంగనామణిన్
త్యాగ పరిగ్రహంబులకు నారయ నెయ్యది యర్హమొక్కొయం
బాగుణ శాలి చిత్తము సమాహిత శీలుఁడు గుంది నాత్మలోన్ 202

వ. ఇట్లు పరిత్యాగంబు నందు కృత నిశ్చయుండై

## శ్రీరాముడు సీతాదేవిని విడనాడ నిశ్చయించుట

ఉ. విన్నదనంబుఁదోప రఘువీరుఁడు తత్క్రమ దర్శనంబు చే
భిన్న నిజప్రమోదులయి బెగ్గిలు తమ్ములఁబిల్చితన్ను గై
కొన్న జనపవాదము కొందల మందుచుఁ బల్కెవారితో
నన్నర నేత క్రమ్మఱ ఁబ్రియంబున నిట్లని కొన్ని వాక్యముల్ 203

చ. కమలహితుండు మూలముగఁగల్గిన రాజఋషి ప్రసిద్ధవం
శమునకు శుద్ధవర్తనఁబ్రశస్తి వహించిన నాచరిత్ర చే
సముదిత మయ్యెఁ ఁజూడుఁడను సంభవులార జనాపవాద మ
ద్దమునకు నభ్రవాయువు కతంబున జెందుకళంకముంబలెన్ 204

చ. సలలిత రంగమధ్య పరిసర్పిత తైలలవంబు వోలె బౌ
రుల వదనపు కాండముల రూషితమై నయవర్ణమన్మథో
జ్జ్వల కరి కట్టు గొయ్యి బలవంతము దాడ్పున నోపజాలనో
యలఘు గుణాఢ్యులార వినుఁడారడి చెడ్డది యెంతంతవారికిన్ 205

ఉ. ఈ యపకీర్తి వాయుటకు నిష్టఫలం బొనగూర్పనున్న మ
త్ప్రేయసి యందు నింక నిరపేక్షుఁడనై విడనాడెదన్ భృత
న్యాయదముచేత మున్ను జనకాజ్ఞ గతంబున లబ్ధమైన రా
జ్యాయత భోగము న్విడిచె నట్టులు సోదరులార యిత్తఱిన్ 206

చ. ఎఱుఁగుదు ఁబుణ్యసాధ్వి మిథిలేంద్ర తనూభవ యంచు నైననున్
భరిత జనాపవాదమతి బంధుర మంచు మదిందలంచెదన్
నిరుపమ కాంతిఁగల్గు నతి నిర్మలమైన సుధాంశు బింబమున్
సొరిదిఁగళంక యుక్తమనుచున్ బ్రజలందఱు బల్కుచుండరే 207

చ. పగఁదెగటార్చు పొంటె దశవక్త్రవధించితి నింతెగాని యి
మ్మగువకు నే ప్రయాసమున ద్రుందుట గాదను జన్ములార ప
న్నగ పవమాన లబ్ధి చరణంబుగఁగల్గినఁగాక నెత్తుటన్
దగ యణగించు కోసము జనంబుల మూర్ఖొనునే తలంపగన్ 208

ఉ. కావున మాయకంబయిన గాటపు నిశ్చయమిట్టిదింక మీ
భావములన్ దయారసము వర్ణిన నేనియు మాన్పవద్దు నిం
దావిధి తీక్ష్ణశల్య నిహతంబులు ప్రాణము లేను నిల్పుటల్
తావక చిత్తవృత్తికి హితంబయి తోచిన మిమ్ము వేడెదన్ 209

మ. అనుచు న్వారధిమేఖలా తనయ యందత్యంత రూక్షాగ్రహం
బున వీక్షించు నిజాగ్రజుం న్వలదనన్ బోధింప నంగీకరిం
పను శక్తుండొకడైనగాక యను జన్మశ్రేష్ఠులమ్ముమ్మువ్వురున్
వినతా స్యత్వముఁదాల్చి యుండిరి కడు న్విభ్రాంత చేతస్కులై 210

వ. అంత

మ. త్రిజగ ద్గీతయశుండు సూనృతవ చోదీప్తుండు తల్లక్ష్మణా
గ్రజుఁడాజ్ఞావశ వర్తనుండగు సుమిత్రాసూను నీక్షించి సౌ
మ్యజన శ్రేష్ఠుండటంచు నెయ్యమున సంభావించి ప్రత్యేక మ
న్యజఘన్య ప్రభవద్వయం బెరుగకుండం జేసె నాదేశమున్ 211

తే. అతివ గర్భిణిగాఁగ దోహదము సెప్పె
మౌని కన్యలతో నాడ మనసు వెట్టె
మది నెపంబుగ వాల్మీకి యాశ్రమమున
రథముతోఁజేర్చి విడువుమీ రమణి నచట 212

తే. భార్గవుఁడు తొల్లి పగతుని తల్లిఁదండ్రి
పనుపున దునుము చందమును నాఁత
డన్న యానతి సేయవాఁడయ్యె గురుని
యోగమ విచారణీయ మయుక్తమైన 213

సీ. తన కోర్కెయీడేర్పఁబనిచె రామస్వామి
యని విని హర్షంబు నందు చున్న
మిథిలేంద్రసుతను సుమిత్రా కుమారుండు
సారథిత్వము సుమంత్రుడా చరింప

గర్భిణి వహన యోగ్య తురంగములు గల్గు
నరదంబుపై నుంచి యపుడె కదలి
యుచిత ప్రదేశంబు లొయ్యనఁజూపుచు
జనునెడ మద్భర్త సలిపెనాకుఁ

తే. బ్రియమటంచును ముదమున బేర్చెఁగాని
కానదాతఁడు కల్పవృక్షత్వ ముడిగి
విపుల తరమైన యసి పత్ర విటపి యగుట
యవనిజాదేవి తనహృదయంబు నందు 214

చ. తెరువున లక్ష్మణుండు జగతీసుతకున్ వినిపించదయ్యె ని
ర్భర గురుభావి దుఃఖము నపాస్త హితేక్షణ దక్షిణాక్షి వి
స్తర చలనంబుగాగల నితాంత మహావ్యసనంబు నాస్థతో
నెఱుక యొలేమియో తెలియలేక ననేక విధాలచోద్యమై 215

ఉ. జానకి దుర్నిమిత్త గుణసంభవ ఖేదము వల్ననత్తఱిన్
మ్లాన ముఖారవింద యయి మానససీమ దలంచె మాటికిన్
సానుజుఁడైన భూపతికి నయ్యెడు గాత సుఖంబటంచు తన్
బూను నుదగ్రదుఃఖమని బుద్ధినెఱుంగఁదొకించు కేనియున్ 216

తే. అన్న పనుపున సాధ్వి నయ్యవని సుతను
విపినమున లక్ష్మణుండట్లు విడిచినడచె
నుచ్ఛ్రితోర్మికరాగ్రగావ్యోమ తటని
చేత వారితుఁడైనట్లు చిన్నఁబోయి 217

ఉ. సూత నిరుద్ధ వాహము గుచున్ బొలుపొందు రథంబు మీద నా
సీతను భ్రాతృజాయను వసింపఁగ నీయక సైకతంబునం దా
దాతఁడు డించి నావిక జనాప హృతమౌ తటి యక్కి ధాటె గం
గా తటినిన్ సతీయుతముగావఁగ తోడఁ బ్రతిజ్ఞనుంబలెన్ 218

వ. ఇట్లు గంగావతరణం బొనర్చి

ఉ. గుట్టున నుంచుకొన్న నృపకుంజరు శాసనమెట్టకేలకున్
దొట్టిన బాష్పము ల్బలిమితో గళదేశమునంద యాపి య
ప్పట్టున ఁజెప్పి లక్ష్మణుఁడు భూమినికిన్ బలు సేగిఁదెల్పఁగా
నెట్టనఁదోచు మబ్బుఫల నిష్ఠుర వర్షము నించుకైవడిన్ 219

మ. అవమానానిల విప్రవిద్ధయును భ్రశ్యద్భూషణవ్రాత పు
ష్పవితానాంగయు నైన జానకినిజోత్పత్తి క్రియామూల యా
నవనీ దేవి పయిన్ వెసన్పడిరియె మూర్ఛాయత్తయై యందునన్
బలిపాతంబున నేలపై నొరుగు దీప్యద్వల్లి చందంబునన్ 220

మ. వినుతేక్ష్వాకు కులప్రసూతుఁడు జగద్విఖ్యాత చారిత్రుఁడా
జనకక్ష్మాపతి యల్లుఁడేల విడుచున్ సాధ్వీవతంసంబ వౌ
నిను నిష్కారణ మంచు సంశయము జెందింబలెన్ ధాత్రి భా
మిని కీదయ్యె బ్రవేశము న్వెలయు కూర్మిందల్లియై యుండియున్
221

ఉ. సీతయు మూర్ఛతో మునిగి చేష్టలుఁదక్కి యెఱుంగ దయ్యె ఖే
దాతులిత వ్యథాకరము నంతట లక్ష్మణ భూరి యత్నమే
హేతువుగా బ్రబోధము దయించె నొకింత బ్రయాససాధ్యమై
యా తరువాత నామె హృదయంబున కయ్యెను తాపమారయన్ 222

చ. వరుని గుఱించి యాడ దపవాదము నిందకు నార్యులర్హతన్
బొరయరు పాతకావృతునిఁబూనియు నేనియు నింకనేనపో
స్థిరతర దుఃఖ సంఘములఁజెందుటఁజేసిమహౌఘ భార సం
భరిత నటంచు నెన్నుకొను మాటికి మాటికిఁ దన్ను నాత్మలోన్ 223

ఉ. ఈ పగిదిన్ మనోవ్యథ వహించిన జానకి నూరడించి త
ల్లీ పరనిఘ్న జీవన విలీనుఁడనైన మదీయ నాయకా
జ్ఞా పరిపాలన ప్రియము సైపు మటంచు సుమిత్ర పట్టిని
ప్పాపుఁడు మ్రొక్కె నాకు భవసంయమి యింటికిఁద్రోవఁదెల్పుచున్ 224

ఉ. మ్రొక్కుటయు న్వైదేహ నృపపుత్రిక లక్ష్మణు నెత్తిపల్కె నీ
దిక్కునఁబ్రీతి నాకడరె దీవనఁగొమ్ము చిరంతనాయువౌ
దక్కమలావిభుండు దివిజాధిపుచే బలె నీవు నన్నచే
మిక్కిలి భక్తిచేసి యెలమిన్ వరవంతుఁడవైతి మెచ్చితిన్ 225

చ. క్రమమున నత్తలందఱకుఁ బ్రాపిత మత్ప్రణతి క్రియుండవై
ప్రమద మెసంగఁజెప్పుము పురప్రకృతి ప్రకరంబు నాపయిన్
సమ కొనఁజేసినట్టి యభి శాపనిషేధము పుత్రుతోడ జి
త్తమున విమర్శసేయు టుచితంబని పల్కుఁడటంచు లక్ష్మణా! 226

చ. మరువక పల్కుమీ నృపుని మద్వచనంబుగ వహ్నిలోన నా
కరణి భవత్సకాశమునఁగన్పడ జేసితి శుద్ధి యిట్టినన్
దొరగితి లోకవాద కృత దోషముచేత గులంబునందు నీ
సరి పురుషుండు మున్నుగల చందము వింటిమె రాఘవేశ్వరా 227

చ. పరిణయబుద్ధి నీకు మదిఁబర్వినఁ నొయ్యన సంశయంబులన్
జేరిచి నిజేష్ట సిద్ధినెడసేయక కైకొను మస్మదీయ మై
పరగిన పూర్వజన్మకృత పాతక మీ విధమయ్యె నంచు నే
నెరపరమించు కేనియు వహింపక యుండెద రాజపుంగవా! 228

ఉ. దానవ పీడితాత్మధవ తాపస కాంతలకెల్ల యుష్మ దీ
యానుపమ ప్రసాదమున నవ్వని నాశ్రయణీయనైన యే
స్దీనత తోఁడ నాకిపుడు దిక్కగుఁడీయని మాని యోషలన్
మానవనాథ! నీవు సిరిరైయికొని యుండగ వేడనేర్తునే! 229

చ. నిను నెడబాసి దుఃఖపడు నిందిత జీవన మేటికంచు నే
దనువు దొఱంగఁగా దలఁప తావక తేజము రక్షణీయమై
తనరి పిచండ దేశమున దార్కొని దానికి విఘ్నకర్తయై
మొనయుట జేసి మానితిని భూవర! ప్రాణముఁబాయు చందమున్ 230

తే. చూలుతోనున్న యేను ప్రసూతి మీద
నర్కు పై దృష్టియిడి తపమాచరింతు
మనువు చెప్పిన ధర్మమేమఱక నీవు
క్షమ భరింపుము వర్ణాశ్రమముల బ్రోచి 231

వ. అని పల్కి యాజ్ఞ యిచ్చిన

ఉ. ఈగతి లక్ష్మణుండును గృహీతవచస్కుఁడదృష్టిగోచరుం
డై గమనింప వావిడిచి యా మృగనేత్రి భయ ప్రపీడితం
బౌ గొరవంక కైవడి మహాధ్వనిగాఁబ్రతిశబ్దముల్గు హ
ల్వేగమె యిచ్చుచుండ నడలెన్ బరితాప పరీత చిత్తయై 232

చ. ప్రసవము లన్మహీజములు బంధుర నృత్తము లన్మయూరముల్
గ్రసిత కృశంబులన్ మృగపరంపరలున్ వెస నుజ్జగించె నా
వసుమతి గన్నకూతురి యవారిత దుఃఖముతో సమంబుగా
నెసగిన దుఃఖభావము గ్రహించిన కాననమేడ్చు కైవడిన్ 233

## వాల్మీకి తనయాశ్రమమునకు సీతాదేవినిఁగొంపోవుట

చ. అపుడు సమిత్కుశంబలకునై వనిసొచ్చిన వామలూరుజుండుపగత
మైన యేడ్పువిని యొయ్యన జానకి చెంతజేరె దోరపుటలుకన్
నిషాదుఁడు శరంబునఁ గ్రౌంచము నేయఁజూచి సత్కృపనెఱయం
గ జేసిన యతీశ్వరుఁడోర్చునె స్త్రీ విలాపమున్ 234

చ. కనుగవ కడ్డమైన యతిగాఢ తరాస్రములందెరల్చి యా
జనకజ రోదనంబుడిగి సంయమి కింగడు భక్తిమ్రొక్కె నా
యనయు సుపుత్రలాభమగునట్లుగ గర్భిణియౌ టెఱింగి దీ
వన వెసనిచ్చి యిట్లనుచు బల్కెఁగృపార్ద్ర నిజాంతరంగుఁడై 235

చ. ఎఱుఁగుదు మిథ్య నింద భయహేతువుగా నినుభర్త యిత్తఱిన్
దొఱఁగుట యోగదృష్టిఁగని దుఃఖము మానుము దూరదేశమై
పఱఁగిన తండ్రి యింటికిటువచ్చితి నాథ! విస్పష్టమైన సుం
దరి కుచితంబు లోకమున తాత గృహంబునునిక్కి మైథిలీ! 236

చ. ప్రబలత ముజ్జగంబులకు బాధయొసంగెడు పంక్తికంధ రా
ది బహునిజాట భంగకృత దేవహితుండవికత్థనుండు స
త్యబల మనీషి కీర్తితుఁడనైనను నన్విడ నాడినందు చే
నబల జనించెఁగిన్కహృదయంబున నా కలరామచంద్రుపైన్ 237

సీ. నీ మామ సాధువర్ణిత కీర్తి ధుర్యుండు
తరుణి నాచెలికాఁడు దశరథుండు
భవబంధ పాటన ప్రజ్ఞుండు మీ తండ్రి
జ్ఞానబంధుఁడు నాకు జనక విభుఁడు
సకల పతివ్రతా సంఘాగ్ర గణ్య వీ
వను కంపకర్తవౌటబ్బురంబె
కర్మంది సహవాస కలిత సాత్త్విక గుణ
భ్రాజిష్ణు సత్యమై పరగు నస్మ

తే. దాశ్రమంబున నిర్భయ వగుచు నుండు
మయ్యెడు సుపుత్ర సంప్రాప్తి యంత మీది
జాతకర్మాద్యపత్య సంస్కార రూప
విధేయు నడవంగఁగలదేల విహ్వాలింప 238

చ. మునిజన నిర్మితోటజ సమూహము చేతన శూన్యతీరమై
ఘన తర పాతకాప హృతి కారణమౌ తమసా సరిద్విగా
హన మొనరించి తత్పులిన హారి తలంబున నిష్టదేవతా
ర్చన నెఱపంగ నీమదికి సంధిలు జుమ్ము ప్రసాద మంగనా! 239

చ. ఋతువుల వెంబడి న్బొడమె హెచ్చిన పుష్పఫలంబులున్ సప
క్వతఁజెలువొందు మెల్మి వరివర్లునుఁదెచ్చు తపస్వి కన్యకల్
హితవచనంబు లన్నిను ప్రహృష్ట నొనర్తురు నూత్నఖేద సం
గత భవదీయ మానస వికారములన్ దొలగించి జానకీ! 240

చ. స్వతను బలాను రూప దృఢవారి ఘటంబుల చేత నాశ్రమ
స్థిత బహుబాల వృక్షముల ఁజేకొని ప్రోచు తపస్వి కామినుల్

సుతజననంబుకంటెమునుసూరెలజేరిమనోజ్ఞ మైన నీ
మతికిని నందన ప్రియము మైకొనఁజేతు రసంశయంబుగన్ 241

చ. అనిన ననుగ్రహంబునకు హర్షముఁజెందిన ఁజూచి పుట్ట బు
ట్టిన ముని జానకిన్ తరణిఁడిందెడు వేళ దయామయుండు తో
డ్కొని చని శాంతభావ మృగకోటి నివేది సమీప సు
ప్తన్ని కరమున్ నిజాశ్రమము వావిరి జేర్చెఁబ్రియంబుఁదోడుతన్
242

ఉ. ఆ యమరాకకున్ బ్రియము నందెడు తాపసకాంతలందు సీ
తా యువతి న్విశాల పరితాప నతండు నీచే బిత్రూప ఖు
క్ష యత సారమైన శశియంత్యకళన్గొని పోయి దర్శనావా
లాయము నోషధీ చయముల న్వెసగూర్చిన చొప్పు చొప్పడన్
243

ఉ. తాపస కాంతలర్హణలఁదన్పి నిశీధిని యందునుండగా
తాపసవృక్ష తైల భరితస్ఫుట దీపము బూతకృత్తి సం
దీపిత తల్పభార సముదీర్ఘతరాంత రపర్ణ గేహమున్
జూపిరి ప్రేమ నాయమకు శుద్ధ చరిత్ర విభాసమానకున్ 244

చ. అచట ఁగృతాభిషేక నియమాంచితయు న్విధివద్విధాన సం
రచిత సమాగతా తిథి నిరంతర పూజయు వల్కలాంశుకా
భ్యుచితయునై వసించెఁదన రయోదయ కాలము వేచి యా కుభృ
త్కుచ ఫలకంద మూలములతో తనుపోషణ ఁజెల్లు చుండగన్
245

చ. జనపతిమౌళి యిప్పుడును పాను శయ స్థితిఁబూనఁడేమొకో
యను మది నుత్సుకుండగుచు నద్రి నిఘూదన జిన్నిహంత గ్ర

క్కన నెఱిఁగించి రాఘవునకుంబరి దేవన మంత మైన యా
జన కజ చొప్పు మీ పసుపు సల్పితి నంచు వచించె నమ్రుఁడై
246

తే. మంచు గురియించెడు నభస్యమాస చంద్రు
పగిది వెస రాఘవుండు సబాష్పుఁడయ్యె
సీత నవ్వీరుఁడ పవాద భీతి నిల్లు
వెలువరించి యు మదిలోన వెడలనీడు 247

చ. తన పెనువంత తానె పటుధైర్యము చేత నడంచి కొంచు నె
మ్మ నమున రాజసంబు పరిమార్చి సవర్ణ చతుర్విధాశ్రమా
వననిధి జాగరూకుడయి వావిరిఁదమ్ముల తోడ భోగమున్
గొనుచు సమృద్ధమై తనర గుంభిని యేలుచునుండె ధీరుఁడై 248

చ. నర గదితాపవాదికల నన్గడు భీతిలి ఏకగేహినిన్
బరమపతివ్రత న్విడిచి భాసిలు రాముని ఔమ్ము పై వెతన్
బొరయక యుండె లచ్చి పరిపూర్ణ సుఖంబున నిస్సపత్నియై
పరగిన లాగునం ధరణి పాలుఁడు మిక్కిలి ప్రీతిసేయఁగన్ 249

సీ. వైదేహి నిల్లు రావణవైరి లోకోప
వాద భయంబున వనికిఁబనిచి
క్రమ్మఱ వేఱొక్క కామిని నుద్వాహ
మయ్యెద ననుకాంక్ష మదిని నునిచి
కమనీయ కాంచన కల్పిత జానకీ
ప్రతిబింబ సహితుఁడై క్రతువు లఖిల
శిష్టవ్రతంబులుఁజేయుచు నుండెఁద
ద్వార్త యాలించి గోత్రా తనూజ

తే. ప్రాణవల్లభుఁడజ్ఞాన పౌరవాక్య
ములకుఁజెవి యొగ్గి తన మీది మోహముడిగి
వెడల నడచిన దుఃఖజోద్వేగ మొక్క
విధమున సయించె మొదటి నిర్వేద ముడిగి 250

క. కేవల వారిధి మేఖల
నా వైదేహిన్ద్యజించి యర్కాన్వయ ధా
త్రీ విభుఁడ నుభవ యోగ్యన్
గావగవి ప్రియంబు తోడఁగైకొని యుండెన్ 251

## లవణాసుర సంహారమునకై శ్రీరాముడు శత్రుఘ్నుని పంపుట

క. లవణుండను రక్కసుచే
సవనక్రియ లంతరాయ సంగతిఁజెందన్
రవిజాతీర స్థిత ఋషు
లవనీశుని రాముఁజేరి సవనము కొఱకున్ 252

తే. రక్షకుని గాఁగ నారఘురాము దలఁచి
యసురపై గిన్క నిగుడింప శైరిమునులు
త్రాత లేకున్న గతశాప దాతలగుచు
తపము వెచ్చంబు సేయుట తపసులల్గి 253

తే. యాగ విఘ్నప్రతిక్రియ యమిజనముల
వలన విని రాముఁడభయంబు వారి కొసఁగె
వాసుదేవుని భూమీ ప్రవర్తనంబు
ధర్మకార్య సంరక్షణార్థంబుఁగాదె 254

ఉ. మౌనులు దెల్పిరా లవణు మర్దితుఁజేయు నుపాయ మమ్మహీ
జానకి వాఁడు శూలము భుజంబున దాల్చిన వేళ శూలియున్
దాని నెదుర్ప జాలఁడదివద్ద నెసంగని యప్పుఁడ శ్రమం
బానర భోక్తఁజంపుట ఖిలారి నిఘూదన జానకీపతీ! 255

వ. అని విన్నపించిన వారి నాశ్వాసించి

తే. రాముఁడానతి యిచ్చె దద్రక్షణంబు
సేయు మీపని శత్రుఘ్ను నాయసహ్య
విక్రమునిపేరు సార్థమై వెలయ జాయ
దలచినట్లులు శాత్రవ దండనమున 256

శా. కాకుత్థాన్వయ మందు రాఘవుఁడు దక్కన్ లేదు విద్వేషులన్
బోకార్పంగల వాడున్న వచనంబున్ సేయగా జేయ సీ
తాకాంతుండు పలాద సంహరణ కృత్యంబీవుఁగావింపు మ
స్తోక ప్రస్ఫుట బాహువీర్యనిధి వంచుంబంచె శత్రుఘ్నునిన్ 257

తే. రాముఁడాశీః ప్రయోగ పూర్వముగఁబనుప
స్యందనారూఢుఁడై లక్ష్మణాను జన్ముఁ
డరిగి నిర్భయ చిత్తుఁడై యపుడె కదలి
సురభి పుష్పిత విపినముల్ చూచుకొనుచు 258

తే. వెన్కనధ్యయనార్థమై వెలయు ధాతు
వునకు నధి యను నుపసర్గ మొనసి నట్లు
లయ్యె రామాజ్ఞ ననుగతంబైన యట్టి
సేన యవ్వీరునకు గార్య సిద్ధి కొరకు 259

క. అరదము ముందర నడచుచు
బరమమునుల్ తెరువుఁజూప బటువేగముతో
నరుగుచు నాతఁడు మెరసెను
హరిదశ్వుఁడు వాలఖిల్య కతలంబోలెన్ 260

## వాల్మీకాశ్రమమున కుశలవ జననము

తే. ఏక రాత్రంబు నిలువఁగా నింపునింపె
ద్రోవనరిగెడు నతని కుద్ధుర శతాంగ
రవ సముత్సుక మృగకుల రమ్యమైన
పుట్టఁబుట్టిన తపసి తపోవనంబు 261

తే. అక్కుమారుని వాల్మీకి యతివరుండు
శ్రాంతవాహను బూజించె సాధునియమ
విభవసిద్ధి సంభావనా విధులచేత
సరస విశ్వాస సంభృత స్వాంతుఁడగుచు 262

క. ఆరాత్రిగనియె భూసతి
భోరున నల కోశ దండములనుం బలె సీ
తా రామత్ప్రజాపతి
సూరోపమ కాంతిరైయెన సుతయుగళంబున్ 263

## శత్రుఘ్నుఁడు లవణాసురుని సంహరించుట

సీ. అన్నకు సంతాన మట్లుఁగల్గుట విని
సౌమనస్యమున లక్ష్మణుని తమ్ము

దమ్మోని పతిచేత నామంత్రితుండయి
యా సంయమికి మ్రొక్కియరద మెక్కి
యుదయంబు నప్పుడేగి పొదలు మధూప
ఘ్ను నగర సమీప వనంబు చేరి
నంతఁగుంభీనసీ యనుగుఁబట్టి యరణ్య
మున నుండి మృగ గణంబులవధించి

తే. కాన్క కతనికిఁదెచ్చిన కరణి మోచి
కొనుచు నేతెంచె గ్రవ్యాద కోట్లుఁగొలువ
మెదడు చేదిగ్ధమైనట్టి మేవి కంపు
రోత పుట్టింప నత్యంత రోషుఁడగుచు 264

వ. ఇట్లు ధూమ సదృశ కృష్ణ లోహిత వర్ణుండును, గరాళజ్వాలా భీల
పింగళ కేశకలాప దీపితుండును ననేక క్రవాద్య పరివార పరీవృ
తుండును నైజంగమత్వంబు వహించిన చిత్యా చిత్రభాను మాడ్కి
వచ్చిన యా లవణాఖ్య దానవ పుంగవుంగనుంగొని వీడిప్పుడు
శూలరహిత హస్తుండై కాననయ్యె! విజయంబు సమ్ముఖంబునకు
వచ్చినట్లుఁదోచె! శత్రుచ్ఛిద్రంబరసి సమయంబుఁ గల్గినప్పుడ
జయంబు గైకొనవలయునని తలంచి శత్రుఘ్నుండయ్యసుర
కెదురు నడచి యద్ధగించినం గనలి దీపింప వాఁడ తనింజూచి
యీతెచ్చుకున్న జంతు సంతతి చేత నస్మజ్జఠరి పీఠరి పూరణంబు
గాదనిమెతింగి భీతుండై ధాత యిప్పుడు నిన్ను నాసన్నిధికిం
దెచ్చె రమ్ము రమ్మని సుమిత్ర ద్వితీయ నందనునందంద బెదరిం
పుచు నారక్కసుండుడుక్కు మెఱసి యతనిం జక్కడువాడై యొక్క
యత్యున్నత ద్రుమంబు తుంగమోటికవ డువునం బెరికి ప్రూచివైని
నంజూచి యా సౌమిత్రి నిశిత నిజశరంబుల నత్తరు నడుమన

తుండించి శకలీ కృతంబుఁగావించిన నన్నిశాచరప్రయుక్త శాఖితు ములై మేదినిందొరగె దత్ప్రసూన పరాగ పటవాసంబా లక్ష్మణావ రజు నొడలం గడలు కొనియె, నప్పుడు

క. దనుజుండట్టులు వృక్షము
దునిసిన శత్రుఘ్ను మీద దొరిగించి వెసన్
ఘనమగు నొక శిలశమనుని
పెను బిడికిలి యిదియనంగ బెరసిన దానిన్ 265

తే. దాని శత్రుఘ్నుఁ డైంద్రాస్త్ర తాడితముగ
జేయ సికతంబు కంటెను జిన్నదైన
రూపుగైకొని పరమాణు రూపమగుచు
నవనిపై వ్రాలి కానరాదయ్యె నంత 266

క. దక్షిణ హస్తంబున నా
రాక్షసుఁడొక తాళతరువు రాజిల్లంగా
నక్షుద్రమత్తోద్వరిత
దక్షాద్రియ పోలె నతని దాకెం బెలుచన్ 267

వ. ఇట్లుఁదారసిల్లి

క. వెన్నుని యశంబునను
త్పన్నుండగు నతని నిశిత బాణము చేతన్
భిన్నోదరుండై ధరఁబడి
మన్ననకుంగంప మొసఁగె మౌను ల్పొంగన్ 268

తే. అపుడు గతజీవుఁడై పడ్డ యతని మీద
ప్రాలెఁబక్షి వ్రజంబు తద్వైరి శిరము
పై సురద్రుమ సురభి పుష్పప్రశస్త
వర్షధారలు చేరె నవార్య ఫణితి 269

మ. స్తుత బాహాబల దుర్జయుండుయిన శత్రుఘ్నుండు దుష్టాత్మునా
దితిజుం జంపిఁదలంచెఁదన్ను మదిలో దీప్తౌజసుం శత్రజి
త్క్రతు భుగ్వైరిని యుద్ధరంగమున దోర్దర్పంబు శోభిల్లఁగా
హతుఁగావించిన వాని సోదరునిగా నత్యంత సంతుష్టుఁడై 270

## మధురాపుర ప్రతిష్ఠ

తే. కార్యసిద్ధి ప్రహృష్ట సంకల్పులగుచు
మౌనులు నుతింప విక్రమ మహితుఁడతడు
ప్రీడఁదలవంచుకొని యుండె వీరధర్మ
మట్టిదయకాదె భువనంబులందుఁ దలఁప 271

క. పౌరుషవంతుఁడు సౌమ్యా
కారుండు పరార్థకాంక్షగలుగని పుణ్యా
చారుడు నిలిపెన్ యమునా
తీరంబున మధురయనెడు తిరమగుపురమున్ 272

తే. పౌరలక్ష్మి సమృద్ధిచే పట్టణంబు
మహికి రాజన్వతీ సౌజ్ఞమలయజేసి
స్వర్గ సౌభాగ్యమెల్లను నిగ్రహించి
వచ్చి నిలిచిన కైవడి వరలుచుండె 273

క. ఆ నగర తుంగ హర్మ్య
స్థానంబున నుండి చూచె శత్రుఘ్నుఁడు కోకా
నీకముగల యమునన్
భూనుతహైమ ప్రవేణిఁబోలిన దానిన్ 274

తే. తత్పురాంగణ తుంగ సౌధమున నుండి
చూచె గోకాభిరామును సూర్యసుతను
దాశరథి ధారుణీ దేవి దాల్చినట్టి
హేమ భూషా ప్రవేణియై యెసఁగుదాని 275

క. జనకునకు దశరథునకు
నమగగుటన్వారికిం బ్రియంబుగ సీతా
తనయులకున్ సంస్కారము
లొనరించెన్ శాస్త్రవిధిని యోగజ్ఞుండున్ 276

## వాల్మీకి కుశలవులకు రామాయణ కావ్యగానము నేర్పుట

సీ. కుశ చయంబుల చేత గోపుచ్ఛలోమ సం
ఘంబుచే నున్మృష్ట గర్భవాస
సమధిక క్లేదులై యమరుట కతమున
వాల్మీక సంయమి వారి కొసఁగె
కుశలవ నామముల్ కొంత బాల్యము చన్న
జదివించె నామ్నాయ సమితినంగ
సహితంబుగా నంత స్వప్రబంధము నాది
కావ్యముఁబాడెడు క్రమము నేర్పె

తే. వీతి హుూత్రయుతము మాడ్కి వెలుగు భరతుఁ
డాదియగు రామ సోదరు ప్రాణనాథ
పతులు యందట్ల యాత్మీయ సతుల యందు
గనిరి యిద్దఱి నిద్ద ఆ దనయమణుల 277

సీ. సోదర దర్శనోత్సుకుఁడు శత్రుఘ్నుండ
మంత్రి శుభాశ్వనామ కులనాత్మ
సుతుల నిద్దఱ బహుశ్రుతులును శత్రుఘా
తినులును నై చాలఁదేజరిల్లు
భూనుత మధురాభి దానంబు విదిశాఖ్య
యనుఁగల్లు పురముల నునిచి కదలి
మైథిలి భవగాన మాధురీ నిష్పంద
వన్యమృగంబైన వామలూరు

తే. పుత్రు మహితాశ్రమము తత్తపోవ్యయంబు
నోరువక దాటి సంస్కార యుక్త రథ్య
యగు నయోధ్యఁబ్రవేశించె నచటి జనులు
లవణు జంపిన కతన గౌరవము సేయ 278

## శత్రుఘ్నుఁడ యోధ్యఁజేరుట

వ. ఇట్లు సాకేత నగరంబు ప్రవేశించి రాజ సదనంబు సొచ్చి సత్త్వ గుణ గరిష్ఠులగు సభాసదులసేవింప, సభామధ్యని విష్ఠుండగు రామభద్రు నసాధారణ పతిత్వంబు వసుమతికి సీతాపరిత్యాగం బువలనం గలుగఁజేయు వానింగనుంగొని సాష్టాంగవందనం బాచ రించి, కాలనేమి, క్రవ్యాద మర్దనంబు చేసిన గరుడవాహనుండురా

తురాసాహుండునుం బోలె లవణాంతకుండని తను నతఁడు ప్రీతుండై యభినందించి యడుగ గమనం బాడియుఁబ్రత్యాగతి తుద యునుంగా నంత వృత్తాంతంబును నెఱింగించి యవసరం బగు నప్పుడు తానె తెలుపన్దలంచిన ప్రాచేతసుని శాసనంబునం జేసి జానకీదేవి వలన సంతానలాభం బగుట సెప్పకుండె నంత నొక్కనాడు

## విప్రబాలకుని మృతి

క. జానపదుఁడొక్క విప్రుఁడు
సూనునిగ డజిన్నవాని శోకావిలుఁడై
భూనాథు హజారంబున
బీనుంగును డించి యేడ్చెఁబెను దతోడన్ 279

క. ఓ వసుధ నీవు దశరథ
భూవల్లభు బాసి రాము బొందిన కతనన్
కేవల కష్టంబున కుం
దావలమై శోచ్య నైతిఁదల పోయంగన్ 280

వ. అని పలవింపు చుండ

క. ఆ విప్రశోక హేతువు
తావిని లజ్జించి రామధరణీపతి ము
న్నావార లేలు భూమికి
రావెరచు నకాల మృత్యు రభసంబనుచున్ 281

తే. అనుచు చింతించి క్షణమాత్ర మతల కుందు
మని మహీసురు నూరార్చి యాత్మఁదలచిఁ
బుష్పక విమానమును సూర్యపుత్రుబట్టి
శిక్ష సేయంగ నప్పుడు పేక్షఁబుట్టె 282

క. తలచిన వచ్చిన పుష్పక
మెలమిన్ శస్త్రములు ఁదాల్చి యెక్కి ప్రతాపం
బలవడ వెడలెడు రఘుపతి
బలికె న్వేస గగనవాణి ప్రస్ఫుట ఫణితిన్ 283

తే. రామ ప్రజలందు నీ కపరాధ మెద్ది?
గలిగెనో యది జాగ్రత వెలయ నరసి
తత్ప్రతిక్రియగావింపు దాన నీకు
నబ్బుగృత కృత్య లక్షణంబని నతండు 284

తే. గగన భారతి పలికిన కరణి నఖిల
వర్ణ ధర్మంబులరయుచు దూర్ధ చలిత
కేతన విమాన మెక్కి దిక్సీమ లెల్ల
శోధనము చేసికొను చొక్క చోటజూచె 285

## శంబూకవధ

క. అలఘు మహీరుహ శాఖ
దల క్రిందుగ వేలుకొనుచుఁదప మతినిష్ఠన్
జలిపెడు ధూమారుణనే
త్రలసితు స్వర్గాభిలాషు ఁదాపసునొకనిన్ 286

తే. కాంచి, తత్కులనామ లక్షణము లడిగి
యతఁడు తనపేరు శంబుకుండగుట కులము
నాలుగవ యది యొౌటయు నాక సుఖము
కోర్కియనియునుఁదెలుప ఁగాకుత్స్థవరుఁడు 287

తే. తపము సేయ ననర్హుఁడీతని కతమునఁ
బ్రజలకు ననర్థములు చాలబరిఢవిల్లు
చంపుటకు యోగ్యుఁడనియు నిశ్చయము చేసి
యడి దమకించి రఘుపతి హస్తమునను 288

క. ప్రాలేయ జుష్ట కేసర
జాలంబగు జలజమట్ల చటులాగ్నికణ
వ్యాలీఢ శ్మశ్రుచయో
త్తాలంబగు తన్ముఖంబు ధరణింజేర్చెన్ 289

క. తనజాతి కర్హంబగు
పనిమైనను ఁదపముఁచేసి పడయుంగా నో
పని శూద్రుడొందె సద్గతి
జనపతియగు రాముచేతఁజచ్చిన కతనన్ 290

క. జనవిభుఁడు రామభద్రుఁడుఁ
గనుఁగొనియెంద్రోవలోన నగస్త్యమహాత్మున్
వినుత శరత్కాలంబున
వనజాహితుఁగన్నయట్లు వర్ధితతేజున్ 291

చ. కనుగొని యమ్మునీంద్రుఁడనుకంప మెయిన్ దనకున్విపీత మా
వననిధి నిష్క్రియంబుగను పుబ్బున నిచ్చిన దేవయోగ్య మం
డనము నొసంగినన్ జనకనాథ సుతాగళవర్తనంబు మా
నిన చెయిపాచి యందుకొని నెమ్మదలిర్పగ మర్లెఁబ్రోలికిన్ 292

సీ. అంతకుమున్న ప్రాణన్వితుండైనట్టి
సుతుతోడఁగూడి భూసుర వరుండు
తొలుత శ్రీరాముని దూషించిన యఘంబు
బహువిధస్తుతులచే బాపుకొనియె
అంతకు బారికి నగపడ్డ ద్విజ సూను
ప్రాణముల్ దెచ్చిన రాఘవుండు
వాజిమేధముసేయు వాంఛతో బిలుపింప
సురరిపు కపినరేశ్వరులు వచ్చి

తే. యంబుదము నీళ్లచేత సస్యమునుఁబోలె
కానుకలచేతఁదనిపిరి భానుకులుని
సేవ్యుఁడంచు నిజస్వాంత సీమఁదలఁచి
భక్తి యాసక్తి యనురక్తిఁబరిఢవిల్ల 293

## శ్రీరాముఁడశ్వమేధము సేయుట

తే. సకల దిక్కుల నుండి యుత్సాహ మెసఁగ
మౌనులరుదెంచి రొక్కభౌమములె కావు
డంబుగలయట్టి జ్యోతిర్మయంబు లైన
యోగ్య మంజులధిష్టంబు లుజ్జగించి 294

శా. లోకాలోక పితామహాంగము బలెన్ శ్లోక్యస్థితిం దాల్చె నా
సాకేతాఖ్యపురంబు దీప్తచతురంచద్ద్వార వక్త్రంబు ధా
త్రీకాంతా ప్రకరంబు మౌనిచయమున్ దిగ్దేశ దేశాగతా
నేక బ్రాహ్మణ ముఖ్యజాతు లువశ ల్యేలా స్థలిన్ నిండినన్ 295

తే. సవన శాలా ప్రవిష్టుఁడౌ జనక విభుఁడు
జానకీజాని మైథిలీ సాధ్వినుజ్జ
గించుటయు శ్లాఘ్యమయ్యె నక్కిరవాణి
భర్మపాంచాలికా కృతి భార్యయగుట 296

## కుశలవుల రామాయణగానము

సీ. శాస్త్రోక్తమగుకంటెఁజాల నెక్కువ రైన
సంభారములు ఁగల్గిజరిగె మఖము
సవనవిఘ్న క్రియాసాధకులైనట్టి
రాక్షసుల్ క్రతుకార్య రక్షులైరి
యా సమయంబున నాచార్య చోదితు
లై కుశలవులవనిజా కుమా
రులును వాల్మీకి మౌని ప్రకల్పి తంబైన
రామాయణంబనురక్తి తోడ

తే. నచటనచ్చటఁబాడంగ నఖిల జనులు
సంతసించిరి శ్రీరామచంద్రు చరిత
వామలూరుజు కలిత సుస్వరముఁగల్గు
కుశలవులపాట యెవరికి గుఱుతు రాదు? 297

తే. రసికులగు వారు వారల రామణీయ
కమ్ము రూపమ్ము గానమ్ము గీతియు దెల్ప
సాను జుండౌచు రాముఁడయ్యర్భక ద్వ
యమ్ము నీక్షించెఁ బాటయు నాలకించె! 298

క. చేతోగతి మేకాగ్రం
బై తద్గీతంబు వినుచు నశ్రుముఖంబౌ
నాతని సభ హిమ స
హితప్రాతర్నిర్వాత వనము భంగింబొల్చెన్ 299

క. వారి వయోవేషా కృతు
లారసి రఘురాము పోల్కియనుచు జనుల వి
స్మేరా శయులై ముదము
స్ఫూరిరి నయన ప్రకంపగుణముల తోడన్ 300

తే. నృపమణి ప్రీతిదాన నిస్స్పృహత నెట్లు
విస్మయాత్మకులైరట్లు వెలయువారి
విపుల నైపుణ్య మహిమచే విస్మయంబు
జెందరైరి మహీజన శ్రేణు లపుడు 301

ఉ. అంతట రాఘవుండడిగె నాదృతి నా పృథుకాగ్రగణ్యులన్
చెంతకుఁబిల్చి మీకెవరు నేర్పిరి గానము? నేకవీంద్రుచే
నెంతయు రమ్యమై పరగు నీ కృతి నిర్మితమయ్యె? నాధరా
కాంతున కక్కుమారకులు గ్రక్కునఁజూపిరి వామలూరుజున్ 302

వ. ఇట్లక్కుశలవులు వాల్మీకిం జూపిన

క. ఆ వాల్మీకికి రామ
క్ష్మావిభుఁడనుజులును దాను సాష్టాంగబున్
గావించి రాజ్యదేహము
లావశ మణివశము చేసె నమితప్రీతిన్ 303

చ. తపసియు రామభద్రునకుఁ దావక నందనులీ కుమారకుల్
నృపవర! యంచుఁదెల్పి యతనిన్ వెస యాచన చేసె నాపయిన్
గృపఁగలదేని జానకి నకిల్బిష చిత్త, పరిగ్రహింపు వ్య
ర్థపు నెపముల్ ఘటించుటిది ధర్మమె దాశరథీ దయానిధీ! 304

వ. అనుటయు సవినయంబున నత్తపోనిధికి దాశరథి యిట్లనియె

చ. అనల విశుద్ధయయ్యె జనకాత్మజ నాయెదుటన్ సురారి దు
ర్జను డగుటన్ ప్రజాతతికి ఁజాలదునమ్మిక నాకు బోలెనీ
జనులకు బ్రత్యయం బొలయు చందము చేసిన మీయనుజ్ఞచే
వనజముఖిన్ సపుత్రక నవశ్యముఁగైకొనువాఁడ సంయమీ! 305

తే. తనదు సిద్ధిని నియమ బృందములచేత
బలె స్వశిష్యులనమ్మహీపాలు పలుకు
విని మునీశ్వరుఁడా శ్రమోర్వీతలమున
కనిచి పిలిపించె జానకి నతిరయమున 306

క. మరునాడు రామభద్రుఁడు
పురిగల ప్రజనల్లఁగూర్చి ముని బిలిపించెన్
ద్వరమై ప్రస్తుత కార్యము
తెలుగపౌరులకు తేట తెల్లము సేయన్ 307

మ. స్వర సంస్కారము శబ్దశుద్ధి గలయా సావిత్రి చందంబునన్
వరపుత్ర ద్వయ యుక్తయై మెఱయు నవ్వైదేహితోఁగూడబం
ధుర కాంత ప్రసరాభిరాముఁడగు భానుండుంబలెన్ బోల్చెదా
శరధి జ్యేష్ఠుని జేరవచ్చె మునివంశస్వామి హర్షంబునన్ 308

తే. కావికోకలవాఁడు సీతావధూటి
వచ్చుద్రోవకుఁదన చూడ్కిపరపువాఁడు
రాముఁడరుదెంచు చెలి శరీరంబుచూచి
శుద్ధ యనుచును మనమున స్తుతియొనర్చె 309

క. ఆ లేమకాంతి కనుగొన
జాలక కనుగవలు మోడ్చి జనముల్ శిరముల్
వాలిచి యుండిరి పండిన
శాలిస్తోమముల పోల్కి సమకూరంగన్ 310

## సీతాదేవి ప్రతిజ్ఞఁజేసి భూగర్భమునుఁజేరుట

సీ. అప్పుడా రాముని యగ్రభాగంబున
నాసీనుఁడై మౌని యవని పుత్రి
గనుఁగొని పల్కెనిట్లనుచు, నోజనయిత్రి
నీ వర్తనము నందుఁదావుకొనిన
ప్రజల సంశయమెల్లఁబాపుము నావుఁడు
తచ్ఛిష్యనీత పూత ప్రశస్త
జలముల చేత నాచమనంబుఁగావించి
జానకి రావించె సత్యభాష

తే. వాఙ్మనః కర్మముల యందు వరుని పట్ల
దప్పు నడచుటఁదనవద్దఁ దనరదేని
ధారుణీ దేవి నన్ను నిద్ధరనుఁజూడ
నిగుడి యంతర్హిత నొనర్పఁదగుదు వీవు 311

క. ఈ రీతినా పతివ్రత
పేరెలుగున బలుకు చుండ పెలుచన్వెడలెన్
భూలోకంబున నుండియు
దారంబగుఁదేజ మొకటి తటిదుపమితమై 312

తే. అమ్మహాకాంతివలయ మధ్యంబునందు
నహి ఫణాధృత రత్నసింహాసనమున
నుండి కనుపట్టె బాష్పంబు లొలుకుచుండ
ధారుణీదేవి సభయెల్ల ద్రస్తరింప 313

చ. ప్రజలకునెల్లనిట్లుగనుపట్టి ధరాపతి భర్తయంఘ్రి నీ
రజముల మీద దృష్టిఁదనర న్వినయంబున నున్న మైథిలీ
నిజ విపులాంక భాగమున నిల్పితిరోహితయయ్యెలక్ష్మణా
గ్రజునకుఁజేరె జానకి పరాకుననుండకు మంచు బల్కుచున్ 314

క. సీతాప్రత్యార్పణ తన
చేతో గతి గోరి విల్లు చేపట్టె ధ
రిత్రీ తర్జన కడరెడు నా
భూతల పతి వీక గురుఁడు భోరున నుడిపెన్ 315

వ. ఇట్లు త్రికాలవేదియగుట నవశ్యభావియగు కార్యంబని తలంచి గురుండు వారించినం గినుక చాలించి రామభద్రుండు సవనావశిష్టక్రియలు నిర్వర్తించిము నిజనంబులకు మిత్రవర్గంబునకుం బురస్కార పూర్వకంబుగా ననుజ్ఞ యొసంగి సీతానిహిత స్నేహంబు తత్కుమారుల యందు నిలిపి వారల గారవింపుచు నుండె. యంత

చ. భరతుని మేనమామ ప్రియ బాంధవుఁడైన యుధాజి దాఖ్యుఁడా
దరమున చెప్పిపంపుటయు దాశరథ ప్రవరుండు సింధు నా
మరుచిర దేశముం గరుణమై నొసగెం నిజదత్త వైభవాం
కురుఁడగు కైకయీసుత తనకుంరిపుభంజన శౌర్యశాలికిన్ 316

సీ. భరతుండు నగ్రజు పనుప్పన నటకేగి
యచట గంధర్వుల ననిదెరల్చి
యాయుధ త్యాగులై యాతోద్య ధారులై
వెలయునట్లుగఁజేసి విక్రమించి
తక్ష పుష్కర నామ తనయుల నిద్దర
దన్నామ యుత రాజధానులందు
నభిషేక యోగ్యుల నభిషేక మొనరించి
క్రమఱవచ్చె రాఘవుని కడకు

తె. నంత సౌమిత్రి రఘుభర్త యాజ్ఞ నాత్మ
సంభవుల నంగదుండునుఁజంద్రకేతు
డనెడు వారల దారా పదాఖ్య దేశ
మునకు రాజుల జేసెఁబ్రమోద మడర 317

చ. కొడుకుల నిట్టుదేశములకుం దొరలై విలసిల్లు నట్లుగా
గడక నొనర్చి పంక్తిరథు గాదిలి సూనులు భర్తృలోకమున్
బడసిన ముగ్గురమ్మల గ్రమంబున బిండ సమర్పణా దులం
దడ యకఁదృష్టి నొందగ ముదంబున జేసిరి భక్తియుక్తులై 318

వ. అంతఁగొంతకాలంబున నొక్కనాఁడు

## యమధర్మరాజు మునివేషదారియై శ్రీరామచంద్రుని చూడవచ్చుట

క. అంతకుఁడొకమునియై యే
కాంతంబునవచ్చి రాముగనుఁగొని పలికెన్
మంతన మాడెడు తఱి మన
ప్రాంతమునకు వచ్చువాడు త్యాజ్యుండనుచున్ 319

క. నావుఁడు నొడబడి లక్ష్మణు
గావలి గాద్వాస్థుఁజేయ కపట ముని
దేహ వాసమునకు రమ్మని
యావిభునకుఁజెప్పి బ్రహ్మయానతి యనుచున్ 320

తే. వారి సమయం బెఱింగి యుద్వాస్థుఁడైన
లక్ష్మణుఁడు జేసె నాజ్ఞకుల్లంఘనంబు
రామదర్శన లోలు దూర్వాసమునిని
శాపభయమున వారింప నోపలేక 321

క. సరయూతీరంబునకున్
సరగునజని లక్ష్మణుండు సత్యము జేసెన్

భరతాగ్రజుని ప్రతిజ్ఞను
వరయోగ విధాన దేహ వర్ధనుఁడ గుచున్ 322

## శ్రీరామావతార పరిసమాప్తి

తే. తనదు నాల్గవ యంశమౌ తమ్ముఁడిట్లు
మున్నుగాగ త్రివిష్టపంబునకు జనిన
శిథిలుఁడై యుండె రాఘవ క్షితిప మౌళి
మహీంద్రిపాదస్థమైన ధర్మమునుఁబోలె 323

సీ. కుటిల విద్విడ్గజాంకుశు కుశు సత్ప్రాక్తి
భవమహానందాశ్రులవుని లవుని
సరస కుశావతీ పురమున విభవ సం
పన్న శరావతీ పట్టణమున
నుర్వీశ్వరులఁజేసి యునిచి సుస్థిర బుద్ధి
రఘురాముఁడగ్ని పురస్సరముగ
సానుజుఁడై యుత్తరాశా ముఖంబున
నతిశూన్యగేహమాత్రా వశిష్ట

తే. యైన సాకేత నగర మత్యంత భక్తి
వెంటఁజనుదేర కపిదైత్యవీర వరుల
తోడ నీపకోరక సమస్థూల పౌర
చాక్షుషోదక సక్తమౌ సరణి బోయి 324

చ. మనుకులభూషణుం చినకుమారుఁడు చెప్పినదాన యానతిన్
మనసున వెట్టి పుష్పక విమానము మెట్టి దయాళుఁడాశ్రితా

వనుఁడును నౌట నాసపడి వచ్చినవారికిఁజేసెఁబెద్దని
చ్చెన సరయూనదిన్ దివిజశేఖర పట్టణ వప్రమెక్కఁగన్ 325

తే. అపుడు సరయువులో మున్గునట్టి జనుల
దైన సందడి గోప్రతరాభమయ్యె!
నందుచేఁదీర్థమది తదాహ్వాయముఁదాల్చి
భూతలంబున నుతికెక్కెఁబూత మగుచు 326

క. దేవాంశోద్భవులగు సు
గ్రీవాదుల కమరతాస్థగిత పౌరులకున్
గావించెన్ స్వర్గాంతర
మావిష్టుండైన రాముఁడా ధృతి వెలయన్ 327

మ.స్రగ్ధ
అమరేంద్ర ప్రీతిగా నొయ్యన దశముఖ ముఖ్యాసుర శ్రేణులంగూ
ల్చి మహిజాలించి రామక్షితి పతి గొనియెన్ శ్రీశరూప స్వమూర్తిన్
శమసాశా కిన్నరాధీశ దిగుపగత భాస్వ ద్యశస్తంభముల్ గా
గ్రమమొప్పం గైకసీపుత్రక పవనజులన్ బ్రాజ్ఞులన్నిల్పి యంతన్
328

## అశ్వాసాంతపద్యములు

మ. శృతమంజీర శరాతిదూర చిదచి చ్చేష్టాద్వయాధార సం
శ్రిత మందార సమాధి నిర్భర విపశ్చిన్మానసాగార వా
క్పతి విస్తారకసాలహార విలసత్కండేందు కోటీర ర
క్షిత యక్ష వ్యవహార మార మద నిశ్శేష క్రియాధూర్వహా 329

తరళము॥
కుటిల కుంజర దైత్య దోర్బల గోత్రరాట్కులిశా కృతీ!
నిటల సంఘటితాంజలీ వ్రజనీరజాసన దిక్కృతీ!
జటి సమూహ మనః పయోరుహ శైశవాన్విత ఋక్కృతీ!
వట మహీరుహ మూలమందిర వర్ణ నిర్జితచందిరా! 330

## గద్య

ఇది శ్రీమదాపస్తంబ సూత్ర భారద్వాజ గోత్ర తిమ్మరాజపుత్ర మార్గసహాయేశ్వర చరణారవింద మిళిందాయమాన మానస బచ్చలికుల పయః పయోధిరాకామృగాంక వీరవెంక ప్రధాన ప్రణీతంబైన రఘువంశంబను మహాప్రబంధంబునందు చతుర్థాశ్వాసము.

* * *

# రఘువంశము

## పంచమాశ్వాసము

కం. శ్రీ వామదేవ మౌని
ప్రావీణ్య మనః పయోజ భాస్వత్పీఠా
ధ్యావేశితాంఘ్రి కిసలయ
మావరసుత భూరిమాయ మార్గ సహాయా! 1

వ. అవధరింపు మనంతర కథా ప్రవర్తనం బెట్లనిన

చ. మిగిలిన యేడ్గురుం గుశు నమేయ విహాయిత ముఖ్యసర్వపు
ణ్య గుణ సమూహమున్ ప్రథమమైన భవంబునుఁగల్గి జ్యేష్ఠుఁడై
తగుట ననర్ఘ్య రత్న సముదాయము లంబరితృప్తుఁజేసి రు
ష్టగు కులులందు భ్రాతృజన సౌహృద మిట్లన చెల్లుఁదొల్లియున్
2

ఉ. ఆ యెనమండ్రు సేతు కృషి హస్తినిబంధన పాశుపాల్య ము
ఖ్యాయత కర్మయుక్తమగు నవ్యయ సంపదచేఁదనర్చి శో
భాయుతులై పరస్పర విభక్త మహిన్పొలిమేరదాట రా
తోయధి సప్తకంబు తమ తొల్లిటి వేలలు మీరనట్లుగన్ 3

ఉ. దానగుణ ప్రసిద్ధులగు తద్రఘువీరుల దైనకేశ వి
ద్యాను పమాశ బుట్టిన శుభాస్పదవంశము సామవేద మా
త్మానఘజన్మ హేతువయి యష్టవిధంబుల భిన్నమైన యా
శానిరవద్య నాగముల సంతతియున్ బలె వృద్ధిగైకొనెన్ 4

వ. ఇట్లప్పంక్తి రథతనయ తనూభవులెనమండ్రునుం దమ సౌభ్రాత్రం
బు సకలలోకవిస్మయకరంబై వెలయం దమ తమ జనకులిచ్చిన
రాజ్యంబు లేలుచున్నంత

చ. కనుగొనియన్ కుశాఖ్యుఁడొక ఘుస్రము నందలి యర్థరాత్రి గూ
ర్కిన పరివారముల్గలిగి కించిదనుజ్జ్వల దీపసంఘమై
తనరిన పాన్పుటింట విశదంబగు బోధముఁదాల్చియుండి మున్
గనని ప్రవాస భర్తృలలనా సమవేషనుగాంత నొక్కతెన్ 5

## అయోధ్యానగర్యధిష్ఠానదేవత మొఱపెట్టుట

వ. కాంచి విస్మితుండై యున్నంత

చ. జయజయ శబ్ద పూర్వముగ సజ్జన సత్కథ రాజ్య వైభవో
దయునకు, కీర్తిమంతునకు, దక్షు, విపక్ష నిహంతకున్, దయా
మయునకు, బుద్ధిమంతునకు, మానవతీమణి యాకుశావనీ
ప్రియునికి దద్దయు న్నిలిచి ప్రేమ యొసంగగఁజేసె నంజలుల్ 6

చ. చకిత మృగాక్షి, సుందర ప్రసూన శిరీష తనూ విలాసినిన్
సకియను గాంచి, రాజు చకితుండయి యబ్బురమాత్మనిండ జా
నకి కొమరుండు పాన్పువలనంబెడబాసిన పూర్వకాయమున్
వికసిత నేత్రముల్గలిగి వేగిర మొప్పఁగఁబల్కెనింతకిన్ 7

తే. ఎవ్వతెవు?నీవు? నీమగఁడెవ్వఁడేమి
పనికి వచ్చితి? నాపజ్జకనుపమాంగి!
రాఘవుల మానసము పరప్రమదలందు
విముఖమౌటరెఱింగి నీవిధముఁదెలుపు! 8

చ. అనవుఁడునిట్లనుం దరుణి యాతనితోఁగుశమేదినీశ! నీ
జనకుఁడు సర్గపట్టణము చాయకుఁబోవుచు సర్వపౌరులన్

దన వెనువెంట రాఁబనిచి తర్లుటఁజేసి పురాధిదేవతన్
గనుక ననాథనై యున్కి నాకు ననర్హమటంచుఁజింతతోన్ 9

చ. దొరఁగనుపింపకున్కి నతిదుర్బల భావముజెందె ఛిద్రమై
తొరగిన కోటయున్బొలుపు దూలిన యట్టములున్విశీర్ణ సుం
దర బహు తల్పముల్గలిగి నా విడుపట్టపరాద్రిలీన భా
స్కరమును నుగ్రవాత హత కందమునైన దినాంతముంబలెన్ 10

మ. మునుపె దీర్ఘికలందుఁగల్గు నుదకంబు ల్గామినీ హస్త తా
డన వర్ధిర మృదంగ నాదములతో డన్నీటు వాటించు న
య్యనఘాంబు ప్రకరంబు లిప్పుడు లులాయస్థూల శృంగాహతిన్
జననంబందిన భీకరధ్వనుల నాచ్ఛాదించు నాఘాతతిన్ 11

చ. మునుపటి భంగిమద్దెలలు మ్రోగకయుండుటఁజేసి యాత్మన
ర్తనములు మాని యావసనదండము లెల్లను నష్టమౌటచే
ఘనతరు శాఖలెక్కి కటుకానన పావక దగ్ధ బర్హము
ల్చెనుపుడు నెమ్మిపిండుఁదలపించును వన్యమయూర
బృందమున్ 12

శా. ప్రాసాదంబుల మెట్లు లత్తుకలచే భాసిల్లు యోషిత్పదు
న్యాసంబు ల్వెలయంగ మున్నెసగు సద్యశ్శంబర గ్రామణి
గ్రాసద్వేపిన వాస సిక్త చరణాక్రాంత స్వరూపంబులై
చూసెన్వారికి సాధ్వసంబిపుడు నిఁచున్ జానకీనందనా! 13

చ. సరసకరేణుదత్త బిస సంగ్రహలోల గజంబులైన చి
త్తరువుల వ్రాసినట్టి బలితంపు కొలంకులు గాంచిసింగముల్

చరణ నఖాంకుశాహతుల సత్యమతంగజ సంచయభ్రమన్
బరియలు సేయు తత్కరిగణంబుల కుంభములిప్పుడో గుశా! 14

చ. ఉపగత ధూసర క్రమ సముజ్జ్వల వర్ణములందనర్చు చౌ
క్కపుఁజిగి నొప్పు మాడువుల కంబములంజెలువొందు నాఁడు బొ
మ్మపదువు గొప్పచన్గవలు మాటికి గప్పెడు పైటకొంగులై
యపరిమితాహికాయనిచయంబుల కుప్పసముల్ కుశాధిపా! 15

చ. నిరుపమ మౌక్తిక ప్రకర నిర్మలముల్ సరసీరుహద్విష
త్కరములు కాలభేద జనితంబగు నైల్యము గల్గు సున్నమున్
తఱచుగ నింతనంత బెడిదంబుగ మొల్చిన గర్దిపోచలున్
నెరసిన మేడలందు రవణింపవు రాత్రుల వేళనో నృపా! 16

చ. మెలతలు పాణిపద్మముల మెల్లన కొమ్మలు వంచియే ద్రుమం
బులకు సమంబు లెంతయుఁబ్రమోదము తోడుతఁగోతురాన గం
బుల నట విప్లవంగములు ఘూర్ణపుళింద గణంబు చాడ్పునన్
బలుమరుఁగాసి పెట్టు జనపాలక తోటలలోన నిచ్చలున్ 17

ఉ. రాతురులందు దీపనికరంబులు లేక, దివంబులందు కాం
తాతి మనోహరాస్య నివహంబుల సంగతిలేక, ధూప ధూ
మాతత వర్తనంబు విడనాడిన సౌధ గవాక్ష రంధ్రముల్
లూతల తంతు సంతతికి లోనయి యున్నవి యేమి సెప్పుదున్ 18

చ. పులినములం బలిక్రియల పొందిక లేక, వధూ కుచాంగరా
గలలిత వాసనాభరము గాసగ లాక, తటాబ్ర్ఛ పుష్ప మం

జుల సదనంబు లెల్ల జన శూన్యత జెందిన తొంటి నాళులన్
కలకల నిస్స్వనంబుల దొఱంగి కన్నీళ్లులఁదోగి పొక్కెదన్ 19

ఉ. కావున,యిక్కుశావతి యికన్విడనాడి యయోధ్య చేరగా
భూవర నీవు యోగ్యుఁడవు మున్ను భవజ్జనకుండు దుష్టదై
త్యావళి జంప నూదిన నరాంగము గ్రక్కున నుజ్జగించి యిం
ద్రావరజప్రకారమగు నవ్యయమూర్తి గ్రహించు కైవడిన్ 20

తే. అట్లసేయుదునని రాఘవాగ్రగణ్యు
డయ్యువిద నెయ్యమున కాత్మనలరి యొప్పె
అంతఁబురదేవ తతి రోహితాంగ యయ్యె
సమధిక వ్యక్తవదన ప్రసాద యగుచు 21

క. వేవిన నరపతి రాత్రిటి
యా వృత్తాంతంబు సెప్పెనఖిల ధరిత్రీ
దేవతలకు దార దివిని
కావించిరి వినుతి నగర కాంక్షితు నతనిన్ 22

## అయోధ్యకు కుశునిరాక

ఉ. అంత ప్రయాణ యోగ్యదినమందు కుశావతి నగ్రజాతి క
త్యంత ముదంబుతో నొసఁగి దాశరథి ప్రియనందనుండు శు
ద్ధాంతము తోడ సైన్య సముదాయము వాయువు నభ్ర బృందమ
ట్లెంతయుః భక్తితోఁగొలువ నేపున తర్లె నయోధ్య కైవెసన్ 23

చ. గజములు కేళి శైలములుగా నరదంబులు గొప్ప యిండ్లుగా
ధ్వజములు పుష్పిత ద్రుమ వితాన విలాస సమేత నిష్కుట
వ్రజములుగాగ జంగమ పురంబున నెంతయు నొప్పె సైన్య మ
య్యజ తనయాగ్ర పౌత్రుని ప్రయాణమునందు మనోహరాకృతిన్ 24

తే. మంజులచ్ఛత్ర నిర్మల మండలమున
వరలు కుశుచేత ఁబూర్వ నివాసమునకు
వేగ నడిపింప బడుసేన వెలసెజంద్రు
నితనితావేల సముద్రంబు రీతి నపుడు 25

చ. పయనము నందనర్చు నరపాలుని సైన్యము సేయు పీడకున్
భయపడి యోర్వలేక యతిబంధుర భూరి పరాగ డంభముం
గయికొని యుర్వరా లలనగ్రక్కున విష్ణుపదంబు మెట్టి ని
శ్చయము ద్వితీయనాకమని సర్వజగజ్జన మెన్నుచుండగన్ 26

తే. ఉన్నపురిలోన నుండి యయోధ్యకరుగు
యత్నమునఁ బోల్చి నడచు సైన్యంబు త్రోవ
నెచట గనుపట్టు నచట నా నృపతి కొసఁగు
భూరి సామగ్రియుత మనుబుద్ధి నపుడు 27

చ. కరి మదవారి సేకమున ఖర్వతురంగ ఖురాగ్ర ఘాతయున్
బొరసిన త్రోవ లోనపుడు పొందె పరాగము పంకభావమున్
దరగకయుండు కర్దమ మనర్గళ రూషిత రేణు చిహ్నమున్
ధరణి వడంక నంకుశ పతాకిని మార్గము మెట్టుచుండగన్ 28

చ. బహువిధ భిన్నరూపమగు పార్థివసైన్యము త్రోవరోయుచున్
మహదసమాన వింధ్యనగమధ్య నితంబములందు నిల్చియ
గ్గుహల ప్రతిధ్వని ప్రకర కుంభన గల్గ నొనర్చునేణ బృం
దుహితయ పోలె దిక్చయము తోచె వికారము సేయు రంతుచేన్
29

ఉ. గైరిక ముఖ్యధాతువులు(గ్రమ్మిన తుంగ శతాంగనేమితో
భేరులు తూర్యము ల్మొరయ ప్రీతి యెసంగ బులింద బృందముల్
పారెకు(దెచ్చుకానుకల చందము చూచుచు వింధ్య శైలమా
భూరమణుడు దాటె నిజభూరి చమూధ్వని మిన్నుముట్టగన్ 30

మ. కరులన్ సేతువు(జేసి యడ్డముగ వేగంబారు గంగానదిన్
త్వరమై దాటు వసుంధరాపతికి యత్నప్రాప్త బాహుళ్య చా
తుర రూపంబు వహించి మింటి కెగయన్ బ్రారంభమున్జేయుని
ర్భర చాంచల్య గరున్మరాళములు శోభాపూర్ణ చంద్రాభముల్ 31

తే. అతడు సద్భక్తి వందనంబాచరించె
కపిలముని రోష భస్మప్రకార వేష
పూర్వనిజ వంశరాజన్య మోక్షదాన
చణ పయోజాహ్నవికి నౌ ప్రచారయుతకు 32

చ. దినముల(గొన్నిటన్ పథమతిక్రమిదంబుగ జేసి యక్కు శా
వనిపతి యంతట న్విబుధ వందితమౌ సరయూ తటంబునన్
గనియె బవిత్రవేదికల(గన్పడు నుజ్జ్వల సప్తతంతు యూ
పనివహమున్ స్వపూర్వజనపాలనిబద్ధము (గోటిసంఖ్యమున్ 33

చ. కుసుమిత వృక్షజాలముల కొమ్మలు సారె జలింప జేయుచున్
వెసపరయూ తరంగముల విప్పగుశైత్యము సంగ్రహించుచున్
బిసరుహ బంధువంశ నరనేత్రు పురీవన బృంద వర్తన
శ్వాసనుఁడెదుర్కొనె న్నడచి వచ్చి యలంత గలంగు సైన్యమున్ 34

మ. కులనిస్తారకుఁడున్ బలాఢ్యుఁడు రిపుక్షోభాతి దక్షుండు పౌ
రులకు న్నెయ్యుఁడునైన యాకుశుఁడు చారుస్థాన సానందమం
జుల బాహ్యాంగణ సీమలందు నిలుమంచున్ బంచెఁదత్సైన్యమున్
జలదుత్తుంగ నిజధ్వజప్రబల వస్త్రాక్రాంత దిక్చక్రమున్ 35

చ. అవనిపుఁడాజ్ఞయిచ్చుటయు నంతట నిల్చి జనంబు యో
గ్యవస్తువులు ననేక సాధనతతుల్పమకూర్చి యలంకరించి రు
త్సవ రహితస్థితిన్ గనిన తత్పురి నుగ్రనిదాఘ తప్తమౌ
నవనిఁబరౌ విసర్గమున నంబుదముం బలె నూతనంబుగన్ 36

తే. అంత జాతర సేయించె నతఁడజాది
బహుజనవ్రాత ముపహార ఫణితిఁదాల్ప
నియమయుత వాస్తువిధి తద్జ్ఞచయముచేత
సుర గృహ పరార్థ్యమైన యప్పురమునకును 37

తే. తనదు తద్జ్ఞత లోకంబు వినుతి సేయ
విభుఁడతఁడు రాజ భవన ప్రవేశ మయ్యో
గాముకుఁడు కాంతహృదయంబు కరణి నంత
దగిన యిండ్లను జీవి బృందమున కొసఁగి 38

చ. అనుగత పూర్వశోభయగు నప్పురి యందు వసించె మైథిలీ
తనయుఁడు నిస్పృహాశయత మరల్చె పురందరుఁడేలుచుండ స్వ
ర్గనగర భూరివైభవ పరంపర యందు గుబేర పట్టణా
భినవ సమగ్ర సౌఖ్యముల పేరిమి యందును నీసడింపుచున్ 39

వ. ఇట్లుకుశుండు సాకేతనగరంబధిష్ఠించి రాజ్యసుఖంబనుభవింపు-
చున్నంత.

శా. శాలాసీమలయందు కంబముల నంచల్లీల గన్పించు ను
త్తాలా నేకపములన్ తురంగ చయనం దన్మందు రాస్థానముల్
లాలిత్య క్రయవస్తుపూర్ణ విపణుల్ రాజిల్లు నవ్వీడు నా
నాలంకారయుతాంగ సుందరి వలెన్ భాసిల్లె వర్ణ్యాకృతిన్ 40

వ. అంత

## గ్రీష్మర్తువర్ణనము

ఉ. ప్రేమ బ్రవేశమై వెలసె గ్రీష్మము సంతత పాండువర్ణ శో
భామహిత స్తనద్వయ విభాసుర హారము నూత్నమౌక్తిక
శ్రీమిళితాంతరీయము గరిష్ఠ ముఖానిలకంపితోత్తరీ
యామల రూపమున్నగు ప్రియాకృతిఁదెల్పుటకున్పలెన్వెసన్ 41

తే. అరుణుఁడాగ స్త్యదిజ్మార్గ మంతరించి
యొద్ద కరుదేర కనుగొని యుత్తరాశ
శైత్యయుత హర్షబాష్ప వర్షంబు గురిసె
నా ద్యజించె హిమ స్రుతి హైమవతిని 42

తే. దివసము ప్రవృద్ధతాప వృత్తిని వహించె
క్షణదయ త్యర్థ్య తన్వియై కాన నయ్యె
ప్రణయ కలహ ప్రచార దంపతుల మాడ్కి
నవి విరోధాప్తి భిన్నంబులగుచు నుండె 43

చ. దినదిన మిండ్లలోఁగలుగు దీర్ఘికలంజెలువొందు నీరమున్
బెనగిన నాచుతో బెనయు మెట్లు విసర్జనసేయ జొచ్చెనా
వెనుక ప్రకాశ నాళ గణ విభ్రమ యుక్త సరోజ షండమై
తనరిన యా జలంబు కటిదఘ్నముగాఁగఁదొణంగె స్త్రీలకున్ 44

చ. దివస విరామ కాలమునఁ దెల్వి వహించు నవీన వాసనా
భవనములైన మల్లికల బర్విన మొగ్గలపిండు మీదటన్
రవ మొనరించుచున్ మధుకరంబు పదంబులు మెట్టెఁదత్ప్రసూ
న విసరమున్ గణింపఁగ మనంబున ఁగోరిచరించు చాడ్పునన్ 45

తే. స్వేద సహితార్ద్ర నఖ హతి చిహ్నగల్గు
యౌవత కపోలమున వ్రాలుఁదయ్యెదచ్ఛ్ర
తిస్థల చ్యుత భూయిష్ఠ దీర్ఘలగ్న
కేసర శిరీష సుమము సగుప్తరవము 46

చ. సిరిగలవారు మందిర విశేషములన్ హరిచందనాంబు శీ
కర చయ ధౌతముల్ శిశిర క్రమతరోదక యంత్ర యోగ భా
స్వరములునైన స్ఫాటిక దృషన్నివహంబులు మెట్టి గ్రీష్మ వా
సరములు వచ్చు చుండురి యసహ్య మహాతపమైన వేసవిన్ 47

మ. ధృత సాయంతన మల్లికా కుసుమ సందీప్తంబులున్ స్థాన ని
ర్గత ధూపోదిత సౌరభంబులునునై రాజిల్లు కాంతాకచ
ప్రతతుల్ యోగ్యములౌ వసింపనవి చైత్రంబంతముం జెందినన్
శతపత్రాప్తుఁడు నిల్చెఁచేర్మిచెడి యోషాకైశ్య దేశంబులన్ 48

మ. సుమనఃపుంజ పరాగపింజరములై చూపట్టి యింద్ర ద్రుసాం
ద్రమనోజ్ఞ క్రమమంజరుల్ వొలిచె, గ్రోధస్వాంతుఁడై నచ్చరాం
గమున్ దగ్ధంబొనరించె శంకరుఁడు తత్కాండాసన స్యూత మౌ
ర్వీమహా రోషము తోడ ద్రుంచె ననుచున్ వీక్షించు వారెన్నఁగన్
49

చ. అమిత మనోజ సౌరభ యుతామ్ర లతాంతము ప్రాతదైన మ
ధ్యము నవ పాటలంబుఁగడు త్వరతన్ సమకూర్చి యిచ్చి గ్రీ
ష్మము సకలస్వదోష పరిశాంతి యొనర్చు కొనెన్ సమస్తకా
మి మనుజ కోట్ల పట్ల నతి మిత్రుఁడనా నుపకార కర్తయై 50

చ. సకల జగజ్జనంబుల కసహ్యా మహాతప శాలులైన యూ
ష్మక దినముల్ దనర్చు తఱి సంతతమున్ భజనీయులైరి ర
క్షక గుణ సేవ్యపాదులు ప్రశస్తనవోదయ దీప్యమానులున్
ప్రకటులునైన చంద్ర జనపాలకు లిద్దఱుఁ దాపశాంతికిన్ 51

వ. ఆ సమయంబున

## కుశుని జలక్రీడ

ఉ. తీరలతాప్రసూన పరిదీప్తము లోలతరంగజాల సం
చార మరాళజాలము విశాల నిదాఘ దినాతి సౌఖ్య దా

నార భటీయుతోదకమునొ సరయూనది యందు రత్నగ
ర్భారమణుండుఁగోరె నిజభామలతో జలకేళి సల్పగన్ 52

చ. కోరి మురారి సన్నిభుఁడు కూలతలాంతర మందిరంబునన్
జేరి ప్రబుద్ధ ధీవర వినిర్మిత జాల నిరస్తనక్రమై
పారుచునున్న నీట జనపాలక హేళి ప్రభుత్వ మేర్పడ
గా రమణీ సమేత మవగాహన సేయనుపక్రమించినన్ 53

తే. తీర సోపాన మార్గతీర్థ భూమి
నీ పరస్పర కేయూర నూపురాగ్ర
ఘర్షణ క్షుబ్ధ కరపాద గణము చేత
నత్తరంగిణి యుద్విగ్నహంసయయ్యె! 54

తే. చల్లుఁబోండు కాంతల చందమరసి
హస్తధృత వాల విజనరైనట్టి దాని
జామర గ్రాహిణిని ఁబార్శ్వచరినిఁజూచి
పలికె గుశరాజు చిరునవ్వుఁబరిఢవిల్ల 55

ఉ. చూచితె యస్మదీయ బహుసోమముఖీజన గ్రాహ్యమానమై
యీ సరయూ ప్రవాహము సమిద్ధ తదంగ శుభాంగరాగము
ల్వాసన తోడఁబోల్చిన జలంబులు పెక్కులుఁదాల్చె సం
ధ్యాసమయంబు వారిద గణంబులఁగూడి వెలుంగు కైవడిన్ 56

చ. తరిలులితోదకంబు వనితా నయనాంజనమున్ హరించి క్ర
మ్మఱి మధురాగ శోభయుల మన్ననుఁగైకొని నట్టి కాటుకన్

సరగున నిచ్చెగాని యెడ స్థైల్యము గల్గిన యూనదీ జలం
బరయఁగ రక్తవర్ణయుత మౌటకు నేమిగతంబు శాబరీ! 57

చ. పిఱుదుల పెంపు చన్గవల పెద్దతనంబునుఁదాల్చు దేహపుం
బరువున కోర్వలేని తను మధ్యల సహ్యాభరాన్వితాంగ దా
భరణ సమేత బాహువుల భారము లోరిచి నీళ్లుదేలుటన్
కరమనురక్తి యీతపయిఁగల్గిన వారలుఁగావునంజామీ! 58

ఉ. వారి విహారిణీ శ్రవణ వర్గ వతంస శిరీష పుష్పముల్
జారినదీ ప్రవాహ నవ శైవలలోల నిజప్రచార వై
సారణ జాలమున్ బహుళ సంఖ్యము నుప్పతిలంగఁజేయని
న్నీరము నందు దేలి రమణీయత జూపెఁగిరాతి చూచితే! 59

ఉ. బాలకలీదులాడు తఱి బాహువులన్ సరయూనదీజలా
స్ఫాలన సేయ దత్సలిల పాండుకణంబులు చన్నులందతి
స్థూలములైన ముత్తెముల చొప్పువహించిన కంఠహారము
ల్వీలక యుండియుం దెగిన లీల గనుంగొననయ్యెఁజూడుమా!
60

శా. ఆవర్తంబులు నిమ్ననాభులుఁదరంగానీకముల్ కన్బొమల్
శ్రీవిభ్రాజిత కోకముల్ గుచములున్ శీలింప సాంగత్యదీ
ప్తావస్థన్ గని యేర్పరించుట కశక్యంబైన చొప్పా నె
కావాసంబుపయోపమేయముల వర్ణ్య ప్రీతిఁగైకొంటెచేన్ 61

చ. వికసిత బర్హమున్ దట నివిష్టము రమ్యతరస్వరోపపా
దకమునునైన కేకి సముదాయముచే నభినంద్యమానమై

యకుటిల నాదయుక్త సరిదర్థము శ్రోత్ర సుఖం బొనర్చె నా
సరియల పాటకుందగిన శబ్దము నీను మృదంగమున్ బలెన్ 62

చ. అతిదృఢలగ్న వస్త్ర నివహంబుల బోల్చిన పల్లవాధరా
తతుల పిఱుదాద లందు కుముద ప్రియకాంతి తిరోహితోడు సం
తతులనుఁబోలి యున్న రశనామణి కింకిణులంబు పూర పూ
రిత గుణ మార్గము ల్వెస ధరించెను మ్రోయుట మాని మౌనమున్
63

చ. చెలుల పయిం సదర్పముగ శీతలతోయము చల్లి చల్లి వా
రలు తమచాయకుం దరతరంబని గుఱ్ఱు జలంబు చేత నా
ర్ద్రలపనలై యవక్ర గతి దాల్చిన కుంకుమ పంకరక్త కుం
తలముల చేత రాల్చెదరు నాతులు నీరు గిరాతి చూచితే! 64

చ. గళిత సమగ్ర బంధయుత కైశ్యతలచ్యుత పత్రలేఖమై
స్థల పరిహార మౌక్తిక వితాన సమన్విత దంత పత్రమై
వెలసియు నంబుకేళి కృత వేషము చాల మనోజ్ఞమయ్యె నీ
లలనల యాస్య కోటిక నలంకృతి దోషము గూర్పదేమియున్ 65

చ. ఉరుతర భాగ్విమానమున నుండి తటాలున డిగ్గి యిద్ధరా
వరుడు సతీ సమేతుఁడయి వారి విహారము సల్పజొచ్చెగా
తర సుమమాలి కాన్వితుఁడు ౘదారగళస్థల లగ్నపద్మినీ
పరికర వన్యకుంజరము ప్రాంతకరేణు గణంబుతో బలెన్ 66

చ. అమల నిసర్గకాంతి నిలయంబగు మౌక్తికహారమింద్ర నీ
లము సహవాసముంగనిన విలాస విశేషము చూపు నట్టులు

త్తమ సహజాభిరమ్య సహజంబగు నయ్యువతీ జనం బినో
పమ రుచి నక్కుశుం గలసి ప్రాగధిక ప్రభ దాల్చిరంతటన్ 67

ఉ. ఆ నలినాయతేక్షణలు హాటక శృంగ గళత్సకుంకుమాం
భోనికరాభిషేకమున ముంచిరి భూపవరేణ్యుఁడాతఁడా
స్నానము చేత ధాతు విలస ర్ఝరసిక్త నగంబు వోలె శో
భానిరవద్య గాత్రుఁడయి భాసిలు చుండె నఖండదీప్తితోన్ 68

మ. సరయూశైవలినీ ప్రవాహమున యోషా బృందము న్గూడి శం
బరకేళీ రసికత్వము న్నెరపు భూపాలుండు దృష్టాంతమై
పరగెన్ వ్యోమసరిత్తరంగముల నంభక్రీడ రంభా ముఖా
మర వేశ్యాతతి తోడుతన్ జలుపు జంభద్రవ్యభుగ్వైరికిన్ 69

వ. అప్పుడు

క. ఏమండనం బగస్త్యుఁడు
రాముని కర్పించె నతడు రాజ్యము తోడన్
ప్రేమ నొసంగెన్ కుశునకు
నామండన మెరుగకుండ నవ్యతమయ్యెన్ 70

## జలకేళిలో కుశుఁడు జైత్రాభరణంబు కోల్పోవుట

వ. ఇట్లు వారి విహారంబు సలుపు నతని బాహు భూషణంబైన జైత్రాభ
రణం బజ్ఞాత పాతంబై జలంబుల మునింగిన నెఱుంగక యతండు

తే. మనసునకు వచ్చు శైవలి మగుడ పిండుఁ
దాను జలకేళి సొంపున దనసి తీర
పట కుటీరంబు చేరి యంతటనెఱింగె
కర తల స్థిత వలయంబు గళితమగుట 71

చ. జనకుఁడొసంగి నాడనియు సజ్జయలక్ష్మికి మూలమంచు ద
ర్ఘన కరభూషణంబు గళితంబయి పోవుట కోర్వఁడయ్యె నా
జనపతి కర్ధలోభ కృత చంచల భావముఁగాదు వానికిన్
ధనమయ హారముం బ్రసవధామమునుం సరిధీరుఁడొటచేన్ 72

ఉ. జాలికులన్న విఝురము సర్వము జొచ్చికలంత పెట్టగా
జాలిన వారలంబనిచె శైవలి నిస్వేదుకంగ వారలున్
బోలిన భంగిరోసి నృపభూషణ మబ్బక వచ్చి యమ్మహీ
పాలుని తోడ నిట్లనుచు బల్కిరి ఖిన్నముఖారవిందులై 73

జాలరులు కుశునకు జైత్రాభరణపు జాడఁదెల్పుట

సీ. నరనాథ! జలనిమగ్నం బైన నీ సొమ్ము
బహుయత్నముల రోసి బడయమైతి
మురగంబు లంకించె సరయూ హ్రదనివాసి
కుముదాహ్వయుండు తథ్యముఁగదలవు
నిమ్మాట యనవుఁడు నెంతయు గోపారు
ణాక్షుండై సజ్యశరాసనంబు
కరమున ధరియించి గారుత్మతాస్త్రంబు
సంధించె భుజగనాశనము కొఱకు

తే. నట్లు గరుడేషు వెక్కించినంత మాత్ర
నోదమున బడ్డ వనకరి యోజ ప్రాదము
తాడిత తరంగ హస్తముల్దరుల బొదల
ఘూర్ణిలఁగ జొచ్చె చాల సంక్షోభమంది 74

ఉ. కవ్వపుఁగొండచేఁగలత గాంచిన వార్నిధి నుండి లచ్చితో
రివ్వన వచ్చు కల్పకము రీతి నపార భయార్తనక్రమై
క్రొవ్వరి యున్న యమ్మడుగు కూలము నంజనుదెంచి నిల్చెదా
జవ్వని నొక్కతెంగని భుజంగము పుంగవుఁడొక్క డల్కుచున్ 75

## కుముదుడు జైత్రాభరణంతో కుముద్వతిని ఁగుశునకప్పగించుట

తే. కానుకలు భూషణంబును కన్య నొకతెఁ
దెచ్చి నిల్చిన పన్నగాధిపునిఁజూచి
సంధితాస్త్రంబు నతఁడు సంహరించె
నతుల పట్లను సజ్జనుల్ హితులుగారె! 76

తే. గారుడాస్త్ర ప్రభావ లక్షణ విదుండు
కుముదుఁడఖిలేశ్వరుని కూర్మికొమరు
నరి జనాంకుశుఁ గుశు నృపాలాగ్ర గణ్యుఁ
బలికెఁదలవంచి మ్రొక్కి గర్వముఁదొఱంగి 77

సీ. కంటక దశకంఠ కంఠము ల్దును మంగ
మనుజ దేహంబు గైకొనిన విష్ణు
తన యిచ్చునవితథంబౌనొ? తథ్యంబంచు
నన్నెఱుంగుదుగాక నృపరేణ్య!

యనుచు, పూజ్యుండవు నీకు నే నెబ్బంగి
నతిప్రీతిఁగావింప నాత్మఁదలఁతు
కరతాడ నోత్థిత కందుక యీ బాల
యభ్ర పత జ్యోతి యట్లువచ్చు

తే. నసమభవదీయమైన జైత్రాభరణము
గని కుతూహలమునఁబుచ్చుకొనియె జుమ్మ
జ్యాకిణోపేత బలవతా జాను లంటి
భుజమునందాల్చు మగుడ నీ భూషణంబు 78

తే. దీనిపేరు కుముద్వతి మానవేంద్ర!
చెల్లెలిది నాకు చేకొమ్ము నొల్లసనక
తరుణి తాబాపికొను తన తప్పిదంబు
భావమలరంగ నీ పాదసేవఁజేసి 79

చ. అని వినయంబుతోఁ బలికి యా భరణోత్తమ మిచ్చి శ్లాఘ్యవ
ర్తనుఁడవు మామకీయుఁడవు తథ్యమటంచ వచించు నక్కుశుం
దన కుల భూషణంబగు సుధాకర బింబముఖిన్ సబంధుఁడై
మొనసి యథావిధిన్ భుజగ ముఖ్యుఁడు గూర్చెశ్వసన్
కుముద్వతిన్ 80

వ. అని పలికి యతండంగీకరించిన

## కుశుఁడు కుముద్వతిని పెండ్లాడుట

సీ. శ్రేయః ప్రద ప్రదక్షిణ హేతు సహితుఁడా
పావకు ముందర భావ మలర

శేషాది బాంధవు ల్చెలగంగ గుముదుండు
మాంగళ్యతంతు సంపర్కరమ్య
భగినీ కరంబు భూపాలుచేఁబట్టింప
నానంద సంయుతంబయ్యె జనము
సకల దిగంతర సంచార మొనరించె
దుందుభి ముఖదివ్య తూర్యరవము

తే. లంత గంధర్వగాన గుహ్యక మృదంగ
నాద సహితాప్సరో భవ్య నర్తనములు
మేదురములయ్యె నా వెన్క మేఘపటలి
సరస గంధ ప్రసూన వర్షంబు గురిసె 81

సీ. సర్వేశ్వరుండును సర్వం సహాపుత్రి
యును గన్నకూర్మి నందనునిఁగుశుని
బరమ బాంధవునిగా బడిసి యా కుముదుండు
తక్షకుఁడైదవ తాతగాఁగ
నమరిన యహిముఖ్యుఁగుముదురునిఁబ్రీతితోఁ
దనకుఁజుట్టముఁజేసుకొని కుశుండు
నన్యోన్యసౌహార్ద్రమంతకంతకు వృద్ధి
జెందఁగా నెంతయుఁజెలువుఁదాల్చె

తే. యొక్కరుఁడు తండ్రి జంపుట నొదవి పెరుగు
వినత కొమరుని పగకుఁదావెఱుగఁడయ్యె
నొకఁడు నిస్సర్ప భీతియౌ నుర్వియెల్ల
నెలమి పౌరులుఁగీర్తింప నేలుచుండె 82

## కుశునకు అతిథియను కుమారుడు పుట్టుట

క. అతిథియను పేరి పుత్రుని
నతులుండగు కుశుని వలన నహి భగినీ కుము
ద్వతిఁగనియెన్ రేయి యతి
ప్రతిభన్ నాలవదియైన ప్రహరమున బలెన్ 83

సీ. తపనుండు దక్షిణోత్తర దిక్పథంబుల
చందమున ప్రసిద్ధ జనకుఁడనుప
మాన ప్రభుండక్కుమారుండు పూతముల్
గావించె వంశయుగ్మకము నచి
తృ మాతృ సంబంధము నతని నాన్వీక్ష
కీవిద్యల కుశాగ్రశాలి కుశుఁడు
దర్థ విద్వరుఁడు సమర్థునిఁగాజేసె
బహురాజ కన్యలఁబరిణయముల

తే. వాని వారల నొనరించి వశియు శౌర్య
వంతుఁడభి జాతుఁడును నైనవాని చేత
తనకు మేనులు రెండని తలచుచుండె
జాత్యుఁడటి శూరుఁడింద్రియ జయుఁడు కుశుఁడు 84

## కుశుని మరణముతో కుముద్వతి సహగమనము సేయుట

చ. నిజకుల సంప్రదాయమని నిర్జర భర్తకు తోడుపోయి బే
రజపు వలాద వీరులఁబరాక్రమ సంపద జంపి చంపిత

ద్రజనీ చరాధి నాయకుని దర్పము నన్ మృతుఁడయ్యె జాంద్రి నీ
రజ రిపుసంగతి న్నలె దొలంగె కుముద్వతి దేహమగ్నిచేన్ 85

తే. ఇటు లిద్దఱు మృతులరై యింద్రు నొద్ధ
సింహ పీఠార్ధమున నుండె సీత కొడుకు
శచికి చెలికత్తెయై పారిజాత కుసుమ
ములుఁగుముద్వతి పగముమైఁబూను చుండె 86

ఉ. అంతట వృద్ధమంత్రులు కుశాధిపుఁడాజికిఁబోవుచందమున్
చెంతకుఁబిల్చి చెప్పినది చిత్తములో స్మరియించి రాజుగా
వింతము తత్సుతున్ జలధి వేష్టిత ధాత్రికి నంచు నందఱున్
మంతన మాచరించి తదమాత్యులు నిశ్చయ నిష్ఠితాత్ములై 87

## అతిథి రాజ్యాభిషిక్తుఁడగుట

తే. వారు నిర్మింపఁబనిచిరి వర్ధవాంధ్ల
దీప్తమణి చతుస్స్తంభ ప్రతిష్ఠితంబు
మహిత వేదియు నగు నొక్కమంటపంబు
సీతమనుమని రాజ్యాభిషిక్తుఁజేయ 88

తే. మంత్రి సామంత పౌర సమాజ మతని
రత్నమంటప వేదికా రమ్యభద్ర
పీఠమున నుంచి కాంచన పృథుల కలశ
సమితిచేఁదీర్థ పుణ్యోదకములు దెచ్చి 89

ఉ. తాడిత వాద్యభాండ నినదంబులు భావి శుభంబుఁదెల్పనా
రాడధినేతకున్ హితకరస్థిర వంశసమృద్ధి శాలికిన్
బ్రోడలు బంధువృద్ధులు పురోహితులున్మధురాక్షరంబుగా
నాడిరి కొన్నిమాటలు ప్రియం బొనరించె నివాళి పల్కులున్ 90

తే. పచ్చగరికె యవాంకుర ప్లక్షవల్ల
భాసురచ్ఛిన్న పుటములఁబరిఢవిల్లు
భవ్య నీరాజనమ్ములు బంధు వృద్ధ
భణిత శుభవాక్యముల తోడఁబరగెనతఁడు 91

## పట్టాభిషేక నేపథ్యరచనము

సీ. అంత భూసురులు జైత్రాథర్వణంబుల
నభిషేక కర్తలై యలమికొనిరి
త్రిపురారి మౌళిపై దేవ వాహిని వోలెఁ
దలమీద నభిషేకజలము నిండె
జలదమున్ జాతక చయము క్రైవడి వం
దిగణములు పొగడుచు గ్రమ్మికొనిరి
సన్మంత్ర పూతంబు సంగతి దత్తాంతి
వరలె వృష్టినిఁదటి ద్వహ్నిమాడ్కి

తే. నంత నాఁతడు యజ్ఞాంత మప్పుడెంత
విత్తమధ్వర్యులకు నీగి విహిత మంత
ధనము స్నాతకులకు నిచ్చి తనియజేసె
భూనుతంబుగ నభిషేకమైన వెనుక 92

ఉ. స్నాతకులెల్ల ( దృప్తిగని స్వస్తి యొసంగిరి తత్కుశాఖ్యరా
ట్పూతికి ( జక్రవర్తి వయి సొంపు వహింపుమటంచు నవ్వచో
జాతము పూర్వపుణ్యఫల సంపద పెంపు న(దా దిరస్కృతం
బై తనరెన్ దశా విభవమాన్యుల(జెందకయున్న శ్రేయముల్ 93

సీ. బంధనాలయముల బడియున్నవారల
బంధనంబుల వెస బాపి పుచ్చె
వధకర్హులైనట్టి వసుధా జనంబుల
కరుణతో(జంపక కాచి పనిచె
పటు భార వాహులై పరగి వందురు
పంచజనులకు భారమో చనమొనర్చె
వలనొప్ప(దా నేలు వసుధలోనావుల
బిదకవద్దని యాజ్ఞ(బెరయ(జేసె

తే. కేకి శుక ముఖ్య పక్షుల(గ్రీడ కొఱకు
బట్టుకొని వచ్చి పెదపెద్ద పంజరముల
బెట్టి యునిచిన వాని నభీష్టమైన
యెడకు(బొమ్మని యన్నిటిన్విడిచి పెట్టె 94

క. క్లైసేసు కొన(గ నంతట
నాసీనుండయ్యె నాతడంతఃకక్ష్యా
న్యాసోవేష్టిత కరిదం
తాసనమున బంధువర్గ మనుమతి సేయన్ 95

క. క్షాళిత కరపంకజులై
యాలంకారికులు మండనార్థధనంబుల్

బాలంగొని డాసిరి భూ
పాలక సుతధూప విధుల పరగిన వెనుకన్ 96

సీ. మౌక్తిక హారము ల్మస్తకంబుల జుట్టి
రభ్యంతర స్రక్సమన్వితములు
ఘటియించి దామీద కమలాప్త సాదృశ్య
రమ్యప్రభారాగ రత్నములది
రమ్మైన సంగరాగంబు కస్తూరికా
పరిమళ పూరితంబుగను దిద్ది
తిలకంబు దీప్తగోరోచన గంధంబు
చే సౌమ్యగంబు నందునను వ్రాసి

తే. నంత స్రగ్వియు మణి భూషణా వృతుండు
హంస వర్ణదుకూల వస్త్రాభిరాముఁ
డగుచు నయనోత్సవంబిచ్చె నఖిలజనుల
నితఁడు రా సిరి కొమ్మకు నర్హుఁడనుచు 97

వ. ఇట్లలంకృతంబైన యనంతరంబున

తే. కనక ముకురంబు లోపల గానవయ్యె
నతని ప్రతిబింబ మినుఁడుదయుంబు నొంద
భర్మ శైలంబు మీదఁగన్పట్టి మెఱయు
నిర్జర క్ష్మారుహాముద్దైన నీడవోలె 98

క. ధవళాత పత్ర చామర
నివహాదిక రాజ్య లక్ష్మనికరంబులు కే

ల్గవలన్మెలపున భృత్యులు
సవరింప సుధర్మబోలు సభకున్వచ్చెన్ 99

## అతిథి నిండుసభలో సింహాసనమధిష్ఠించుట

వ. ఇట్లగ్రభాగంబున వేత్రధరులు సాహో నినాదంబులతో నెచ్చెరిక
సేయ సభా భవనంబునకు వచ్చి

క. అందతి రమ్య వితానము
క్రిందంజెలువొంది రాజకీయ శిఖార
త్నాందోళిత పదపీఠా
స్కందముఁబైతృకమునైన గద్దియ నెక్కెన్ 100

తే. మునుపు యువరాజు లక్షణంబునఁజరించి
యపుడు సామ్రాజ్యము ధరించి యాతఁడొప్పె
ప్రతి పదాదికవాసర పటలిఁబుచ్చి
రాక యందు వెలింగెడు రాజు పోలె 101

తే. మంగళాయతనమయి సింహాసనంబు
వానిచే నధిష్ఠితమయి పూనెసిరిని
కౌస్తుభాక్రాంతమై చాలకాంతిఁగలిగి
వీరలు శ్రీవత్సయుత విష్ణువక్షమట్లు 102

క. సతత ప్రసాదవదనుని
స్మితపూర్వవచోవిలాస సిద్ధుని నా

క్షితి నాథుఁదలఁచు చుండిరి
భృత తను విశ్వాసమనుచు భృత్యజనంబుల్ 103

క. పురుహూత విభవుఁడాతఁడు
సురకరి సమగజము నెక్కి సురుచి పతాకా
హరిచందన తరువగు న
ప్పురము దేవేంద్ర నగరముస్థావించెన్ 104

## అతిథి రాజ్యమేలిన ప్రకారము

తే. శ్రేష్ఠుఁడగు నమ్మహారాజు శిరము మీద
విశద శశిబింబ రుచినొప్పు వెల్లి యల్లి
కుశు వియోగోది తాఖిలక్షోణి జనము
హృత్తరా సమఖేదంబు నపనయించె 105

చ. ఉదయము వెన్కఁగాని మిహిరోగ్రములుద్ధత భంగిఁదాల్పలే
వుదహను కీలలెల్లఁబోగ వోయిన పిమ్మటఁగాని సొంపునన్
బొదలవు వాని సద్గుణ సమూహము లాక్రమ ముజ్జగించి త
త్తదవసరంబులన్న్నృపతి ధర్మము లన్నెరయించు తోడుతన్ 106

తే. పౌరకామిను లాతనిఁబ్రమద భరము
చేత విశదాక్షి గతునిఁజేసిరి విభావ
లురు శరద్దీప్త నక్షత్ర కులము చేత
నల్లధ్రువనామ ఋక్షంబు నట్టులపుడు 107

తే. రమ్యసాకేత పట్టణ రత్నఖచిత
దేవతాయతనార్చిత దేవ శతము
నా నృపాలు ననుగ్రాహ్యు ననుసరించి
వెంట నడిచెను విగ్రహ విధము పూని 108

క. పూతాభిషేక తోయము
చేతన్ బ్లుతమైన వేదిఁజిత్తడి యపుడే
యాతని తేజము దిక్కుల
యాతలికడ లాక్రమించె నతనిబిడంబై 109

క. గురుఁడగు వశిష్ఠమంత్రో
త్కరములు ధానుష్కులైన తద్బాణంబుల్
సరి బెరిసి సిరులుఁగూర్పఁగ
దొరకక పోగలదె యెట్టిదుర్లభమైనన్ 110

తే. వాది జనులకు ప్రతివాది వరుల కతఁడు
సంశయముఁబాపు వ్యవహార సముదయముల
సతత ధర్మార్థ సఖుఁడు నిస్తంద్రుఁడగుచు
తా నను దినంబుఁజేయు నిర్ధారణంబు 111

తే. ఆతడభివ్యక్త సౌమనస్యానుమితము
లైన యభిముఖ భాషల నంతభృత్య
జనుల విన్నపములు ఫలసంగతములు
సేయుచుండె ప్రభుత్వంబు చిహ్నఁదనర 112

ఉ. శ్రావణమాస మప్పటి తెఱంగున భోపదంబునన్గడున్
శైవలినుల్సమగ్ర జలసంపదఁదాల్చిన యట్టులక్ష్మకశ
క్ష్మావిభు నాటి చందమున సర్వ జనంబులు వర్ధితోత్కట
శ్రీవిభవంబు నన్మిగులఁజెల్వు వహించిరి వాని యేల్బడిన్ 113

తే. ఎద్దిపల్కిన నదిదథ్యమిచ్చి తిరుగ
నపహరింపఁడు ప్రజలయందరసి యతఁడు
కుటిల శత్రులఁగనుఁగొని కుంచి మగుడ
సేరి యొసంగు సువ్రత భంగ చేష్ట కోర్చి 114

ఉ. రూప వయోవిభూతులు నిరూపణ సేయఁగ నొక్కటొక్కటే
చూపు మదాభివృద్ధినముచో నవియాతని యందుఁగల్గినన్
భూపతి లోకపూజ్యుఁడగు పుణ్యుఁడు గావున వానినెమ్మనం
బోపవు సంస్పృశింపఁగ దదుద్భవ దుర్మద చిహ్నలెవ్వియున్
115

తే. అవ్విధంబున ప్రజలెల్ల యనుదినంబు
వరుస జనితానురాగులై పరలుచుండ
రూఢమూలంబుఁగల్గిన ద్రుమము వోలె
నరయ నపుఁడయ్యె నక్షోభ్యుఁడయ్యె నతఁడు 116

తే. బాహ్యశత్రుల భృత్యులు వారు దూర
వర్తులెపుడైన గెలువంగ వచ్చుననుచు
నాతఁడార్వ్వర నిత్యుల నధిక బలుల
నరసి యభ్యంతరారుల నణచె మొదల 117

క. సుమహత్ప్రమాద సప్తక
విముఖుండగు నతని యొద్ద వెడలక నిలిచెన్
రమ చపలమయ్యు నిషక
స్థమహా సౌవర్ణరేఖ చందము తోఁడన్ 118

ఉ. కేవల నీతి భీరు గతికి న్వినియోగము నీతి శూన్య శౌ
ర్యావసథత్వ మారసిన వ్యాఘ్రు వివేక విహీన చేష్టయం
చా విభుఁడిచ్ఛగించె నుభయమ్ముఁబరస్పర యోగదీప్తమున్
శ్రీ విభవ ప్రశస్త ఫలసిద్ధులుఁగోరి జగంబు లెన్నఁగన్ 119

క. చర దీధితియగు నబ్భూ
వరుండేలుచునుండె భూమివలయము నందున్
బరికింపఁగానరానిది
యరుదయ్యె న్మేఘ విరహితార్కునకు బలెన్ 120

తే. వాసర నిశావిభాగ సద్వర్తనములు
నృపతి కర్తవ్యములు రాజనీతి వారు
చెప్పినట్టుల నియమంబుచే నతండు
జరపుచుండె వికల్పంబుఁ బెరయనీక 121

క. అనుదినము జరుగు నాలో
చన యా రాజునకు మంత్రిజనములన
న్యనరా విజ్ఞేయంబై
యనిశ ప్రతిపాద్యమయ్యు నతిగుప్తగతిన్ 122

తే. అర్థసమయానుగత నిద్రుడయ్యె నతఁడు
సర్వకాలంబులందును జాగరూకుఁ
డిద్ధరాతిదేశములకునుకని నొక్కఁ
దెఱుఁగ కుండంగ ననిచిన చరులచేత 123

తే. కృత నిరూపణ కార్యసంప్రాప్తి విధి వి
ధాన తత్పార్థి వారంభ తతుల గూఢ
ఫలము లిచ్చుచు సతతంబుఁబరిణమించు
గర్భశాలిన ధర్మసంగతి వహించి 124

క. ధన బల సహితుండయ్యును
ఘనుఁడాతఁడమార్గ వృత్తిఁగాక చరించున్
వనధి ప్రవృద్ధి యెప్పుడున్
జనుగద లవణోదకంబు సరిదయనమునన్ 125

క. అరిహంతయైన యాతని
గిరిముఖ దుర్గంబు లెవరికిన్భేదింపన్
దరములు గాక యొసంగున్
గరిహృతి చణసింహ సుప్త గహ్వర రీతిన్ 126

చ. అరిజన రోధకుండయిన యాతని యున్నత దుర్గ పంచకం
బౌరుల కభేద్యమై యొసఁగె నుత్తమ విక్రమశాలికేల యు
ర్వర బెడిదంపు కోటలనవద్య గజాస్యన పింగ దృష్టిగ
హ్వరములలోన నేమిటికి మైకొను దా శయనించు చందమున్ 127

తే. ప్రకృతివైరాగ్యమతఁడు సంభవము నపుడ
శాంతి నొందించు చాలదక్షత వహించి
రాజులకు నది నియత కర్తవ్యమగుట
నెట్టులునుఁదానుఁబొడమంగ నీయరాదు 128

చ. సమ రిపులం జయించుటకుఁజాల సమర్థత గల్గు నర్థరా
రమణున కర్యోశక్యపరరాజుల యందు నిరంతర ప్రయా
ణము నయ శాస్త్రమునకున్నియమనం బగుటన్ దవవహ్నివాయు
గమమున బేర్చియున్ వనముఁగాలుచుఁగాని జలంబునంటునే!
129

శా. కామార్థంబుల చేత ధర్మమునుఁదత్కామార్థముల్ ధర్మల
క్ష్మీమంజుత్వముచేత నర్థమున వక్షీణ స్ఫురత్కామమున్
కామప్రౌఢిమ నర్థమున్ జెడక యుండ న్నాటి యందున్ సమ
ప్రేమంజేయుచు నమ్మహీవిభుఁడు వర్తించున్ బుధుల్మెచ్చగన్
130

చ. అనిశము బంధనాద్యధికహైన్యముఁజెందిన మిత్రులుర్విలో
ననుపకృతి ప్రచార మగున ధ్యయసంపదఁగల్గు బంధులున్
దినము విరుద్ధ చేష్టలఁబ్రతిష్ఠకు బాపుదు రట్లు గాన నా
ఘనుఁడు సమస్తబంధుల సుఖస్థితిఁగూర్చుచు నుండు నిచ్చలున్
131

సీ. పరులందు తనయందు పరిగిన ప్రభుమంత్ర
కీర్తితోత్సాహశక్తి త్రయాది
కముల బలాబల క్రమముల శోధించి
యాత్మబలంబెక్కుఁడనుచుఁగాన
వచ్చిన నభియాతివర్గంబుపై దండ
యాత్రకు నుద్యోగ మపుడ సేయు

నాధిక్యమగులందగపడి యున్నేని౯
దనదేశ మరయుచుఁదరలకుండు

తే. మనువుగామందకుండును మూగురుండు
గవియుఁగౌటిల్యుఁడాదిగా గలుగునీతి
శాస్త్రముల వారి మతములచందమెల్ల
నిట్టి దయ కానవతధి మహీభుజుండు 132

తే. కోశ సంపూర్తి చేగాని కొలువ గొరుల
టంచు నెంచి ధనార్జనం బతఁడు సేయు
లోభము గాదు జలగర్భ శోభియైన
సలిలదము గాక పొదువునే చాతకములు 133

చ. తన బలహీన భావ మహిత ప్రకరంబు నెఱుంగ నీడు శ
త్రు నికర రంధ్రముం దెలిసి దోర్బలమున్నెఱయించు నాత్మ శౌ
ర్య నిరత వృద్ధి పటు బరాకొనదింపడున్ వైరికర్మ భం
జన విధియందు నేమఱఁడు సన్మతి యాతఁడు రాజమాత్రుఁడే
134

చ. జనకు సుశిక్షితాస్త్ర బలసంతత వృద్ధియు యుద్ధకౌశ లా
భినుత చరిత్రమున్నగుచు పేర్చిన మూలబలంబు యుక్తదం
డ నిరతుఁడైన యద్ధరణి నాథునకున్ దనమేని కైవడిన్
దినదిన రక్షణీయ మయి నిచ్చలు నించుచు నుండు వేడుకన్
135

తే. ఫణి ఫణాస్థిత రత్నంబు పగిదిఁబరుల
కతని శక్తి త్రయంబంట నలవిగాక

యెసఁగె నాతఁడయుస్కాంత నినుముఁబోలె
నన్యశక్తిత్రయంబు నొయ్యన గ్రహించు 136

శా. కేళీదీర్ఘికలయ్యె ప్రోదినులకుత్కీలత్కల కంతులైనే శ్మ
పాళీలీలన్గను పట్టెఁదోటల క్రియన్ దెల్పెన్ ( గరోరాటవుల్
ఖేలావృత్తిఁజరించు వర్తకులకున్ గిర్తిప్రతాపాధ్యుఁడై
భూలోకం బతి జాగ్రతన్నిరతమద్భూభర్త వారింపగన్ 137

చ. పటుముఖులైన యాశ్రమ నివాసము సంతత విఘ్నముఖ్యసం
కటముల చేతఁదస్కర వికారముచే ధన వర్గముచే బలంబ
ఘటిత వినాశమై వ్రతముఁగాసిల కుండగాచు నవ్వి భుం
జటుల నిజవ్రతాంశమగు షష్ఠమ భాగము గూర్చిరా ద్విజుల్ 138

తే. రిపు విజిత రాజవరునకుఁ బ్రీతిఁగాఁగ
నాకర క్షేత్ర విపినంబు లందుఁగనియె
మణుల సర్వ సస్యంబుల మదగజముల
నతడు గావించు రక్షణ కనుగుణముగ 139

చ. శరవణ సంభవ ప్రబల శౌర్యధురీణుఁడతండు సార
తర వస్తు సంఘములయందు సమంచిత షడ్గుణనైజషట్పలో
త్కర వినియోగదక్షుఁడగు తద్జ్ఞుడు గావునఁదన్నిరోక్తమై
మెఱసె నిరంతరంబుఁదన మిత్రులు బంధులు సన్నుతింపఁగన్
140

క. అరిసచివాద్యష్టాదశ
పరిచరు లందతఁడు చతురుపాయాత్మకమై

పరగిన దండము వరుసన్
నెరపుచు దదవిఘ్నఫలము నియతముఁజెందున్ 141

చ. కపట సమీక నైపుణముఁగల్గియు ధర్మరణ ప్రచారుఁడై
చపల విరోధి నిర్మథన శౌర్యమునన్ జెలువొందు నారసా
ధిపు నభిసారికా తరుణి తీరున ధీర కృతాభిలాష యె
ల్లప్పుడు జయేందిరా యువతి యన్యుల నొల్లక చేరు గూరిమిన్ 142

చ. తఱచుగ ఁదత్ప్రతాపమున దండితులౌట బలాయమానులై
పరచు విరోధి రాజులకు భండన మాతని తోడ దుర్లభం
బురుతర భాసుర వనోద్భవ హారణరాజు తోడి సం
గరము సమూర్జితాత్మ మదగర్వ భరాన్య గజాళికింబలెన్ 143

చ. హిమ కిరణుండు వోలెఁదటి నీశుని కైవడి ఁబ్రత్యహంబును
త్తమమగు వృద్ధిజెంది వసుధన్ బొగడొందుచు నుండు గాని త
త్క్రమమున ఁబ్రాపిత క్షయ వికారము లెన్నడుఁజెందడద్ధరా
రమణుఁడు వానితోకుముదరాజ సముద్రల ఁబోల్పవచ్చునే! 144

చ. నిరతము నర్థి భావమున నీరద ముల్లల రాశిజేరి త
త్సురుచిర దాతృతామహిమ సొంపున బెంపు వహించు కైవడిన్
శిరసుల ధూమ మవ్విభునిజెంది దరిద్రముచే ఁగృశించు స
త్పురుషులు తత్ప్రసన్నత నపూర్వధనంబులు గాంతు రందఱున్ 145

మ. నుతి యోగ్య క్రియ లాచరించుచు తునున్ స్తోత్రంబు గావించు
దితతిన్ గన్గొని లజ్జచేత నతడెంతే నమ్రుఁడై యుండు సం

స్తుతి యగ్రంబున జేయువారిపయినించుచున్గోప మిబ్బంగి నం
చిత సద్వర్తన కాటపట్టగుట హెచ్చెందదయ్యశంబుర్వరన్ 146

చ. ఉదయ విభాసమానుఁడగు నుష్ణగభస్తియ పోలెనాశుభా
స్పదగుణశాలి దర్శన విపాటిత పాప్ముఁడుఁదత్త్వరాజితా
ర్థ దళిత దుస్తముందు నయి ధారుణిగల్గిన వారినందఱిన్
వదలక సంతతంబు వశవర్తులుగా నొనరించు నేర్పుతోన్ 147

చ. హిమనుగ భస్తులబ్జముల కింపు నొసంగవు, భాస్కరోగ్రము
ల్కుముద లతాంత సంఘములకున్ హితవియ్యవు, సర్వసద్గుణా
శ్రమ మగు నమ్మహీవిభుని రమ్య చరిత్రము లెల్లవేళలన్
విమతుల కేనియు న్మిగుల వేడ్కలు నించుఁబ్రియప్రదంబులై 148

తే. అశ్వమేధార్థముజిగీషుఁడైన యతని
వంచనాశత్రు సంహార వర్తనంబు
ధార్మిక జనాభి నంది తద్ధర్మమయ్యె
గాని గర్హిత వృత్తిని బూనదయ్యె 149

క. భూమాభివృద్ధి కారణ
సామర్థ్యము నిచ్చు శాస్త్రసరణి స్థితిచే
నామహిపుఁడధిపుఁడయ్యెన్
భూమీశుల కమరతతికిఁబురుహూతుగతిన్ 150

చ. అమరులు ముఖ్యదిక్పతుల కైదవవాఁడు కులాద్రిజాతిక
ష్టముడును పంచభూతముల సంగతికారయ షష్ఠముందు భూ

రమణ వరేణ్యుఁడీ యతిథి రాజరయంగ సద్ధర్మభావయో
గమున నటంచుఁజెప్పుదురు కాశ్యపిలోగల పండితోత్తముల్ 151

తే. వాసవుని యాజ్ఞ నఖిలదేవతలు పోలె
శిక్షకత్యంత భయపడి సకల జనులు
దాల్తు రాతని యాజ్ఞ నౌదలల యందు
సంతతము దూరవర్జిత చ్ఛాత్రులగుచు 152

చ. ధనద సమాఖ్య మేరునగ ధన్య సఖాగ్రణి యందునుం బలెం
దన యదఁజెల్లునట్లుగ సదా దనదాన ధురీణ మౌళిరా
ర్థనమును భూరి దక్షిణల ఋత్విజ శ్రేష్ఠుల కిచ్చె నద్దిరా
యని జనులెల్ల జూచి నితఁడైలబిలుండని నిశ్చయింపగన్ 153

చ. సురపతి యోగ్యవర్షములు సూర్యకుమారుఁడరోగ సౌఖ్యము
న్వరుణుఁడు నౌక లెల్ల సుఖదంబుగ సంచరణానుకూలతన్
పురహరమిత్రుఁడందఱికి మున్నుగ ఁగోశసమృద్ధి యిచ్చియు
న్నర విభుఁగొల్చు చుండిరి రణంబుల ఁబ్రాపగు నన్నకోరికన్ 154

## అతిథికి నిషధుఁడును పుత్రుడు కల్గుట

చ. మథిత విరోధి యా యతిథి మండలనాథుఁడు గాంచె ఁబుత్రనై
షధ జనపాల వర్య తనుజామణి యందు గుమారుధీరు స
త్పథ పరివర్తను న్నిషధపర్వత సారసమానసారు మా
నధన నృపాగ్రణి న్నిషధనాము ప్రభాజిత పూర్ణసోమునిన్ 155

ఉ. తనయుని గన్నపిమ్మట హితక్రమశబ్దముఖాతి సేమముల్
దినములనేకముల్ గడిచిఁదీంద్రిలు రాజ్యము పుత్రరత్నమం
దునిచి ఁగుముద్వతీసుతుఁడు యోగ్యమహాపవన ప్రవాహ సం
జనిత సుఖ ప్రవేశమగు స్వర్గపురంబునకేగె వేడ్కతోన్ 156

చ. జలధి గభీరుఁడబ్జభుజ బలశాలి విలోచనుఁడర్గళోపమో
జ్జ్వల భుజుఁ డప్రమేయ బలశాలి కుముద్వతి మన్మఁడేలె భూ
వలయము నా సముద్రము నవారణనేక సితాతపత్త్రుఁడై
బలిమియుఁగల్మియుం శరవిపక్షచయంబును వన్నెకెక్కగన్ 157

ఆ.వె. వాని వెనకఁజెందె వంశానుగత శ్రీలు
నిషధ విభుఁడు నలుఁడనంగఁ బరగు
వాఁడు వారణము యవస పుంజమును ఁబోలె
నరి బలముల మధన మాచరించి 158

## నిషధునకు నలుడు జన్మించుట

చ. నలిన నిభాననుండు జ్వలనప్రతిమానుఁడు దాల్చెమేదినీ
నలుఁడను వాఁడు తన్నిషధ నాముని పుత్రజు తండ్రి పిమ్మటన్
బలవదరాతి సైన్యముల భద్రగజంబల నడ్బలంబులన్
బలె గృశమందఁజేయుచు సమస్తజన ప్రణయాభినందుఁడై 159

## నలునకు నభుడు పుత్రుడగుట

చ. నభుఁడనువాని నన్నలుఁడు నందను నింగనియె న్నభః ప్రభా
విభురుచి నీలగాత్రు నవనీజన కోటులకున్న భోహ్యమై

యభినుతిగన్న మాసము క్రియన్ వరణీయుని జంభదైత్యభి
ద్విభవు నభశ్చర ప్రణుత విశ్రుత కీర్తి విరాజమానుఁడై 160

వ. ఇట్లు సుపుత్రలాభశోభితుండై యంతంగొంత గాలంబున్న యనంతరంబున

తే. అలఘు ధర్మప్రధానుఁడౌనన్నలుండు
ముదిసి దొరతన మాత్మజన్మునకు నిచ్చి
యపునరావృత్తిపదమున కాససేసి
తపము సేయుటకై వనస్థలికి నరిగె 161

వ. అంత

## నభునకు పుండరీకుడు జన్మించుట

సీ. అవని యేలుచునుండు నా నభునకు నుద
యించెఁదనూభవుండేనుగులకు
బుండరీకము వోలె భూపాలక ప్రత
తి కజేయప్రతాపుఁడై చెలఁగు వాఁడు
పుండరీ కాఖ్యుండుఁ బుట్టి యాతఁడు వృద్ధి
బొంది యౌవనమున బోలి యాత్మ
జనకుండు వేల్పుఁబ్రోలునకుఁ బోయిన ఁబ్రాప్త
పుండరీకుండయి ప్రోది బొంద

తే. పుండరీకాక్షు నిందిరా పుణ్యసాధ్వి
చందమున రాజ్యలక్ష్మి యానందభరిత

యగుచు ( బర మహీపాలుర వపహసించి
యంత (గడు వేడ్కనాతని యాశ్రయించె 162

## పుండరీకునకు క్షేమధన్వుడుదయించుట

చ. అవితథ ధన్వు(డాత(డు ప్రజావన దక్షుక్షమాసమన్వితున్
బ్రవిమలు క్షేమధన్వు(డను వాని(గుమారుని(గాంచి మేదినీ
భువన మహాభరంబతని మూపుననుంచి మనంబుశాంతి నై
భవమున వనీ (దపంబొనరింపుచు నుండె నిష్ఠతోన్ 163

## క్షేమధన్వునకు దేవానీకుండు పుట్టుట

క. దేవానీకుండను నా
భూవిభుని తనూభవుండు ప్రోదింబొందెన్
దేవ ప్రతిము(డు దేహ
వ్యావిష్కృత నాము(డాహవాగ్రేసరు(డై 164

తే. జనక సేవాపరాయణ స్వాంతు(డైన
యతని కతమున(బుత్రియై యలరె(దండ్రి
తనయ వత్సలు(డైన యాతాత వలన
నా సుతుండును పితృమంతు(డై తనర్చె 165

## దేవానీకునకు అహీనగు(డు జన్మించుట

తే. కీర్తి గుణనిధి యజ్వయా క్షేమ ధన్వు(
డాత్మసము(డైన కొడుకు పై నవని భరము

తడవు తా మోచినది యుంచి తడియ కరిగె
పాక శాసనుండేలుడు లోకమునకు 166

వ. తదనంతరంబ వర్ణధర్మంబు వీడ్వడకుండ నిలామండలంబు పాలనంబు చేసి దేవానీకుండు దేవలోకంబునకుం జనంగ, తనయుండాయతనుండహీనగుం డనువాఁడు పితృవసిరై మెలంగు మేటి వార ప్రయుక్త గీత మాధుర్యంబు భీతులను, వంచకులను వశగతులగావింపఁగనర్కవంశభవుండు యౌవనంబున దుర్వ్యసన సంసర్గంబులకుం బరాఙ్ముఖుండగుటంజేసి, యహీనగుణ ఖ్యాతి వహించిన వాఁడై యహీన సంకాశాహీనబల విజృంభణంబున నవతరించిన విష్ణుదేవునిం బోలి యప్రతిహతంబులైన సామాది చతురుపాయంబుల చేత దిక్చతుష్టయంబును నాక్రమించి బహు వర్షంబుల చలావలయంబు పాలించి

## అహీనగునకు పారియాత్రుడు ప్రభవించుట

చ. అరినృపజేత యాతఁడు సురాలయ యాత్ర యొనర్చె నంతటన్
సిరి గుణలుబ్ధరై పృథుల శీర్షుఁడు గావున పారియాత్రమన్
గిరిని ఁదిరస్కరించి ధరణీజన కీర్తిత పారియాత్ర శ
బ్ద రుచిర నాముఁడై మెఱయు తత్తనయు న్వరియించె వేడ్కతోన్ 167

## పారియాత్రునకు శీలుడునుద్భవించుట

చ. అతనికిఁ గల్గె శీలుఁడును నాత్మభవుండు శిలావిశాల వ
క్షతలుఁడు దార శీలుఁడు ద్విషత్సముదాయ జయుండు గా వున

న్మతిఁదలచున్ శిలీముఖ సమాజమిదేలని వీని దాల్చుటల్
వితథమటంచు లజ్జకు ఁబ్రవేశ మొసంగెఁడు వాఁడు నిచ్చలున్ 168

సీ. కార నివాసంబుఁగైకొన్న కైవడి
బరువు తామోచిన నరవిభుండు
వాంఛాను గుణ సుఖ వారాను భవములఁ
జెందనేరఁడటంచుఁజింత ఁజేసి
యభినంధ్యమానాత్ముఁడస్వారి యాత్రుండు
బుద్ధిమంతుండైనఁబుత్రశీలు
నవయౌవనోపేతు యువరాజుఁగావించి
యఖిల సుఖంబుల నలరుచుండె

తే. నంత నాతని దెవులు నందైన భోగ
తృష్ణఁగలవాని సుందర శ్రీజనముల
వలయు వాంఛలు వితథముల్గలుగు వాని
సరగున రతిచ్ఛయును లేని జరహరించె 169

## శీలున కున్నాభుఁడు పుత్రుండగుట

క. ఉన్నాభనామధేయుఁడు
తన్నందను డుత్తముండు ధాత్రీపతి లో
కోన్నతుఁడు గకుద్మిధ ప
న్నిభుఁడు గంభీరనాభి జనపతి యయ్యెన్ 170

ఆ.వె. వాని సూనుఁడంత వజ్ర ప్రభావుండు
భిదుర మల్ల కలన బేర్చువాఁడు

ప్రజనాభుఁడనెడు వాఁడు వల్లభుఁడయ్యె
వనిధి రశనయైన వసుధకెల్ల 171

## ఉన్నాభునకు శంఖణుఁడుద్భవించుట

చ. అనుమ పుణ్యలబ్ధయగు నామర లోకమందుచేర ద
త్తనయుని శంఖణు న్వినిహత ప్రతిపక్షుని నర్థవాంతరైయై
తనరిన ధాత్రి యన్యవసుధా పతులన్విడనాడి గైకొనెన్
ఖనిభవ రత్న సంఘములు కానుకలిచ్చుచు నాదరంబునన్ 172

## శంఖణునకు వ్యుషితాశ్వుండు పుట్టుట

మ. తనవృద్ధుల్ వ్యుషితాశ్వుఁడంచు బలుకన్ ధైర్యప్రభావాద్రి త
త్తనయుండంబుధి క్కాలబద్ధ పృతనోధగ్రాశ్వుఁడర్కొ జుఁడ
శ్వినులంబోలిన రూపువాఁడు సిరిదాల్చెం బిత్ర్యమున్ శంఖణుం
డనిమేషావసధంబుఁజేరుటయు రాజ్యార్హత్వముం జెందుచున్ 173

సీ. ఆ వ్యుషితాశ్వ క్షమాధీశుఁడతిభక్తిఁ
గాశీపురావాసు ఖండపరశు
విశ్వేశునెంతయు వేడ్కనారాధించి
సర్వ సర్వంసహా నిర్వహించు
మహిత ప్రతాప సామర్థ్యంబుతో బొల్చి
సర్వ సమత్వ ప్రశస్తిఁగల్గి
తానె పుత్రత్వంబుఁదాల్చి యుద్భవమంది
విశ్వసహుండను పేర బరగి

తే. యఖిల జనముల కానందమతిశయిల్ల
సౌరలోకంబు పాకశాసనుని మాడ్కి
సర్ప భువనంబు శేషుని చందమునను
సొంపు దీపింప ధరణి బాలింపు చుండి 174

## వ్యుషితాశ్వునకు విశ్వావహుఁడు జన్మించుట

చ. వినుతనయాభిరాముఁడగు విశ్వసహుండు మురాంతకాంశచే
జననము నొంది భూరిబలసంపదఁబొల్చు హిరణ్యనాభ నా
ముని సుతుగాంచి శాత్రవుల పొంకము బింక మెల్ల మాన్చెన
య్యనిల సహాయము న్గనిన యగ్నిద్రుఁడద్రుమమేదినింబలెన్
175

## విశ్వసహునకు హిరణ్యనాభుడు పుట్టుట

చ. ఇక్కడ ఒక చంపకమాలావృత్తము బష్టము?????

## హిరణ్యనాభునకు కౌశల్యుడుద్భవించుట

సీ. సప్తాశ్వవంశ భూషణమూర్తి యుత్తర
కోసలనామక క్షోణి భర్త
క్రతు విధాయకుఁడు హిరణ్యనాభుఁడు ధాత్రి
యేలి రెండవ చంద్రులీల లోచ
నోత్సవదాతయై యొప్పు కౌసల్యాఖ్య
బుత్రకునిగని నాకపురికి నరిగె
నంతఁగౌసల్యుండు నా బ్రహ్మలోక ప్ర
కాశ యశంబుతోఁగడుఁదనర్చి

తే. యవని చిరకాల మేలి నిజాధికార
మందు బహ్మాజ్ఞ బ్రహ్మిష్ఠుఁడనెడు వాని
నాత్మసంభవునునిచి తానధి గమించె
నపునరావృత్తి పదము సంయములు మెచ్చ 176

## కౌశల్యునకు బ్రహ్మిష్ఠుడు పుత్రుండగుట

తే. సుప్రజుఁడుఁగులశేఖర స్ఫూర్తివాఁడు
ఘనుఁడు బ్రహ్మిష్ఠుఁడాత్మ శాసనముగన్న
యిలనుఁబీడలు లేకుండ నేలువేళ
జనులు నానందబాష్పులై సంతసిలిరి 177

## బ్రహ్మిష్ఠునకు పుత్రుడనేవ్వర పుత్రుడు గల్గుట

తే. పుత్రుఁడను పేరఁబరగిన
పుత్రుఁడు బ్రహ్మిష్ఠు జ్యేష్ఠపుత్రునిఁగాగన్
పత్రిధ్వజనిభుఁడంబుజ
పత్రాక్షుఁడు వృద్ధసేవఁబాత్రుండగుచున్ 178

## పుత్రునకు పుష్యుడు కుమారుడగుట

సీ. ఇంద్రసఖుండుగా నిచ్చఁజేసి సమస్త
విషయ తృష్ణల నెల్ల విడిచిపెట్టి
వంశప్రతిష్ఠ యన్వయకరుండగు పుత్రు
చేత సంపాదించి శీఘ్రగతిని

బ్రహ్మర్షి పుష్కరత్రయ జలస్నాతరైయి
వాసవ నగర నివాసి యయ్యె
తత్పుత్రుఁడగు పుత్రు తన్విపౌష్యాహ్వాయ
తిథియందు నసమాన దీప్తివిజిత

ఆ.వె. పుష్యరాగమణిని పుష్యాభిధానుని
నపర పుష్య రక్ష మట్లవెలుఁగు
వానిఁగొడుకుఁగనియె వాని పుట్టుగు చేత
భూజనులు సమగ్ర పుష్టిఁగనిరి 179

ఉ. భూరి యశోవిరాజితుఁడు పుత్రనృపాలకు దంతఁబుష్యునిన్
ధారుణి యేలబంచి పరతత్త్వ విదుండగు జైమినిన్ శుభా
చారుని యోజగాఁబడసి సంసృతిభీరుఁడుఁగాన యోగ మా
ధీరుని యొద్దదాఁబడయ నానతి నిచ్చెనుఁదత్కుమారుడున్ 180

## పుష్యునకు ధ్రువసంధి తనయుడగుట

చ. సరసుఁడు సత్యవాది ధ్రువసంధి ధృతిం బురుణించమేటియు
ర్వర భరియించె, ఁబుష్యుఁడు దివంబున కేగిన యంత, శత్రులు
ద్ధుర గతులుజ్జగించి తన రాచరికానకు ముప్పువెట్టగా
స్థిరముగఁ బ్రాణముల్ ధ్రువము చేసికొనందలపంప్రసిద్ధుఁడై 181

## ధ్రువసంధికి సుదర్శనుండుద్భవించుట

చ. హరిణ విశాలనేత్రుఁడు మహాపురుషోత్తముఁడాతఁడాత్మజున్
ధరణికి భిన్నపాపని సుదర్శనునిన్ బ్రతిపన్నిశీథిని

కరసమురాజుఁజేసి వెసఁగానన భూమికి వేటలాడగా
నరిగి మృగేంద్రుతో ఁబెనఁగి యంతమునొందె జయింపనేరకన్ 182

చ. శతమఖుఁగొల్వఁజన్న ధృవసంధి యమాత్యులనాథ దైన్యసం
గతులయి యున్న భూప్రజలఁగన్గొని యందరు నైకమత్య సం
యతమతులై సుదర్శను నయోధ్యకు నేలకగాఁగ శాస్త్రసూ
చితవిధిఁబెంపుమీర నభిషిక్తుని జేసిరి వంశవర్ధనున్ 183

తే. ప్రౌఢిమ విహీన నృపమైన రఘుకులంబు
బాల శశాంకంబు తోడ, నర్భకమృగేంద్ర
వనముతోఁగుల్కులాడు జీవనము తోడ,
సాటి యిడనయ్యె నా సుదర్శనుని చేత 184

తే. అతఁడు మకుటంబుఁదాల్చి జనాళిచేత
తండ్రికెన గాగలండని తలఁచ బడియె
అంబుద కలభంబు యనిలాహతినిఁగూడి
దెసలుఁగప్పుచుఁగనుపించదే నరులకు! 185

తే. కించిత్సమాప్తవర్షషట్కాంచితాంగు
సాదిహస్త గృహీతు ఁగుంజరము నెక్కి
రథ్యలఁజరించు నా సుదర్శనుని ప్రజలుఁ
గనిరి ప్రభుఁడౌటఁదత్పిత్ర గౌరవమున! 186

తే. శిశువుఁగావునఁబైతృక సింహపీఠి
నిండిఁగూర్చున్న యట్లుఁగన్పించఁడయ్యె

తేజమున భర్మ భూషణ దీధితి యును॰
దత్ప్రపూరణ విధికి సందర్భమయ్యె! 187

చ. ఒక యిసుమంతపీఠమున నుండక క్రిందికి జారబాతిల
త్తుకజిగి సొంపుచేత కనుదోయి - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -మనోహరాం
గకములు సోకమ్రొక్కుచు నగర్వముతోడుత గోరిరర్మిలిన్ 188

గీ. స్వల్పమణికి మహానిల సరస మూని
చషక ------------------------------
------------------------------
------------------------------ 189

## గద్య

ఇది శ్రీమదాపస్తంబసూత్ర, భారద్వాజగోత్ర తిమ్మరాజపుత్ర,
మార్గసహాయేశ్వర చరణారవింద మిళిందాయమాన మానస
బచ్చలికుల పయః పయోధి రాకామృగాంక వీర వెంకప్రధాన
ప్రణీతంబైన రఘువంశంబను మహాప్రబంధంబునందు
సర్వంబును పంచమాశ్వాసము
సమాప్తము.

శ్రీమార్గ సహాయేశ్వరార్పణమస్తు.

Prakashika - 32

బచ్చులి వీరవెంకన కవి

# రఘువంశము

పరిష్కర్త

శ్రీ ఇందల గురుమూర్తి


राष्ट्रीय पाण्डुलिपि मिशन

॥ विज्ञानमुपास्व ॥

National Mission for Manuscripts